The author of the play which I have the pleasure and the privilege to introduce, all inadequately, to the reader, is Ubhayavedanta Pravartaka G. C. V. Srinivasachariar, one of those rare links between the past and the future, who epitomises in himself the knowledge and progress of society during four generations. Born in the early forties of the century that has gone to seek its fore-fathers (1842), in the Chingleput District, he went through the usual treadmill of public education then available, until Fate shunted him half way to the honored and honorable profession of a teacher, at Madras. His first association with the stage was as a visitor to the original Parsee Victoria Theatrical troupe of Bombay, brought over to Madras by Mr. Patel M.A. (Oxon). Mr. Achariyar was inspired thereby to bring together a number of enthusiastic and educated young men to co-operate with him in the formation of the first Oriental Dramatic Company in Madras. He was peculiarly fortunate in enlisting the attention and warm sympathy of men of light and learning of the time, eminent Sanskrit Pandits, Colonel McDonald, the then Director of

Public Instruction, the Hon'ble Mr. V. Rama Iyengar C. S. I, Their Excellencies the Duke of Buckingham and Chandos and Sir Mount stuart Elphinstone, Grant Duff and Lord Wenlock, Governor of Madras, the Hon'ble Mr. Carmichael, the Maharajas of Travancore, and Vizianagaram. The Duke appreciated his histrionic talents so highly as to confer the well-deserved title of the Indian Garrick upon the actor and play-wright. He was pleased to refer to him on a public occasion and say that the fine sculptures to be found in the Madras Presidency and the Sanskrit dramas he had recently seen performed, were alone sufficient to remove the stigma of being "benighted" from the province. The Maharajah of Vizianagaram, "the Prince Charming" of India, himself no mean amateur of fine arts, attached Mr. Acharyar to himself as one of the brightest ornaments of his splendid Court, right to the very last, and showered upon him honors and distinction.

As having the privilege of being an unofficial member of the troupe of Mr. Acharyar at Vizianagaram, Madras and elsewhere, I could speak with authority on the almost marvellous gifts of my esteemed friend as an actor, and play-wright. He raised the Indian stage in our Province from a nebulous amorphous and in-congruous state to a position of dignity, precision and fame. The masterpieces of our anicient playwrights underwent at the hands of Mr. Acharyar a Midas-touch and attained remarkable grace and effect. A fine scholar in Sanskrit, Telugu and English, one of the few remaining authorities on the science and the art of dramturgy and emotions, the best exponent of the immortal songs of Kshetragna and their first introducer in the Telugu country, gifted with a voice of rare sweetness, pitch and volume and flexibility, that he preserves undiminished even now, when he is on the verge of four score, he made the Sanskrit plays a living force and elevator of public life in our country. He was the first to set to appropriate and charming music the verses in the dramas that were till then repeated but baldly and with weari-

some monotony. This Nestor of the south Indian stage richly deserves the name of Indian Garrick in that he is the most brilliant expounder of such varied and difficult artistic conceptions as Dushyanta, Purooravas, Sree-Rama, Agnimitra, Harischandra and, last not least, Penki-pantulu in the roaring farce of that name. He has helped to place many like myself on the path of histrionic repute, as Messrs. N. R. Iyer of Calcutta fame, Doraisami Iyengar of Longmans, Green & Co., R. Ramamurthi and V. Venkatachalaiah. His English play Harischandra or Martyr to Truth. was written for the Jagannatha Vilasini Sabha, Vizianagaram, but missed the unique honor of being dedicated by permission to the Empress Victoria by the untimely death of the Maharaja of Vizianagaram. Mr. Acharyar is still hale and hearty, like Father William of our school-days and his last appearance on the stage in 1897 as Sree Rama in Bhava-bhooti's Uttara Rama Charita evinced undiminished energy and powers. The play hereby introduced by me to the public is the darling child of his last years and is preceded by many quaint and valuable poems that go to prove that he but mellows with age and experience. I am almost sure that with active and efficient co-operation and warm sympathy I could actually persuade him once more to appear before the footlights and give as it were an object-lesson to the present play-going population before and behind the curtains.

The play Kamalapaharana under consideration, is unique in many respects. The story is taken neither from mythology, nor history, nor the realm of imagination. No one except an old stager like myself would suspect that it is, like one of Ovid's Metamorphoses, and adaptation, rather regeneration, of what was so popular in the indigenous South Indian stage as Gul-bakavali, one of the legacies left to it by the Parsee Theatrical Co. The plot is so well-known to the professionals and the lay public that I need not weary them with a recital of it, but I shall confine myself to the points where the author

has departed from, or modified, or improved upon the original. At first sight the play presents two heroes, the old king and his eldest son, born of the first wife; but in reality the old man is but a foil to the prince and serves to bring into strong contrast the weakness and vacillation of the one and the strength and steadiness of the other. It is more natural for an uxorious husband to love the younger wife and her children, more than the elder; and Mr. Achariyar has wisely chosen to charge the original plot in this respect. Further, the story is made to begin earlier, with the sole object of showing that the king is at the mercy of a wily woman and the two Brahmin Pandits who respectively champion the cause of the two princesses. It is an object lesson to husbands too much married and proves that while the old gentleman finds it utterly impossible to manage a couple of wives, the hero finds it smooth-running to pull on with as many as three. The collusion between the quack and the astrologer is a good hit upon the profession in general and its unworthy representatives and proves that a weak mind is easily affected by, and succumbs to, powerful suggestions by designing men and sometimes very palpable bodily results follow the mental action.

The author has availed himself of the example of Kalidasa and Bhavabhuti to brush aside the rules of the unity of time and place and create an interval of almost 18 years between two acts.

It is more consistent with the character of the hero to overcome the dread guardian of the magic flower by his valour than, as in the original, by stratagem.

While the original story ends with the restoration of the flower to the king and the discovery of the treachery of the brothers of the hero and his happy marriage with the object o his love, the author has very skillfully improved upon the old story by creating an occasion of the display of his artisti

owers and rightly too, in that he has instead of confining imself to the description of the Sambhogasringara, supplemened it by the more attractive and more difficult depiction of the Vipralambha Sringara, that forms the life and light of Sakunala, Vikramorvaseeya and Uttara Ramacharita; hence, the urse, the fruitless search, the aimless wanderings and almost new play tacked on to the old one. The incident of the unvorthy rishi and his pure-minded disciple is meant to condemn social and educational plague-spot, unfortunately too common.

The remarkable absence of the characters of Vidooshaka or Courtfool and the Vishkambhaka or the interpreter proves hat the author boldly militates against the unworthy degradation of the Brahmana class as a whole and the unnecessary prologue between two acts that the imagination of the audience and the skilful development of the plot can supply. The hero is as could be expected a Dheerodatta and the heroine worthily expresses the difficult sentiment of Vipralambha.

A noticeable point about the style of the play is that it is not so vulgarly colloquial as is now the fashion nor so pedantic and unintelligible as that of a few dramatic authors; it is lucid and quite appropriate to the characters.

The music introduced here is pure carnatic except in one or two javalis or light errotic pieces where it is an *Olla Podrida* of many melody types. The author is not ashamed to borrow conceptions and conceits great and glorious from renowned authors and put them in simple and effective telugu. The public will thank him for avoiding unnecessary verbiage solely meant for the convenience of alliteration and quibble.

The 78 years that have passed over the revered head of the author has given the public among others such bright and beautiful specimens of poem and play as the Streechaturya, the Streesahasa, the Vargatraya (three generations), the

Kamalapaharanamu, the Penkepantulu farce, the Panditha Raja Samvada a most amusing dialogue between a king and a learned man, not to speak of many beautiful songs composed in Telugu, Tamil, Sanskrit and English.

The grateful thanks of the lovers of art and learning are due to the noblemen who have munificently come forward to enable Mr. G. C. V. Srinivasachariar to place before the public the valuable creations of a fertile brain.

I cannot end this rambling foreword to my friend's play more gracefully than by a very short reference (much against my will though) to the printers of this Nataka—Messrs. V. Ramaswamy Sastrulu & Sons, Madras. The Telugu people are rightly proud of them, as having brought to light and given a permanent shape to the great and glorious masterpieces of Telugu literature. They represent in our Presidency, singly and by themselves such famous publishers as the Nirnaya Sagara, Gopal Narayana, Lakshmi Venkateswara and the Anandasrama of the North. Every branch of Literature, secular and religious, grave and gay, has been laid under contribution by them : and they have touched nothing that they did not adorn. Their keen perception, minute care for details, their infinite variety in all departments of book-work, their happy selection, their beautiful and artistic get up, have been testified to warmly by eminent savants, titled noblemen, high officials and fastidious authors and critical connoisseurs. True sons of Mother India, utterly selfless and generous to a fault, they have done for the Andhra race and the national literature a rare service whose value will but broaden with the stream of time.

C. R. SRINIVASA AYYANGAR, B. A.

29th. *January*, 1922,
Mylapore.

ఈ నాటకములోని ప్రధానపాత్రములు.

పురుషులు.

భీముఁడు.— మధురాపురిరాజు

సాత్వికి.— మంత్రి

సర్వానందుఁడు.— భీముని ప్రథమభార్యాపక్షపాతియగు బ్రాహ్మణపండితుఁడు

ఆత్మానందుఁడు.— భీముని ద్వితీయభార్యా పక్షపాతియగు బ్రాహ్మణపండితుఁడు

మూర్తి
భట్టుడు
పరముఁడు
వజ్రుఁడు } — భీముని ద్వితీయభార్యాకుమారులు

విజయుఁడు.— భీముని ప్రథమభార్యాకుమారుఁడు

కరటకశాస్త్రి.— జ్యోతిష్కుఁడు

మారీచుఁడు.— తిలోత్తమానగరమగు చిత్రసౌధమునకుఁబోవు దారిఁగాచు వాఁడైన ముసలిరాక్షసుఁడు

స్త్రీలు.

సర్వంసహా.— భీముని ప్రథమభార్య

నిర్మలచిత్త.— సర్వంసహాయందు విశేషభక్తి విశ్వాసములుగల ప్రధానపరిచారిక

లలిత.— కాశీరాజ్యమునేలు రాజయువతి, విజయుని ప్రథమభార్య

తిలోత్తమ.— గంధర్వయువతి, విజయుని ద్వితీయభార్య

విద్యుల్లత — తిలోత్తమచెల్లెలు, విజయుని తృతీయభార్య

మనోరమ
సుభాషిణి } — తిలోత్తమ చెలికత్తెలగు గంధర్వయువతులు

హిడింబి.— తిలోత్తమ నగరనుగాచుచుండు రాక్షసి, మారీచుని చెల్లెలు.

అప్రధానపాత్రములు.

కంచుకి, వేత్రవతి, కొందఱు రాచకొమరులు, ఋషులు, దేవతలు, పిశాచములు, సేవకులు.

ఈనాటకములోని విషయములు జరిగిన స్థలములు.

మధురాపట్టణము, కాశీనగరము, హిమవత్ప్రాంత కాంతారము, తిలోత్తమనగరు, మధురాపట్టణమునకుఁ గొంతదూరముననుండిన యడవిని బోగొట్టి యాప్రదేశములోనే విజయునికై యొకదేవత నిర్మించిన విజయనగరమనుపురము, గాఢాంధకార నిబిడితమై పిశాచముల కునికిపట్టైన ప్రదేశము, తత్సమీపమునుండు ఋష్యాశ్రమము.

పీఠిక.

ఈనాటకము "[illegible]తి బా[illegible]లి" యను హిం[దూ]స్థానినాటకము ననుసరించినది. అయ్యది [illegible] సునకు మె॥ పేటల్ అస్సన్ఖ్యాన్ ఎం. ఏ., [illegible] యు [illegible] డిన నొకపార్సీనాటకసమాజమువారి ప్రదర్శనములలో [illegible] నెందిగనుండ అప్పటినుండియు దానిని తెనుగున వ్రాసి ప్రదర్శింపవలయునని యీగ్రంథకర్తగారైన శ్రీ [illegible] గోపాలము శ్రీనివాసాచార్యులవారెంచియుండిరి. కాని వారిచే స్థాపితమైన సమాజమునం ప్రదర్శింపబడుచుండిన సంస్కృతనాటకంబులయం దెక్కుడు అభిమానముండినందునను, ఆనాటి సమాజికులలో ననేకులకు సంస్కృతనాటకములే [illegible]ఖ్యముగ ప్రదర్శింపబడవలయు ననునభిప్రాయము పూర్ణముగ నుండినందునను, [illegible]కాలంబున ద్రావిడాంధ్రభాషానాటకంబులకన్న సీన[illegible] సంస్కృతనాటక[illegible]ంబే. గొప్పగొప్ప ఇంగ్లేయోద్యోగస్థులును హిందూ[illegible] ప్రముఖులును, పండితులును, మహారాజులును, తుదకు సామాన్యులును [illegible] హిం[illegible] ప్రోత్సాహపఱచుచుండినందునను, ఆచార్యులవా[రి] [illegible] యుద్దేశమును [illegible] నిలుపవలసి వచ్చెను.

ఇటీవల కొన్నిసంవత్సరములుగ నాంధ్రమున పెక్కునాటకములు వె[?]గడినవి. అందు కొన్ని గ్రంథకర్తల [illegible] పాండిత్యప్రకటనార్థము వ్రాయబడిన వని చెప్పవగినవి. అట్టివానిలో పుటకు పదివది[illegible]లు, పుటల [కొ]లది గద్యములు, జనాంతికములు, [illegible]గతములు, అసందర్భములైన కోట్ల పద్యములు నిండియున్నవి. కొన్నినాటకములు [illegible] నొక్క నాటకము వ్రాసితిమిగదా యని యనిపించుకొనుటకై వ్రాయబడినవి. ఈమూర[illegible] [illegible]కనాటకసమాజమును, ఒకనాటకసమాజమున [illegible]ము కోరినపాత్రల నీయ[illegible]దున ననంతుష్టులైనవారందఱు నొకటిగగూడి యేర్పఱచుకొనిన సమాజ

ములు, నందునందున నొకటిగ, పెక్కు నాటకసమాజము లేర్పడియు న్నవి. అట్టిసామాజికులచే, ఔచిత్యములేక తమతమమనంబులకు వచ్చి నట్లు పాత్రధారుల కనుకూలమగునట్లు, గద్యపద్యంబుల గూర్చి వ్రాయ బడిననాటకములు కొన్ని.

నాటకము కొన్ని దినములకథ యో, నెలలకథయో, సంవత్సరముల కథయో యై యున్నది. ఇంతేటికథను మూడునాల్గుగంటలకాలములో నాడి ముగింపవలసియుండ ముప్పదిరునల్వ రొక్కరంగమున నుండునపుడు ఒకపాత్రయొక్క సంభాషణలో గద్యమో పద్యములో పుటలకొలది యుండిన మిగిలినపాత్రములు అవి ముగియునంతవఱకు రంగమున నేమిచే యుచుండునదియో యోచించిచూడుడు. అటులే జనాంతికములు వాక్య ములకొలదిగ నుండిన నెట్లు? ఆత్మగతంబులు నాలుగైదుపుటలకొలదిగ నుండిన, నాల్గుగంటలకాలములోకి ఇందులకగు 20, 30 నిమిషములు పోను మిగిలినకాలములో రంగాలంకారములు, విరామకాలములు పోను, ఎంతేటికాలములో మిగిలినకథ నంతటిని ముగించవలసియున్నదో చూ డుడు.

మఱియొకవిషయము:—నాటకము వ్రాయుట సులభముగాదు. కవులు నాటకములలో దశకంఠుఁడు, శతకంఠుఁడు, అర్ధనారీశ్వరుఁడు, అష్టభుజుఁడు, సహస్రబాహుఁడు, నందీశ్వరుఁడు ఇత్యాదిపాత్రముల హేరా ళముగ ప్రవేశ పెట్టుచున్నారు. ఈపాత్రముల నెట్లురంగమునజూపుటయో, ఏముఖము మాటలాడుటయో, ఏయేభుజములు కదలుటయో, ముఖములు ప్రక్కవాటుగనుండుటయో, ఒకటిపై నొకటియుండుటయో, నలుప్ర క్కల చుట్టుకొనియుండుటయో, రవియేఱుగనిచోటు కవి యెఱుగు నన్న ట్లు ఆవిషయమును వివరముగ నెఱుకపఱచినసామాజికులు ప్రయత్నిం పగలరేమోగాని, లేకున్న నెంతటియసందర్భమో చూడుడు. నారదుడు, తుంబురుడు, గంధర్వులు ఇత్యాదిపాత్రధారులు శ్రుతివిడిచియో, రాగ మువూరియో తాళములేకయో పాడిన, ఎంతటిరసయుక్తముగనుండునో యోచింపుడు. మహావిష్ణువు, శంకరుడు, సరస్వతి, పార్వతి మొదలగు

పాత్రలు అపశబ్దభూయిష్ఠముగ మాటలాడిన ఎంతయానందకరముగనుండునో అరయుడు. మన దేవభాషలను మనమే దూషించి యుపహాస్యించుకొనునట్లు చేయుటయా? కనుకనే నాటకములు వ్రాయగోరువారు, ఇట్టి యు సందర్భముల నెఱిగి భాషాజ్ఞానము గలిగినపాత్రధారులుగ నైన నుండవలయు; లేకున్న నట్టివారితో కూడ యాలోచించియైన వ్రాయవలయును. అటుచేయుట శ్రేయస్కరము. పండితులును కవులును మాత్రమే శ్లాఘించుటయు కాక విశేషముగ సామాన్యులు మెచ్చుకొనునట్లును వ్రాయవలయును. దీర్ఘసమాసములును, ఎన్నడును వినని సులభముగ నర్థము కాని పదములతోడను నిండియుండినయెడల నాటకము చూడవచ్చినవారందఱు నిఘంటువునుపట్టుకొని వచ్చియుందురా? అర్థము తెలిసికొనుటకు నిఘంటువున పదములు వెదకి ముగియునంతలో కొన్నిరంగములే ముగిసిపోవును. మొదటితరగతిలోనివారు ఎక్కువ యిచ్చి వచ్చినందులకు విశాలమైన ప్రదేశమున కుర్చీలమీద సుఖముగ గూర్చొను స్వాతంత్ర్యము గలిగియుండుటయు, కడపటితరగతిలోనివారి కాస్వాతంత్ర్యము లేకపోవుటయు నేగాని స్వారస్యగ్రహణ మిరువురికి సమానమే. సామాజికులిరుతెగలవారిని సంతోషపెట్టవలసినవారే. కనుక సులభమైనపదములతోను వాక్యములతోను వ్రాసిన ఇరుతెగలవారికిని అనుకూలము. అట్టి నాటకములే శ్రేష్ఠతరములు. మఱిప్రకృతము - శ్రీమాన్, శ్రీనివాసాచార్యులవారు బహుదినములు సంస్కృతనాటకములయందు ముఖ్యభూమికలనేగాక సామాన్యభూమికలను నైతము పండితపామరరంజితముగ నటించి ఖ్యాతివడసినవారనుటతోడ, మనదేశములోని యనేకప్రదేశములలో, బంగాళీ, ఉర్దు, గుజరాతీ, ద్రావిడము, ఆంధ్రము కన్నడము, ఇంగ్లీషు మున్నగు భాషలలోని పెక్కునాటకంబుల జూచినవారగుటచేతను, సంగీతాభినయములలో మంచిపాండిత్యము గలవారగుటచేతను సామాన్యుల యాచారవ్యవహారములేగాక, తమజీవితమున పెక్కేండ్లుమహారాజులసహవాసమున రపి వారి యాచారవ్యవహారాదుల నెఱింగియున్నవారగుటచేతను, పైని చెప్పిన యుసందర్భములనన్నిటిని యోచించి పాత్రానుసారముగ నీనాట

కమును వ్రాసి ముద్రింపించి మనయాంధ్ర ప్రపంచమున కెంతయో ఉప కారముచేసినవా రగుచున్నారు. ఇయ్యది రెండుదినములాడదగిననాటకము. ఒకేదినమున నాడగోరువారు కొన్నిరంగముల నెత్తివేసి యాడ వచ్చును. ఆంధ్రనాటకసమాజమువారు ఈనాటకమును ఆడి మెప్పువడ యుదు రని కోరుచున్నాను.

గ్రిజెల్డా యనువచనగ్రంథము వీరి ప్రథమపుత్రిక; ఇంగ్లీషున విర చితమగుహరిశ్చంద్ర వీరిద్వితీయపుత్రిక; ఇయ్యది వీరితృతీయపుత్రిక; త్రిపూరుషమను నాల్గవపుత్రికను శీఘ్రకాలముననే వీరు ఆంధ్రసరస్వతి కంకితముచేయుదురని కోరుచున్నాడను.

చెన్నపురి.
22-3-22.

వేదము వేంకటాచలయ్య.

శుభమస్తు.

శ్రీరామోజీయాత్.

శ్రీ శ్రీనివాసో జీయాత్.


కమలాపహరణము

అను ప్రకరణము.

దృశ్యప్రబంధములై యుండియు, శ్రవ్యప్రబంధములుగానే పండితోత్తములు సైత మనేకశతాబ్దములుగా వినియోగించుచున్న సంస్కృతనాటకములను దృశ్యప్రబంధములుగాఁ జేయ నుద్యమించి, నలువదిసంవత్సరములకు ముందు 'ది మెడ్రాస్ ఓరియంటల్ డ్రమాటిక్ కంపని' (The Madras Oriental Dramatic Company) యను నాటకసమాజమొకటి స్థాపించి, దాని కగ్రాసనాధిపతిగానుండి, స్వయమే నాటకనాయకభూమికల వహించి, సంస్కృతశాకుంతలము, ఉత్తరరామచరితము, విక్రమోర్వశీయము, మఱికొన్ని నాటకములను బ్రప్రథమమునఁ బ్రయోగించినవాఁడును, ఆకాలములో చెన్నపురిరాజధాని గవర్నరుగా నుండి యిటీవల స్వర్గస్థులైన హిస్ గ్రేస్ ది డ్యూక్ ఆఫ్ బక్కింఘాం అన్డ్ ఛాండాస్ (His Grace The Duke Of Buckingham & Chandos) అను నాంగ్లేయప్రభువువారు సంస్కృతనాటకముఁ జూడవలయు నని స్వాభిలాషం దెలిపినందున వారు సభానాయకులై యుండ, కీర్తిశేషులైన హిస్ హైనెస్ శ్రీ విజయనగర మహారాజులుంగారగు శ్రీమదానందగజపతి మహాప్రభువు వారును, అపుడు కౌన్సిల్ మెంబరుగా నుండిన ది. ఆనరబిల్ కార్మైకల్ దొరవారును, మఱికొంద ఱాంగ్లేయదొరలును, చెన్నపురి మహిళాజనమహాజనము వారిలో ననేకులును సభ నలంకరింప, స్వయమే దుష్యంతభూమికను వహించి, 1880 సంవత్సరము నవంబరుమాసములో శాకుంతలమును బ్రయోగించినవాఁడును, ఆనాటకప్రయోగము మిగుల నాహ్లాదకరముగ నుండినందునఁ బైగవర్నరువారివలనను, మహారాజావారివలనను, కౌన్సిల్ మెంబరువారివలనను, ఆంగ్లేయదొరలవలనను 'ది ఇండియన్ గారిక్' (The Indian Garrick) అను పట్టముం బొందినవాఁడును, హరిశ్చంద్రోపాఖ్యానము నాంగ్లేయభాషలో నాటకముగ రచించి స్వయమే హరిశ్చంద్రభూమికను వహించి యిరువదిసంవత్సరములకు మునుపు గవర్నరుగా నుండిన లార్డువెన్లాక్ (Lord Wenlock) వారియెదుటఁ బ్రయోగించినవాఁడును, ఈ చెన్నపురి రాజధానిలో నాటకప్రయోగపితామహుఁ డనుఖ్యాతిఁ బొందినవాఁడు నగు—

గోమఠము, సి. వి. శ్రీనివాసాచార్యుఁడు

రచియించినది.



శుభమస్తు.

శ్రీరామోజీయాత్.

శ్రీ శ్రీనివాసోజీయాత్.

రాగము - కళ్యాణి.

యత్ ప్రాప్యం సర్వభూతానాం
యత్ ఖ్యాతం బహునామభిః,
యత్పశ్యతి సమం సర్వాన్
తద్ధ్యేయా ద్విజయం సదా.

రాగము - దేవగాంధారి.

శ్రీ శ్రీనివాసదేవః, మంజూషారాజ్యరాజపంచాస్యః
రాజమణి రాజదేవః, శ్రీ భూనీళాదయాబలా జ్జీయాత్.

(నాంద్యంతంబున సూత్రధారుఁడు ప్రవేశించి)

కాలయాపనము చాలును. (నేపథ్యాభిముఖముగఁ జూచి) ఆర్యురాల! ఈసభ భాసకాళిదాసాదిపూర్వకవికేసరులు రచియించిన మహానాటకముల ప్రయోగములఁ జూచిసరసార్ద్రచిత్తు లగుమహానీయులతో నిబిడితమై యున్నది. ఇట్టిమహాసభను శ్రీకౌండిన్యగోత్రోద్భవుఁ డగు శ్రీనివాసార్యకవి రచించిన కమలాపహరణ మనునవీననాటకముం బ్రయోగించి యథోచితముగ రంజింపఁ నుద్యుక్తుఁడనై యున్నాను. కనుకఁ బాత్రవర్గము సంసిద్ధముగ నుండునెడ నతిమనోహరము లగుగీతనృత్తములతో నిటు రమ్ము. (నటి ప్రవేశించుచున్నది.)

రాగము - కాఫీ. తాళము - రూపకము.

విజయ వాసుదేవ దేవ వీరసరసుతా,
విజయ శ్రీనివాసదేవ విబుధసన్నుతా.

మంజూషారాజ్య రాజమండలసోమా,
కుంజరగంభీరగమన కోమలధామా.
గానాదిపంచలలిత కలాతోషకా,
మానినీయగుణమండిత మనుజపోషకా.
శార్దూలశార్దూల శత్రుభీకర,
శశిధంశకులతిలకా శ్రితసర్వశ్రీకరా.
రాజమణిరాజదేవ రమణీకామా,
రామతుల్యవిక్రమ సద్రక్షణనియమా.

ఆర్యా! ఆజ్ఞచొప్పున వచ్చితిని. ఏమిసెలవు?

సూత్రధారుఁడు :—ఇపు డీసభ కతివినయపురస్సరముగ నమస్కార మాచరించి విన్నపముఁ జేసెదను.

రాగము – మోహన.

తప్పు గానక సర్వ మొప్పుగాఁ గైకొని
 శ్లాఘింతు రెంతయు సరసజనులు
తప్పును దప్పుగా నొప్పు నొప్పుగఁ గాంచి
 ప్రకటింతు రభ్భంగి ప్రాజ్ఞజనులు
తప్పునే గైకొని యొప్పుల దిగఁద్రొక్కి
 దూషింతు రెంతయు దుష్టజనులు
ఒప్పులెల్లను బల్మిఁ దప్పులుగాఁ జేసి
 కలహింతు రెంతయుఁ గలుషజనులు
వెనుక మువ్వుర కొకయుక్తి విధము గలదు
నాలుగవపక్షమున నున్ననరుల కరయ
హేతువెద్దియుఁ గాన మీఘాతుకులకుఁ
గేలు మోడ్చెద మెప్పు డీకీడు దొలఁగ.

నటి:—ఆర్యా! పైని జరుపవలసినయంశమున కాజ్ఞ దయచేయుఁడు.

సూత్ర:—ఆర్యశాలా! నాటకాంగముగ నిపుడే ప్రవర్తించియుండు సకలభోగోత్సవార్హమగు వసంతఋతువును గొంతవర్ణించి పాడుము.

నటి:—ఆర్యా! తమసెలవుచొప్పునఁ బాడెదను,

రాగము - వసంత. తాళము - రూపకము.

పల్లవి. ఎంతరమ్యము, వ
సంతబుకుసామ్రాజ్య
మెంతరమ్యము

అనుపల్లవి. కంతునకు జయ మొసఁగెఁ, గడు
కాంతమౌ రణరంగ మిదియె. ॥ ఎంత ॥

చరణము. మలయవాతరథము నెక్కి
మత్స్యధ్వజము పటపటల్ల
కలానిధిసితచ్ఛత్రము
గ్రమ్మియుండఁగా
అళిశంఖముఁ బూరింపఁ
గలరవమున శుకమును, గో
కిలమును జయభేరి మొఱయ
వలరాయఁడువచ్చె నిదిగో ॥ ఎంత ॥

ఎటుచూచిన సునువాసన
లెటుతిరిగిన ఫలపరిమళ
మెటు వెదలిన నుత్సవంబు
లింపుకులుకఁగా
పటుతరవాదిత్రరవము
పంచబాణకీర్తనంబు
మటుమీఱిన శ్రీనివాస
మైవెలయు నున్న దిదిగో. ॥ ఎంత ॥

సూత్ర:—ఆర్యురాలా! కడురమ్యముగఁ బాడితివి. నీగీతము విని సభ్యు లందఱును బరమానందపరవశులై యున్నవారు. ప్రకృతము జరుగఁబోవు నాటకప్రయోగము నీగీతమంతమనోహరముగ నుండునేని, ఇప్పుడు సభ్యులుచెందియుండు నానందము పుంఖానుపుంఖముగ విజృంభించును. మనము ధన్యుల మగుదుము.

నటి:—ఆర్యులచే సుశిక్షితమైన పాత్రవర్గము కలుగఁ బ్రయోగమం దెట్టిలోపము నుండదని తోఁచెడిని.

సూత్ర.—ఆర్యురాలా! గుణదోషముల నెంచువారు సభ్యులే కాని మనము కాముగదా!

(నేపథ్యంబున) ఇదిగో! ఇదిగో! దారి, దేవ!

సూత్ర:—(ఆకర్ణించి) ఆర్యురాలా! మన మింక నిచట నుండఁదగదు. ఏలయన:—

రాగము - భైరవి.

ఉల్లములో దార్ఢ్యము లే
కిల్లాండ్ర ననేకలఁ గ్రహించిన నిక్కం।
బల్లరి యానననంశము
నెల్లరకును దెల్ప భీముఁ డేతెంచెనిదో!.

(అని నిష్క్రమించుచున్నారు.)

ఇది ప్ర స్తా వ న.

కారణ మేమని నీసఖి నడిగితిని. నిర్మలచిత్తా! నా కేమైనను ప్రత్యుత్తరము గలదా ?

నిర్మల:—చిత్తం మహాప్రభూ! దేవిగారి యిప్పటియవస్థను గొంత యోచించిచూచితే (అని యూరకుండును.)

భీమ:—ఔనౌను. బాగుగ నన్నావు. కడుబాగుగ నన్నావు. ప్రాణేశ్వరీ! నీచింత సహేతుకమే. కాని దాని నిప్పుడే పరిశీలించెదను. ఎవరక్కడ ?

వేత్ర:—మహాప్రభువుకు జయము గలుగుంగాక!

భీమ:—వేత్రవతీ! మంత్రిసాత్వికిని, ఆత్మానందసర్వానందులను వెంటనే తోడ్కొని రమ్ము.

వేత్ర:—చిత్తం మహాప్రభో! (అని వెడలిపోవును.)

భీమ.—దేవీ! నీవిపత్తు లీసమయమును నిరీక్షించియుందును. వాస్తవమే, అయినను రాజను నేను గదా! ఎవరేమి కీడుచేయఁ గలరు నాయాజ్ఞలేక ? ఏమనెదవు నిర్మలచిత్తా ?

నిర్మల:—చిత్తం మహాప్రభో! కాని దశరథమహారాజు చక్రవర్తి గదా! వారిని గైకేయి యేమిచేసిపెట్టెనో అది యందఱకును విశదమే కదా ?

భీమ:—ఔను. వారిప్యపహారము స్వయంకృతాపరాధము. నేనట్టి బాధ తెచ్చిపెట్టుకొనలేదే.

(వేత్రవతి మంత్రి మొదలయినవారితో ప్రవేశించి)

వేత్ర:—ఇదిగో మహాప్రభువుసెలవైనది. దయచేయవచ్చును.

మంత్రి-ఆత్మా-సర్వా:—విజయతాం దేవః! (మంత్రి-సర్వానందులు మాత్రము) దేవిగారు వేగమే పుత్రసంపూర్ణాంకు లౌదురుగాత!

భీమ:—ధన్యాఽస్మి! అనుగ్రహీతాఽస్మి! (దేవి లజ్జతో శిరము వంచుకొని యూరకయుండును.) మంత్రీ! దేవి కిది దశమమాసము కదా? రేపో మాపో నీళ్లాడవచ్చును.

మంత్రి-సర్వా:—ఔను. ఈసమయమును గొండలు నిరీక్షించుచున్నారు దేవ! (అని ఆత్మానందునిఁ గోపముతోఁ జూచెదరు.)

భీమ:—అలాగా? కనుకనే దేవి చింతాగ్రస్తురాలై యున్నది.

సర్వా:—దేవిగారు చింతనొందవలసినసమయము నిదియే. సంతోషింప వలసినసమయము నిదియే.

భీమ:—సంతోషింపవలసిన దేగాని చింత నొందనక్కఱలేదు. ఆయంశము నిపుడే పరిష్కరించుటకై మిమ్ము రప్పించితిమి.

మంత్రి-సర్వా:—మేము నాజ్ఞచొప్పున వచ్చితిమి దేవ!

భీమ:—ఆత్మానందులేమి యూరకున్నారు?

ఆత్మా:—మంత్రిసర్వానందులు నే ననవలసినదానినే యనుచున్నారు. గనుక దేవ! (ఆత్మగతము) ఈసమయమున నేమనిన నేమి వచ్చునో? మౌనమే కొంతనయము.

భీమ:—మంత్రి! చిన్నరాణిగర్భవాసమునఁ బుట్టినకుమారులు నలుగు రున్నారుకదా! దేవిగారికిఁ బుత్రోత్సవముగ నేని యువరాజత్వమున కర్హత యెవరి కగును? ఇదియేకదా చింతకుఁ గారణము నిర్మలచిత్తా?

నిర్మల:—చిత్తం. శ్రీయేలినవారిదివ్యచిత్తమునకు విశదముకాని దేమున్నది?

మంత్రి:—వీరిరువురును సకలశాస్త్రకోవిదులు గదా! వీరే సెలవీయవలయును.

భీమ:—బాగు; ఆత్మానందసర్వానందులుగారు ఏమనుచున్నారు?

ఆత్మా:—(తొందరపాటుతో) యువరాజత్వము జననకాలమునుబట్టి వచ్చునే కాని జననినిబట్టి రాదు.

భీమ:—అనఁగా?

ఆత్మా:—ప్రాయమునందుఁ బెద్దకుమారుఁడు యువరాజు కావలసినవాఁడు. తల్లి యెవ్వరైన నక్కఱలేదు. దీనికి సంశయము మేమి? యోచన యేల?

నిర్మల:—(జనాంతికముగ దేవితో) కొంపముంచవచ్చాడు బాపనయ్య. చూచారు!

సర్వం:—(జనాంతికముగ) తొందరపడవద్దు. సఖి! (అని నిట్టూర్పు విడుచుచున్నది.)

భీమ:—సర్వానందులుగారు! మీయభిప్రాయ మేమి?

మంత్రి:—(జనాంతికముగ సర్వానందులతో) ఇది గొప్పసమయము సుమండీ! మంచిదెబ్బ కొట్టవలయును.

సర్వా:—అలాగే! (రాజుతో ప్రకాశముగ) దేవ! ఏలినవారికిని ఆత్మానందులుగారికిని దెలియని యంశ మేమున్నది? కాని యీ పండితోత్తములు సెలవిచ్చినది శాస్త్రవిరుద్ధముగను ఏలినవారి కులాచారవిరుద్ధముగను నున్నది.

ఆత్మా:—(కోపముతో) ఇవి నట్టింపెంకెమాటలేగాని మఱేమియు గావు. ఇది మీయభిప్రాయమా? మఱెవరైన నన్నారా?

సర్వా:—ఇది మాయభిప్రాయమును, తెలివిగలపండితులయభిప్రాయమును. (రాజుతో) దేవ! దేవిగారివిషయము లీసమయమును నిరీక్షించియున్నారనియు, ప్రస్తుతచర్చ రాక తప్పదనియు, వాసనబట్టి యనేకపండితులతో నీయంశమును గూర్చి సలహాచేసి, సిద్ధాంతపఱచినయంశమునే నేనును మనవిచేసికొంటిని.

ఆత్మా:—మీకేమండోయి నియామకము?

సర్వా:—పండితోత్తమసార్వభౌమా! అశక్తులుకదా తొందరపడవలయును! (రాజుతో) దేవా! "కృతాభిషేకా మహిషీ భోగిన్యోऽన్యా నృపస్త్రియః" అని యమరసింహుం డనుచున్నాఁడు.

ఆత్మా:—అవఁగా, తేటతెల్లముగ సెలవీయవలయును మహాత్మా!

సర్వా:—ముందే మనవిచేసికొంటినిగదా! అశక్తులకుఁగదా తొందరయుఁ గోపమును! తమవంటి సర్వజ్ఞులు కోపము తెచ్చుకొనవచ్చునా? అదియు శాస్త్రవిచారములోనా?

ఆత్మా:—కోపతాపములెవ్వియు లేవు. కాని ప్రస్తుతవ్యవహారము జరగనీ బాబు!

సర్వా-మంత్రి:—రాజుతో సమానస్కంధముగ సింహాసనారూఢురాలై, పట్టాభిషేకమహోత్సవ మనుభవించినరాణియే మహిషి. కడమరాజస్త్రీలు భోగార్థము పరిగ్రహింపఁబడినవారు.

ఆత్మా:—అయిననేమి ?

సర్వా-మంత్రి:—అట్టిమహిషిగర్భవాసమునఁబుట్టినకుమారుఁడే రాజ్యభారము వహింప నర్హుఁడు. భోగార్థము పరిగ్రహింపఁబడిన రాజస్త్రీలకుఁ బుట్టినవారు కారు.

ఆత్మా:—వయస్సుతో నక్కఱలేదో?

సర్వా-మంత్రి:—ఎంతమాత్రమును లేదు.

ఆత్మా:—కాని, రాజుగారియభిప్రాయముతో నక్కఱలేదు.

సర్వా:—ఆయంశము వేఱు, మహాత్మా! రాజుగారు వెఱ్ఱిఅప్పిగాని కిచ్చివేయవచ్చును, గాని లోకు లొప్పుదరా ?

ఆత్మా:—రాజు స్వతంత్రుఁడు. అతనికి లోకులతో నక్కఱయేమి ?

మంత్రి:—అయ్యా, కొంత ఆలోచించిపలుకుట బాగు. మాతో నక్కఱలేనిరాజుతో మా కక్కఱలేదని లోకు లన్నచో ?

సర్వా:—ఆత్మానందులుగారు! తాము మహనీయులును, సకలశాస్త్రకోవిదులును గదా! అసందర్భమైనచర్చచే రాఁగలఫల మేమి? మేము మనవిచేసినది శాస్త్రము, శిష్టాచారము, కులాచారము, వీని నన్నిటిని ననుసరించినపద్ధతి, మహాప్రభువుగారి కిష్టముండునెడ రాజ్యము నెవ్వరి కిచ్చిన నీయవచ్చును. (కొంతతాళి నింపాదిగ) కాని నిమిజనకవంశమున జనియించినధర్మావతారమగు మహాప్రభువు శాస్త్రశిష్టాచారకులాచారములకుఁ బ్రత్యక్షవిరుద్ధముగ ప్రవర్తించునా ?

రాజు:—ప్రవర్తింపము. ముమ్మాటు సెలవిచ్చుచున్నారము. మాచే మాకులమున కపకీర్తి రాఁగూడదుసుమా!

ఆత్మా:—శాస్త్రశిష్టాచారము లటుండనిండు. కులాచారమనుచున్నారే! అది యేమిటి?

మంత్రి-సర్వా:—మీరీ రాజ్యమునకుఁ గ్రొత్తవారు. మొన్నమొన్న వచ్చినవారు. కనుక నీరాజకులాచార మెఱుఁగరు. వీరిప్రపితామహులకాలమున నిట్టి యవస్థయే తటస్థింపఁగా మేము మనవిచేసినప్రకారమే జరిగియున్నది.

రాజు:—ఔనౌను. చర్చలు చాలు. వేయేల? సర్వంసహాదేవిగర్భవాసమునఁ బుట్టుకుమారుఁడే యువరాజు కావలసినవాఁడు. ఇది మాసమ్మతమును, సర్వజనసమ్మతమును, మాకులాచారమును గూడ నై యున్నది.

మంత్రి-సర్వా:—నిమివంశప్రదీపకులకు సదృశవాక్యము లివియే.

రాజు:—ఆత్మానందులుగారు! ఏమనుచున్నారు?

ఆత్మా:—ప్రభువుచిత్తము. (అని మంత్రిసర్వానందులఁ గోపముతోఁ జూచుచున్నాఁడు. వారు చిఱునవ్వు నవ్వెదరు.)

రాజు:—(నిర్మలచిత్తతో)నీ వేమనియెదవు?

నిర్మల:—శ్రీయేలినవారి దివ్యచిత్తమునకు విశదముకాని దేమున్నది?

రాజు:—దేవీ! చింతపడకు. నీ కేకీర్తిలోపమును కలుగదు. ఇది మంచి మంగళసమయము. ఆనందభరితురాలవై యుండుము.

సర్వం:—చిత్తం ఆర్యపుత్ర! తమకరుణ సంపూర్ణముగనుండ మంత్రిసర్వానందులవారి యనుగ్రహమును గలయు, నాకేమి లోపము?

రాజు:—కిరీటమును ధరియించుశిరమునకు బాధ యెక్కువయనియు హాయితక్కువయనియు నీవును నెఱిఁగియేయున్నావు కదా! నీచెంతనే నేనుండవలసినసమయ మిది. కాని కొన్నిరాజకార్యము లనివార్యములై కనిపెట్టుకొనియున్నవి. ప్రస్తుతము సెలవు పుచ్చుకొందునా?

సర్వం:—చిత్త మార్యపుత్రా! (అని లేవఁబోవుచున్నది.)

రాజు:—ఉపచారము గూడదని ముందే చెప్పితినిగదా! నీవు లేవఁగూడదు. (అని కూర్చుండఁబెట్టును.) నిర్మలచిత్తా! అతిజాగ్రత్తతోఁ జూచుచుండవలెను సుమా!

నిర్మల:—చిత్తం మహాప్రభూ!

రాజు:—మంత్రీ! మనము వెళ్లుదము.

మంత్రి:—చిత్తం మహాప్రభూ!

మంత్రి - సర్వా:—దేవిగారికి సమస్తసన్మంగళములు అతివేగముగ నవుఁగాత!

(రాజు మొదలగువారు నిష్క్రమించుచున్నారు.)

సర్వం:—నిర్మలచిత్తా! చూచితివా? ఆర్యపుత్రుని ప్రేమాతిశయము.

నిర్మల:—ఔనౌను. దక్షిణనాయకులందఱును ఈలాగనువారే. కార్యములోఁ దెలియవలెను.

సర్వం:—నీకు దోషముందే దృష్టి. చింత వలదు. కీడేమియు రాఁబోదు.

నిర్మల:—అందఱును గోరవలసిన దదియేకదా!

(అందఱును నిష్క్రమించుచున్నారు.)

ప్రథమాంకము—ద్వితీయస్థలము.



(కరటకసిద్ధాంతి యిల్లు.)

కరటక:—ఎక్కడఁ జూచిన నగరమంతయు మంగళవాద్యఘోషపూరితముగ నున్నది. వాదిత్రగీతారవంబులు చెలఁగుచున్నవి. వేదవిదుల స్వస్తిపుణ్యాహవాచనంబులు వినఁబడుచున్నవి. వీనికిఁ గారణమేమై యుండవచ్చును?

సర్వా:—(ప్రవేశించి) సిద్ధాంతిగారు! ఏల యిక్కడ నున్నారు?

కరటక:—మఱి యెక్కడికి వెళ్లమనెదరు?

సర్వా:—నగరునకు. బ్రాహ్మణోత్తములందఱును అక్కడ దోఁచుకొనుచున్నారే.

కరటక:—నిమిత్తము?

సర్వా:—సర్వంసహాదేవిగారికిఁ బుత్త్రోత్సవ మాయెను. మీకుఁ దెలియనే లేదా?

కరటక:—తన్నిమిత్తమే కాఁబోలు నీమంగళవాద్యఘోషములు! వాదిత్రగీతారవములు! స్వస్తిపుణ్యాహ[illegible]ంబులు!

సర్వా:—ఔను! మీ రేల యిక్కడనే యున్నారు?

కరటక:—రాజుగా రానందమగ్నులై యున్నారేమో?

సర్వా:—ఔనండీ! మీ కేమపేక్ష లేదా?

కరటక:—ఉండినమాత్రమున?

సర్వా:—రాజుగారు భూగోదానాదిషోడశమహాదానములు, దేవాలయములయం దభిషేకాదులు విశేషముగ జరుపుచున్నారుకదా! ఏదేని లభించునే పండితులకు సమ్మానములు కావించుచున్నారు. చెఱసాలయందుఁ బెద్దకాల మనేక[illegible]ంబడి పొగులుచున్న వారిని చెఱనుండి విడిపించుచున్నారు. కార్యస్థానముల కన్నిటికిని రెండుదినములు విశ్రాంతి యొసఁగుచున్నారు. రాజపరిజనులందఱకును మూఁడుమాసముల[illegible] [illegible]ముగ దయచేయించిరి. ఇట్టి మహాసమయమును మీ రేల నిర్లక్ష్యము చేయుచున్నారు?

కరటక:—ముష్టిపల్లి అగ్రహారమునకు బ్రాహ్మణార్థమునకై వెళ్లియుండి యిపుడే వచ్చినాఁడను.

సర్వా:— కుబేరునియిల్లు కొల్లపోవుచుండఁగా [illegible]రమదరిద్రునకుఁ బంచాంగమ్ము దొరకినదఁట. ఆరీతిగ [illegible] మీ రీసమయమున బ్రాహ్మణార్థమునకై వెళ్లుట. అదియు [illegible]ల్లి అగ్రహారమునకు.

పోయినది పోనిండు. ఇప్పుడైనను నగరునకు వెళ్లండి. ఇంకను సమయము మించిపోలేదు.

కరటక:—నేను వెళ్లలేను ఆత్మానందులుగా రిప్పుడిక్కడికి వత్తురు.

సర్వా:—ఆలాగా! అయినసరి. మీకిద్దఱకు వ్యవహార మేమయిన నుండ వచ్చును. నేను సెలవుపుచ్చుకొనెదను. (స్వగతము) వీరిద్దఱును చేరి కుట్రచేయవలెను గాఁబోలు! చాటున నుండి కనుఁగొని యెద (ప్రకాశముగ) ఇదిగో వారు వచ్చుచున్నారు. (అని నిష్క్రమించుచున్నాఁడు)

(ఆత్మానందుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

ఆత్మా:—ఏమండోయి సిద్ధాంతిగారు! ఎక్కడకి వెళ్లిపోయినా రీసమయమున?

కరటక:—ముప్పిపల్లిఅగ్రహారమునకు బ్రాహ్మణార్థమునకై వెళ్లియుంటిని. మీరు నిరీక్షించుచుందు రని వేగముగా వచ్చితిని.

ఆత్మా:—ఈసమయ మేమి? బ్రాహ్మణార్థమునకు వెళ్లుటేమి?

కరటక:—ఏమిచేయను? బ్రాహ్మణకృత్యముకదా! ఇపుడు వచ్చినలోప మేమి? మీదయమాత్ర ముండవలెను.

ఆత్మా:—మీ రీసమయమున నుండినయెడల నేమాత్రమైనను లాభించి యుండును. సమయము మించిపోయెను. నాదయ యున్న నేమి? ప్రస్తుతము లాభకరముగ నుండునని తోఁపలేదు.

కరటక:—ఆలాగున తలఁపవలదు కాని మీరు నిరీక్షించుచుండినసమయము తటస్థించినట్లున్న దే.

ఆత్మా.—తటస్థించెను గాని, మనప్రయత్నములన్నియు విఫలమవునేమో?

సర్వా:— భగవంతుఁ డాలాగే అనుగ్రహించుఁగాక!

కరటక:—ఏల? సర్వంసహాదేవికిఁ బుత్రోత్సవమాయెను. రాజన్నలో ఆనందసాగరమగ్నుఁడై యున్నాఁడు. ఇంతేగా?

ఆత్మా:—అంతనిర్లక్ష్యముగ ననుచున్నారేమి? నగరులో నిదివఱకు జరుగుచుండుకోలాహలము మీకెఱుక లేనటులున్నది?

కరటక:—కొంచెమే తెలియును. సర్వానందుఁడు వచ్చియుండి యీ క్షణమే వెళ్లిపోయెను. అతఁడు వెళ్లి వెళ్లకముఁనుపే మీరు వచ్చితిరి. రాజు అనేక దానాదులు చేయించుచున్నాఁడు. మీరేల రాలేదు అనెను.

సర్వా:—ఇదిగో! ఉన్నాను. మీకుత్ర కానిండు.

ఆత్మా:—రాజుసంతోషము వాచామగోచరమై యున్నది. కోశ మంతయుఁ గొల్లపోయినటు లాయెను.

కరటక:—సహజమే. అయిన మనపన్నాగమునకుఁ జోటులేదేమో? మీప్రయత్నమునకు భంగమే.

ఆత్మా:—భంగమన్న భంగమా! ఏమనను. మగపిల్లవాఁడు పుట్టుటయే మనపన్నాగమును ముప్పాతికపాలు ధ్వంసపఱిచెను. నాకు మతి పోయినది.

సర్వా:—ఉండినఁగదా పోవుటకు?

ఆత్మా:—నా కిదమిత్థమని తోఁపకున్నది.

కరటక:—తొందరపాటు వలదు. జాతకచక్ర మెవరైన వేసిచూచిరా?

ఆత్మా:—ఆశుంభుం డున్నాఁడే ఆస్థానజోస్యుఁడు. సుబ్బాభట్టుసిద్ధాంతి. వాఁడు వ్రాసియున్నాఁడు. ఇదిగో జన్మపత్రిక (అని యందించుచున్నాఁడు.)

కరటక:—(కొంతసేపు చక్కఁగఁ జూచి) ఓహోహో! ఏమిజాతకమండీ! ఇట్టిజన్మపత్రిక నాజన్మములోఁ జూడలేదుసుమండీ! సాక్షా దర్జునుఁడు పుట్టినవేళను బుట్టియున్నాఁ డీకుమారుఁడు. వీనిఁ గన్న వారు కదా తలిదండ్రులు! ఈకుమారుఁడు విజయునికన్న సాహసిగను ధీరుఁడుగను సత్ప్రవర్తనగలవాఁడుగను ఉండును. ఇతఁడే నిమిత్తులతిలకుఁడు. ఇట్టిజాతకమును జూచుటయే గొప్ప కన్నుల పండువు.

సర్వా:—నిక్క మొక్కింతయు నొకప్పుడు దాఁగదుగదా!

ఆత్మా:—(ఆత్మగతమున) నాగతి వెలిపింపఁబోయి తా వెలిచినట్లే అయినది (ప్రకాశము) మీయుత్సాహము వారందఱిదానికంటెను జతుర్గుణముగ నున్నదే! నాగతియేమి?

కరటక:—ఏమిచేయను! ఉన్నదున్నట్లు చెప్పుచున్నాను.

ఆత్మా:—అలా గనరాదు. ఏదైన యుక్తి చేయవలెను. లేనిచో నా ప్రతిజ్ఞ వ్యర్థమగును. చిన్నరాణీగారిబాధ సహింప నాతరము గాదు.మీకు నాకు అందఱకు ఆమహాత్ముఁరాలు ఘాతకలిగించును.

కరటక:—(మరల శ్రద్ధతో జాతకమును చూచి) ఏమిచేయుటకును దోఁపకుండ నున్నది. ఈజన్మపత్రికనుబట్టి పనిచేయ నెంతమాత్రము పట్టులేదు. కాని (అని ఆలోచించును.)

ఆత్మా:—ఏల ననుకుచున్నారు?

సర్వా:—ఇదివఱకు మనపని బాగుగనేయున్నది. ఆ "కాని" అను మాటమాత్రము మంచిదికాదు.

ఆత్మా:—కాని. అన్నారుకదా! వెనుకఁ జెప్పవలసినది చెప్పండి.

కరటక:—పితృకారకుఁడు ఒకపిసరుబలహీనుఁడై యున్నాఁడు. దానిచే నేమికీడును రాఁబోదు.

ఆత్మా:—ఆపిసరునుబట్టి మనపనిని సాధింపవలెను. ఆపిసరుతో నేనొక పిసరు కలిపెదను.

కరటక:—అదేమి?

ఆత్మా:—రాజుగారి కిపుడు దృష్టిలోఁ గొంచెము లోపమున్నది. కారణ మేమో చెప్పలేను. మీపిసరు నాపిసరు ఈరెండును గలిపిన మనకేమయిన ఫలించునా?

కరటక:—మఱియొకటి నాకుఁ దెలియవలెను. రాజుగారిమన స్సెట్టిది! దృఢమైనదేనా?

ఆత్మా:—కానేకాదు. తనదేహస్థితినిగుఱించి యెవరేమన్నను నమ్మును. ముఖ్యముగా నామాట యీయంశములో వేదవాక్యమే.

కరటక:—సత్యమేనా యిది ?

ఆత్మా:—సత్యం సత్యం ! పునస్సత్యమ్ !

సర్వా:—ఇదియే వచ్చినయనర్థము.

కరటక:—అయితే సభాష్ ! మనకార్యము కరస్థమైనదే.

ఆత్మా:—ఏలాగండోయి ?

కరటక:—పితృకారకుఁడు కొంచెము బలహీనుఁడని నేనన్నానుగదా ! రాజుగారి కిపుడు దృష్టిలోఁ గొంచెము లోపమనియు వారికి మనఃస్థైర్యము సున్నయనియు, మీరన్నారుకదా ! ఈరెంటినిబట్టి రాజుగారీశిశువును జూచినయెడ, నతనికి దృష్టిహాని కలుగునని చెప్పి మనపనిని నెఱవేర్చుకొందము.

ఆత్మా:—ఈమాటలచేతనే మనపని యేలాగు నెఱవేఱును శాబూ?

కరటక:—గత్యంతరములేదు. కనుక దీనితోనే మనపనిని సాగించుకొనవలయును.

ఆత్మా:—బాగుగాని, పనిసాగునా ?

కరటక:—తప్పకుండ సాగును. రాజునకు మనఃస్థైర్యము లేనందున,నీమాటలు వినిన, అతనికి దృష్టిహాని కలుగుట సిద్ధము. మనఃకాయముల కంతటిసంబంధమున్నది. వేనునననుగలవారి కైన శిరోగము వచ్చుననిచెప్పినను, ప్రత్యక్షహేతువులు లేకపోయినను, వారా మాటలునమ్ముదురు. ఆరోగముసుఁ బాటిల్లును. వారివారిమనస్సు పోలికను గనుఁగొని తనపనిసాగించుకొనుటే జ్యోతిషికునివ్యాపారము. సత్యమే జ్యోతిషికుఁడు పలుకును ? ఒకప్పుడు పలికినను వినువారెవరు ?

ఆత్మా:—చాలబాగుగనున్నది. నేను జోస్యుఁడను గాను. కనుక నీకిటుకు నాకెఱుకలేదు. కాని చాలామెలఁకువతో రాజుగారిచెవి నీమాటలు పడఁజేయువలెను. చాలాప్రొద్దాయె. వెళ్లిపోదము రండి. (ఇద్దఱును నిష్క్రమించుచున్నారు.)

సర్వా:— అనర్థము మూఁడనున్నది ఇఁకఁ గర్తవ్య మెద్దియో తోఁపకయున్నది. ఇప్పటికార్యములఁ జూడఁజూడ, వీరిప్రయత్నము లన్నియుఁ గొనసాగుననియే తోఁచుచున్నది. కరటకసిద్ధాంతి చెప్పి నవన్నియు నిక్కమే. వీరందఱిమనస్తత్వము నెంతబాగుగ నెఱిఁగి యున్నారు. వీరికి తేనిమనస్సు లెస్సగాఁ దెలిసియున్నది. ఇఁక మన మాట లెక్కకు రాఁబోదని తోఁచుచున్నది. జన్మమెత్తినవారికి మేలో కీడో యేకాలమం దెద్ది రావలెనో అది రాకతప్పునా? తప్పదు. తప్పదు. ఇప్పుడు సర్వంసహాదేవిగారికి ఇడుమపాటు రానున్నది. అయినను కటకటా! ఆమె నిర్దోషురాలు. సాధ్వీశిరోమణి. వీరో యెంతో దారుణకర్మములఁ గావింప నొడిగట్టియున్నారు. కాని, వీరిదురూహలు అపాయకారులుగాకుండుటకుఁ దగినసదుపాయములు మంత్రితో నాలోచింపవలెను. ఆస్వామిద్రోహి ఆత్మానందునికి ఇందఱువిరోధులుండియు, వానియన్యాయోద్యోగముల నాఁపలేకయున్నారే! ఇదిగదావింత! లోకమునందు నైల్యరహితమగు సౌశీల్యమును, అనవద్యమగు విద్యయును, అనన్యసాధారణమగు విక్రమమును, నిరపాయమైన యుపాయమును గలిగి పరోపకారార్థమై జన్మమెత్తినవారికి సయితము పలుమారులు ఇక్కట్లు వచ్చుచున్నవి. ఇది అటుండనిండు. నీతిదప్పి, చదువులేక, మూఢులై, సిగ్గుచెడి, సదా స్వప్రయోజనముకొఱకే దుర్మంత్రపరాయణులై, సత్యములైన పనులుమానుకొని, ఇటుఅటు తిరుగులాడుచుండువారు ఎంతో యుచ్ఛ్రాయదశయం దున్నారుగదా! ఇది వారివారి జననకాలమహిమమేకాని వేఱెద్దియుఁగాదు. ఇట్లే సర్వంసహాదేవి భక్తిశ్రద్ధావిశ్వాసాదిసద్గుణములచేత నొప్పియుండియు, ఆమె కేమో రారాని యిడుమపాట్లు ప్రస్తుతము వచ్చునని తోఁచెడిని. మంచిది. వానిని బరిహరింపఁదగినవాఁడు మంత్రియు, నేనే. (అని నిష్క్రమించుచున్నాఁడు).

ప్రథమాంకము—తృతీయస్థలము.



(సర్వంసహాదేవిగారిమహాలులో నొకగది.)

[సర్వంసహానిర్మలచిత్తలు డోలయందు బిడ్డఁ డగు
విజయు నుంచి యూఁచుచుఁ బాడుచుఁ
బ్రవేశించుచున్నారు.]

రాగము - భైరవి.

జయజయ శ్రీమధురేశపుణ్య
జలజాతసమనేత్ర నృపవరేణ్య
భయపరాజయహీన భద్రవదన
భారతీవిగ్రహ. ॥ విహారడోలామ్ ॥

దివ్యగుణసాగర దినకరాభ
దీనజనమందార సౌమ్యశోభ
భవ్యకరమృదుభాష భక్తపోష
భామినీసంతోష. ॥ విహారడోలామ్ ॥

సర్వం:—చెలీ! మహారాజుగా రిచ్చటి కేతెంచి చాలకాలమాయెనే! మన చిరంజీవి విజయుఁడు నవ్వుట, ఒదిగిలఁబడుట మొదలగు ఆటలను వారుగదా చూచి ఆనందింపవలయును! ఇట్లు వారు మఱచియుండుటకు హేతువేమో నీకుఁ దెలియునా?

నిర్మల:—(ఆత్మగతముగ) ఈమెతో నిజ మెట్లు చెప్పవచ్చును? శ్రీ రామా! నిరపరాధుల నేల యిట్లు కాఱియఁ బెట్టుచున్నావు? (ఇంతలో బిడ్డఁడు ఆవురని యేడువఁగా ఇద్దఱును పాడుచున్నారు.)

రాగము - తోడి. తాళము - చాపు.

పల్లవి. జోరన్న నిదురపోర, జోజోరన్న నిదురపోర

చరణము. చిలుకలుశారికలు శృంగారముగను
పలుకుచు రక్తిగాఁ బాడుచునున్నవి. ॥ జోరన్న ॥

పాలు ద్రాక్ష తేనె పంచాదారయుఁ గూర్చి
చాలినయంతయు సామి నీకిత్తు. ॥ జోరన్న ॥

వజ్రాంగి రత్నాంగి వైడూర్యమకుటము
వజ్రసమాస్త్రాల వరుస నీకిత్తుర. ॥ జోరన్న ॥

(అంతట బిడ్డఁడు ఊరకుండఁగ.)

సర్వాం:—ఏమిచెలీ! బదులుమాట చెప్ప వేమి?

నిర్మల:—దేవిగారు! మహారాజులుంగారికి ఒంట్లో కులాసాగా లేదని వింటిని.

సర్వాం:—అకటా! జ్వరమా? మఱేమైన నలఁకువయా? నా కేల తెలియఁజేయకున్నారు? నే నేమి తప్పుఁజేసితిని? శుశ్రూషఁజేయ నశక్తురాలనై యున్నాననియా? ఎవ్వ రేమిపరిచర్యలు చేసినను, నేను దగ్గఱలేనినాఁడు నాకుఁ దృప్తియింతయు లేదు. ఈలో నీవు వారియొద్దకుఁ బోయి అక్కడివర్తమానములనుఁ దెలిసికొని వచ్చెదవా? చిన్నరాణి సైతము దగ్గఱ లేకపోయెనే! ఆమె కీవర్తమానము తెలిసినయెడల నెంత చింతించునో!

నిర్మల:—(ఆత్మగతముగ) ఈమె యేమో యింత నిర్మలముగ మాటలాడుచున్నది. వారన్ననో ఏమేమో చేయుఁదలఁచియున్నారు. ఈమెయదృష్ట మెట్లున్నదో?

సర్వాం:—ఏమిచెలీ! అన్నిటికి నూరకున్నావు? నీ విటులుండుట చూడఁగా నామనస్సేమో ఆతంకస్ఫురిత మగుచున్నది. కలిగినది కలిగినట్లు చెప్పుమునుమీ! మహారాజుగారికి నామీఁద నేమైనను ఆగ్ర

హామా? నామాట అటుండనీ. నాయట్టిస్త్రీలు నాయక్కలు వారికెందఱు కావలసినను ఒకత్రుటికాలములో దొరకుదురు. అయినను అనన్యాదృశుఁడయిన తనబిడ్డనిమీఁద నేమైన నాగ్రహామా? వీఁడు శుద్ధబ్రహ్మస్వరూపుఁడే! ఇంతేగాక, వీఁడు లోకోత్తరమైన లగ్నమందు జన్మించియున్నాఁడు. వీఁడు ప్రాయము రాఁగారాఁగా గొప్పపరాక్రమశాలిగను, సాహసికగను, ఆత్మకులతిలకుఁడుగను కాఁబోవుచున్నాఁ డని మిక్కిలి కుతూహలించుచుండిరే. ఆకుతూహల మేమాయెను? అవియున్నియు నటుండనీ. వాస్తవముగ వారి కేమైన సంకటమా? నామనస్సు చాల నల్లాడుచున్నది సుమీ! ఏమైనను శాంతి చెప్పుము.

నిర్మల:—దేవీ! నాకేమియు విశదముగాఁ దెలియదు. అయినను మహారాజుగారికి కంటిలో నేమో యుపాధి కనిపించియున్న దని మాత్రము వినియుంటిని. మంత్రిగారును సర్వానందులుగారును తమసన్నిధికి రావచ్చునా యని యడుగనంపఁగా విజయము చేయవచ్చు నని చెప్పిపంపితిని. వా రిప్పుడే వత్తురు. వారు రాఁగానే అన్నియు తేటపడును.

సర్వం:—అట్టులా! చాల మంచిది. వీరు మనకు దొడ్డఆప్తులు గదా! కొన్నిదినములకుఁబూర్వము మహానుభావుఁడగు నాయాత్మానందుఁడు చిన్నరాణిగారిప్రేరణవలన మహారాజుగారికి నాపై నాగ్రహముఁ బుట్టింపఁగా, అప్పుడు యథార్థమును బయటఁ బెట్టి ఆయాగ్రహమును తీర్చినవారు వీరేకదా? చెలీ! వీరి రాక మనకు మంగళసూచకమే! (ఇంతలో బిడ్డఁడు సుఖముగ నేడ్వఁగాఁ బోవుచున్నారు.)

రాగము - ఆనందభైరవి. తాళము - జంపె.

లాలి శ్రీవిజయులాలి - శ్రీభీమరాజసుగుణితనయ లాలీ
లాలి మజ్జీవలాలి - సకలజనరమ్యముఖచంద్రలాలీ.

కోమలాకార! జో! జో! నిఖిలారి భీమదోర్దండ! జో! జో!
తామరసనయన! జో! జో! కామినీకామావతార! జో! జో!
లాలినిద్దురపోవురా! నాయన్న యేలనీ వేడ్చెదవురా?
మాలిమిమెఱయవచ్చి నాచన్నుఁ బాలుత్రాగుదువు లేరా!

(అని బిడ్డని నెత్తికొనఁగా బిడ్డఁ డేడ్పు చాలించి నవ్వుచు కేకలు వెట్టుచుండఁగా చూచి) వీఁ డేసుమ్మా! వీఁ డసాధ్యుఁడుగా నున్నాఁడు. అఱకడఁ బెట్టుకొనఁగా నే నవ్వుచున్నాఁడు. నేల విడిచి నంతట నేడ్చుచున్నాఁడు. నాతండ్రీ! నా యనుఁగు బిడ్డా! నా ముద్దుపట్టీ! నా బంగారుకొండా! నా చిన్నినాయనా! (అని పలు తెఱఁగుల ముద్దులాడుచుండును).

కంచుకి:—(ప్రవేశించి) దేవిగారు! మంత్రిగారును, సర్వానందులు గారును విజయము చేసి తమయాజ్ఞకు వేచియున్నారు.

సర్వం:—చాల సంతోషము. రమ్మను.

మంత్రి - సర్వా:— (ప్రవేశించి) మహారాణిగారికి సర్వసత్ప్రార్థనలు సంసిద్ధి నొందుఁగాత! కుశలమా?

సర్వం:—తమబోఁటిమహనీయుల యనుగ్రహ ముండఁగా కుశలమున కేమికొఱఁత?

సర్వా:—(ఆత్మగతముగ) ఇఁక నే చూడవలెను.

సర్వం:—దయచేసి కూర్చుండవలెను. (ఇద్దఱును కూర్చుండఁగా)నిన్నటి రాత్రి నే నొక కలగంటిని. అది చిత్రవిచిత్రముగ నుండెను.

మంత్రి-సర్వా:—దయచేసి సెల విప్పవలెను.

సర్వం:—మాచిరంజీవి విజయుఁడును నేనును ఏదో యొకవిదేశమును గూర్చి పోయి, అచ్చటినుండి వాఁడు రమారమి పదియాఱేండ్ల వయస్సువాఁడు కాఁగా నే స్థానాంతరమునకుఁ బోయి, అక్కడఁ బెక్కుసాహసకృత్యములను చేసి, అశ్రుతదృష్టపూర్వములును

అప్రమేయములును, అద్భుతములును నగు కొన్నిరత్నములను కొనివచ్చెను. తదనంతరము కొంతసడికి మనుష్యసంచారము లేని యొకానొకప్రదేశమునకు మరలఁ జని, అచ్చట పడరానిపాట్లు పడి, సుదుర్ఘటము లగు పెక్కు కార్యములు సాధించి, పిదప సుఖముగా తనయిల్లు చేరెను. ఇది నాకలయొక్క రూపు.

సర్వా:—ఇవన్నియు త్వరలో జరుగఁబోవును కాఁబోలు! ఈబిడ్డఁడు గొప్పసాహసి గాన సప్పరస్త్రీరత్నములను బట్టుకొనివచ్చునేమో!

మంత్రి:—స్వప్నావస్థయందు జరుగువ్యాపారములు విశ్వాసపాత్రము లగునా? అవన్నియు పైత్యవికృతిఫలములు.

సర్వం:—అట్లనరాదని తోఁచుచున్నది. కొన్ని వేళలలో స్వప్నావస్థలు సైతము చరితార్థము లగుచున్నవిగదా!

సర్వా:—మహారాణిగారు సెలవిచ్చునది వాస్తవమే. కాని తమకు సైత మిక్కట్లు వచ్చునా?

సర్వం:—అదేమి? తాముగూడ నిట్లు సెలవిచ్చుచున్నారు? సుఖదుఃఖములు కావడికుండలు. వెన్నెలకు వెనుక చీకటి సకలలోకసామాన్యమేకదా!

మంత్రి:—అయినను! తమబోఁటిసజ్జనులుసైతము నగలఁ బొగులుట చూడఁగా నిది సృష్టిలోని యొకపొరపాటని తోఁచుచున్నది.

సర్వం:—నేను పొరపాటని చెప్పను. ఏల యనిన, భగవంతుఁడు పరమకారుణికుఁడని వేదవేదాంగము లుద్ఘోషించుచున్నవి. అయినను, ఇందులకుఁ గారణముమాత్రము నాకుఁ దెలియరాలేదు.

మంత్రి-సర్వా:—మహారాణిగారు కష్టము వచ్చునెడ నెట్లు లోర్చుకొందురో?

సర్వం:—నేనా! (కొంత ఆలోచించి) అదేమో. ఉపదేశముమాత్రము సుఖముగాని ఆచరణము కష్టమే. నేను వీరాగ్రేసరునిగర్భవాస

మునఁ బుట్టితినిగాని కష్టము రాఁగాఁ జూడవలెను. ఏమైనను స్త్రీ జాతిలోఁ జేరినదాననే కదా! నాజాతిస్వభావము తప్పునా? కాని యితరస్త్రీలకన్న ధైర్యవతిననిమాత్రము తలఁచుచున్నాను. అనుభవమునఁ జూచుకొనవలయును. నా కిప్పు డేమో కడుపులోఁ ద్రిప్పుచున్నది. కొంచెము రసాయనమును సేవించివచ్చెదను. సఖీ! వెంటరమ్ము. (అని లోపలి కిద్దఱు వెళ్లుదురు.)

సర్వా:—మంత్రిగారు! మహారాణిగారిచిత్త మెంతనిర్మలమైనదో చూచితిరా?

మంత్రి:—ఇట్టిమహాత్మురాలితో ఆక్రూరవ్యాపార మెట్లు చెప్పవచ్చును?

సర్వా:—చెప్పకున్న గతియేమి? మనము చిత్రగుప్తునివలెఁ బుట్టి యున్నారము. మనవ్యాపారము బొత్తిగా క్రూరమనియుఁ జెప్ప రాదుగదా! గొప్పప్రమాదములనుఁ దొలఁగించుటకుఁగదా యీపనికి మనము పూనుకొనియున్నాము!

మంత్రి:—ఔనౌను. తాము సెలవిచ్చినది వాస్తవమే. కొంచెము మనఃక్లేశము గలుగునని తలఁచి వెనుదీయుదుమేని యెడలేనికీడు మూఁడును. ఇంతియగాక యిఁకను మనము మసలరాదు. అర గడియకు రాజునొద్దకుఁ బోవలయును.

సర్వా:—మహారాణిగారు వచ్చినతోడనే అధైర్యమును మాని స్పష్ట ముగ మనవిచేసి యన్నియంశములుఁ బరిష్కరింపవలయును సుమా! (మహారాణి వచ్చుచున్నది.) రసాయనమును సేవించితిరా?

సర్వం:—సేవించితిని గాని నాకేమో యిట్టిదని చెప్పనలవిగాని చిత్త వికారము కలుగుచున్నది.

సర్వా:—చాలప్రొద్దుపోయెను. పోవలెను. దేవిగారు! సెలవు దయ చేయించవలయును.

సర్వం:—వర్తమాన మేదైన నున్నయెడల సెలవియ్యవచ్చునే!

సర్వా:—దేవిగారు వీరాగ్రేసరుని సుపుత్రికగదా! ధైర్య మెప్పుడును విడువఁజనదు.

సర్వం:—ఇది నాకిప్పుడే తగిలినది. నాసంశయము సహేతుకమే. శ్రీరాముఁడున్నాఁడుగదా! ధైర్య మవలంబించియుండెదను. యథార్థమును దెల్పవచ్చును.

సర్వా:—అన్నిటికిని మేమున్నారము. భయమెంతమాత్రమును వలదు. దృఢముగా నమ్మవచ్చును. (అని చేరఁబోయి చెవిలో చెప్పుచున్నాఁడు.)

సర్వం:—అహాహా! నాస్వప్నము నిజమాయెనుగా! (అని మూర్ఛిల్లుచున్నది. అందఱునుఁ బరిచరించుచున్నారు.)

నిర్మల:—మహారాణిగారు! తామే యిట్లయిన మాగతి యేమి? కొంచెము తాళుకొనవలెను. తాళుకొనవలెను.

మంత్రి-సర్వా:—దేవిగారు! తాళుకొనుఁడు. తాళుకొనుఁడు.

సర్వం:—(లేచి)

రాగము—ముఖారి. తాళము—చాపు.

పల్లవి. ఇందుకాపుట్టించితి, శ్రీరామ నన్నిందుకాపుట్టించితి.

అనుపల్లవి. కందర్పకేళికిఁ గరణముగాఁజేసి
నిందలఁబడుటకై సుందరిజాతిగా. ॥ నిందుకా ॥

చరణము. పతియే పితరులని పతియే ధనమని
పతియే దైవమని పతియే సర్వమని
వ్రతముఁబట్టిన, గర్భవతి సీతాదేవికి
గతిని గల్పించిన ఘనుఁడ వీవే కదా!. ॥ ఇందుకా ॥

మంత్రి:—దేవిగారు! నే నొకటి చేయఁదలఁచియున్నాను. అట్లు చేసిన యెడల త్వరలోనే అన్నిటిని సమకూర్పవచ్చును.

సర్వా:—దేవిగారు! చింతవలదు. ఇంతలోఁ గీడేమియు రాఁబోదు.

నిర్మల:—మహారాణివారితో నేనుకూడ వెళ్లిపోదును. వారి నెడఁబాసి యొంటిగా నొకనిమిషమైన నుండఁజాలను.

సర్వం:—స్వామీ! బిడ్డఁడు పుట్టినతోడనే మహారాజుగారు అపరిమితానందమునొంది యేమేమో చేయించిరే! ఇప్పు డేల యీ బుద్ధి? వారు స్వతహా లోకోత్తరులే?

మంత్రి:—వారికిఁ గలిగిన దృష్టిలోపమే యిందులకుఁ గారణము.

సర్వం:—ఇందులకా యింతటి క్రౌర్యము? హా! దేవ!

రాగము – ఎఱుకులకాంభోజి.

అలరులకన్నను మృదువై
యలవజ్రాయుధముకన్న నతికఠినంబై
యిల లోకోత్తరులమనం
బులు వెలయును, వానిఁగానఁబోలు నెవరికిన్.

స్వామీ! నామట్టుకు నా కిసుమంతయుఁ జింతలేదు. పరబ్రహ్మమునకు సమానమై నిరపరాధియైయున్న యీ శిశు వేమిచేసెను?

సర్వా:—బిడ్డని వదలిపెట్టి తమరుండఁగూడదు సుఁడీ! తమకు దెలియనియంశము కాదుగదా!

నిర్మ:—ఔను దేవిగారు! బిడ్డఁడన్యులయొద్ద నుండఁగూడదు. ఎవ్వఁడో పరమచండాలుఁ డింతపనికిఁ దెచ్చెనేకాని మఱేమియుఁగాదు. ఇంతటివా రెంతటిపాపమునకైనను బూనుదురు.

మంత్రి:—దేవిగారు! సఖి చెప్పినదేసరి.

సర్వం:—నిజమే. అయిన నొకరి ననసేల? మనపాప మిట్లు ఫలించెను.

నిర్మల:—ఇట్టిమంచిస్వభావముగలవారికిని ఇట్టికష్టము వచ్చెనుగదా!

సర్వం:—సఖీ! ఈశిశువును ఆఘోరారణ్యమున నెట్లు కాపాడవచ్చును? (కొంచె మాలోచించి) ఈచింత లేల? "అడవి రక్షలేని యబలుండు వర్ధిల్లు, రక్షితుండు మందిరమునఁ జచ్చు."

మంత్రి-సర్వా:—దేవిగారు! విచార మెంతమాత్రమును వలదు! తమ పరువునకుఁ దగిన నగరొక్కటి నిర్మితమై సిద్ధముగ నున్నది. అన్ని కార్యములకు మే మిద్దరము సదా అతిజాగ్రత్తతో కనిపెట్టుకొని యుండెదము. నమ్ము నెనరుగల తమ సేవకులమనియే నమ్మునది.

కంచుకి:—(ప్రవేశించి) మంత్రిగారు! సారథి రథమును తెచ్చి కనిపెట్టుకొనియున్నాఁడు.

సర్వం:—అన్నియుఁ బోయినతరువాత నాకు రథముగూడనా? పాదచారిణిగాఁ బోఁగూడదా?

సర్వా:—దేవిగారి కేమియు లోపము లేదు. ముందును రాదు. ఎద్దియును పోలేదు! తాము రథమెక్కియే పోవలెను. కొద్దిదినములలో నన్నియు యథాప్రకార మవును. మా మాటలు విశ్వసింపఁదగినవి.

సర్వం.—నాదారిని నేను బోయెదను. మహారాజుగారికి కన్నులు కుదుర లేదుగదా! వారి నొకసారి కంటఁజూచి పోఁగూడదా? వారిమనసు వంటిది గాదే నామనసు; మజల నారిముఖారవిందమును జూచుట కిచ్చిపెట్టియున్నానో! (అని అర్థోక్తిని విలపించుచున్నది).

మంత్రి:—దేవిగారు తమ కేచింతయు వలదు! ఏకొఱంతయు రాఁబోదు. వచ్చినను మే మాపఁగలవారము. ఇపుడు రాజుగారినిఁ జూచుట లెస్సగాదు. తమక్షేమము నే కోరియున్నవారము గావున, మామన విని పథ్యముగా గ్రహించి ప్రయాణమై పదుండు. అన్నియు సిద్ధముగా నున్నవి.

సర్వం:—ఇప్పుడే తరలిపోవలెనని తమ యిష్టమా?

మంత్రి:—ఔను! ఇప్పుడే పయన మవుట లెస్స!

సర్వం:—ఆలాగా! సిద్ధముగా నే యున్నాను. (అని బిడ్డను ముద్దులాడి సర్వానందునిచేత నిచ్చుచు) ఇఁకఁ మీబిడ్డఁడే కాని నాబిడ్డఁడు కాఁడు.

మంత్రి-సర్వా:—(బిడ్డ నెత్తుకొని) ఈతఁడు మిక్కిలి ఖ్యాతివడయఁబోవు చున్నాఁడు, ఈతని కేవిధమయిన కొఱంతయు రాదు.

సర్వం:—వీనిని లెస్సగ దీవించి పంపుఁడు. (బిడ్డనిఁజూచి) నాయనా! చిరంజీవీ! వీరే నీ యిలువేల్పులు.

మంత్రి-సర్వా:—మాదీవనలతోఁ బని యేమి? చిరంజీవి జన్మపత్రిక లోకోత్తరమైనది. అదియే చాలును. కుమార! సర్వవిషయము లయందును విజయుఁడవయ్యె యుండుము.

కంచుకి:—(ప్రవేశించి) ఏలినవారు మంత్రిగారిని పిలుచుచున్నారు.

మంత్రి:—దేవిగారు! మేము సెలవు పుచ్చుకొనవలెను. తాము రథ మెక్కవలెను. చింత యొక్కింతయు వలదు.

సర్వం:—అట్లే చేసెదను. నన్ను మఱువఁగూడదు. కృప యుంచవలెను. అబలనుగదా నేను!

మంత్రి-సర్వా:—తమకు దాసులమై కనిపెట్టుకొనియున్నాము.

సర్వం:—(బిడ్డ నెత్తుకొని) నాయనా! నా ముద్దులమూటా! నా బహిః ప్రాణమా! రా రా నాపట్టీ! మనతలవ్రాత యిట్టున్నదిగా! (అని సఖిని వెంటఁబెట్టుకొని రథ మెక్కఁబోవుచున్నది)

(రాగము-కల్యాణి)

మంత్రి: ఆ కమలనాభ దేవి! కమలవాసప్రియ
కమలచరణయుగళ కమలవదన
కమలకాంతనేత్ర కమలమండితహస్త
కరుణతోను నిన్నుఁ గాచుఁగాత.

(రాగము-నాదనామక్రియ)

సర్వా:— ఆయురారోగ్య మైశ్వర్యం
విద్యావీర్యం యశోబలం

విజయుంచస్థిరందీయాత్
శ్రీనివాస స్సదాత్రవ.

(రాగము-నాదనామక్రియ) తాళము-ఆది.

ర్వం: — అంతఃపురములోని యానందములుఁబోయి,
అడవికేగనాయెగా-అనాథగా,
శ్రీ. శ్రీనివాసదేవ శ్రితపాలక ఈ
శిశువును రక్షింపుమా శివనొసంగి.

(అందఱును నిష్క్రమించుచున్నారు.)

కమలాపహరణము

ద్వితీయాంకము—ప్రథమస్థలము.

(మహారాజుగారి మహలులో దర్బారుమండపము).

[మంత్రి. సర్వానందుండు, ఆత్మానందుండు, ఆసనములపైని కూర్చుండియుండ, రాజకుమారులు రాజుగారిని చేంబట్టి తీసికొనివచ్చి ప్రవేశించుచున్నారు. అందఱు లేచినిలువంగా రాజుగారిని సింహాసనముమీంద‌ను కుమారులు కూర్చుండంబెట్టుచున్నారు.]

రాజు:—మంత్రీ!

మంత్రి:—చిత్తం దేవ.

రాజు:—సర్వానందులుగారు, ఆత్మానందులుగారు వచ్చియున్నారా?

ఆత్మా-సర్వా:—ఇదిగో వచ్చి సన్నద్ధులమై యున్నాము దేవ!

రాజు:—నేను సభకు వచ్చి యిప్పటికి రమారమి పదియాఱేండ్లాయెను గదా?

(అందఱు):—చిత్తం మహాప్రభూ! చిత్తం.

రాజు:—నా జీవితకాలములోని యింతకాలము వ్యర్థమాయెనుగదా! నేండును ఏదో యొకయంశము నందఱతోం జెప్పుకొనవలసివచ్చితని కాని, మఱియొండు కాదు. ఎడలేని జాగ్రత్తతో వినవలెను.

(అందఱు):—చిత్తము దేవా! సిద్ధముగా కాచుకొనియున్నారము.

రాజు:—ఇటమీంద నేను ఈలోకమునందు జీవించియుండుటచే రాంగల ఫలమేమి? నామట్టున కీప్రపంచ మొండియు లేనట్టులే! సూర్య చంద్రాదుల యుదయాస్తమయము లు మాకు లేవు. లతావృక్ష

గుల్మాదులు పుష్పఫలభరితమైయుంట నాకు లేవు. తక్కినవియు నెద్దియు లేదుగా? రాజ్యమేమో ఉన్నది. ధనకనకవస్తువాహనములును ఉన్నవి. బిడ్డలు నున్నారు. అన్నియు నున్నవి. ఇన్ని యుండ నేమిఫలము? నాకు లోకమున నుండునది గాఢాంధకారము ఒక్కటే. నా వెతల కేమందును? హా! దేవా? నేనెట్లు మనుదును?

మంత్రి:—దేవా! ధైర్యము దక్కియుండఁజనదు. మంచికాలము రాక తప్పదు. ఓర్పు మేలు.

రాజు:—మేలు కలుగవచ్చు ననుకోరిక యొక్కటి అందఱకును ఉండుటఁ బట్టియే యీలోకము నిల్చియున్నది. అది లేనినాఁడు లోకవ్యాపార మినుమంతయు జరుగఁబోదు. అయినను, నాపుట్టునకు ఆకోరిక యుండియు లేనియట్లే! ఆకోరికతోనే యిన్నిదినములు సరిపుచ్చుకొంటిని. కాని యిఁక నది వెఱ్ఱితనమే! గత్యంతరము కానరాదు. ఈశ్వరా! ఇట్టిదా నీయుత్సాహము! కటకటా!

సర్వా:—(ఆత్మగతము) స్వయంకృతాపరాధమున కెవ్వ రేమిచేయ వచ్చును?

మంత్రి:—దేవా! కోరిక వదలిపెట్టుట బాగుగాదు. ఎంతో దుష్కరములైన కార్యములు సైతము వేళరాఁగా నొక్కనిమిసములో సమకూరును. సర్వానందులుగారేమేమో ప్రయత్నములుచేయుచున్నారు.

సర్వా:—(ఆత్మగతము) సర్వానందునిమాటలే విన్నయెడల నింతదూరమే వచ్చియుండదు.

రాజు:—సర్వానందులుగారు! కోరికల బాధ యేమైనను గల్పింపఁగలరా!

సర్వా:—దేవా! ఇందు వ్యాధిమాత్రమే యున్న గొప్పకాదు. ఆధియుఁ గలసియున్నదే! ఇది సిద్ధులచేతనే కావలసినపనిగా నున్నది. అయినను ఆత్మానందులవా రేమిదలఁచియున్నారో?

రాజు:—ఆత్మానందులవారూ! వింటిరా! ఇందుల కేమిచెప్పుచున్నారు?

ఆత్మా:—(ఆత్మగతము) నాపనియేమో కొనసాగినది. ఇక నెట్లయిన నా కేమి? దృష్టి చెడిపోఁగా నేమి మునిఁగిపోయినది? (ప్రకాశముగ) నాకేమియును తోఁచలేదు దేవా!

సర్వానందుఁడు.ఆత్మానందుఁడు:—(ఆత్మగతము) ఇప్పుడు తోఁచునా? అనుకూల్యమున కేమియును తోఁచదు. ప్రాతికూల్యమున కన్నను, లేనివి కానివి అన్నియును తోఁచును.

రాజు:—తమవంటిమహానీయులు కృషిచేయుకున్న గతియేమిస్వామీ? ఇఁక నేమియున్నది? నాయునికి వ్యర్థము. నేఁడే ప్రాణత్యాగము చేయ నిశ్చయించియున్నాను. ఇది నాహితులతోఁ జెప్పిపోవల ననియే నేఁడు సభకువచ్చితిని.

సర్వా:—(ఆత్మగతము) ఇఁక నూరకుండరాదు. (ప్రకాశముగ) దేవీ! మనయింటి లోకసిద్ధుఁడు విజయము చేసియున్నాఁడు. ఆయన నాతో కొన్నియంశములు సెలవిచ్చియున్నాఁడు. అయినను వానిలో కొన్నిచిక్కు లున్నవి. అందులకు తెగింతుమేని అన్నియు ననుకూలమవును.

రాజు:—వారిని వేగ రప్పింపరాదా?

సర్వా:—నేను పోయి తోడ్కొనివచ్చెదను. అన్యు లెవ్వరు పిలిచినను వారు రారు.

రాజు:—అట్లైనఁ బోయిరండు. (సర్వానందుఁడు పోవుచున్నాఁడు)

మంత్రి:—దేవా! సర్వానందులుగారి ప్రయత్నము విఫలము కాదని తోఁచెడిని.

రాజు:—వారు కడుధీమంతులు. మనమేలు సర్వదా కోరుచుండువారు. కొన్నిసమయములయందు మనము వారిమాటలు వినకుంటిమి. అది వారికి మనస్తాపమును పుట్టించియుండవచ్చును.

మంత్రి:—మనస్తాప ముండునుగాని సమయమువచ్చినప్పుడు పట్టుపట్టి చూచుట అతనిస్వభావము గాదు. (అని ఆత్మానందుని క్రూరముగాఁ జూచుచున్నాఁడు.)

ఆత్మా:—(ఆత్మగతముగ) నే నిప్పు డేమియును చెప్పరాదు. నాకేమో చేటుకాలము దాపరించిన ట్లున్నది. (సర్వానందుఁడు సిద్ధుని వెంటఁబెట్టుకొని వచ్చి)

సర్వా:—(జనాంతికముగా) ఇదిగో! నేనేమి చెప్పియున్నానో అంతకు పైఁగా నొకమాటకూడఁ జెప్పఁగూడదు సుమా?

సిద్ధుఁడు:—(జనాంతికముగ) అట్లే కానిండు.

సర్వా:—దేవా! సిద్ధులు విజయముచేసియున్నారు. అందఱును లేచి నిలఁబడుదురు)

రాజు:—సిద్ధులవారికి నమస్కారములు. సిద్ధుల కాసనమిండు. (సిద్ధుఁడు కూర్చుండును.)

స్వామి! తమ రాకవలన నాగృహము పవిత్రమైనది. నాజన్మము సఫలమాయెను. ఇప్పుడు నావ్యాధిని పోఁగొట్టి నన్ను కృతార్థునిగాఁ జేయుట తమభారము.

మంత్రి:—సిద్ధులార! తా మెట్లు సెలవిచ్చినను చేయసిద్ధముగనున్నారము. దయచేసి మహారాజుగారివ్యాధిని పోఁగొట్టు నుపాయమును మాత్రము తమ రాలోచింపవలయును.

వజ్రుఁడు:—స్వామీ! వైవస్వతపురమునకు బోయిరమ్మన్నను, పోయి మరల రాఁగలవారము.

పరముఁడు:—ఇంద్రుని గూడ జయించి రాఁగలము.

భట్టుఁడు:—స్వామీ! సింహముపాలు తెమ్మన్నను తేఁగలవారము.

సిద్ధుఁడు:—ఓ రాజా! మీ కిట్టిపుత్త్రు లుండఁగా తక్కువేమి?

సర్వా:—(జనాంతికముగ) అబ్బబ్బా! వీరంద అసహాయశూరులే! ఉత్తరకుమారునికి వెనుక వీరే!—చేత కానివిధవలు.

ద్ధుఁడు:—నృపోత్తమా! ఇది స్వకృతాపరాధములలోనిది. దీనికిఁ జికిత్స చేయుట కొంతకష్టము. సెలవిత్తురేని అది పుట్టినదని వాక్రుచ్చెదను.

రాజు:—ఇంకు మాని చెప్పవచ్చును.

రాజపుత్త్రులు:—కష్టమనుమాట మాతోఁ జెప్పవలదు స్వామీ!

సిద్ధుఁడు:—అట్లైన వినుఁడు. హిమాచలమునందు కాంచనశృంగము మీఁద చిత్రసౌధ మనునగర మొకటి యున్నది. అందు, సౌధరాజ మొక్కటి, తిలోత్తమ యను పేరుగల యొక గంధర్వకన్యక కునికిపట్టై, వెలయుచున్నది. దానితోఁ జేరిన యారామ మొకటి యున్నది. అందు ఒకానొక సరోవరమునందు అనుదినము కమల మొకటి పుట్టుచుండును. తెల్లవాఱఁగనే తిలోత్తమ పడకనుండి లేచి, ముందుగ నాపుష్పమును జూచియే మఱియేవస్తువును కాని చూచుట వాడుక. ఒకవేళ, అది యక్కడ కనఁబడకపోయెనా ఆమె, నాఁడు కడుప్రమాదమును పుట్టించును. ఆమెకు పెక్కుర సిద్ధులు, గంధర్వులు, భూతములు, రాక్షసులు వశ్యులు. ఆమె సౌధమునకుఁ బోవుమార్గమున రాక్షసులు కావలియుందురు. ఆమె యింటిచుట్టును, కొందఱు యక్షులు కనిపెట్టియుందురు. ఆ కమలమునుకొనివచ్చి, తనుకంట నద్దినతత్క్షణమే సర్వవ్యాధులును వదలిపోవును. సెలవు దయచేయుండు పోయివచ్చెదను. (జనాంతికముగ) నేను వచ్చినపని అయినది. ఇఁక మసలఁజనదు. (అని నిష్క్రమించును.)

రాజు:—కుమారులారా! వింటిరా! ఏమియోచన కుదిరినది?

సర్వా:—(పరిహాసముగా) పీనోత్తములారా! ఎంతమాత్రమును కుసులక బహులుదేఱి కార్యమును సాధించుట మేలు. మీచేతఁగాని పని మెవ్వ రేమిచేయఁగలరు?

రాజపుత్త్రులు:—మహాప్రభూ! కొంచెము యోచించి మనవిచేసెదము దయచేసి అవకాశము కొంచె మియ్యవలయును.

రాజు:—అట్లే అవకాశమును ఇచ్చుచున్నాను.

(రాజపుత్త్రులు లేచి కొంచెము ముందునకు వచ్చి)

మూర్తి:—(జనాంతికముగా) తమ్ములారా! మీలో కుమరుపడ్డ యోచనేమి?

వజ్రుఁడు:—(జనాంతికముగా) ఇదేమన్నా! ఒక పెద్ద మహాంతకమును తెచ్చి పెట్టుకొంటిమి! నా వల్ల నేమియును గాదబ్బా!

పరముఁడు:—(జనాంతికముగ) అన్నా! నీకేమైనను పిచ్చిగలదా? మన మెక్కడ! యీపని యెక్కడ! ఎట్టి సాధనమును జెప్పునో, యెంత ద్రవ్యము వ్యయము చేయవలసియుండునో అనిమాత్రము తలంచి యుంటినే కాని, ప్రాణగొడ్డమైన యింతటిపనికి పూనుకొనవలసి యుండునని, నే నొకప్పుడును తలంచినవాఁడను కాను. ఇట్లు చెప్పునని యెవ్వరు తలంతురు?

భట్టుఁడు:— అన్నా! నాయనగారు దృష్టి చెడిపోవుటచే మన కేమికష్టము? నీవు రాజ్యపరిపాలనము చేయుచున్నావు! అది చాలును! లేదా రాజ్యమునపహీనము విడుతుము గాక! ఇంతటిపనికి పూనుకొనుటకన్న నేలవిడచి సాముచేయుట మేలు! ఒడలు విడచుట మేలు! ఇదేమిటి! మనమే బలాత్కారముగఁ బోయి మృత్యువువాత బలిగా పడవలసియున్నదే! బ్రతికి యుండినచో బలుసాకైన తిని జీవించవచ్చును గదా!

మూర్తి:—తమ్ములారా! మీరు ముందాడిన వీరవాదము లేమాయెను? ఇదియా పౌరుషము? మనశక్తికి మించియున్న యాపదను తొలఁగఁద్రోయ మనసు యుత్సహింపకుంటిమేని ఆ ముక్కటి నుతి యెవ్వరికో? అయినను దీని సాధింప గొన్ని యుక్తు లున్నవి. చెప్పెదను వినుఁడు. మనము యిప్పుడేమియును సన్నాహపడక సాధింపవచ్చెదమని చెప్పి యోగిసమక్షమున ప్రతిజ్ఞ చేయవలెను. పిదపఁ గర్తవ్యాంశములను నేను వివరించెదను.

అందఱు:—మంచిదన్నా! అట్లే కానిమ్ము!

సర్వానందుఁడు:— (రాజపుత్రులను చేరఁబోయి) రాజపుత్రులారా! ఏమియాలోచన జరిగినది?

మూర్తి:— స్వామీ! మీ సాహసకార్యములోని సాధకబాధకములనే యోచించి చూచినారము. ఇందులకు సాధకము లేమో ముందుగా

నున్నట్లు తోఁచుచున్నది, గాని తుట్టతుదకు మాకిది దుస్సాధ్య మని మే తోఁచెడిని. అయినను, మేమేమో తెగఁబడి దీని నెప్పాట సాధించివచ్చెదము.

సర్వా:—(పరిహాసముగా) మీరా! అసహాయశూరులే! పటమునందు చిత్రించియున్న రామరావణయుద్ధమును చూచినవారుగదా! మీ శౌర్యమునకు మేర యెక్కడిది? (ఆత్మగతముగ) అందఱును భంగ పాటు నొంది మరల నెల్లువచ్చిచేరుట నిక్కము.

(అందఱును రాజునొద్దకుఁ బోయిరి.)

సర్వా:—దేవా: దేవరవారిపుత్త్రులు సత్క్షణమే ప్రయాణమైపోయి కార్య మును సాధించికొని వచ్చెదమని ప్రతిజ్ఞచేయుచున్నారు.

రాజు:—పుత్త్రులారా! కన్నులుపోవుటచాలక బిడ్డలనుకూడ పోఁగొట్టు కొనవలయునా? ఈకార్యమా! కడుదుష్కరముగా నున్నది. మీ ప్రయత్నములను మానుకొనుఁడు! నాకేమో మిక్కిలి భయము కలుగుచున్నది.

భట్టుఁడు:—మహాప్రభూ! భయమువలదు. మేము సాధించివచ్చెదము.

వజ్రుఁడు:—మా తహతహను అడ్డపెట్టవలదు. నాయనా! సాధించియే వచ్చెదము.

పరశుఁడు:—సెన్నగా దీవించి పంపుఁడు. మేము విధిగా సాధించుకొని రాఁగలము.

మూర్తి:—నాయనా! ఈపనిని తుదముట్టించునంతటి ప్రయత్నములు చేసెదము. దయచేసి అనుమతించి పంపుఁడు.

సర్వా:—దేవా! మీరు చేయఁగలమేటిదిగనుక! చింతదక్కి పోనిండు.

రాజు:—నాకేమో అనుమానముగానే యున్నది అయినను మీరు ధైర్యముతో పలుకుచున్నారు గనుక జాగ్రత్తతో పోయి సుఖ ముగ మరలి జయశీలురై రండు. నేను మిగుల చింతాక్రాంతుఁడ నై యున్నాను. ఆత్మానందులవారు! పోదము రండు. సర్వానం దులవారు బిడ్డలయొద్ద కొంతవడకుండి వచ్చెదరా?

సర్వా :—చిత్తము దేవా!

ఆత్మా :—(ఆత్మగతముగ) వీరి కేమో గ్రహచారము చాలదు. నా మాటలు ఇపుడు సాగవు.

(రాజును, ఆత్మారాములును పోవుచున్నారు.)

మూర్తి :—స్వామీ! మేము పోయివత్తుము? దీవించి పంపుఁడు.

సర్వా :—రాజపుత్రులారా! నెమ్మదిగాఁ బోయిరండు. మీరు జయశీలురై వత్తురుగాక! (రాజపుత్రులు పోవుచున్నారు). నాపని యిది వఱకు లెస్సగానే యున్నది. ఇటమీఁదను కదా చూడవలెను. వీరిచేత నేమి కాఁబోవుచున్నది? ఏమియుఁ గానేరదు. ఎక్కడనో బైసిచెడి వీరు పోఁబోవుచున్నారు, ఇది నిక్కము. ఇఁక నేను మసలఁజనదు. శీఘ్రముగనే జరుగవలసిన కార్యములను జక్కఁబెట్టుకొనవలయును. విజయునికి తగిన సన్నాహములను కుదిరించవలయును. ఇతఁడు సాధించునని యేమో నాకు నిస్సంశయముగ దోఁచుచున్నది. (అని నిష్క్రమించుచున్నాఁడు.)

ద్వితీయాంకము - ద్వితీయస్థలము.

(సర్వాంగసహాయింట నొకగది).

(విజయుఁడును, సర్వాంగసహాదేవియును ప్రవేశించుచున్నారు.)

సర్వాంగసహా :—నాయనా! నా పట్టీ! నీవు వెడలిపోయిన పిదప నేనెట్లు జీవముతో నుండఁగలను?

విజయుఁడు :—అమ్మా! నీకు చింతయేల? సర్వమును సాధించుకొని నేను సుఖముగా వచ్చిచేరెదను. ఇందు నొక్కింతయును నీవు వగలఁబొగలవలదు.

సర్వంసహ :—లోకమున నిద్దరుముగ్గురు బిడ్డలుండఁగా వారిలో నొకఁడు విదేశగతుఁడైనను తల్లి యంతలంబొరియక తక్కినబిడ్డల మొగముల చూచుకొనుచు కొంతయూఁపాయాసను బొందును. అట్టిభాగ్యమేమా నాకు లేదాయెను. పోనీ. నా భర్తయైనను నాయందు చనవుగలిగియుండెనా పుత్రవియోగదుఃఖము కొంత నిస్తరింతును. దైవ మాభాగ్యమునుకూడ నాకు లేకుండఁ జేసెను. నీవె నాకు ప్రపంచమంతయు. నాసామీ! నీవు వెళ్లి పోఁగా నేనెట్లు ఓర్చుకొనియుందును?

విజయుఁడు :—అమ్మా! నీవుచెప్పినదంతయు వాస్తవమే. అయినను, నీవు రణవీరసింహునిదుహితవు. నేనట్టివాని దౌహిత్రుఁడను. సర్వంజయుని పౌత్రుఁడను. మనము ధైర్యమువలంబింపకపోతి మేని మనజన్మము వ్యర్థము. మనవంశమునకపకీర్తి సంఘటిల్లును సుమీ! అది యటుండనిమ్ము. క్షతిమునుండి యితరులను రక్షించువాఁడుగదా క్షత్రియుఁడు? అట్టి క్షత్రియుఁడుగాఁబుట్టి యితరులను క్షతములనుండికాచి రక్షింపలేకపోయినను, తనకే క్షతమువచ్చునో యని భయపడువాని జన్మమేల? నేను క్షత్రియ కులమునందుఁ బుట్టి నాకులధర్మమును నెఱవేర్పక పోయితినేని నా కులమున కశ్రేయోవహుఁడ నౌదునుగదా! తల్లీ! ఇంతేకాక, మనము పుట్టినదెక్కడ? మన యిప్పటియునికి యెక్కడ? మనము కేవలము జీవనాధారణమును శరీరపోషణమునే జేయుచు కాలయాపనముఁ జేయుచున్నాము. కూపకూర్మమువంటి యిట్టి మన జీవితమువలన రాఁగల ఫలమేమి? ఇట్టి మన మనుగడకంటె గిట్టుటయె మేలని నాకుఁ దోఁచుచున్నది.

సర్వంసహ :—నాయనా! ప్రాణమును నిల్పుకొనియుంటిమేని మన కెప్పటికైనను మంచికాలము రాదా?

విజయుఁడు :—అమ్మా! లోకమునందు ప్రతిపురుషునకును వాని జీవిత కాలములో నొక్కసమయము గలదు. అట్టిసమయమును నతఁడు లెస్సగా వినియోగించునేని చాలసుఖమును బొందును. కొంచె మజాగ్రత్తపడి దానిని పోవిడుచునేని యతని కెన్నఁడును సుఖము కలుగదు.

సర్వంసహా :—ఇది నిక్కమే!

విజయుఁడు :—కాఁబట్టి నాజీవితకాలములో నట్టిసమయ మిదియే యని యెఱుఁగుము. దీనిని వ్యర్థముగాఁబుచ్చక నేను పూనుకొన్న కార్యము నిపుడు సాధించితినా నాతండ్రిగారికి మనయెడల నున్న కోపము తీరును. మనవిపక్షులును శిక్షితులగుదురు. ఇంతియ గాక నేను బుట్టినపిదప నాతండ్రిగారికి విపత్తు దాపరినది వాస్తవమేకదా! మనము హేతువును విచారింపఁబనిలేదు. కనుక నట్టివిపత్తు తొలఁగ ద్రోయఁవలసినవాఁడను నేనుగాక మఱియొకఁడు కాఁడు. మఱియును, తల్లీ! కొండొకసమయమందు నే నొక తీరుగా నుండుటంజూచి "బిడ్డా! నీవేల యిట్లున్నావు?" అని నీవు పలుమాఱు అడిగియుండలేదా? అప్పుడెల్ల మనకు మంచికాల మెప్పుడువచ్చునో యని చింతాగ్రస్తచిత్తుఁడనై యుంటినే కాని యొండు కాదు. ఇది మనకుఁ నట్టికాలము గనుక దీనిని వదలఁ జనదు. తల్లీ! దయచేసి సెలవిచ్చిపంపుము. పోయి సర్వమును సాధించుకొని జయశీలుఁడనై తిరిగి వత్తును.

సర్వంసహా :—నాచిత్తమేమో యింకను భయపడుచునే యున్నది. నీ వేమో ధైర్యముగా మాటలాడుచుండుటం జేసి, నీవుచెప్పినచొప్పు ననే కానిమ్ము. అయినను, నాయనా! నీ వాపనిని సాధించివత్తు ననుట కేమి నిదర్శనము?

విజయుఁడు :—నా మనఃప్రవృత్తియే నిదర్శనము. మఱియు రాజ్యము గోల్పడి నిందల కొడిగట్టినతర్వాత నీబ్రతుకింకేల యని తలపోసి

తెగువకలిగి కార్యములను సాధింపదొరకొనుట యుక్తము. తెగువ యొక్కటి యుండిన నెట్టిపనినిగాని సాధింపవచ్చునుసుమీ!

(రాగము—దేవగాంధారి.)

క. కులరూపగుణద్రవ్యం
బులు, విక్రమపంతునంద భూవిదితములై
వెలయు, నవిక్రమునకు నివి
గలిగియు లేనటుల కుప్రకాశంబు లగున్.

సర్వంసహ:—మంచిది. నాయనా! పొమ్ము, భద్రముగా పోయి రమ్ము. పసివాడవుగావున తొందరపాటు దక్కి యతిజాగ్రత్త గలిగి ప్రవర్తింపుము. గ్రహచారముచాలక నీవు శత్రువులవలన క్షతమును పొందవలసినస్థితియుండునేని వానికి అభిముఖుడ వవుదువేకాని యింతయు పరాఙ్ముఖుడవు కాబోయెదవుసుమీ!

విజయుడు:—అమ్మా! చిత్తము. నీమాట క్షత్రియధర్మము నవలంబించి యున్నది. దానిని శిరసావహించి అట్లే నడచుకొనియెదను. చింతాశల్యము మాని నాకు సెలవిచ్చిపంపుము (అని నమస్కరించుచున్నాడు)

సర్వంసహ:—నాయనా! సామీ! నాజీవాధారమా! (అని లేచి విజయుని కౌగలించుకొని చెక్కిలి నొక్కి ముద్దుబెట్టి శిరము మూర్కొని) సురక్షితముగా బోయిరమ్ము.

(అని సెలవియ్యగా విజయుడు ప్రయాణమై పోవుచున్నాడు)

సఖి! నిర్మలచిత్తా! (అని గట్టిగా పిలుచుచున్నది.)

నిర్మలచిత్త.—ప్రవేశించి తొట్రుపాటుతో! ఏమేమి! మహారాణిగారూ!

సర్వంసహ :—(మిక్కిలి దుఃఖించుచు) మనబిడ్డఁడు వెడలిపోయెనా చూడుము.

నిర్మలచిత్త :—(నలుప్రక్కలు చూచి) వెళ్లిపోయినాఁడు, దేవి !

సర్వంసహ :—(డగ్గుత్తికతో) సఖీ ! వాఁడు పయనమైపోవునప్పుడు అవశకునముగా నేమియుఁ జెప్పరాదని యెంచి కొంతధైర్యముతోఁడ నటించితిని పోయిరమ్మని సెలవిచ్చితిని. ఇప్పు డెంతమాత్రము నాకు తాళిక లేదే ! నే నేమి సేయుదును ?

నిర్మలచిత్త :—మహారాణీగారూ ! మనకు చింతతో పనియేమి ? అతని కేకొఱంతయు రాఁబోదు. ఇది నిజము.

సర్వంసహ :—చెలీ ! వాఁ డున్నదాఁక నిది నాకు స్వర్గ మనుకొంటిని. వాఁడు పోఁగా నిప్పు డిది నిజమునైన యరణ్యముగా నాకుఁ జూపట్టెడు. హా ! నాబిడ్డా ! హా ! నాబంగారుసామీ ! (అని మూర్ఛిల్లును)

నిర్మలచిత్త :—మహారాణీగారూ ! ఓరట నొందుఁడు. (అని యుపచరించిన మూర్ఛ తెలియకయుండఁగా) హా ! ఈశ్వరా! హా! దేవా! నే నేమిసేయుదును? అబ్బబ్బా! ఇట్టి కష్టములను జూడనా నన్నుఁ బుట్టించితివి ? (అని యేడ్చుచు నుపచరించుచున్నది:— ఈలో సర్వానందుఁడు ప్రవేశించుచుండఁగాఁ జూచి) స్వామీ! రాణిగారి యుని కెట్టిదో కనుఁగొంటిరా ? (అని యేడ్చును).

సర్వానందుఁడు :—ఇంతటికి నన్నునని నినివలె కే శిక్షించి యుంటిని. కనుకనే యిప్పుడు నేనింతటికిని వచ్చితిని. రాణిగారికి అత్యాహితమేమియు రాలేదు. భయభ్రాంతి దక్కియుండును.

నిర్మలచిత్త :—హా ! హా ! ఇదేమాశ్చర్యము !

సర్వానందుఁడు :—రాణిగారి కేమియు లేదు. మహారాణీగారూ ! నేను సర్వానందుఁడను. దయచేసి తాళుకొనుఁడు. ఏమియుఁ గొఱత లేదు

సర్వంసహా :—(కన్నులు తెఱచి తిన్నగా గద్గదస్వరముతో) స్వామీ! మన చిరంజీవి అసహాయుఁడై విదేశములకుఁబోయి వెడలిపోయెనే! నే నెటు లోర్చియుండఁగలదానను?

సర్వానందుఁడు :—అయిననేమి? అతఁడేమీ అసహాయుఁడుకాఁడు. తన వంటివారిని పదుగురిని మోసి కాపాడునంతటి అద్వితీయవీరుఁ డని తెలిసికొనుము?

నిర్మలచిత్త :—అహ్హా! నాకనులలో పాలు పోసితివి స్వామీ!

సర్వంసహా :—ఏమైనను బిడ్డఁడుకదా స్వామీ!

సర్వానందుఁడు :—శ్రీరాముఁడు విశ్వామిత్రునివెంటఁ బోయినప్పుడు మనబిడ్డనికన్నఁ జిన్నవాఁడై యుండెనే?

సర్వంసహా :—వీఁడు సాధించునని తోఁచుచున్నదా స్వామీ!

సర్వానందుఁడు :—అందుల కెంతమాత్రమును సందియము లేదు.

సర్వంసహా :—నమ్మవచ్చునా?

సర్వానందుఁడు :—దృఢముగ నమ్ముఁడు, చింతిదకుఁడు. (ఊరిలో గరుడధ్వని వినరాఁగా) శకునము చూచితిరా?

సర్వంసహా :—స్వామీ! కృష్ణా!

(రాగము – నాదనామక్రియ.)

క. నీవేతల్లియు దండ్రియు
నీవే చుట్టంబు గురువు నీవే సఖుఁడున్
నీవే సర్వస్వంబును
కావుము నాసుతుని కృష్ణ! కారుణ్యనిధీ!

అన్నియు బాగుగనే యున్నట్లు తోఁచుచున్నవి.

సర్వా :—ఇంకను సందియమా? దైవదుర్విపాకము తీరవలసినకాలము సమీపించినది. చింతవాసి సుఖంబుగ నుండుట.

సర్వంసహా:—మంచిది స్వామీ? నిదుర కంట మూదలుచున్నది. సెల విచ్చెదరా?

సర్వానందుడు:—భాగ్యము సర్వమంగళా! మహారాణిగారిని జాగ్రత్తగా కనిపెట్టియుండుము.

నిర్మలచిత్త:—చిత్తం, స్వామీ! నాకదియొక్క వ్యాపారమేమున్నది? నేనామె వెంటనే నడిచియుండగలను.

సర్వానందుడు:—మంచిది అట్లే కానిమ్ము.

(అందఱును నిష్క్రమించుచున్నారు.)

కమలాపహరణము.

తృతీయాంకము - ప్రథమస్థలము.

(లలితనగరముతోఁ జేరిన కారాగృహము).

[మూర్తి, వజ్రుఁడు, పరముఁడు, భట్టుఁడు; ఒకఁడు కందులు విసరుచును, మఱియొకఁడు ఆకులు కుట్టుచును, మూఁడవవాఁడు, గంపలల్లుచును, నాలవవాఁడు ధాన్యము దంచుచును, ప్రవేశించుచున్నారు.]

(మూర్తితప్ప ముగ్గురును)

(రాగము - హిందుస్తానికాఫీ.)

ఇందుకాపుట్టించితి, యీశ్వరా! యిందుకాపుట్టించితి,
సుందరులగూడి సోకులన్నిపోయి, బందేశాలలోపడి, యీశ్వరా!
బవిసారనాయెనుగా.

అంతఃపురంబున నానందభరితమౌ,
కందర్పకేళిపోయి, యీశ్వరా! కందులు విసరనాయె.
ఉయ్యాలపైనుండి తొయ్యలులతోఁగూడి
సయ్యాటలుపోయెనే, యీశ్వరా! బియ్యము దంచనాయెనే.

మూర్తి:—తమ్ములార! అప్పుడే వద్దంటినే? వింటిరా! ఇప్పటి మనగతి చూడుఁడు?

వజ్రుఁడు:—అన్నా! మేమేమో మాగతికొలఁదిని చెడితిమి. నీవేలత గులుకొంటివి?

మూర్తి:—మీరుతగులుకొనఁగా విని, మిమ్ముల వదలింపఁదలఁచి వచ్చి

నేనును తగులు కొంటిని. మొదటనే యిట్టిపనికిఁ జాల హెచ్చరికయుండి
లేని యింతటి యిడుములపాలైతిమి గదా ?

పరముఁడు:—ఇప్పుడేమి ప్రమాదము వచ్చినది ? మనము క్షత్రియులము
కామా ? తిరుగఁబడి తప్పించుకొని యూరికేగుదము.

మూర్తి:—ఆహాహా ! మనక్షత్రియత్వము వట్టిమాట ! మన జన్మమేల?
తొల్లనా ? మనలో నొక్కఁడైనను ఆచిన్న పడుచును చతురంగములో జయింపనేరక పోయితిమిగదా ! క్షత్రియులమని పుట్టి
నారము గాని కలనైనను పోలికలనికిం జనియున్నాగమా ? తుదను
వేటాట యిట్టిదనియైన నెఱుంగుదుమా ? ఎప్పుడు నంతఃపురము
నందే ఆఁడువాండ్రంగూడి, జూదము, శృంగారవ్యాపారము
మొదలగువానితోఁ గాలముపుచ్చుచుంటిమి. క్షత్రియులందఱును
మనవలెనే యుందురేని, క్షత్రియనామమే అంతరించి యుండును
జుమీ !

భట్టుఁడు:—అన్నా ! పోయినవిపోనీ ! మనమిప్పుడు కొంతపరాక్రమమును
జూపుదము. అంతకుఁదప్ప గత్యంతరము గానము. (ఈలో కావలి
వాఁడు కడపటిమాటల వినుచువచ్చి మిక్కిలి కోపముతో)

కావలివాఁడు:—ఆలాగా ! పరాక్రమింపఁబోయెదరా? మంచిది ! రాజ
మానితో జబ్బాము. (అని పోవుచున్నాఁడు)

మూర్తి:—తమ్ములారా! మనలనేమో గ్రహచారమింతటితో వదిలినట్టు
కానము. మీనో రూరకుండదు. మీరు వాగ్వైర్యము, కారాగృహ
ములోఁ జూపఁజూపఁ గీకుమూఁడునే కాని, మేలేమో నెంత
మాత్రమును రాఁబోదు.

వజ్రుఁడు:—ఏమన్నా ! చాల భయపడుచున్నావు ?

పరముఁడు:—ఊరకుండుమన్నా! అందఱిని నేను ధ్వంసము చేసివేసెదను.

భట్టుఁడు:—అన్నా ! ఆ కావలివాఁడు మరల రానీ! చూడు నాదెబ్బ !

మూర్తి:—ఏల యీ వాగ్వైర్యము ? ఇదిగో వాఁడు వచ్చెను. మీ చేత
నైనదంతయుఁ జేయుఁడు ! ఏమో యనర్థము రానున్నది.

(ఈలోనిద్దరు కావలివాండ్రు సంకెళ్లను చేతపట్టుకొని ప్రవేశించుచుండఁగా వాండ్రనుజూచి జనాంతికముగ) శేషునాలా! అనర్థము వచ్చినది. వీరిముఖకళలు చూడుఁడు?

కావలివాండ్రు:—పెద్దలారా! మీ వీర్యమునకు కొంతమెచ్చి మా యజమాని మీపాదాలకు తోడాలంపించారు. దయచేసి తొడుక్కోండి.

(అని సంకెల నొక్కనికి వేయఁబోవుచున్నారు.)

మూర్తి:—(జనాంతికముగ) నామాట నిజమాయెనా? ఇప్పుడేమి చేయవచ్చును?

ముగ్గురు:—ఎవ్వరోయి, మీకీ బుద్ధిచెప్పినది? మేము రాజపుత్రులమని మీకుఁ దోఁచలేదా?

కావలివాండ్రు:—(నవ్వుచు) లెస్సగా తెలుసును! తెలిసెయే యీబహుమతి పంపించారు.

మూర్తి:—అయ్యలారా! కొంత ఓర్చుకోవలెను. మీరు శుద్ధమూర్ఖులు. దయతో నామనవి కొంతవినుఁడు!

కావలివాండ్రు:—మీరామూర్ఖులు? పెద్దశూరులే? వీరిని పూర్కేపోనివ్వరాదు.

(అని సంకెళ్లువేయ యత్నించుచున్నారు.)

ముగ్గురు:—అయ్యలారా! కొంచెము తాళుఁడు. (అని మిక్కిలి బ్రతిమాలుకొనుచున్నారు).

కావలి:—అందితే జుట్టు. అందకపోతే కాళ్ళు. మంచిది. మాకుబాగ యెరికె.

(అని సంకెళ్లు తగిలించుచున్నారు.)

(ఇంతలో లలితావిజయులు ప్రవేశించుచున్నారు.)

లలిత:—ఇచటఁ జేయు మనకేమి యున్నది? అంతఃపురమునకుఁ బోదము. రమ్ముసామీ?

విజయుఁడు:—ముద్దియ! ఇచట నలువురు రాజపుత్త్రు లున్నారంటివే! ముందుగా వారినిఁ జూడవలెను.

లలిత:—ఈపని సేఁతు చేయరాదా?

విజయ:—సుందరీ! మేలుచేతకు సేపనరాదు. ఎప్పటిమేలు అప్పుడే చేసి తీరవలెను

(రాగం- కేదారగౌళ)

గీ. సేపనకనేఁడె విను చాల రేగి, మేలు
చేయవలె, రేపుమాపునేఁ జేతు ననక,
చేసినదైనదో యని, మన చెంతఁ జేరి,
మిన్నకుండును మఱిలేచి, మిత్తి దాల్మి.

లలిత:—అట్లయిన నీచిత్తానుసారముగా వచ్చెదను.

ఈనలుగురే వారు. (అని రాజపుత్రులవంకఁ దిరిగి, అచ్చట కావలి వాండ్రు శృంఖలాహస్తులయి నిలువంబడియుండుటం జూచి విసుగుతో) ఏమిటోయి? ఇది?

కావలివాండ్రు:—చిత్తం స్వామి ప్రభు! యీనలుగురు పెద్దజగడపోతులుగా వుండారని యజమాన్లు వీరికాళ్లకు సంకెళ్లు తగిలించుమని సెల విచ్చిరి.

నలుగురు:—మహారాణీగారూ! మేము రాజపుత్రులము. ఈరీతిని మమ్మి క్కట్లకు లోఁబఱుచుట ధర్మముకాదు.

లలిత:— (కావలివాండ్రను జూచి కోపముతో) మాకేల దెలుపలేదు? ఇంతటితో చాలింపుఁడు. (అనఁగానే వెనుకతీయుచున్నారు.)

విజయుఁడు:—(జనాంతికముగ) ప్రియురాలా; వీరితో మనకేమిజోలి యున్నది? వీరో! రాజపుత్రులయియున్నారు. నేడు మనకు మహోత్సవము, గావున వీరందఱిని పోవిడుచుట లెస్స.

లలిత:—ఔనౌను! మంచిదే. నాప్రతిజ్ఞయునెఱవేఱినది. వీరిని విడిపించె దను. నీకునసమ్మతమేనా?

విజయుఁడు:—నాకు మిక్కిలి సమ్మతము. అందులకే యిందులకు రమ్మని నిన్నుపిలిచినది.

లలిత:—అట్లయిన వీరిని ఊరక పంపరాదు.

విజయుఁడు:—ఏమి చేయవలయును?

లలిత:—వీరు రాజపుత్త్రులుగాన వీరియంతరమునకుఁ దగినట్లు సన్మానించి, దారిబత్తె మిప్పించుటయే కాక, ఒక్కొక్కని వీఁపుమీఁదను ఒక్కముద్ర వేసి పంపవలెనని నాయభీష్టము

విజయుఁడు:—ముద్ర యేల? ప్రియురాలా?

లలిత:—సమయము వచ్చినపు డది పనికివచ్చును.

విజయుఁడు:—నీయిష్టానుసారముగాఁ జేయవచ్చును.

లలిత:—ఎవరాడ?

సేవకుఁడు:—చిత్తం ! మహాప్రభూ ?

లలిత:—మాకు వివాహమహోత్సవము నేఁడు జరగఁబోవుచున్నది గనుక, నాస్వామి యిష్టానుసారముగ దేవాలయములయం దభిషేకభోగాదులు, బ్రాహ్మణసంతర్పణము, భూగోదానాదిషోడశమహాదానములు, మొదలగుసత్కార్యములు చేయించునదియే కాక, నగరు సేవకులకందఱికిని మూఁడుదినములు రజాయిప్పించి, వారికి ఒకనెల జీత ముచితముగా నిప్పించునట్లును, ఈనగరవాసులందఱును ఉత్సాహము నవలంబించి యుండునట్లును చెప్పి, తుటుము వేయించుమని మామాటలుగా మంత్రితోఁ జెప్పుము.

సేవకుఁడు:—చిత్తం ! మహాప్రభు ! (అని పోవుచున్నాఁడు. అది విని మూర్తి మొదలగు రాజకుమారులు మిక్కిలియానందమునొందుచున్నారు)

లలిత:—(వారిని జూచి) రాజపుత్త్రులార! మీ కేమికావలయును?

రాజపుత్త్రులు—మీకృపవలన మాకన్నియు నబ్బియే యున్నవి. మమ్ము మాయిల్లుచేరనిత్తురేని అంతియే చాలును.

విజయుఁడు:—మీరు మీరాజ్యము వదలి యిక్కడకు వచ్చినందులకు కారణ మేమో?

రాజపుత్త్రులు:—మహారాజా! ఆ సిగ్గులచేటేల యడుగుచున్నారు !

విజయుఁడు:—సిగ్గులచేఁగా ! అటులయిన చెప్పనలను. (జనాంతికముగ) ప్రియురాల ! వీరిని చక్కఁగ జ్ఞాపకముంచుకొనుము.

లలిత:—హృదయేశ్వరా? ఏమి!

విజయుఁడు:—సమయమునను తెలుస్గింతును! అప్పుడు చెప్పెదను.

లలిత:—చిత్తం. ఎవరోయి యక్కడ ?

సేవకుఁడు:—చిత్తం మహాప్రభు!

లలిత:—ఈ రాజపుత్రులు నలుగురికిని వారివారి పరువుమేరకు దుశ్శాలువలును, ప్రయాణపుఖర్చులును, ఇప్పించుటయే గాక, వారికి కావలసిన సకల సన్నాహములు చేయించునట్లు మంత్రితోఁ జెప్పుము.

సేవకుఁడు:— చిత్తం (అని పోవుచున్నాఁడు.)

లలిత:—దౌవారిక !

దౌవారికుఁడు:—చిత్తం మహాప్రభు!

లలిత:—రాజాంగముద్రను చక్కఁగ కాలవేసియుంచితివా ?

దౌవారికుఁడు:—చిత్తం! మహాప్రభు! కాలవేసి తెచ్చియున్నాను. ఇదిగో! (అని లలితచేత నిచ్చుచున్నాఁడు.)

లలిత:—రాజపుత్రులారా! దయచేసియిటు రండు.

రాజపుత్రులు:—(జనాంతికముగ) ఇదేమొ గ్రహచారము సంభవించినదే ! (అని కొంచెము యోజించుచున్నారు.)

లలిత:—ఏల యోజన? వచ్చితీరవలెను.

రాజపుత్రులు:—(ఒకరిముఖ మొకరుచూచుచు) గత్యంతరము లేదు! (అని దగ్గరకుఁ బోవుచున్నారు.)

లలిత:—(వారి వీఁపుమీఁద ముద్రతో వాతవేయుచు) మీరు మీయూరికిఁ జక్కఁగ వెళ్లిపోయెదరా ?

రాజపుత్రులు:— ఇంతటితో వదలితిరేని తిన్నగఁబోయి మాయూరు చేరెదము

లలిత:—దౌవారిక !. సిరిసి మంత్రియొద్దకుఁ బిలుచుకొనిపొమ్ము.

రాజపుత్రులు:—మహాప్రభు! దయచేసి యింతటితో వదలఁగూడదా ?

లలిత:—మంత్రి మీకు సన్యాసము చేయునేకాని పేరు పేమియుఁ జేయఁడు. నిర్భయముగా పొందు.

రాజపుత్రులు:—చిత్తం (బ్రతికితిమి దేవుఁడా!) అని పోవుచున్నారు.

లలిత:—మన నంతఃపురమునకుఁ బోదము రమ్ము స్వామి!

విజయుఁడు—పదుము. అదిగో! చూడుము.

(రాగము, కల్యాణి)

క. సోముఁ డుదయించె నిదిగో
కాముఁడు పూవిల్లు బట్టెఁ గడుకోపముతో
నాముద్దియ! నీదయచే
నా మోదము మనకు వీరి యుల్లరిచేతన్.

తృతీయాంకము—ద్వితీయస్థలము.

(లలిత యంతఃపురము)

(లలితా విజయులు ప్రవేశించుచున్నారు.)

విజయుఁడు:—ముద్దులాఁడీ! ఇఁక మసలఁజనదు. దయతో సెలవిమ్ము.

లలిత:—ప్రాణనాయక! స్వామీ! నీ వేల పోవలెను? నాచెంతనేయుండ రాదా?

విజయుఁడు:—సుందరీ! ఇప్పటి నాకార్యము అనివార్యమని మునుపే నీతోఁ జెప్పియున్నానా? లేదా?

లలిత:—అదిసరియే (కొంత ఆలోచించి) కాని, నా ప్రతిజ్ఞ నెఱవేఱు నంతకు కురూపము, కులహైన్యము, కుబుద్ధి, కుప్రవర్తన, ఇట్టివి గలవాఁ

డు వరుఁడుగాఁ దటస్థించు నేమో యని చాల వెఱచుచుంటిని. అది పోయి, కులరూప గుణ ద్రవ్యంబులు గల యుత్తమోత్తమపురుషుఁడవు నాపుణ్యవశమున దొరకియు, నీవు ఒంటరిగా నన్ను విడిచి పెట్టి పోవలెనని చెప్పుటఁ జూడ, చేతికబ్బియు నోటికందని పండు చందంబున నున్నది. ఏమిసేయుదును ? ప్రాణనాయకా !

జయుఁడు:—ప్రాణేశ్వరీ ! నీప్రతిజ్ఞను నీవు చెల్లించుకొనిన ప్రకారము నాప్రతిజ్ఞనుకూడ నేను నెఱవేర్చుకోవలదా ?

లిత:—అందుచే నీకు రాఁగలదేమి ? నేనీరాజ్యమునకు రాణిగానుండ నీవెప్పుడు నానాయకుఁడవైతివో అప్పుడే యీరాజ్యము నీదైనది. రేపే యీరాజ్యపట్టాభిషేకము నీకు చేయించెదను. ఈసామ్రాజ్యమనుభవించుచు యథాసుఖముగ నాయొద్దనే యుండఁగూడదా?

జయుఁడు: —ప్రియురాల ! నీవు చెప్పినదంతయు వాస్తవమే ! ప్రతిజ్ఞ యొక్కటి లేకుండినయెడల నిన్నువదలి యొకనిమిషమైన నుండను. ఇప్పుడు అదితప్పుట యుక్తమా ? నెఱవేర్చియే తీరవలెను. మొట్టమొదట పట్టినపట్టును తుదముట్టసాగించుట గదా పౌరుషము? పట్టి యారంభశూరత్వము మిక్కిలి హేయము. మఱియు లోకములో పెద్దలు, పురుషులను ఉత్తములనియు, మధ్యములనియు, అధములనియు, అధమాధములనియు, నాలుగుతెగలుగా విభవించి యున్నారు. గంధపుచెక్క తానరిగియైనను అన్యుల సుఖింపఁజేయునట్లు తానుచెడియైన నన్యులకు క్షేమము గల్పించువాఁడుత్తముఁడు. పచ్చికగొని పాలిచ్చుపశువులవలె కృతప్రతికృతమును చేయువాఁడు మధ్యముఁడు; క్షుద్రజంతువులవలె అన్యులకు సదా కీడేచేయువాఁడు అధముఁడు; ఈఁగవలె తానుచెడియైనను అన్యులచెఱచువాఁ డధమాధముఁడు. వీరిలో నుత్తములు మిక్కిలి దుర్లభులు. అట్టివారిం జేరకపోయినను నేను మధ్యమకోటినైనఁ జేరవలదా ? ఇప్పటి నావ్యాపారము నాజనకప్రియు

క్తమయినది. ఈదివ్యాంగములు నాకు కల్పించి యీలోకము నందు నాకుఉనికి కావించినవారు నాతండ్రి గాదా? ఇట్టి మహోప కారమునకుఁ బ్రతిచేయ నాతరమా? కానేకాదు! అయినను, య థాశక్తి ప్రయత్న మేలయును చేయునియెడ నాజన్మమేల? నాకంటె పాపిమరియొక్కఁడుండునా? అది అటుండనిమ్ము! నాప్రతిజ్ఞ నెర వేర్పకతప్పితినా, నాతండ్రి ప్రాణత్యాగము సేయుటసిద్ధము. అంతట "అత్మావై పుత్రనామాసి" యను శ్రుతిప్రమాణము ననుసరించి నేను ఉండియు చచ్చినవాఁడనే అగుచున్నాను. ఇప్పుడు నాతండ్రికి వచ్చియున్నకష్టము సయితము నుత్ప్రియుక్తముగానే యున్నది. ఇట్టి హేతువులు దెల్పఁగావినియు నాకు పోకతీఱదని నీకుఁదోఁప లేదా? నీయుద్దేశ్యమును నీమామగారికి మేలుచేత యుత్యావశ్యకమే యనికదా యుండవలెను?

లలిత:—మహాస్వామి! నీవు మహాపురుషుఁడవు. నీవంటి శుద్ధమనస్కులు కలనైనను గానరారు. నీమాటలువిని నోరెత్తుట దుష్కరము. అయినను ప్రేమాతిశయమునుబట్టి కొంతకాలమువరకు నీవిరహ మోర్చియుండుట కడుదుష్కరముగ నుండును. కాని సామీ! నీవు దూరదేశగతుఁడవై నన్నొకవేళ మఱతువేమో?

విజయుఁడు:—ప్రాణేశ్వరీ! నీకేల యట్టి సంశయము?

రాగము - సావేరి. తాళము - రూపకము.

పల్లవి. మనసుదూరనూ
మగువయెడలు దూరమైన
మనసు దూరవా.

అనుపల్లవి. వనితామణి నీదుసర్వ నరరూపము హృదయమందు
ననపాయమై చెక్కఁబడియు ననుమానము లేలనీకు. ॥మన॥

చరణము. సరసులందు కుముదము, లం
బరమునందు కుముదేశుఁడు

గిరులనడుమ నెమళ్లు, జల
ధరమండలి జూచెటనో
అరవిందములు లిలలో, దిన
కరుడు లక్ష యోజనముల
పరమ సాన్నిధ్యపరిసఖ్య
మెఱఁగినా మన్నాముగదవే... మానసుదూరమా ॥

లలిత:—వాస్తవము. అయినను, (అని దీర్ఘోచ్ఛ్వసితో)

జయుఁడు:—ఏల యీ దీర్ఘోక్తి? ఇతర నాయికలవలలోఁ జిక్కుదునని యా యనుమానము

లలిత:—నీవు సాక్షాన్మన్మథ సమానుఁడవు. నిన్నుఁ జూచి అప్సరస్త్రీలు సయితము మోహావిష్టచిత్తలగుదు రే! నా ప్రాణేశ్వరా?

విజయుఁడు:—అయిన నేమి?

లలిత:—అట్టి మోహనాంగులను జూచినంతట ఒకవేళ నన్ను (అని యర్ధోక్తిగ.)

జయుఁడు:—నిన్ను మఱతునని తలంచుచున్నావా? అట్టి తలంపుదక్కుము. నాయకుఁడు దక్షిణుఁడే యైనచో నేక నాయికలయందు తుల్యప్రేమ కలిగియుండవచ్చును. అట్లు కానప్పుడు దక్షిణుఁడను పేరెటుల గల్గును?

లలిత:—అట్లయిన, నన్నెన్నఁడు మఱవవుగదా స్వామీ?

విజయుఁడు:—కాంతారత్నమా! సత్యము. నిన్ను మఱవనే మఱవను. నీ యట్టి లోకోత్తరనాయికను మఱచుట సాధ్యమా? అందులకు తార్కాణముగ నా జ్ఞాపకార్థము ఇదిగో, నా పటమును, నా యంగుళీయకమును నుంచుకొనుము. (అని వానినిచ్చుచున్నాఁడు.)

లలిత:—(వానిని భయభక్తి వినయపురస్సరముగాఁ గొని పలువిధముల ముద్దులాడుచు) చాలును! దయ మాత్రముండునేని సఫలజన్మయు, సఫలమనోరథయు నయ్యెదను. ఇవియే నా జీవాధారములు, నాయిలువేల్పులు, నా సర్వస్వము.

(విజయుఁడు నిష్క్రమించుచున్నాఁడు.)

లలిత:—(అతిచింతతో) నాహృదయానందుఁడు ఒంటరిగా నన్ను వదలి పెట్టి వెళ్లిపోయినాఁడు. ఇఁక నాకేమిగతి? దేవా! నేనుచేసిన తెలివిలేని ప్రతిజ్ఞచేత నేవిధమైన లోపమును రానియ్యక, అన్ని యంశములలోను అనన్యాదృశుఁడగు విభునిచ్చినావు. కాని, తత్క్షణమే వియోగమును కల్పించినావే! ఇంతేనానీకరుణ? అష్టవిధ నాయికలలో ప్రోషితభర్తృకయొక్క దుర్దశవంటి దుర్దశయెవరిదిగాఁగాదు. ఇఁక నాప్రాణేశుని వదనాంబుజదర్శన మెప్పుడు దొరకునో! అతని సుభాషితమెప్పుడు విందునో! నామనోభీష్టము దీర నతని కెపుడు పరిచర్యలు సేతునో! హా! విశ్వనాథా!

రాగము - నాదనామక్రియ. తాళము - రూపకము.

పల్లవి. ఏమి సేతు దేవ దేవ
ఎటులోర్తు నేనిఁక
నేమి సేతు దేవ దేవ

అనుపల్లవి. కామినినేనీ భూమితిలకుఁడౌ
సామినిఁ బాసి సహింపఁగలనా. ॥ ఏమి సేతు ॥

చరణము. ఒక్కనాఁడౌ పక్కనుండి యొంటరిగాఁ జేసెనే
మక్కువదీర నాచక్కని సామికి
మరిమరిముద్దు లెప్పుడిత్తునో ॥ ఏమి ॥

(అని నిష్క్రమించుచున్నది.)

కమలాపహరణము.

చతుర్థాంకము - ప్రథమస్థలము.

(హిమవత్ప్రాంతారణ్యము)

[విజయుడు బాటసారి వేషముతో ఖడ్గమును కేడెమును ధరించి ధనుష్పాణియై ప్రవేశించుచున్నాడు.]

(రాగము - ఛాయామనోహరి. ఆదితాళము)

రామ రామ సీతామనోహరా! రాకాశశిముఖ భక్తశుభకర!
కామితార్థ ఫలదాయక! కష్టరాక్షసనాశకసాయక!
నీమహిమపొగడ దరమా! నీపదమే గతినాకు బరమా!
ఏమియోజనుం గనివాంఛపనయ్య! ఎవరినిగతియని వేడనయ్యా!
పామరుడనై యీడువచ్చితి పయిచేత దెలియక మునినినొచ్చితి ॥రా॥

ఆహాహా! ఈప్రదేశ మెంతరమణీయము! ఇవిగో పర్వతములు! అవిగో చెలమలు, ఇచ్చటచెట్లు, అచ్చటసరస్సులు, వీనినన్నిం జేశము లెంతో మనోహరములుగనున్నవి. ఇచ్చట గుణత్రయమను వ్యవహారమునకొకింతయు బ్రసక్తిలేక శుద్ధసత్త్వైకమే వెలయుచున్నదని చెప్పవచ్చునేమో. సర్వసంగపరిత్యాగము జేసి తైలధారావచ్ఛిన్నముగ బరమాత్మునియందు మనసు జేర్చి తపమాచరించెడువారికిని, తృతీయాశ్రమనిష్ఠాగరిష్ఠులకును, సిద్ధయోగులకు తగినస్థలము. మఱియు నిట్టి రమణీయప్రదేశములందే అతికష్టులగురాక్షసులు నయనేము ననించుచున్నారనిరి. ఇడచుట లోకమున పెద్దగా

అన్నియంశములయందును పొందిపోసంగియుండుటకు తార్కాణముగానున్నది. (ఈలో భూమిపగిలి మారీచుండు బయలుదేరి)

మారీచుండు:—హాహాహాహా! ఎవడ్రా వాఁడు? నుం కానా బయ్యం లేక నా నుండుచోటికివచ్చాడు!

విజయుండు:—(ఆత్మగతమున) ఓహోహో! రాక్షసుండు అని యనున్నమాత్రానరాక్షసుండు ప్రత్యక్షమాయెనే! ఏంచేతు! ఇప్పుడు తొందరపడఁదగదు. నేర్పుమెఱయ ధైర్యమవలంబింపవలయును. అటుమీఁద శ్రీరాముఁడున్నాఁడు. (మారీచునిజూచి) ఓరిరాక్షసతాతా! నీ వుండుచోటికెవ్వరు రాకూడదా. వచ్చిననేమి? భయమేమి? ఎవరికి భయము? నీకానాకా?

మారీ:—ఓరోరి, పలుగాకిపలుకా! ఇది తిలోత్తమనగరికెళ్లే దారియని నీకెరికలేదా? మానిసిడెందైన మారీచుఁడన్నాడని యెరగవా. యిందాక యేమానిసిగాని తెగించి యీడ వచ్చిందిలేదు! నీ వెట్లొచ్చావురా?

విజ:—(ఆత్మగతముగ) ఇది తిలోత్తమ నగరికిబోవు త్రోవయట, నాపని యీడఁబోయిన తీర్థమెదురొచ్చినవచ్చినటులాయెను కాని యీ రాక్షసుని స్వాధీనపఱుపఁ దగిన సదుపాయము వెదక వలయును. (ప్రకాశముగ) ఓరిరాక్షసతాత! నీవు నాతో దెబ్బలాడితే నీకేకీడువచ్చునుజమా! ముందుగ నే నీకు దెలుపుచున్నాను.

మారీ:—ఓరి, కుర్రాడా! నా బొట్నవేలంతలేవునీవు. నీవానాకు కీడు చేసేవాఁడవు. నీమీసాలతో కూడ అంటిపండువలె నిన్ను మింగేస్తాను. చూడునాదెబ్బ.

విజ:—అలాగే చేతువుగాని వేలకి నామాట కొంతవినుము. అటుపై నీ వీర్యము జూపుదువుకాని. నీపేరుగలిగియుండిన రాక్షసుఁడు శ్రీరాముని బాణమువలన నేగతినొందెనో నీకెఱుకలేదా? ఆరాముఁడు నాయిలువేల్పు. ఆదేవుని ప్రార్థించిపాడెదను. అప్పుడు నాకుఁబ్రత్యక్షమౌను. ఇపుడు నేనాగ్నేయాస్త్రప్రయోగము సేతునేని నీవు భగ్గుమని మండిపోయి బుగ్గైపోదువుకాని రాముని యాజ్ఞలేకనే

నేవగని జంగనము. ఇదిగో నీవు నిరాయుధపాణివిగానున్నావు. ఆయుధములేని వానితో యుద్ధము జేయుట క్షత్రియధర్మమునకు విరుద్ధము; కనుక ఏదైన నాయుధము తెచ్చుకో. జగడము వేయుదము రారా.

మారీ:—(ఆ మాటలను విని చింతనొంది ఆత్మగతముగ) వీఁడెవఁడో గొప్పవాఁడు గానున్నాఁడు. రాముఁడు వీనికి ప్రత్యక్షమౌతాడట. దాని చూతము గదా. (ప్రకాశముగ) సరేరా, ఆయుధం తెచ్చుకొంటాను (అని చెట్టుచాటున నిలబడి విజయుని పాటను వినుచున్నాఁడు,

(రాగము-తోడి తాళము-ఆది.)

పల్లవి. దాశరథీ జయ దాశరథీ, దాశరథీ
అనుపల్లవి. నీ శరము యుండ నిశాచరులచే
గాసిపడుట యుచితము దెన్నఁడుఁగానమే ॥ దాశరథీ ॥
చరణము. [illegible] శిలవైతివి భూస్థలం శోధించ
[illegible] చాలించుకొంటివా
[illegible] సీవేగ [illegible]
[illegible] నేనేమి సేతురా. ॥ దాశరథీ ॥

మారీ:—(ఆకాశము చూచి) శిశువా భవ (అని వినిని భయముతో నాత్మగతముగ) [illegible] రావకొండుగా వుండవలెను. లేకపోతే యింత తెగువతో యీ నిశిరాత్రిలో యిక్కడికి వచ్చునా! (కొంత యాలోచించి) ఆగేనే రే! నావంటి వెఱ్ఱివెధవ యెవఁడైనవున్నాఁడా? [illegible] నాయన్న అన్నాడే పదహారు పదిహేడేండ్ల రాజకుమారుఁడొకఁడు మంచి నిశిరాత్రిలో నీచోటికివచ్చి నిన్ను బెదిరించునని [illegible] కల్లు [illegible] వానికి నేస్తంగావుండి వానికి కావలసిన [illegible] మూడునా. వాఁడే [illegible] త్తము [illegible] నాన్నమాట లిప్పుడు గ్నప్తికొచ్చింది. రాముడే వీనికి వరమిచ్చాడుగదా. వీనితో దెబ్బలాడితే నా [illegible] కూలిపోను

విజ.—రాక్షసతాగ, రాదెబ్బలాడుదము, ఆయుధము తెచ్చుకొన్నావా.

మారీ.—తెచ్చుకొన్నానుగాని, బాబు, మనకు దెబ్బలాట వద్దు, నేస్తంగా వుంటాం.

విజ.—(ఆత్మగతముగ) పనికొనసాగినట్లే, (ప్రకాశముగ,) ఓయితాత! నాకు చాలసంతోషము. ఎక్కడను స్నేహమేగొప్ప. కాని నీమాటనన్ను నమ్మినా?

మారీ.—సత్యం, సత్యం, వొట్టు. మాయబ్బతోడు.

విజ.—సరేకాని. నీవు నానేస్తుడు కదా. నేస్తమునకు లక్షణమేమి. సహాయముచేయుట కదా. నాకేమి సహాయముచేయుదువు?

మారీ.—నివేమి కోరినాచేస్తాను.

విజ.—చాలసంతోషము. నాకుమిక్కిలి ముఖ్యమైన పనియొకటియున్నది. అదినీవు చేసిపెట్టవలెను. నీకునమ్మకు లేకపోతే నేనే చేసికొందునుగాని నీవునేస్తము గనుక నిన్ను పరీక్షించుటకై ఆపని నీవలన కావలెనని కోరుదును.

మారీ.—నీవుగోరుపని నాకు దెలుసుగాని నీనోటెగుండా రానీ.

విజ.—ఆలాగా. నేనుగోరు పని నీకు చెప్పుటకు ముందే తెలిసినా మరి మరిసంతోషము తిలోత్తమనగరునకు నేను వెళ్లవలెను.

మారీ.—దానికై గదా నీవిక్కడికి వచ్చావు.

విజ.—అవును. నీవు గడుసువాడవే. నీ కేలాగు తెలిసినదోయి?

మారీ.—ఆప్రాసు యిప్పుడొద్దు. ఆనకగాని నీవుతిలోత్తమనగరుకెళ్లాలె, అదిముఖ్యమైనపని. దానికి గావలసిన సదుపాయమున్ని జేసిపెట్టుతాను నేనుచెప్పేదంత చక్కగావినుకో.

విజ.—చెప్పు ఆలాగే వినుకొనియెదను.

మారీ. —తిలోత్తమ చాలాగడుసుది, దానికి అనేకదెయ్యాలు దేవతలు సత్యం. దానియింటికి బహు వుషారుగా ఎల్లాలే. పగటిపూట యెల్లక, రాత్రిపూటయెల్లు. దానిసూస్తే నీకుమదిపోతుంది, అదితొంగొని వుండేటప్పుడెళ్లు. యీగుండను గట్టిగావుంచుకో, అదినిద్రపోతుండగా దీనిలో నొక్కపిసరుదానిపైచల్లు, అప్పుడు దానికిగట్టి

నిద్ర పట్టును. దానిచూడగానే నీకు మతి భ్రాంతిగా పోకమానదు, దానినీవుముద్దుబెట్టకమానవు. ఒకతూరి రెండుతూర్లు ముద్దుబెట్టితే వరవాలేదు. మూడోతూరి బెట్టితేనా అది టకీమని మేలుకొనును. నీకొంప మునిగిపోను, గనుక అది మేలుకొంటే, యీగుండలో శెనగ గింజంతతీసి నేలపై చల్లి వక తన్ను తన్ను, అప్పుడు పెద్ద కన్న మొకటి కలుగును, దానిగుండ నీవు పైకెళ్లిపోవచ్చును. అంతాబోద పడిందా ?

విజ.—చక్కగా బోధపడినది.

మారీ.—బాబు ! నీవుచాలాగొప్పోడు కాబోతావు. నీకుకొన్ని కష్టాలొచ్చునుగాని, కొసలో తేలిపోతువు. దేముడు నీపాలిటనున్నాడు యీడకొంతదవ్వున నాచెల్లియిడింబి వున్నది. దానికీ కతారిని చూపు. అది నీకు మరి కావలసినదంత చేసిపెట్టును. (ఆత్మ) అది వొట్టి వెఱ్ఱిముండ. వీణ్ని చూస్తే దానికి మతిపోకమానదు.

విజ.—తాత! నీవు రాక్షసతాతకావు, నాసొంతతాతవు (అని కౌగిలించుకొని) నీవునాకుఁ జేసినపరమోపకారమునకుఁ దగినప్రత్యుపకారము నేనుజేయలేను. నీకనంతకోటివందనములు. నాప్రత్యుపకారమిదే, సెలవు దయజేయించుము.

మారీ.—సుఖంగావెళ్లు, అన్నిగెలుస్తావు. (ఆత్మ) తిలోత్తమ వీనిదే, సందేహమేలేదు. (అని నిష్క్రమించుచున్నాఁడు.)

విజయుఁడు:— రాగము-శుద్ధబంగాళ, తాళము-ఆది.

పల్లవి. దేవదేవా, రామచంద్రా, ఏవారు నిన్నెఱుఁగగలరు.

అనుపల్లవి. నావశమఁజాయె నీరక్షకుఁడు, నీ
నామస్మరణ విశేషము చేతనే, దేవదేవా.

చరణము. నీపాదధూళి దగిలిననిమిషమె
పాపవిమోచనమాయె నహల్యకు
నాపన్నార్తుల బాఱిఁదోలి
కాపాడెదు బిరుదాంకుఁడవీవె. దేవదేవా.

(అందఱును నిష్క్రమించుచున్నారు.

చతుర్థాంకము - ద్వితీయస్థలము.

(తిలోత్తమ నగరుతోఁజేరిన యారామము.)

[తిలోత్తమ - మనోరమ - సుభాషిణి, వీరు పుష్పాపచయము చేయుచుఁ బ్రవేశించుచున్నారు.]

తిలోత్తమ.—సఖీ! సుభాషిణీ! పుష్పాపచయ ప్రారంభములో నావామ నేత్రముస్ఫురించుచున్నది.

సుభాషిణి.—సఖీ! తిలోత్తమా! ఈనిమిత్తము భవిష్యన్మంగళసూచకము.

మనోరమ.—సఖీ! తిలోత్తమా! పుష్పములు నీకు మిక్కిలి సుఖావహములుగదా!

తిలోత్తమ.—సఖీ! సుపుష్పములు, సుగంధములు, సుస్వరములు వీనియెడలఁ బ్రేమలేని పురుషుఁడే వ్యర్థుఁడు. స్త్రీసయితముండవలెనా?

సుభాషిణి.—సఖీ! సుస్వరముతోఁ పాడఁగా విని విసుగుచు, తలపోటెత్తినవారివలె, తలపట్టుకొని పాఱిపోవువారుకొందఱున్నారే!

తిలోత్తమ.—సఖీ! మనము గంధర్వస్త్రీలము. మనవ్యాపారములన్నియు సుమనోహరములని దిగంతవిశ్రాంతంబులై వెలయు. సంగీతాది శృంగారవ్యాపారములు మనకు జన్మసిద్ధములు. సర్వదా ఇవియే మన వ్యాపారములు-కాఁబట్టి, శూరులు ప్రాణములయినఁ బరిత్యజించి మనప్రక్కలం జేరుటకు సర్వప్రయత్నములు సేయుదురు. ఈహేతువులం బట్టి, నీవుచెప్పినట్టు మూఢవ్యక్తు లుండరని చెప్పవలసి యున్నది.

సుభాషిణి.—అట్టియిన నట్టివారులేరో?

తిలోత్తమ.—ఉండవచ్చును. కాని వారిని మనుష్యకోటిలోఁ జేర్పరాదు. వారిని క్షుద్రమృగములకుసాటి యనవచ్చును. ఏలయనిన, వజ్రమునకన్న కఠినమయిన మనస్సును సయితము కరఁగించునది సంగీతము. అట్టిసంగీతముచే ద్రవీభూతముగాని మనస్సుగలవారు,భూత

దయ, పశ్చాత్తాపము, కనికరము, మొదలగుగుణములులేనివారు కనుకవారు అన్నిక్రౌర్యముల కొడిగట్టుదురు. అట్టివారిని సుంతయు నమ్మరాదుసుమీ!

(రాగము - పాదనామక్రియ.)

గీతము దానును నేరక
గీతజ్ఞుల్గా ప్రివ్యముగను గీతము సేయం
బ్రీతిమెయి వినఁగ నొల్లని
ఘాతుకునిఁ మించుజీవ ఘాతుకుఁ డున్నే?

సుభాషిణి.—సఖీ! మనోరమా! ఈవిరజాజిపువ్వులను తిలోత్తమశరీరము నుజూడఁగా ఒకసంశయము పొడముచున్నది. నీవదితీర్పఁగలవా?

మనోరమ.—చెప్పుము చూచెదను.

సుభాషిణి.—మార్దవమునను సుగంధమునను విరజాజమేలా? తిలోత్తమ ఒడలు మేలా?

మనోరమ.—తిలోత్తమ దేహముస్వతః అతిమార్దవము గలిగి, సుగంధ వాహిగనున్నను, జాజులతో సరిపోల్పఁ బడినయెడల,జాజులే మేలని చెప్పవలసియుండును. ఎందుచేతనన తిలోత్తమయే ఈజాజులను పలుమారు తన కురులందు ధరించుచున్నది.

సుభాషిణి.—ఈహేతువును బట్టియే తిలోత్తమదేహమే మేలయినదని నేను తర్కించెదను.

మనోరమ.—అదెట్లు? సఖీ!

సుభాషిణి.—కురులు స్పర్శజ్ఞానశూన్యములయి, దేహమునకన్న కఠినం బులయియున్నవి. కనుక మన సఖి తనదేహము తత్కాఠిన్యమా ర్వఁ జాలదని తలంచి, ఆవిరులను తనకురులందు ధరించుచున్నది.

తిలోత్తమ.—సఖీ! సుభాషిణీ! నీవు అన్వర్థనామధేయవనుటకు సంశయ మేమి?

మనోరమ.—సఖీ! తిలోత్తమ! ఈజాజీతీఁగ యీ పారిజాతవృక్షముమీఁద నెట్లల్లుకొని యున్నదో చూడుము!

తిలోత్తమ.—(ఆత్మగతముగ) ఆహాహా! ఇట్లే నేనును ఉందునా! (అని పారిజాతము చేరువునకుఁబోయి అచ్చట జాజితీఁగనే స్తబ్ధముగాఁ జూచుచు నిలుచున్నది.)

మనోరమ.—సఖీ! తిలోత్తమా! ఇదిచూచి నీకుతోఁచిన దేమియులేదా?

తిలోత్తమ.—తోఁపఁదగిన దేమి? సఖీ! సౌదాంపత్యముగల స్త్రీపురుషులవలెనే యివి చేరి పెరుఁగుచుండుటంజూచి యమందానందభరితనై యున్నాను. ఇంతే!

సుభాషిణి.—సఖీ! మనోరమా! మనసఖి తిలోత్తమ యీ జాజి లతను అత్యాదరముతో నేలచూచుచున్నదో నీకు తెలియునా!

మనోరమ.—తెలియునుగాని నీయభిప్రాయ మెట్టిదో కొంత తెలుపుము! చూతము!

సుభాషిణి.—తెల్పెదనువినుము! ఎట్లు యీజాజిలత తనకనురూపమగు వృక్షరాజమును పొందియున్నదో అట్లుతానును తనకనురూపుఁడైన వరుని పొందవచ్చునని తలఁచి చూచుచున్నది.

మనోరమ.—అయినను తిలోత్తమను అడిగి తెలిసికొందము. ఏమనుచున్నావు? సఖీ!

తిలోత్తమ.—(చిఱునవ్వుతో) ఇవి యన్నియు మీమనోరథములు కాఁబోలును?

మనోరమ.—ఔను! సుభాషిణీ! ఔను! మన సఖి వట్టి ముగ్ధ! అజ్ఞాతయౌవనకూడ!

సుభాషిణి.—ఔనౌను! లోకములో స్త్రీలందఱు నిట్టియజ్ఞాతయౌవనలే! మనమేడయందున్న రతిమన్మథ పటమునుజూచి మనసఖి మొన్న నిట్టూర్పులు విడిచినది నీవుచూచితివి గదా? ఇది అజ్ఞాతయౌవనకులక్షణమో?

మనోరమ.—(తిలోత్తమనుచూచి) ఏమి సఖి? ఇందులకేమి చెప్పెదు నావు?

తిలో త్తమ.—(ఆత్మగతముగ) వీరుచెప్పినది వాస్తవమే! (ప్రకాశముగ) అదేమోయమ్మా! జ్ఞాతయౌవనయో అజ్ఞాతయౌవనయో నేనెద్ది యు నెఱుఁగనమ్మ! అయినను, యీమాటలు రసార్ణవసుధాకరమున చదివి మాత్రమున్నాను-అంతకుపయిని నాకేమియుఁ దెలియదు.

సుభాషిణి.— తెలిసినది తెలియనిది అంతయు రేపు, నెల్లుండిలోగాఁ దేట పడును. ఇప్పుడేలమాకు తొందర ?

మనోరమ.—అదెట్లు సఖీ ?

సుభాషిణి.—సఖీ ! మనోరమా ! ఈజాతిపారిజాతములఁ జూచి నీకేమి యుతోఁపలేదా ?

మనోరమ.—ఔను సఖీ! నీవు చెప్పినదిసరియే! (తిలోత్తమనుజూచి) సఖీ! తిలోత్తమా! రేపుమాత్రము మమ్ములను మఱచిపోకుమా!

తిలోత్తమ.—మీరేల నన్నిట్లు పరిహాసము చేయుచున్నారు ? నాకేమి యు తెలియరాదే ?

సఖులు.—పరిహాసముగాదు. సఖీ! మేముచెప్పినది వాస్తవమే. అదెట్లనిన: ఈజాతి పారిజాతములను నాటించినప్పుడు నీతల్లిచెప్పిన మాటలు నీకు ఇంకను స్మరణకు రాలేదేమొ? "ఈలతా పాదప మిధునము ఒండొంటితో లెస్స పెనంగుచు, సమకాలమునందే ఆకు లుకానరాక సుమభరితమైయున్నప్పుడు తిలోత్తమకు అనురూపవరప్రాప్తిని సూచించును." అని చెప్పుచు నామె దానిని నాటించె. ఆసందర్భమే యిప్పుడు తటస్థించియున్నది. అదిచూచి మామాట లేశము పరిహాసము కాదనుకో. ఇంతియెకాక, ఇంతకు కొంతము నుపు, నీవామనేత్రము స్ఫురించుచున్నట్లును చెప్పియున్నావు. ఇవి రెండునుతలపోసి చూడభవిష్యన్మంగళ సూచకములను నది నిస్సంశయము.

తిలోత్తమ.—(ఆత్మగతముగ) వీరిమాటనిజమే. అయినను, ఇదెట్లు తటస్థింపఁ బోవుచున్నదో ? ప్రయత్నమింతయుఁగానము. సర్వము భగవదాయత్తము కదా ?

మనోరమ.—ఏలసఖీ ! ఊరకున్నావు ? లజ్జచేతనా ? ఆనందముచేతనా
సుభాషిణి.—లజ్జచేతనే, మనకు అంతకన్న ఆనందము ద్విగుణము; సఖి సుఖమే మన సుఖము కదా ?
తిలోత్తమ.—(తలవంచుకొని) నాకేమియుఁ దెలియలేదు. మీరేమిచెప్పకొన్నను సరే.
ఇద్దఱు.—ఇప్పుడేల యీచర్చ? అంతయు అనుభవసిద్ధమయినప్పుడు తెలియవచ్చునుగా. సఖీ ! ఈతిన్నెమీఁదఁ గూర్చుండి పూలుగ్రుచ్చెదము. రా ! (అని అందఱును పుష్పహస్తలయి కూర్చున్నారు)
సుభాషిణి.—సఖి ! తిలోత్తమా ! భవిష్యన్మంగళసూచకముగ నొకపాటపాడుము ! వినెదము ! (తిలోత్తమ పూలుగ్రుచ్చుచు పాడుచున్నది.

రాగము - వసన్త. (చాపుతాళము.)

పల్లవి. అదిగాసుఖము, ఇల, నదిగాసుఖము.
అనుపల్లవి. మదికినింపగు, మగఁడు లభించుట. ॥ అదిగాసుఖము
చరణము. నారీరత్నమది, నాయకమణియతఁడు
వారిపూజా ఫల మెవ్వారికిఁ గలదనుట. ॥ అదిగాసుఖము

ఇద్దఱు.—సఖీ! తిలోత్తమా! నీమనస్సున కింపయిన వరుఁడు దొరకిన వానినీవెట్లు వర్ణింతువని ముందొకతేప మేము అడిగినందులకు నీవు ఒకపాటపాడి యున్నావుగదా. అది మిక్కిలి శృంగారముగనుండెను. మరల పాడెదవా ? వినఁ గోరెదను. ఆలో ఈపుష్పమాలిక నీజడలోఁ జుట్టెదము.(అనఁగా ఒక్కతె పుష్పహారము తిలోత్తమ జడకుచుట్టుచున్నది.) తిలోత్తమ పాడుచున్నది.

రాగము. కైకవసి - ఆదితాళము.

పల్లవి. వాచామగోచరమే, సఖియా
వగింపఁ దరమౌ నాని...

పల్లవి. భూచరులలో, ఖేచరులలో
భువనత్రయమున, సాటిలేనివాఁడే. ॥ వాచామగో ॥

చరణము. కమలాసనుఁడు, లోకములోని
కమనీయమగువస్తువులలో
కమనీయతమభాగములచేఁ
గలిగించిన కనులపండువే. ॥ వాచామగో ॥

షిణి.—అహాహా ! ఎంతరమణీయము ! ఇట్లుగావర్ణింపవలెను, ముఖము ఆపదార్థమునకు సాటి, కన్ను లీపదార్థమునకు సరి. హస్తము మఱియొకవస్తువున కెనయని యిట్లు సరిపోల్పఁగా నేమి సుఖము. నీవుచెప్పినదిగా మంచిపద్ధతి.

(ఈలో నేపథ్యంబున.) తిలోత్తమా !

రాగము - మోహన.

రంభాదుల గానమువిని
జంభారిప్రముఖదేవ సంఘంబీవ
త్సంభూతతృప్తితోఁ సం
రంభముతో, నిన్ను, సభకురమ్మనిపలికెన్.

త్తమ.—సఖులార!రండు. మనము సుధర్మకు పోయికీర్తిసన్మానములు పొంది, మరలి వత్తము. (అనియందఱును గూడి యాకాశమార్గమునఁ బోవుచున్నారు.)

చతుర్థాంకము - తృతీయస్థలము.

(తిలోత్తమ పడకగదియు దాసితోఁ జేరినయారామమును.)

[విజయుఁడును, హిడింబియుఁ బ్రవేశించుచున్నారు.]

బి.—ఇదే ! తిలోత్తమ పడకగది, దీనిపక్కనుండేదే తోట, అదో తెలిసేదే కోనేరు. ఆకోనేటిలో నుండేదే కమలం.

విజయుఁడు.—మంచిది, తల్లీ! నేనన్నింటిని చూచుకొనెదను, నీవు వెళ్ల వచ్చును.

హిడింబి.—తొందరపడకు, చెప్పేదంతా యినుకోక, ఇపుడేనన్ను పొమ్మ యక.

విజయుఁడు.—అట్లయిన చెప్పుము.

హిడింబి.—ఇప్పుడునన్ను చూస్తే నీకుచాలా చులకనగా వుండేమొ కొన్నాళ్లకుముందు నాయందము చూస్తే నీకు నన్ను విడవడాని మనస్సే రాదు. తిలోత్తమకాదు, గిలోత్తమకాదు, దానిఅమ్మ నాగాదు, ఎవ్వరినిగాని నీ తలెత్తిచూడవు. నావక్క విడచి క ల్నే కదలవు. ఇప్పుడునాకు ఆరువేల యెనమన్నూట తొంబైతొ మ్మిది ముప్పై వేళ్లు ఆయెను.

విజయుఁడు—(ఆత్మగతమున) ఇదివట్టి వెఱ్ఱిది. నాకార్యార్థముపొసగఁ బ కిపోవలెను. (ప్రకాశముగ) తల్లీ! నిన్నుచూడఁగ పడుచుదాని లెనే అగపడుచున్నావుగాని, అంతగా వయస్సుచెల్లిన దానివ తోఁపలేదే? ఇప్పటికిని నీయందునాకు మోహముకలుగుచున్న కాని, నీతో తల్లివరుస పెట్టుకొంటినిగదా? ఏమిచేయవచ్చును!

హిడింబి.—అలాగు తోస్తుందా? సామి! (అనిముద్దుఁబెట్టి) నీవు బాగ అందమెరిగిన వాడవు. ముందు నావొళ్లు యెట్లుండెనో తెలుస నా? మంచిఘట్టికత్తిరాయివలె వుండెను, కొబ్బరికాయలు కూ పగలకొట్టవచ్చునులే!

విజయుఁడు.—(నవ్వుచు పరిహాసముగ) తల్లీ! ఇట్లుగదా! దేహము సు మారముగా నుండవలెను!

హిడింబి.—ఇప్పుడంతేనో! పూలవలె మెత్తగా అయిపోయింది.

విజయుఁడు.—(ఆత్మగతముగ) మంచిసుఖమునకు ముందుగా కొన్నిస యములలో దుఃఖమువచ్చురీతిని ఈరమణీయమైన యారామమ నుచూచి యానందించుటకు ముందుగానే యీజన్మాంతరప్రా మయిన తుచ్ఛవ్యక్తితో శృంగారాలాపములు సేయవలసి

దీనిచేత మనకు కార్యముగావలసి యున్నందున దీనివచోధోరణి ననుసరించియే మాట్లాడిపోయెదను, (ప్రకాశముగ) నీమగఁడెక్కడనున్నాఁడు ?

హిడింబి:—నాయనా ! నాను ఎనిమిదిమొగళ్లను కట్టుకుంటిని. దౌర్భాగ్యపుముండాకొడుకులందరు చచ్చిపోయినారు. ఇప్పుడు యింకొక్కణ్ని వెతుక్కొంటున్నాను.నీవో అమ్మవరసవొకటిపెట్టుకొంటివి,

జయుఁడు:—అందులకడ్డేమి? నాస్నేహితుఁ డొకఁడున్నాఁడు. వాఁడును నల్లగా రాతివలె చక్కగానున్నాఁడు. వాని నీమగనిగా చేసికొనుము.

హిడింబి:—ఆలాగా ! వానినిపంపిస్తావా ? పంపిస్తే యెట్లాపెట్టుకుందునో తెలుసునా ? గేదెకూర, గుఱ్ఱంకూర, మనిషికూర, ఈతకల్లు, యిప్పకల్లు, యివంతా యిస్తాను.

జయుఁడు:—పంపెదను. వానిదశయేదశ, మంచిది. తల్లీ ! మనకుప్రొద్దుపోలేదా ?

హిడింబి:—నేనుండఁగా నీకేమిబయ్యంసామీ ? నీవెవతెకో దొరకపోతావు. అది మంచి అదృష్టంచేసింది. పొయ్యేదిపోతావు. నిన్ను రవంతకట్టుకుంటాను. ఒకము ద్దెట్టుకుంటాను. (అని వాని చెయి పట్టి లాగుచున్నది)

జయుఁడు:—(ఆత్మగతమున) ఇదేమి గ్రహాచారము ? (అని మెల్లగ వదలించుకొని ప్రకాశముగ) తల్లీ ! నీవేలవరునమఱచిపోతివి? నాస్నేహితుఁడు నీకువలదా ?

హిడింబి:—నాపక్కలోనే ఉండునా ? వాఁడు !

జయుఁడు:—(ఆత్మగతమున) ఈత్రిలోకసుందరిని జూచువారికి వ్యాపారాంతరముదోఁచునా ! (ప్రకాశము) నిన్ను ఒక్కక్షణముగూడ నెడఁబాయఁడు.

హిడింబి:—నిబ్బగానా ?

జయుఁడు:—ఔనౌను ! నిబ్బగానే.

హిడింబి:—వాఁడునీవలెనే అందగాఁడేనా?

విజయుఁడు:—(ఆత్మగతం) నావంటివాఁడేకావలెనో? బళీ! ఏమిసొగసు! (ప్రకాశముగ) నాకంటెనుఅందగాఁడే.

హిడింబి:—అయితేసరే! నీవువచ్చినపనికావలెనుగా?

విజయుఁడు:—ఔను! తల్లీ! నీకుతెలిసియే యున్నది. నీకుతెలిసి యున్న యంశములన్నియు నాకుఁ దెల్పవలెను. ఇప్పుడు దాదాపుగా పది గడియలప్రొద్దాయెను. ఇది మంచిసమయము కాదా?

హిడింబి:—ఔను, స్వామీ! యిదేమంచివేళ. చూడిదిగో! నీస్నేహితు ణ్ణిపంపిస్తావా పంపించవా? అది ముందుఖరారుచేయి.

విజయుఁడు:—(ఆత్మ) ఓహోహో! ఇది విడుచునదిగానుండలేదే! శూర్ప ణఖవలెనే యీముండకు శృంగారవ్యాపారములలో నేమియా నందము! (ప్రకాశముగ) అవశ్యముపంపెదను. ఇది ఖరారే.

హిడింబి:—అయితేసరే! నేనిప్పుడు చెప్పేవన్నీ చక్కఁగా యినుకో.

విజయుఁడు:—సావధానముగా వినిమెదను.

హిడింబి:—నీకు కమలముగదా ముఖ్యము?

విజయుఁడు:—ఔను. తల్లీ!

హిడింబి:—గనుక మొట్టమొదట దాన్నికోసుకో! అవతల యిటు అటు తిరిగిచూడకు. పూవుకోయక తిరిగిచూస్తివా, నీమది భ్రమిసిపోను. నీకు ముఖ్యమయినపని చెడిపోను. భోదపడ్డాదా?

విజయుఁడు:—అట్లే. తల్లీ! (ఆత్మగతముగ) ఇదిచెప్పినది వాస్తవమే! మంచిరూపమునుజూచి భ్రమింపని వాఁడెవ్వఁడు? విశ్వామిత్రాదు లుసయితము ఇట్లుమోసపోయిన వారేకదా! (ప్రకాశ) మంచిది తల్లీ! పదికోట్లవందనములు.

హిడింబి:—నానెళ్లిపోతాను. నీవుగొప్పదిట్టరివి. నీకేకొరతయు రాబోదు.

విజయుఁడు:—పొమ్ముతల్లీ!

హిడింబి:—(కొంచెముదూరముపోయి మఱలివచ్చి) రాజపుత్రా! మొగోళ్లు మాటమారుస్తావేమిటి?

యుఁడు:—(ఆత్మగతముగ) ముసలివాండ్రకు నమ్మకముతక్కువ. నజ్జు మెండు. (ప్రకాశముగ) మఱవను తల్లీ! మఱవను. నమ్మకొని పొమ్ము.

డింబి:—భద్రం! మరిచిపో పోతావు ? (అనిపోవు చున్నది)

యుడు:—అబ్బ! నన్ను వదలిపోయినది. వెఱ్ఱిదికాని నాకు పరదేవతయే. ఇందాఁక దీనివలననే నాపనులన్ని యనుకూలములాయెను. ఇకమీఁద కాఁబోవుచున్నవి, మొట్టమొదట దీనితో శృంగారోక్తులు మిక్కిలిదుఃఖావహము లయియుండెను. అయినను ఇదియు, దీనియన్నయు నాకుఁజేసిన యుపకారములకు ప్రతిచేయ నేనేపాటివాఁడను! నావలనకానేకాదు! సహజముగా క్రూరులయినట్టివారు సయితము, మంచిమాటలకులోఁబడుచున్నారుగదా! "నోరుమంచిదైన నూరంతయుమంచిదే!" అంటకదా! నామాటకువశ్యులగుటయే గాక నాకుకావలసినపనులను అపాయములేక సాధించునంతటి సదుపాయము సయితము నేర్పిరే! ఇదిగదా! మహోపకారము! వీరియెడల సర్వదాకృతజ్ఞతాబుద్ధివహించియుండవలెను. వీరికార్యములుచూడఁగా లోకమునందు ఎంతటి దుష్టవస్తువుకాని సర్వత్ర సర్వదా దుష్టముగనుండ దనుటయును, పరమఘాతుకులు నయి ...మయానమయములలో ఎవరికైన సహాయభూతు లగుదు... ...ను స్పష్టమవుచున్నవి. (అని బయలుదేరిపోవ ప్ర... ...ఈలోనిమిత్తమును జూచి) ...మదీయ ...దోఁచెడిని. మంచిది!

(రాగము - కల్యాణి)

...పియెదను. (అట్లు చేసి) ఇంక ఇది యమరుల వాసహలియుఁ జక్కగఁ జూచెదను. (అని మదరుచు నున్నఁజూచి) ఆహాహా! ఈయుద్యానము సొంపెదియో ...వాహియగు మందమారుతమును, పుష్పనొదవును నిర్మలచంద్రికను, లతాగృహాదుల సొంపును, ...యో చిత్తవికారము గలుగుచున్నది. ఇది ...వనమునకనురూపమైన చిత్తవికారము పుట్టుట

చతుర్థాంకము - చతుర్థస్థలము.

తిలోత్తమ పడకయింటితోఁజేరిన యుద్యానవనము.

(తిలోత్తమ సఖులతో లతాగృహమునందు నిద్రించుచుండవిజయుఁడు ప్రవేశించు చున్నాఁడు.)

విజయుడు:—

(రాగము-జయంతశ్రీ. తాళము-అది.)

పల్లవి. కమలాపతి, కరుణానిధి. కమలాపతి.

అనుపల్లవి. కమలాపతియా, కమలంబునాదు,
కరమందు జేరు వరమిమ్మునాకు, కమలా.

చరణము. ననుగన్న తండ్రికను బాధకు, నా
జననంబె హేతువను ఘోరవార్త
వినగానెయుల్లమున పీడచే, యీ
తను వెందుకు నా, కని తోచెనయ్య, కమలా.

(నలుప్రక్కలుకలయఁజూచి) ఆహాహా! ఈయారామరామణీయక
మేమనవచ్చును ? నందనవనమనంగా విని యున్నా[illegible] అది
యిదే కాఁబోలు. ఇందలివృక్షములు, లతలు, [illegible] బ[illegible],
నకు ము[illegible]లాతువులు, సరస్సులు, కూపములు, [illegible]
విజయుఁడు:—అక్లే. తల్లులయియున్నవి. ఇచ్చటి [illegible]
మంచిరూపమునుజూచేపూర్వమై యున్నది. ఇచ్చటి వస్తునము
లుసయితము ఇట్లుమోసపోసగలిగి రత్నరాసులవలె దేదీప్యమా
తల్లీ! పదికోట్లవందనములు. [illegible] చమర్యాదిమృగముల[illegible]
హిడింబి:—నానెల్లిపోతాను. నీవుగొప్పదిట్టయి యున్నవి. మవ[illegible]
విజయుఁడు:—పొమ్ముతల్లీ! [illegible] ఇట్లేకదా యుండును.
హిడింబి:—(కొంచెముదూరముపోయి మఱల్చిఁడి, యన్నిటిని నిదానించి
మాటమరుస్తావేమిటి? [illegible]రియున్న కమలమున్న

మానసరోవరమును గూర్చి పోయెదను. అపాయము సంప్రాప్తమ య్యెనేని అది తప్పించుకొన నుపాయమేమో, కరతలాగతమైయు న్నది. కావున తొందరపాటు దక్కెదను. (అని కొంతనిలువంబడి ఆవల నలుప్రక్కలు కలయంజూచి) ఇదిగో నేకోరిన సరోవరము (అని దానిదగ్గఱేంచి) ఆహాహా! ఈసుమము, చిత్రవిచిత్రముగను, అద్వితీయమైన కాంతిగలదిగను ఉన్నది. ఇది సర్వదోషఘ్నముగ నుండుననుటకు, సుంతయు సందియంబులేదు. (ఆపుష్పమునుజూ చుచు) సుమమా! నీవు సురలోకసంభూతమవు గనుక మొదట నీకు ప్రదక్షిణముచేసి చాగిలంబడి మ్రొక్కెదను. తదనంతరము నన్ను నీవు అనుగ్రహించి నాహస్తమును అలంకరింతువుగాక! (అని ప్రదక్షిణ ప్రణామంబులాచరించి) ఇదిగో నిన్ను పరిగ్రహిం చుచున్నాను. (అని పుష్పమును చేతనెత్తికొని చూచుచు) ఓ ప్ర సూనరాజమా! నీకయి నేనుపడ్డపాట్లు వాచామగోచరములు. (దాని తన యురమునఁ బెట్టుకోఁగా తనయందొక విజాతీయమైన సంతో షమును, భావమును, కాంతియును, కలిగినట్లునటించి,) ఇదేమి వింత! ఇపుడేమో సర్వవిషయములయందును విలక్షణమైనబుద్ధి గలుగుచున్నదే! మానుషత్వముపోయి నాకు దేవత్వము సంప్రాప్త మైనట్టున్నదే! ఓ! ప్రసూనరాజమా! నీమాహాత్మ్యము అవాఙ్మా నస గోచరము. నిన్ను స్పృశించినమాత్రాన నామనస్సు, మదీయ దేహకాంతియును, దివ్యములైనయట్లు దోఁచెడిని. మంచిది! నిన్ను భద్రముగా దాఁచుకొనియెదను. (అట్లు జేసి) ఇంక మీఁద నీయారామము నంతయుఁ జక్కఁగఁ జూచెదను. (అని నలుప్రక్కల కలయంజూచి) ఆహాహా! ఈయుద్యానము సొం పును, ఇచ్చటి కణవాహియగు మందమారుతమును, పుష్ప సుగంధవాసనను, నిర్మలచంద్రికను, లతాగృహముల సొంపును, జూడఁజూడ నాకేమో చిత్తవికారము గలుగుచున్నది. ఇది యుక్తమే! నాయీ భవనము నకనురూపమైన చిత్తవికారము పుట్టుట

సహజమే! పురూరవుఁడు నాఁడూర్వశింగూడి కుమారవనమందు క్రీడించిన ట్లిచ్చట నాకును లోకోత్తరయగు నాయికయొకతె లభించునేని నేనును దానింగూడి యథేచ్ఛముగ అత్యుత్సాహము మెఱయ కాలయాపనము సేయుదును గదా! ఇచ్చోటికి తగిననాయిక మనుష్యమాత్రుఁడనగు నాకెట్లు లభింపఁబోవును? అయినను చూచెదను. (నలుప్రక్కలుతిరిగిచూచి తుదకు తిలోత్తమ సఖులతోఁగూడి శయనించియుండు లతాగృహమునకు చేరఁబోయి) ఇచ్చట నేమో స్త్రీ లున్నట్లున్న దే! ఇదిగో స్త్రీలే శయనించి నిద్రించుచున్నారు. మంచిది! హిడింబిచెప్పిన చొప్పున మొట్టమొదట వారిమీద కొంచెము చూర్ణముచల్లెద (ఆలాగు చేయగా అదివఱకే నిద్రించుచున్న స్త్రీలు మఱింత గాఢనిద్రంజెందఁగా వారినిచేరంజని, అచ్చటతిలోత్తమనుజూచి) ఇదేమిటి? ఇదేమి లోకము? నే నిప్పుడెచ్చోట నున్నాను? ఇది నిజమా? లేక వట్టిస్వప్నావస్థయా? నేనుచూచుచున్నది స్త్రీయా? స్త్రీయే నా? లేక మనోభవుఁడు పంపిన మోహనశక్తియా? చక్కగాఁజూచెదను. (వంగి రెప్పవ్రేయక చూచుచు) ఓహోహో!

(రాగము - భైరవి.)

తనయుని దౌ పరాజయముఁ దా మదినుంచి రమాకళత్రుఁడా
మనసిజమన్మథుండు హరుమానము లీలఁగఁజూఱఁ గొన్న మో
హినియయి,ధాతఁజూచి, సృజియింపఁ గలాఁడ వెయిట్టికాంతనో
తనయ! యన న్వరించి తనదక్షతనీమె సృజించె నేమొకో.

ఈజగన్మోహినిని ముద్దు బెట్టుకొందునా. పరస్త్రీస్పర్శము మహాపాతకము గదా! అయినను. ఈనారీరత్న మం దేమో స్వత్వము తోచుచున్నది. ఏలయనిన, ఇదివఱకు నామనస్సు చేయరాని పనులయందు చెల్లిన దే కాదు. అట్టిది దీనిని ముద్దుపెట్టునట్లు నన్నిప్పుడు ప్రేరేపించుచున్నది. కనుక సందేహమువలదు.

(రాగము - జీవగంధారి.)

ఇది కర్జమొ కాదో యని
యెద సందేహమ్ముపొడమునెడ సాధులకుం
మదిపోకడ సిద్ధాంతం
బదియే తా ననుసరింప నగు నెందైనన్.

కనుక నిప్పుడు దీనియెడ నాకు స్వత్వము లేకపోయినను స్వల్ప కాలములోనే యీ యనర్ఘరత్నము నాకులభించునని దృఢముగ నమ్ముచున్నాను. కాబట్టి నేనొకముద్దుపెట్టుకొందును. (అని ముద్దుఁబెట్టి ఆనందపరవశుఁడై) హా! నన్నుగన్నతండ్రీ! నీకు నేనెంతనెన రుగలిగియుండవలసినవాఁడనో. న్యాయముగనో అన్యాయముగనో నీవు నన్నును నాతల్లిని ఇలు వెడలింపక పోయినయెడల నాకీ దేవలోకసందర్శనమును ఈదేవార్హసుఖమును నెటులలభించును? లోకమునందు తల్లిదండ్రులేకారణమునుబట్టియొాతమపిల్లలకుదుఃఖావహములగుకొన్నికృత్యములుచేయుదురు. కాని తుదకది సుఖమునందే పర్యవసించుచున్నది. (సఖులనుజూచి.) వీరు సఖులుగాఁబోలు! ఎంతసొగసుగనున్నారు! నాయికకుఁదగినసఖులె! (తిలోత్తమను జూచి) నామనోన్మణి! మఱియొకముద్దు! (ముద్దుపెట్టి) ఇప్పటినా సుఖము ఇట్టిదని చెప్పఁజాలను. లోకమునందు సుఖము రెండు తెఱఁగులఁబరఁగును. ఇట్టిచోట్ల లోకోత్తరలగు నాయికలంగూడిమెలంగుటయొకటి, పరబ్రహ్మమునందు మనస్సును నిశ్చలముగఁ జేర్చుట మఱియొకటి. ఇవితప్ప వేఱుసుఖములెవ్వి? ఇచ్చటఁ గాలయాపనముఁ జేయుచుండుటలగ్గుగాదు. తరలిపోయెదను. (కొన్ని యడుగులుపెట్టి మరలవచ్చి) నేనిచ్చటికి వచ్చినందున కానవాళ్లుంచక ఊరక మరలిపోవుట పౌరుషమునకు లక్షణముగాదు. వీరిని లేపెదనంటినా, వీ రేమొ స్త్రీలు. ప్రొద్దో! అర్థరాత్రమాయెను. వీ రేమని తలఁతురో! వీ రేమిభయపడుదురో! అటుపై నెట్టికీడు మూఁడునో

కనుక వీరిని మేలుకొలుపుట అనుచితము. మరేమి చేయవచ్చును (కొండొక విచారించి, తిలోత్తమయనామికయం దొకఉంగరము జూచి) ఈయుంగరమును నేనెత్తుకొని దీనికిబదులుగా నాయుంగ రమును ఈయంగుళికితగిలించెదను. అంగుళీయమా! మదీయాసం దగ్రంధీ! తిన్నగ రమ్ము. నీస్థానమందు నాయుంగరము నుంచెద. (అట్లు చేసి) ఇపుడు మేము ఒండొరులచిత్తమును మార్చుకొన్న ట్లుతోఁచు చున్నది. ఇంతమాత్రము చాలదు. నాపటమును సయితము ఈపడకమీఁదనుంచి వెళ్లెదను. ఈ యానవాళ్లు పెక్కు కార్యముల సాధింపఁగలవు. నిస్సంశయము. (కొన్ని యడుగులు పోయి మరల వచ్చి) ఇనుమును కాంతమువలె నే యీస్థలము నామనస్సును ఆకర్షించుచున్నది. నామోహ నాంగిని తనివిదీర వీక్షించి పోయెదను. (సావధానముగఁ జూచి) నాప్రాణేశ్వరీ! నామనోన్మణి! నాపంచప్రాణరూపిణీ! మర ల నీవదనకమల మెప్పుడు చూడఁగల్గునో! ఆమహోత్సవము కలుగనియెడల నాప్రాణ మెటులనిల్చునో! కడపట నొకముద్దిడి బెట్టుకొని వెళ్లిపోయెదను. ఇదియే నాప్రాణాధారము. ఇదియే మరల నిన్నుచూచునంతవరకు నన్నుకాపాడవలెను. (అని ముద్దు పెట్టి) ఆహాహా! ఏమిసుగంధము! ఏమితీపు! (ఇంతలో తిలోత్తమ యు సఖులును లేచుచున్నారు.) ఇంతటియానందములో హిడింబి మాటలు మఱచితిని. (భస్మమును జల్లి భూమిని తన్నగా ఒకబిల మేర్పడుచున్నది. ఆబిలముద్వారావిజయుడు వెళ్ళిపోవుచున్నాఁడు.)

తిలోత్తమ:—(మేలుకొని) ఏమిది! ఈఅర్ధరాత్రియం దిచ్చట మను ష్యసంచార మవుచున్నట్లుతోఁచుచున్నది. ఇదియేమి! నిజమా లేక స్వప్నావస్థయా! మంచిది. సర్వదోషఘ్నమగు కమలము జూచెదను. (సరస్సును జేరఁబోయి అచ్చట కమలమునుగానక అ రిపడి) సఖులార! ఇదేటివింత! చూచితిరా! కమలమునుగానమే (స్తబ్ధముగా నిలుచుచున్నది).

నలు:—(దిగ్గున లేచి) ఇదేమివింతసఖి! లెస్సగచూడుము. ఎక్కడికి పోవును.

ఉత్తమ:—నేనేమిపరిహాసమాడుచున్నానా? దానికిదిగాదువేళ. మీరునువచ్చిచూచుకోవచ్చును.

నలు:—(చూచి పుష్పమును గానక) సఖి! ఇది వింతే. ఇదివరకు, మన మిట్టివి కనివిని యెఱుఁగము.

ఉత్తమ:—అవును సఖి! సుభాషిణి! నీ యభిప్రాయమేమి?

సుభాషిణి:—చోరుఁడెవఁడో వచ్చి వెళ్లిపోయిన జాడగానున్నది. నలు ప్రక్కలు చూతము రండు. (వెదకి చూచి)

ఉత్తమ:—(ఎవరిని గానక చిఱునవ్వుతో) సఖి! సుభాషిణి! నీవెడఁగు మాటలను నమ్మి నేనుగూడ క్షణము మోసపోతిని గదా! ఇంద ఱుకావలివారుండఁగా, తప్పించుకొని ఈదుర్గములోనికి చోరుఁ డేమి! వానిరాకడయేమి! ఇది యేమి వట్టి వెఱ్ఱి యోజన.

గౌరమ:—అట్లుకాదు సఖి! ఒక వేళ చోరుఁడే వచ్చి యుండవచ్చునని తోఁచుచున్నది.

ఉత్తమ:—సఖి! నీకును వెఱ్ఱియూహాయేనా! చోరుఁడచ్చటకు వచ్చుట యనఁగా మాటలా? అది అసాధ్యము. మారీచుఁ డును, హిడింబియును కావలివారుగనుండ, వారిని దాఁటుకొని యిచ్చటికి రాఁగలవాఁ డెవఁడు? ఇతఁడు సామాన్యుఁడుగాఁడు, మంచిది, మీయూహ నంగీకరించెదను. అయినను చోరునకు పుష్పముతో పనియేమి? అనర్ఘరత్నవస్త్రాభరణము లుండఁగా అవి ముట్టక కేవలము ఈపుష్పమునుమాత్రము అపహరింపనేల? నాకట్లు తోఁచలేదు.

గౌరమ:—సఖి! ఆభరణమొద్దియు పోలేదనునది యేమి నిజము? వారి వారి యొడలు బాగుగాఁ జూచుకొనుఁడు.

సుభాషిణి:—నాయొడలి యాభరణములన్నియు సరిగా నున్నవి.

సఖి:—నా నగలును సరిగానే యున్నవి

తిలోత్తమ:—సఖులారా! ఇదిగో ఒక వింత చూచితిరా? నాయుంగరము మాత్రముపోయినది. దానికి బదులు మఱియొకటి నావ్రేలి నున్నది.

సఖులు:—చెలీ! నిస్సంశయము. దొంగయే.

తిలోత్తమ:— తాళు, తాళు. దీనిపై నామముద్రయొకటి ఏర్పడియున్నది. దీనిని చదువుడు.

సఖులు:—(చదువుచున్నారు) విజయుఁడు (కొంతయూరకుండి) విజయుఁడో గిజయుఁడో. దొంగయే. సంశయమేటికి చెలి!

తిలోత్తమ:—(చిఱునవ్వుతో) సఖులారా! ఇంతయు యోజనలేక పిచ్చి పట్టినట్టుమాటలాడెదరు. ఏమి చోద్యము? చోరుఁడు దొరకిన వస్తువును పట్టుకొని తిన్నగా వెళ్లిపోవునేకాని బదులొకటియుంచునా? ఇదేమియూహ?

సఖులు:—అయిన నీయూహయేమి సఖి!

తిలోత్తమ:—నాయూహయా (కొంత యోచించి) చెప్పెదను. కొంచెము శ్రద్ధతో వినవలెను.

సఖులు:—ఆలాగే చెప్పుము.

తిలోత్తమ:—ఇచ్చటికి వచ్చినవాఁడు సామాన్యుఁడు కాఁడు, లోకోత్తరుఁడగు మహాపురుషుఁడు, మహాసాహసి, మహాపరాక్రమశీలుఁడు, మహాబుద్ధిమంతుఁడును, అయియుండవలెను.

మనోరమ:—ఏకారణమును బట్టి ఈలాగు తర్కించుచున్నావు సఖి!

తిలోత్తమ:—వినుఁడు. ఆమహాపురుషునికి ఈకమలముతో ఏదో గొప్ప పని యుండవలయును. కనుక దానిని గ్రహించుకొన్నాఁడు. అనంతరము నన్నుఁ జూచి, నాయందు మోహావిష్టచిత్తుఁడై నాయుంగరమును గ్రహించినాఁడు. అంతటితో వెళ్లిపోయిన తానువచ్చి నందుకుతగిన ఆనవాలు లేకపోవునని తన నామముద్రాంకితమగు నుంగరమును నావ్రేలనుంచినాఁడు. ఈ పనులన్నియుఁ గడు దూరదృష్టితోను, ఉదారబుద్ధితోను, చేసియున్నాఁడు. అతఁడు మహాపురుషుఁ డనుటకు కొంచెమేనియు సందియము లేదు.

సభాషిణి:—ఆలాగే యుండనీ. అతనితో మన కేమిపని ?

తిలోత్తమ:—నే నాలా గనలేను గదా.

సఖులు:—ఏమి సఖి ! నీకు మాత్ర మేమి పనియున్నది ?

తిలోత్తమ:—సఖులార ! నన్ను కనికరింపుఁడు. పరిహసింపవద్దు.

సఖులు:—ఎందుకు పరిహసింతుము. సందేహ మేమి సఖి !

తిలోత్తమ:—(సిగ్గుతో తలవంచుకొని ఊరకున్నది)

సఖులు:—ఏల సిగ్గు సఖి ! నిర్భయముగ మాతో చెప్పుము.

సభాషిణి:—(జనాంతికముగ) మనోరమ ! మనసఖికి వానియెడల మోహము కల్గినట్లున్నది. ఇదేమి వింత ?

మనోరమ:—నాకును ఆలాగే తోచుచున్నది. లేనియెడల సిగ్గేల ?

సఖులు:—సఖి! తిలోత్తమ ! నీమాటలవలన వానియెడల నీకును మోహము కలిగినట్లు తోచుచున్నదే ?

తిలోత్తమ:—సఖులారా ! మీతో చెప్పక మఱియెవరితో చెప్పగలను !

సఖులు:—అయిన మాయూహ వాస్తవమేనా !

తిలోత్తమ:—(సిగ్గుతో తలవంచుకొని) అవును వాస్తవమే. అతఁడే నాహృదయేశ్వరుఁడు, హృదయానందుఁడు. అంగులీయక రూపముగా నామనస్సు నతఁడు లాగుకొని, తత్స్థానమందు దన మనస్సు నుంచినాఁడు. అతనినే పెళ్లి యాడఁబోయెదను.

సఖులు:—నీవు చెప్పినది బాగుగనే యున్నది. నీకు తెలియనిదా ! అయినను వ్యక్తిని జూడకుండనే మోహపడుటకలదా ? వాఁడుసురూపుఁడో, కురూపుఁడో, కులీనుఁడో, అకులీనుఁడో, వానిపూర్వోత్తరసందర్భములు బాగుగ తెలిసికొనక, హఠాత్తుగ మోహించుట లోకానుభవమునకు విరుద్ధముగ నున్నదే !

తిలోత్తమ:—సఖులార ! హఠాత్తుగాఁ బుట్టు ప్రేమాతిరేకమే మోహము. పూర్వోత్తర సందర్భములను కనుఁగొని ప్రేమనుపుట్టించుకొనుట వ్యాపారమేగాని మోహమవునా ? కాదు.

సభాషిణి:—అవునుసఖి ! వాస్తవమే. అయినను నీహృదయ చోరుఁడు, గూఢకులహీనుఁడైన నీవేమి చేయఁగలవు ?

తిలోత్తమ:—సఖీ! నాకు కులరూపములతో పనిలేదు. గుణమునే గ్రహించెదను. లోకమందు గుణములే పూజాస్థానములు.

మనోరమ:— వానియందు నీవేమి గుణములు గ్రహించినావు? సఖి!

తిలోత్తమ:—మారీచ హిడింబ్యాదులను స్వాధీనపఱుచుకొని, ఈయర్థరాత్రమందు నిర్భయముగా నీ దుర్గముదాటి యీనగరునకువచ్చి, కమలమును కోసికొనుటయే కాక, తన యుంగరమును నావ్రేల నుంచి, నాయుంగరమును గ్రహించుకొని పోయెను. ఇంతటిపని సామాన్యుఁడు చేయఁ గలుగునా? అతఁడు కడుసాహసిగాను, ధీరాగ్రేసరుఁడు గాను, పరాక్రమశాలిగాను, అతిమేధావిగాను నుండవలయును. నిస్సంశయము. వేయేల సఖీ! మనస్సునకు మనస్సేసాక్షి. అతనిమనస్సు నాయందును, నామనస్సు అతని యందును దృఢముగ లగ్నములయి యున్నవి. ఇది యొకటి యేచాలును. ఇంతటి వీరుఁడును, మేధావియును కులరూపహీనుఁడై యుండఁడు. అట్లుండిన నాకుసమ్మతమే. నాకు కులరూపములతో పనిలేదు, గుణమే కావలయునని మునుపే చెప్పినాను. కులరూపము లుండకపోవు. ఉండినట్లాయెనా "అధికస్యాధికంఫలం".

సఖులు:—సఖీ! మాకుపైని వాగ్విభవము లేదు.

తిలోత్తమ:—సఖులార! రండు మన మంతఃపురమునకు వెళ్ళిపోదము. (అని తన పరపుమీఁదనున్న సాలువును తీసి, దానిక్రింద నొక పటమును జూచి, దానిచేతపట్టుకొని, అత్యాదరముతోను, ప్రేమాతిశయముతోను, ఆపటముయొక్క సర్వావయవములు వర్ణించి) సఖులారా! ఇదిగో! ఒక గొప్పవింత. ఇటురండు! ఈపటమును చూడుఁడు! మీచర్చలన్నియు వ్యర్థములై నాజన్మము సఫలమాయెను. (అని పటమును జూపించుచున్నది).

సఖులు:—(సఖులు దాని జూచి అమందాశ్చర్యానంద భరితలయి) సఖీ! తిలోత్తమా! నీభాగ్య మేమనవచ్చు. సాక్షాత్ శ్రీలక్ష్మీ హృదయానందుఁడే జగన్మోహనావతారమెత్తినట్లున్నది గాని యొండు గాదు. ఇతఁడే నీహృదయేశ్వరుఁడు. నీభాగ్యమే భాగ్యము.

తిలో త్తమ:—అవును, సఖులారా! నాభాగ్య మనన్యాదృశము. ఇప్పుడే నాజన్మ మనోరథములు సఫలములాయెను.

(రాగము - కల్యాణి.)

వీనిఁ జూచుకనులె వెలఁదికిఁ గన్నులు
వీఁడు చూచురూపె వెలఁదిరూపు
వీనిఁగవయుమేనె వెలఁదికి నెమ్మేను
వేయుఁ గేల వీఁడె విభుఁడు నాకు.

సుభాషిణి:—సఖి మనోరమా! మనతెలివితక్కువ కేమనవచ్చును?

మనోరమ:—ఏమిసఖి! అటు లనుచున్నావు?

సుభాషిణి:—నేఁటియుదయాన పుష్పాపచయప్రారంభములో, మనసఖి తిలో త్తమకు వామనేత్రము స్ఫురించినది. ఒకటి, జాతి పారిజాతములు ఏకకాలములోనే సుమభరితములై యుండుట యొకటి, ఈరెండును తిలో త్తమకు అనురూపవరప్రాప్తిసూచకము లని అనుకొన్నాముకదా! అది యిప్పుడు మఱచి వ్యర్థముగా చర్చచేసినాము.

మనోరమ:—ఔనౌను! సఖితిలో త్తమ! మేమాడిన అసంభవపుమాటలన్నియు దయచేసి మన్నింపవలెను సుమా.

తిలో త్తమ:—ఈలా గనుట ధర్మమా! అతిస్నేహము చేత నన్నారుగాని వేఱుగాదే! నాసుఖమే మీసుఖముగదా!

సఖులు:—సఖి తిలో త్తమ! అతనిని మనమేలాగున తెలిసికోఁ గలము?

తిలో త్తమ:—రేపే నేను పురుషవేషము దాల్చి, దేశాటనము చేయ నిశ్చయించియున్నాను. ఇఁక నతనిచూడక నేనోర్వలేను సఖీ!

సఖులు:—నీయిష్టానుసారముగఁ జేయవలయును.

తిలో త్తమ:—సఖులారా! నాకొకచింత కలుగుచున్నది. దానివలన భయమును కలుగుచున్నది.

సఖులు:—అదియేమి? సఖీ!

తిలో త్తమ:—నా ప్రాణనాయకుఁ డిచ్చటినుండి సురక్షితముగా వెళ్లిపోయి యుండునా ? మనవారు అతని కేమియుఁ గీడుచేయక యుండియుందురా.

సుభాషిణి:—ఈచింత లేల సఖి ! అతఁడు మహాపురుషుఁడని నీవే చెప్పినావు. మేమును ఆలాగే నమ్మియున్నాము. వచ్చినప్పుడు ఎంత సన్నాహముతోను, జాగ్రత్తతోను, వచ్చినాఁడో, ఆరీతినే వెళ్లిపోయియుండును. చింతవలదు సఖి ! మఱియు మారీచిహిడింబుల సహాయముచేతనే, అతఁ డిక్కడికి వచ్చియుండవలయును. గనుక వారు తిరిగి వెళ్లిపోవుటకు తగినసాహాయ్యము చేసియేయుందురు. సందేహము లేదు.

మనోరమ:—అవును సఖి ! సుభాషిణి చెప్పినది నిజమే. నీకీచింత లవలేశము వలదు.

తిలో త్తమ:—అవునౌను ! అయినను, "అతిస్నేహః పాపశంకీ" కదా ! కనుక నాప్రాణేశ్వరుని క్షేమార్థముగా స్వామిని ప్రార్థించెదను.

రాగము - మాంజీ, తాళము - రూపకము.

పల్లవి. బ్రోవనిది సమయమురా. శ్రీ దేవదేవ, శరణాగతవత్సల.

అనుపల్లవి. నీవేగతియని నమ్మితిని. సర్వ
పావన, నేనొక బాలిక నైతిని ॥బ్రోవ॥
శ్రీనివాసుండని బిరుదుగలనీవు,
స్త్రీలరక్షింపక పోవవు, గాన, నా
ప్రాణేశుని కపాయము లేక,
పాలింపవలయును కృపానిధి ॥ బ్రోవ॥

(అందఱును నిష్క్రమించుచున్నారు.)

కమలాపహరణము.

పంచమాంకము - ప్రథమస్థలము.

ఒక యరణ్యము.

(మూర్తి, సత్యుడు, పరముడు, భట్టుడు, వీరు ప్రవేశించుచున్నారు.)

మూర్తి:—తమ్ములారా! నా కూరికి వెళ్ళుటకు సిగ్గువేయుచున్నది. నే నెక్కడనైన విదేశగతుండనయ్యెదను. మీరు సురక్షితముగా నిల్లు చేరుడు.

గురు:—మన యింటికి మనము వెళ్ళుటకు సిగ్గెందుకన్నా? మనుష్య ప్రయత్నములన్నియు కొనసాగునా? అట్లయిన ప్రపంచమే నిలువదే?

మూర్తి:—మనము చేసిన కార్యమేమి? ఆపడుచు, లలితను, చతురంగములో సంగ్రామము జయింపలేక, దానికారాగృహములోబడి, తుదకు సంకెళ్లు వేయించుకొనువఱకు తెచ్చుకొన్నాము. దానిని జయించి క్రొత్తగా పెండ్లాడిన దాని భర్త పుణ్యమువలన, మనకు కారాగృహవిమోచనము కలిగినది. మనమందఱియెదురుగా సభలో నిలిచి వీరవాదము చేసివచ్చి చేసినపని యింతేకదా! ఈ పరాభవముతో నిల్లుచేరిన మనతండ్రిగారికి లాభమేమి? వారు తప్పకుండ ప్రాణత్యాగము చేసికొందురు. ఇదియన్నియు నట్లుండనిండు. ఆమహానుభావుడు సర్వానందుడున్నాడే, వాని ముఖ మేలాగు చూతును? నామట్టుకు ఊరికివెళ్లుట యెంత మాత్రము మంచిదికాదని తోచుచున్నది.

పరముడు:—అన్న! నీయోచన యెప్పుడును నిట్టిదే. తండ్రిప్రాణత్యాగముచేసినయెడల హానియేమి? అనేకులు పోవుచుండుట ప్రపంచ ధర్మము. నీవు రాజుగా నుండిన మేము నీకు సహాయులమై యుందుము. ఆత్మానందుఁడు మనవిధేయుఁడేగదా. వానికి భయమేమి?

వజ్రుఁడు, పరముడు:—ఔనన్నా! నీకేలచింత? నిర్భయముగ వెళ్లుదము. రమ్మన్నా. (అని చెయ్యిపట్టి లాగుచున్నారు.)

మూర్తి:—(ఆత్మగతము) వీరుసహాయులయిన నాకేమిలోపము? రాజ్యము మూడుదినములలో పరిష్కారమవును. (ప్రకాశము) తమ్ములార! మీరు క్షత్రియులుగాఁ బుట్టియు ఆత్మగౌరవము, మానము, వీనియందు మీకు లేశము దృష్టిలేక యున్నదే. ఇది యేమి చోద్యము.

భట్టుడు:—అన్నా! ఇవి యన్నియు పనికిమాలినవారు కొందఱు పనిలేక కల్పించిన మాటలేగాని, లోకవ్యవహారములో దేనికైన నుపయోగముకలదా? "మానము, మానము" అని కూర్చుండువానికి ఏ వ్యాపారము జరుగదు. సమయమునకు తగినట్లు నడుచుకొనువాఁడే పురుషుఁడు. కార్యము నష్టమయినఁ గారణములును నష్టవులే.

పరముడు:—మానము తెల్లదా? నల్లదా? మనమిప్పుడు "మానము మానము" అని కూర్చున్న మనకేమిగతి? రా అన్నా! ఇల్లుచేరదము రా!

మూర్తి:—(ఆత్మగతముగ) వీరుపరమమూర్ఖులు. వీరితో పుట్టిపెరిగినందుచే నాకును ఆమూర్ఖత గట్టిగ తగిలియున్నది! లేనియెడల నీలాటిపనికి నేనును పూనుకొందునా. సాధారణముగా లోకవ్యవహారములలో, సద్గుణము, మంచిమనస్సు, సత్ప్రవర్తన, వీనికన్నిటికిని, శోభ చాలతక్కువ. (నిట్టూర్పుతో) ఈశ్వరా! ఈపాపభూయిష్ఠమైన లోకము నేమనవచ్చును. (ప్రకాశముగ) తమ్ములార! ఆలలితభర్తను మీరుచక్కఁగాఁ జూచితిరా?

సుగ్గురు:—ఔనన్నా! వానిముఖము నేను యెప్పుడో చూచినట్లున్నది.

మూర్తి:—అదికాదు. గానియందు మనకుటుంబచ్ఛాయయే గాక మన తండ్రిగారి ఛాయయును, సర్వంసహాదేవిగారి ఛాయయును సంపూర్ణముగా నున్నవి. మీరు కనుగొన్నారా?

సుగ్గురు:—మాకేమియు ఆలాగుతోచలేదు. నీకెప్పుడును భ్రమ యెక్కువన్నా! సర్వంసహావార్తవిని ఇరువదిసంవత్సరములాయెను గదా! ఆమెయును, ఆమెకొమారుడును, ఏగతిని పొందినారో తెలియదు. ఆపనికిమాలిన వృత్తాంతమును నీవిప్పుడు తెచ్చిపెట్టు చున్నావు.

మూర్తి:—ఆలాగుకాదు. తమ్ములారా! నిజమెప్పుడో బయలుపడును గాని తప్పదు. (ఇంతలో విజయుడు ప్రవేశించగా అతనిని బాగుగా జూచి దిగ్గన నిలబడి, యొండొరులతో జనాంతికముగ)

సుగురు:—వీడేవాడు. ఇదేమి ఆశ్చర్యము! వానిమాట ప్రస్తాపించు చుండగా ఆకాశమునుండి గభమని దుమికినట్లు వచ్చినాడే! (అని స్తబ్ధులయి నిలబడుచున్నారు.)

యుడు:—(వినయముతో దగ్గరచేరి) అయ్యలార! మీ రెక్కడికి వెళ్లుచున్నారు? (ఆత్మగతము) దైవాధీనముగ నేను నాయన్న లతో కలిసికొన్నాను. నేను వీరిని కలసియే తండ్రిగారి దర్శనము చేసినచో, నేనీ కాలములో అయిదుగురు కుమారులను వారుచూచు టయేకాక వారికి దృష్టియు వచ్చినట్లయిన నెంతటి యానంద మును బొందుదురో కదా!

ముడు:—(జుగుప్సాగర్వములతో) మేమెక్కడికి వెళ్లిన నీకేమి?

ప్రుడు;—మాకర్మాన మేము వెళ్లుదుము. అజోలి నీకేమి?

సుడు:—మాతో నీకేమి పని?

మూర్తి:—అబ్బాయి! మేము మధురాపట్టణమునకు వెళ్లెదము. నీవును

విజయుఁడు:—ఔను అన్నలారా! కోపమువలదు, నేనును అక్కడికే వెళ్లవలసిన పనియున్నది. కనుక మీవెంటనే వచ్చెదను.

(మూర్తితప్ప) ముగ్గురు:—నీవెవఁడవోయి? మమ్ములను "అన్నలారా" అని పిలిచెదవు?

విజయుఁడు:—ఏలకోపము? మీరు నాయన్నలు. నేను మీతమ్ముఁడనే, చక్కఁగ నాశీర్వదించుఁడు. (అని నమస్కరించుచున్నాఁడు.)

మూర్తి:—చిరంజీవ, మహదైశ్వర్యాభివృద్ధిరస్తు. (జనాంతికముగ) నేను ముందు చెప్పిన రహస్యమిదియే. నిస్సంశయము.

ముగ్గురు:—విజయుని బాగుగఁ జూచి (జనాంతికముగ) ఔనన్నా! నీవన్నది వాస్తవముగ నుండవచ్చును, గాని అది అసాధ్యము.

మూర్తి:—(జనాంతికము) నామాటే నిజము. అంతయు నిప్పుడే తేటపడును. (ప్రకాశముగ) అబ్బాయీ! మేమన్నలమా? నీవు తమ్ముఁడవా? ఈ పూర్వోత్తరసందర్భము నాకు కొంచెము తెలియపఱచుట బాగు.

విజయుఁడు:—నేను సర్వాంసహాదేవి కొమారుఁడను. నాపేరు విజయుఁడు.

ముగ్గురు:—(మూర్తినిజూచి) ఇదేమన్నా! ఇది?

మూర్తి:—(జనాంతికముగ) నేను ముందే చెప్పినానుగదా! (విజయునితో ప్రకాశముగ) తమ్ముఁడా! చాలసంతోషము. నిన్ను గొప్పపుణ్యముచేత చూచుట తటస్థించినది (అని కౌఁగిలించుకొని) దేవిగారు సురక్షిత లయియున్నారా?

విజయుఁడు:—శ్రీరామకటాక్షముచేత క్షేమముగా నున్నారు. ఇరువది సంవత్సరములు తాళి వీఁడేలాగువచ్చినాఁ డనితలఁచినారుకాఁబోలు. అది యంతయు పెద్దపురాణము. మనము పట్టణముచేరినపిదప చెప్పెదను. (ముగ్గురును విజయుని అసూయతోఁ జూచుచున్నారు.)

మూర్తి:—విజయుఁడ! నీవెక్కడనుండి వచ్చుచున్నావు? లలితను నీవే కదా పెండ్లాడినావు?

విజయుఁడు:—ఔనన్నా! అది అదృష్టవశమేగాని వేఱుగాదు. మీరు దేనిఁ జేయఁగోరి యూరువదలి ప్రయాణమయినారో దాని నేను చేసికొనివచ్చినాను.

ముగ్గురు:—(అతికోపముతో) మేమేమి చేయఁగోరితిమో నీకేమి తెలియును?

విజయుఁడు:—అన్నలార! కోపమేల? మీరుచేసిననేమి? నేనుజేసిననేమి? మన మేకకుటుంబస్థులమేకదా? ఆగౌరవమును మీకే కలుగఁజేయ సన్నద్ధుఁడనై యున్నాను. తిలోత్తమనగరినుండి వచ్చుచున్నాను ఇదిగో ఆకమలము. (అనిపుష్పమును గట్టిగాపట్టుకొని చూపించుచున్నాఁడు. నలుగురు అత్యాశ్చర్యముతో పుష్పమును చూచుచున్నారు.)

మూర్తి:—విజయా! ఇన్నాళ్లు నీవెక్కడనుంటివి? మేమీపుష్పమునకయి బయలుదేరినట్లు నీకెట్లు తెలిసినది?

విజయుఁడు:—ఇవి యన్నియు కాలక్రమమున తెలియును. దయచేసి క్షమించవలయును.

ముగ్గురు:—అన్నా! ఇవన్నీ అబద్ధములు. వీఁడు మనస్సు వెళ్లిన రీతిని బొంకుచున్నాఁడు. నమ్మకుమన్నా!

విజయుఁడు:—అన్నలార! బొంకుట యెట్టిదో యిదివఱకు నే నెఱుఁగను, ఇకను నెఱుఁగకుండవలయునని సర్వేశ్వరుని సదాప్రార్థించుచున్నాను. ఈ పుష్పమును జక్కఁగా చూడుఁడీ! దీని కాంతిచేతనే యిది దేవలోక జాతమని తెలిసి కొనవచ్చును. ఇది సర్వదోషఘ్నము, "సర్వరోగఘ్నము" అనుట కేవిధమయిన సందేహము లేదు. అయినను పరీక్ష చేయవలయునని యిష్టముండునేని, ఎవరైనను కన్ను పొడిపించుకొనుఁడు, ఈక్షణమే కంటి నిప్పించెదను.

ముగ్గురు:—ఎంత మంకివాఁడవోయి నీవు! నీమాట నమ్మి కన్నుబోగొట్టుకొమ్మనియెదవా? జ్ఞాతిత్వమును బహుబాగుగా చూపిం

చుచున్నావే! అన్నా! వీని గడుసుతనమును దౌర్జన్యమును చూచితివా!

విజయుఁడు:—గడుసుఁదనము లేదు, దౌర్జన్యములేదు. త్రికరణశుద్ధితో నుండువా స్తవమునే చెప్పినాను. వేరేమియుగాదు. (ఇంతలో నొక గ్రుడ్డివాడు ప్రవేశించి.)

అంధుఁడు:—ఎవరండోయి మహాపురుషులు? పోడిపించుకొన్న కంటిని ఇప్పించేవారు? నేను శుద్ధ అంధుఁడను. దయచేసి నాకు కంటిని యిప్పించితిరా మీకు గొప్ప సుకృతము దక్కును.

విజయుఁడు:—(వానినిజూచి) అయ్యా! ఈలాగురండి! మీరు మంచిసమయమునకు వచ్చినారు. మీకు దృష్టి తెలియదా?

అంధుఁడు:—నాకు ప్రపంచము నల్లనిదో తెల్లనిదో ఇదివరకు తెలియదు. మనుష్యులకు నావలెనే రెండు కాళ్ళో ఎనిమిదికాళ్ళో ఎఱుగను.

విజయుఁడు:—అయ్యో పాపము, ఆలాగా? ఈ క్షణమే మీకు దృష్టి నిప్పించెదను. (అని పుష్పమును వానికన్నులమీఁదఁబెట్టఁగా వానికి కన్నులు నిర్మలముగా తెలియవచ్చుచున్నవి.)

అంధుఁడు:—(కన్నులు తెఱచి నలుప్రక్కలు బాగుగఁజూచి, అత్యాశ్చర్యానందములతో విజయుని పాదముల మీఁదఁబడి) ఓమహాత్మా! నీ వెవఁడవో నాకు తెలియదు. కాని నామట్టుకు నీవే సాక్షాన్నారాయణుఁడవు. నీకు అనంతకోటి వందనములు. నేను యక్షరాజును. శాపముచేత ఈ పాపిష్టిజన్మము నెత్తినాను. ఆపాప విమోచనము నీయనుగ్రహముచేత నాకు కలిగినది. ఓమహానుభావా! ఇఁక నొక నిముసమైన నే నిచట నుండఁజనదు. నావలన నేమయినసహాయము కావలసియుండునేని నన్ను తలఁచినఁజాలు. తత్క్షణమే నీకు ప్రసన్నుఁడనయ్యెదను.

విజయుఁడు:—యక్షరాజా! నీ కనంతకోటి వందనములు. నరాధముఁడనగు నాచేత తమకు శాపవిమోచన మయినదే. నాజన్మ మిప్పుడే

సఫలమయినది. తాము సెలవిచ్చినది మఱవను. దయమాత్ర మ్ముంచవలయును.

యక్షరాజు:—నీవు నరాధముఁడవు గావు; మహాపురుషుఁడవు. అతిశీఘ్రములోనే దేవసామ్యమును బొందఁబోవుచున్నావు. కొలఁదిదినములలో నీమనోభీష్టము కరస్థమువుచున్నది. నీకేలోపమును రాఁబోదు. ఇఁక నే నుండఁజనదు. సెలవు (అని ఆకాశయానముగా వెళ్లుచుఁ నేను చెప్పినది మఱచిపోఁగూడదను. నా సహాయ మెప్పుడైన కోరవలెను. అప్పుడే నామనము స్తిమితము నొందును. (అని వెళ్లిపోవుచున్నాఁడు.)

విజయుఁడు:—చిత్తము. అలాగే తప్పను. (అని యక్షరాజుదారిని ఆశ్చర్యభక్తులతోఁజూచుచు ఆత్మగతముగ) దేవసామ్యమును బొందఁబోవుచున్నా వన్నాఁడు. తిలోత్తమ నాకుదొరకునా. (అని నిట్టూర్పు విడుచుచున్నాఁడు.)

మూర్తి:—విజయ! కడుచక్కనిపని చేసినావు. నీవు బహుబుద్ధిమంతుఁడవు. (అని కౌగిలించుకొనుచున్నాఁడు.)

ముగ్గురు:—(జనాంతికముగ) వీని కాలుచేతులు తాళ్లతో గట్టిగా కట్టి పడవేసి ఆకమలమును మాత్రము లాగుకొనివెళ్లిపోదము. నీవేమి చెప్పుచున్నావు. (అని వారిలో వారు చర్చ చేయుచున్నారు.)

సుబ్రుఁడు:—(జనాంతికముగ) అన్ననడిగెదను.

పరముఁడు:—(జనాంతికముగ) అన్నకుమతిలేదు. అడుగవద్దు.

భట్టుఁడు:—ఆలాగుకాదు. అడుగుటమంచిది. అన్నా! ఇలాగురమ్ము! (అని మూర్తి చెవులో చెప్పుచున్నాఁడు.)

మూర్తి:—(జనాంతికముగ) హరిహరీ! నేనెంతమాత్ర మొప్పను. మంచిదికాదు; మంచిదికాదు! మనకే హానికలుగును. వీడు మహాపురుషుఁడు. జాగ్రత్తగా నుండవలయును సుమా!

ముగ్గురు:—(జనాంతికముగ) నిన్నడుగుటే మాతప్పు. మావల్ల నయి

నది మేమే చేసికొనియెదము. నీవేమైన నాటంక పర్చితివేని నీక
ఆగతియే.

మూర్తి:—(జనాంతికముగ) ఇదివరకు దెచ్చుకొన్న పరిభవములు చా
వా ? ఎందుకు నిష్కారణముగ ఘోరకృత్యమున కొడిగట్టెదరు

విజయుడు:—(వీరి జాడలు చూచి కొంచెమునందేహపడి) అన్నలార
మీకు నాయందు కనికరము నమ్మకము లేనట్టున్నది. నేను మీ
విధమైన కీడును చేయలేను చేయదలంపను లేను. నేనేమి చేయ
వచ్చును ? నా అదృష్ట మింతియే కాబోలు. నాకర్మమున నేన
వెళ్లిపోయెదను. అనంతకోటివందనములు. శీఘ్రముగానే మనమ
మరల కలిసికొందుము. (అని వెళ్లిపోవుటకు తిరుగుచున్నాడు
ఈసమయములో మూర్తి తప్ప దక్కిన ముగ్గురును విజయుని
తెలియకుండ తిన్నగా వెంటబడి, మూర్తి వలదని పలుమాఱు
సంజ్ఞచేసినను వినక, విజయునిపై హఠాత్తుగబడి, వానిక్రిందబడ
వేసి ఒకడు బట్టతో కండ్లను, మరిద్దరు కాళ్లు, చేతులు తా
టితో కట్టుచున్నారు.) -

విజయుడు:—అన్నలారా! ఇది మీకు ధర్మము కాదు. క్షత్రియజాతి
మీరు అపకీర్తి దెచ్చుచున్నారు. ఎదురుగా నిలబడి మీర
నలుగురునుచేరి యుద్ధముజేసి గెల్చుకొన్నయెడల చాలబాగు
నుండును, నాకు నయితము సమ్మతమవును. ఈలాగున హఠాత్తు
గా నావెంట వచ్చి, నాకు తెలియకుండ బడద్రోయుట పుంస్త్వ
లక్షణము కాదు. పోనీ! దీనికి తగిన ప్రతిఫలమును వెంటనే
అనుభవింపకపోరు. ఈశ్వరుడొకడున్నాడు గదా! (అని కేకలు
వేయుచుండగా, ముగ్గురును నేమియు బదులు పలుకక, విజయుని
గట్టిగ కట్టి పడవేసి కమలమును లాగుకొందురు.) మీరు మహా
పాపులు, రాక్షసులు, ఘోరహింసకులు. మీముఖావలోకనము
చేయనేరాదు. (అని మూర్తి కేకలువేయుచుండ వానిచేతులుకూడ
వాని ముందు త్రోయుచు వెళ్లిపోవుచున్నారు.) దేవదేవా!
పురుషోత్తమ! రామచంద్ర! ఇపుడు నేనేమి సేతును;

రాగము - వేదఘోషప్రియ, ఆదితాళము.

తామరసము పోయెంగా తల్లడిల్లుటయాయెంగా
పామరపుస్నేహముతో పథ్యము పల్కితివీరితో
ఏమాత్రంబును సఖ్యం బిట్టిమూర్ఖుల కముఖ్యంబె
నామదికిమోసము వచ్చెనాయన్నలకే ద్వేషమెచ్చె
ఈమహీననను భోక్తవ్యములే యేసవ్యాపసవ్యములుఁ
భామామణిలలితకుఁ జెప్పిన భద్రములన్నియు దప్పెనా
కోమలి తిలోత్తమా ముఖము గోరికదీర నెట్టులచూతునో
గామా సీతామనోహరా రక్షింపనిదిసమయమురా

(అని వ్యసనముచే చేతులు పిసికికొనుచుండఁగా, వాని యంగుళి యందున్నమంత్రకల్పితమగు తిలోత్తమయుంగరముమీఁద వాని చేయిపడఁగా, ఆయుంగరముయొక్క మహిమచే నొకడు పాతాళమునుండి ప్రత్యక్షమగుచున్నాడు.)

పురు:—(విజయునికెదుట నిలిచి) నావల్ల నేమి కావలయునో చేయసన్న ద్ధుడనై యున్నాను.

విజయుఁడు:— (వానింజూచి అత్యానందముతో ఆత్మగతముగ) ఇది యును రామకటాక్షమే! రామచంద్ర! నీవిలాసలు అననుమేయ ములు. (ప్రకాశముగా) మీరెవరో నాకు తెలియదు. కాని నాదే హమును కట్టియుండు త్రాటిని మొట్టమొదట దయచేసి విప్పి వేయవలెను.

పురు:—ఆలాగే (అని విప్పివేయుచున్నవాఁడు.)

విజయుఁడు:—(లేచి) ఇంకనేభయములేదు. (కొంతవిచారముతో) కమల ముపోయినది. పోనీ. ఏపనికి తెచ్చినానో ఆపని అవునుగదా! అంతే చాలును. తండ్రిగారికి కన్నులు వచ్చినట్టయిన నాకు సామ్రాజ్య పట్టాభిషేకమయినట్టే. (ప్రక్కదిరిగి) మీరెవరో దయచేసి చెప్ప వలెను.

పురు:—నేనెవఁడనో చెప్పవల్లఁగాదు. కాని ఆయుంగరమెవరివద్దనుం దో వారిసేవకుఁడను. ఎప్పు డాయుంగరమును చేతితో రాసిన తత్క్షణమే వారికి ప్రత్యక్షమయి కావలసినదంతయుఁ జేయ వలసినవాఁడను. మీకేదికావలసినను ఈక్షణమే చేసిపెట్టెదను. నాసామర్థ్యము అనన్యాదృశము. మీరు కావలసినది సెలవియ వచ్చును.

విజయుఁడు:—ధన్యుఁడనైతిని. తిలోత్తమ మేడవంటిమేడ ఏతత్క్ష మీయరణ్యములో కల్పింపగలవా?

పురు:—ఇదిగో వచ్చినది. (ఆకాశమునుజూచి) మేడా! దిగుమా (అనఁగానే అత్యద్భుతమగు మేడదిగుచున్నది). మరేమికావ యును?

విజయుఁడు:—(అత్యాశ్చర్యానందములతో) ఒకచక్రవర్తికి కావలసిన ధ కనక వస్తువాహనములన్నియు సేకరింపఁగలవా?

పురు:—మీమనోవృత్తి ననుసరించి అప్పుడేనిర్మించితిని. అన్నియు సం ద్ధములయి యున్నవి. మరేమిసెలవు?

విజయుఁడు:—ఈధనాదులు అక్షయములయి యుండవలయునని వ మియ్యవలయును.

దేవత:—అయినది. మరేమి?

విజయుఁడు:—నా తల్లిగారును నిర్మలచిత్తయును ఇప్పుడే యిక్కడ వచ్చునటుల వరము దయచేయవలయును.

దేవత:— ఇదిగో వచ్చుచున్నారు. మీఁద చూడుఁడు. (అనఁగా సర్వ సహా నిర్మచిత్తలు, ఆకాశయానమున వచ్చుచున్నారు.)

విజయుఁడు:—వారినిఁజూచి (అతి వినయానందములతో నమస్కరించి అమ్మా! అనంతకోటివందనములు, నేను విజయుఁడను-సురక్షిత డనై తిరిగివచ్చినాను. భయమెంతమాత్రమును వలదు.

సర్వం, నిర్మల:—ఇదేమి అద్భుతము! ఇదేమి యానందము! (అని విమ నమునుండిదిగి, విజయునిజేరి, సర్వంసహావిజయుని కౌఁగిలించ

కొని) నాబంగారుకొండా ! నాముద్దులపట్టీ ! నాజీవాధారమా ! సర్వస్వమా ! (అనివలుతెఱఁగుల ముద్దులాడుచు) బిడ్డా ! నిన్నుఁ జూచినానే ! ఇదియే నాకుఁజాలు ! ఇఁకనేమియువలదు.

విజయుఁడు:—అనంతకోటివందనములు. (అని నిర్మలచిత్తకు నమస్కరించుచున్నాఁడు.)

నిర్మల:—నమస్కరింపనేలా ? నీకు సర్వాభీష్టములు సిద్ధించుగాక ! (అని కౌఁగిలించుకొని ముద్దుపెట్టుచు) నీముఖచంద్రదర్శనము లేక మేము పడ్డపాటున కేమనవచ్చును ! ఇప్పుడు మేము కృతార్థుల మయితిమి.

సర్వం:—(నలుప్రక్కలు తిరిగిచూచి) నాయనా ! ఈ యరణ్యమేమి ? ఇందు ఈలోకోత్తరమగు మేడయేమి ? మేమొక్కనిముసములో ఇల్లువదలి ఆకాశయానమున నిక్కడికి వచ్చుటయేమి? ఇవి యన్నియు నాకేమియు బోధపడలేదు.

విజయుఁడు:— ఈపూర్వోత్తర సందర్భములు వెనుక మనవిచేసెదను. ఈమేడయు మీరిక్కడికి వచ్చుటయు మఱికొన్నివింతలును ఈ మహానుభావుని కృపచేత కలిగినవి. (అని పురుషుని జూపించుచున్నాఁడు.)

సర్వం:—వీ రెవరు?

పురుషుఁడు:—దేవిగారు ! నేను "ఫలానా" అని చెప్పనసాధ్యము. కాని మీకు కావలసినవన్నియు సన్నద్ధములయియున్నవి. మఱేమికావలసినను సెల్వైన ఇప్పుడే సిద్ధము చేయించెదను. నాకు జాల యావనమవుచున్నది.

సర్వం:—ఏమికావలయునో నాకేమియు బోధపడినదికాదు. ఇది నాకు క్రొత్తప్రపంచముగా నున్నది. నేను మయిమఱచియున్నాను. నాయనా ! నీవేమనుచున్నావు?

విజయుఁడు:—అమ్మా ! ఈమహానుభావుని కృపచేత చక్రవర్తికి కావలసినవస్తువులన్నియు సన్నద్ధములయియున్నవి. వీరిపూర్వోత్తరసందర్భము తెలియకయుండుటయే కొంతచింత.

పురుషుఁడు:—అయ్యలారా! అహా కాలక్రమమును తెలిసికొనవచ్చునా. నా కిప్పుడు నెలలా?

తల్లి-కొమారుఁడు:—మీ రెవ్వరైనను మాకుఁ గులదైవములుగా నున్నారే! మీకు ప్రత్యుపకారముఁ జేయ మేమెన్ని జన్మములెత్తినను సాధ్యము కాదు. సదా మనసున ధ్యానముఁ జేయుచు స్తుతించుచుండుట తప్ప వేఱు చేయ నశక్తులమయియున్నారము. సర్వదా మా వందనముల సంగీకరించుచుండవలెనని సవినయముగఁ బ్రార్థించుచున్నారము. ఇంతే మా మనవి.............. మమ్ము మఱవవలదు. (అని నమస్కరించుచున్నారు.)

దేవత:—మీరు సంకల్పసిద్ధులు. మీ కేవిధమయినను లోపము రాఁబోదు. అతిత్వరలో మీ యభీష్టము లన్నియు సమకూరును. చింత యొకింతయు వలదు. (అని వచ్చిన దారిని వెళ్లిపోవుచున్నాఁడు.)

విజయుఁడు:—తల్లీ! ఈ గడియలోపల నోటఁ జెప్పలేని అత్యద్భుతము లనేకములు జరిగినవి. దైవాజ్ఞలు కడు దురూహ్యములు.

సర్వం:—నాయనా! నీ వేలాగు వెళ్లినావు? ఏలాగు వచ్చినావు? నీవు తేఁగోరిన కమలము ఏమయినది? ఈ యరణ్యములలో నెందులకుఁ బడినావు? ఈ పురుషుఁడు నీ కెట్లు వశుఁడాయెను? ఈ వృత్తాంతములు సమగ్రముగఁ జెప్పుము.

నిర్మల:—దేవిగారు! ఇప్పుడేమి తొందరపాటు! మన బిడ్డఁడు చాల అలసియున్నట్లున్నది. స్నానభోజనాదులయిన వెనుకఁ జెప్పవచ్చును.

సర్వం—స్నానభోజనాదులెక్కడఁ జేయునది?

నిర్మల:—ఇక్కడనే! ఈ మేడలోపలికి వెళ్లి చూచి వచ్చినాను. ఏమనను, ఇంద్రభవన మీలాగుండదు. రథగజతురగపదాతులును, సేవకులును, చారులును, తుడుకు వంటలునయితేమి సిద్ధములై యున్నవి. ఈ క్షణములోనే స్నానభోజనములు చేయవచ్చును. ఈ యరణ్యములో నేనివియన్నియు నేలాగు కుదిరినవో నేనూహింపలేను.

సర్వం:— (ఆశ్చర్యముతో) ఇవన్నియు నిజమేనా?

విజయుఁడు — నేనును జూడలేదు. ఇప్పుడేవచ్చినాను. ఆపురుషుని ప్రసాదముచేత అన్నియు నాలాగేయుండవచ్చును. ఇవన్నియు వెనుక కనుఁగొనవచ్చును. కాని యింతకటాక్షము మనయందుంచిన ఆ పరమకారుణికుఁడగు శ్రీరామభద్రుని కొంచెము స్తుతించిపాడుదము. రమ్ము. తల్లీ! నిర్మలచిత్తా! నీవుకూడ పాడుము.

ఆలాగే! చిత్తము.

(ముగ్గురును పాడుచున్నారు.)

రాగము, కదనకుతూహలము. తాళము, ఆది.

పల్లవి. జలజాతబంధుకులశేఖరా,
జగదీశ సజ్జనశ్రీకరా, జలజాతబంధుకులశేఖరా.

అనుపల్లవి. కలలోనునూహింపగనలేనివింత
గలిగించిన కరుణించినావైై. ||జల||

చరణము. త్రుటిలోనె యుండిన కాననం
బెటుపోయెనో, యేమాయెనో
మటుమాయము సామ్రాజ్యంబుతో
నిటువంటి హర్మ్యమ్ము మెప్పించినావు జలజాత||
నమస్తే నమస్తే నమస్తే నమః.

(ఇంతలో యిద్దరు వైతాళికులు ప్రవేశించి) దేవ! అన్నియు సన్నద్ధములై యున్నవి. స్నానభోజనములకు విజయంచేయవచ్చును. దేవిగారికిని అన్నియు సిద్ధమయియున్నవి.

విజయుఁడు.— అమ్మా! వెళ్లుదము రండు.

వైతాళికుఁడు.— దేవ! ఇదిగో మార్గము.

(అందఱును నిష్క్రమించుచున్నారు.)

కమలాపహరణము.

షష్ఠాంకము - ప్రథమస్థలము.

(మధురాపట్టణములో రాజవీధి.)

(లలిత, పురుషవేషముఁ దాల్చి ప్రవేశించుచున్నది).

లలిత.—నాప్రాణనాథుఁడు నన్నుఁ బాసి వెడలిపోయి తొమ్మిదిమాసము లయినది. అనేకదేశములు, పురములు, తిరిగిచూచితిని. చారులుచూడని దేశము లేదన్నారు. ఆయనవార్త నాకిదివఱకు సుంతయు తెలియలేదాయెను. హా! విశ్వనాథా నేనేమిసేతును, దేవా! నాప్రాణేశుడు సురక్షితుఁడై యెక్కడనుండినను చాలును. త్రిమూర్తులారా! అష్టదిక్పాలకుల్లారా! ఈయబలపై కనికరింపుఁడు. మిక్కిలి దుఃఖించుచున్న నావంటి నిరపరాధినియగు నబలమనసు నూరడింపఁదగినవార్తను మీరైనను జెప్పరా? మీరు సయితము దెల్పకపోయిన నాకేమిగతి? హా! ఈశ్వరా! కరుణింపవలయును.

రాగము, కేదార. తాళము, రూపకము.

పల్లవి. కరుణింపవలెరా, కరుణాజలధీ, కరుణించవలెరా,

అనుపల్లవి. పరమపురుషుఁడైన నాదు పతిభిక్షంబొసఁగినన్ను॥ కరుణింప॥

చరణము. ప్రతిలేనిప్రతిజ్ఞఁ జేసి, మనమునొచ్చియుండిన, నా
నతులసుఖానందంబుల నమరజేసియొకనాఁడే
సతిమణి చింతిననలదు సర్వముసాధించిమ్మొ, నే
నతివగిమె వచ్చెదనని యుపాయము జేసివెడలె ॥కరు॥

నామనోహరుఁడు మహాపురుషుఁడు. అతని కేకీడునుగాని దేవుఁడు చేయఁడు. (ఇంతలో తిలోత్తమ పురుష వేషముఁ దాల్చి ప్రవేశించుచున్నది.) ఎవరోవచ్చుచున్నారు వారిద్వారా నానాథుని వృత్తాంత మేమయినను తెలియునేమో ? కానీ చాటుననిలఁబడి వీరివృత్తాంతము కొంచెము తెలిసి కొందును గాక. (అని చాటున నిలువఁబడుచున్నది.)

తిలోత్తమ.—ఈయాఱుమాసములనుండియు ననేకనగర గ్రామసీమలు తిరిగిచూచుట యైనది. నాహృదయచోరుఁడగు నాప్రాణనాయకుని వృత్తాంతము ఎంతమాత్రము తెలియదాయెను. నేనేమి సేతును ! రామచంద్రా ! నాహృదయానందుని ముఖ చంద్ర దర్శన మెపుడు లభించునో ! అతని కటాక్షవీక్షణంబు లెప్పుడు నాపయిబడునో, అతనివాగమృతము నేనెప్పుడు పానము సేతునో అతనిస్పర్శ హరిచందనాను లేపనము నేనెపు డనుభవింతునో ! అహాహా ! నామోహము నేమనవచ్చును ! (నిట్టూర్పుతో) అతనిదర్శనాదిసుఖములు నయితేమి సలదు. అత డెక్కడనైనను కుశలముగానున్నాఁ డను వార్త దెలిసినంజాలును. అదికూడఁ దెలియ లేదే ! దేవదేవా ! రామచంద్రా !

రాగము, శహన. తాళము, త్రిపుట.

పల్లవి. వార్తామాత్రము చాలునే, నాసామి శుభ
వార్తామాత్రము చాలునే.

అనుపల్లవి. ఆర్తిరిక్తుఁడై నన్ను సలుగను వేతొందును ॥వార్తా॥

చరణము. కనులారఁ జూడకయే కనుగొనకయే పూర్వోత్తరముల్
పనితా బుద్ధితో నాని దలచి యున్నానుగా
మనసిచ్చినవాఁనుగా సమనను నియ్యకపోఁడు
ఇనకులతిలక ! వాఁ డెందున్నాఁడనుచు శుభ ॥వార్తా॥

లలిత.—(ఆత్మగతము) ఈయెదుటివ్యక్తి యొక్క మాట పాటలు విన నాగతియే తటస్థించి యున్నటులున్నది. ఏకగతినిం బొందినవ రివలు మారువేషముతో నొకచోటంగలిసి కొనుట! ఏమి చిత్ర ము(అని తిలోత్తమ చెంతకేజేర నిద్దఱు నొండొరులం జూచి, ప స్వరమాత్మగతము) ఓహోహో! ఏమికాంతి! ఏమిలావణ్యము ఏమితీరు! ఏమిస్థితిగతులు! ఇటువంటివ్యక్తిని నేనీవఱకు నె దును చూడలేదు. ఈలోకమునకర్హమైన వ్యక్తిగాదు.

తిలోత్తమ:—(లలితదగ్గఱంజేరి) అయ్యా! నమస్కారము. నావలె తాము అధ్వగవేషధారులయి యున్నారు. తా మెవ్వరో సెలవిచ్చితిరేని చాల సంతోషించెదను.

లలిత:—అయ్యా! అనేక నమస్కారములు. నేను జ్యోతిష్కుడన దేశాటనము నేయుచున్నాను. తామెవ్వరో దయచేసి సె లవియ్యవలయునని నాప్రార్థన.

తిలోత్తమ:—నేను గాయకుడను. తమవలెనే నేను దేశాటనము చేయ చున్నాను.

లలిత:—నేడు కడుసుదినము. తమవంటిమహాశయుల సాంగత్యము లభి చినది. ఇప్పుడు తామెక్కడకు దయచేయుచుండి యున్నారు?

తిలోత్తమ:— ఈపురము మిక్కిలి గొప్పదిగనున్నది. ఈరాజవీ మిక్కిలి గంభీరముగ కనంబడుచున్నది. ఈపట్టణములోపలికి పో వలెనని నాయుద్దేశము. తమయభిప్రాయమెట్టిదో?

లలిత:—నాయుద్దేశమును నదియే.

తిలోత్తమ:—అయిన మనమిద్దఱము కలిసి వెళ్ళుదమా?

లలిత:—అట్లైన చాల సంతోషము.

తిలోత్తమ:—నాకు చాల దప్పియగుచున్నది.

లలిత:—నాకును దాహముగ నున్నది. ఇదిగో నొక గొల్లదివచ్చుచు న్నది కొంచెము చల్లత్రాగుదము. (గొల్లది ప్రవేశించుచున్న అమ్మా ఈలాగురమ్ము, దాహమునకు కొంచెము చల్లయిచ్చెదవ

గొల్లది:—([illegible] విశేష గౌరవముతో అత్యంతభయము) వీరెవరో. గొప్పవారువలెనే యున్నారు (ప్రకాశముగా) బాబూ మజ్జిగకుండ (అని లలిత చేతికి ఇచ్చుచున్నది.)

లలిత:—బాబూ మజ్జిగకుండ వెనుక నేను పుచ్చుకొంటాను. (అని తిరిగి ప్రేమా కిచ్చుచున్నది.)

లో త్రపా:—(త్రాగినవారై) కడుబాధగ నున్నది. [illegible] సమయమునకు బాబూ పుచ్చుకొను. (అని లలిత కిచ్చు చున్నది.)

లలిత:—(త్రాగినవారై) కడుసాధ్వి యగుచున్నది నేనిప్పుడు రెండుమాటలనవల గలను. (గొల్లదానితో) అమ్మా! నీవీసమయమునందు మా శ్రమ పరిహారము చేసినందులకు మేమేమి ప్రతిచేయఁగలము! అయినను దీని నుంచుకొనుము. (అని యొక రత్నకంకణము నిచ్చుచున్నది.)

త్రపా:—దీని నుంచుకొనుము (అని యొక ముక్తాహారము నిచ్చు చున్నది.)

గొల్లది:—బాబూ! మా వెనుక దేవుళ్లవాని [illegible] గారు. నేను [illegible] ఒక [illegible] దొరకక దొరకక పోవచ్చు ఒక [illegible]కే అనేకవేలు చేసే ఈనాటివస్తువు లిచ్చు చున్నారే నేను చాలా చిన్నదానిని దీనికి తగినదాననుగానే.

ప్రేమ:—అమ్మా! ప్రతిదినమ్ము [illegible] తెలుప లేను. దేశ [illegible] ఏమయినదో తెలియదు. [illegible] యములలో [illegible] కు కలుగఁ జేసిన శ్రమశాంతికి నీ కేమిచ్చినను [illegible] లోకములో అందరు [illegible] సమానులే [illegible] లేదు. [illegible] అని [illegible] అనాటి [illegible] లేకుండెను. [illegible] లోకములలో సాధారణముగ [illegible] తొంబదితొమ్మిదిపాళ్లు

కాని, సమయమును, సందర్భమును, ఇవి కొంచెమును లేకపోవుటచే ఆబుద్ధిని వినియోగించి విద్య సంపాదింప తప్పిపోదురే కా వేఱుకాదు. ఈకారణమునుబట్టి అందఱు మనుష్యులునుసము లే నీకింతయు చింతవలదు. ఈవస్తువుల నుంచుకొనుము.

గొల్లది:—చిత్తం! మీరు మిక్కిలి దొడ్డవారు. మీదయచేత నేని వీథిఁబడఁబని లేదాయెను. ఈవస్తువు నమ్ముకొని పెద్ద మొత్తు బ సంసారినవుతాను. మీవంటివారు ఒక్కొక్క దేశమున కొక్కొ క్కరుంటే చాలు.

లలిత:—అమ్మా! కనఁబడుచున్నదే. అదిగో పెద్దమేడ. అది యెవరిది?

గొల్లది:—శ్రీభీమేశ్వరమహారాజావారి మహాలు.

లలిత:—వారికి జ్యోతిషసంగీతములలో సరదా కలదా?

గొల్లది:—వారికెప్పుడున్నూ సరదాలావు, ఇప్పుడైతేనో ముందటికంటె పదంతలు లావుగా నున్నదంట.

తిలోత్తమ:—కారణమేమి?

గొల్లది:—వారు చాలాదుఃఖపడియున్నారు. ఆదుఃఖాన్ని జోస్యసం తకులు వినుటలోనే పోగొట్టుకొంటూన్నారట. రాజ్యమేమో పాడైపోతున్నది.

లలిత:—వారు దుఃఖపడుటకు కారణమేమి?

గొల్లది:—వారికి కన్నులుపోయి ఇరవై సంవత్సరములకు పైఁగానైనది ఎక్కడనో తామరపువ్వున్నదనిన్నీ, దానిని తెచ్చి కంటికద్దితే కన్నొస్తుందనిన్నీ ఎవరోఅన్నారఁట! దానికై వారికుమారుల నలుగురున్నూ వెళ్లిపోయి సంవత్సరంపైగా నయినది. ఇదివరకు వచ్చారుకారు. ఈకారణములుబట్టి ఏజ్యోతిష్యుడువచ్చినా, మా కుమారు లెప్పుడువస్తారని అడగడం ఏసంగీతపాటకుడువచ్చినా వానితో ప్రొద్దుబుచ్చడం, ఇంతేకాని రాజ్యకార్యములన్నియు సుభ్రింగా వదిలి వేసినారు.

తిలో త్త:—(ఆత్మగతము) ఈవార్త అనుకూలముగానే యున్నది. నా హృదయేశ్వరుఁడు ఈనలుగురిలో నొకఁడుగా నుండవచ్చును. అతఁడు తేఁ గోరిన కామునసము మానదే, కాని ఆతామునసము పోయి ఆయుమానసమయినదే. ఇదివఱకు అతఁడు ఇల్లుచేరలేదే! ఏమయినాఁడో? జగత్పతీ! రామభద్ర! నాప్రాణనాయకునికి ఆపదలురాకుండ రక్షించి నన్ను పాలింపవలసినభారము నీదేగాని నేనేమి చేయఁగలను! అఘటితఘటనాసమర్థుఁడవు నీవేగదా! (నిట్టూర్పుతో) అన్నిఁటికిని రాజునొద్దకు వెళ్లినచో వృత్తాంతమేమయినను తెలియవచ్చును. అక్కడికి వెళ్లుదము.

లత:—(ఆత్మగతం) ఈనలుగురికిని నాప్రాణనాథునికిని ఏమో అనుబంధమున్నది. కనుకనే వీరిని జ్ఞాపకమున నుంచుకొనుమని నాప్రాణనాథుఁడు చెప్పినాఁడు. వెళ్లునప్పుడు తనవ్యాపారము జనకప్రయుక్తమని చెప్పి వెళ్లినాఁడు. అతఁడును ఈతామరసమునకే వెళ్లియుండునా? అతనికార్యము జనకప్రయుక్తమన్నాఁడు గనుక అతఁడు వీరియన్నదమ్ముఁడై యుండవలయును. ఏమో గొప్పవింతగానున్నది. ఈ రాజువద్దకు వెళ్లిన కొంతవర్తమానము తెలియవచ్చును. అని తోఁచుచున్నది. (తిలోత్తమతో ప్రకాశముగ) ఈరాజుగారికి సంగీతజ్యోతిషములయం దాసక్తియు, అభిరుచియు నున్నదిగనుక నున మక్కడకు వెళ్లుట సంగతి యని తోఁచుచున్నది. తమ అభిప్రాయ మెట్టిదో?

గో త్రను:—నేను పూర్తిగ తమతో కలిసినాను. ఇద్దరము కలిసి వెళ్లుదము రండు.

పల్లది:—బాబు! నాకు సెలవు అనంతకోటివందనములు (అని వెళ్లిపోవుచున్నది.)

లత:—మనము ఒండొరులనామధేయమేమో తెలిసికొన్నాముకాము. నాపేరు గణేశశర్మ యందురు. తమనామధేయ మేమో?

గో త్రను:—నాదబ్రహ్మానందుఁడు.

(అందఱును నిష్క్రమించుచున్నారు.)

షష్ఠాంకము - ద్వితీయస్థలము.

(భీమరాజుమహాలులోని సభామంటపము. భీమరాజు, మంత్రి, ఆత్మానందుడు, సర్వానందుడును ప్రవేశించుచున్నారు.)

భీమ:—మంత్రీ!

మంత్రి:— చిత్తం మహాప్రభూ!

భీమ:—ఆత్మానందులు, సర్వానందులు వచ్చియున్నారా?

ఆత్మా, సర్వా:—కనిపెట్టియున్నాము దేవరా!

భీమ:—మనబిడ్డలు, ఆ కమలమునకై వెడలి చాలకాలమాయెనుగద

మంత్రి:—అవును మహాప్రభూ!

భీమ:—కమలము దొరకకపోయినచో వారైనను సురక్షితులై వచ్చిన జాలునని తలంపవలసియున్నది.

సర్వా:—ప్రభువువారి కన్నియును వేగమే సఫలమౌనని దృఢముగఁ జెప్పగలను దేవా!

భీమ:—తమవాక్యమందు నాకెప్పుడును నమ్మకమే, కాని యీనమ్మకమును మఱింత దృఢపఱుపఁగగినది మఱియొకటికూడ సంభవించినది దాని మనహితులకందఱకును దెలుపవలెననియే నేఁడు సభకు వచ్చితిని. సావధానముగా నందఱును వినవలయును.

అందఱు:—అతిజాగరూకులమై యున్నాము మహాప్రభూ!

భీమ:—నిన్నరాత్రి చిత్రమైనకలయొకటిగంటిని; అదియేమన, రమారమి రెండుజాముల రాత్రి వేళ, యొకసిద్ధుఁడు నాయెదుటకు వచ్చెను. ఆకమలముయొక్క పూర్వోత్తరములఁ జెప్పి రే వారే. నన్నులేపి "రాజా నీవుచింతపడనక్కరలేదు, అతివేగముగా నీకొమారులు వచ్చుట యేకాక, నీయారోగ్యమునైతము. తీరిపోవుచున్నది. మఱియు, నీస్వయాంకృతానర్థముచే బ్రస్తుతము నష్టమైయుండు ననర్ఘమగు రత్నమొకటియు, తదనుగుణములైన మఱికొన్నిరత్నవిశేషములును నీకు లభింపఁబోవుచున్నవి. ఇకనైనను జాగ్రత్తగాను సుఖము

గాను ఉండుము'' అని చెప్పి యంతర్ధానమాయెను దీని కేమనుచు న్నారు మీరు ?

...దజు:—చాలసంతోషము మహాప్రభూ ! ఏలినవారి కన్ని సుంగళము లును త్వరలో సమకూడఁబోవుచున్నవి. ...తేమించింత ?

...:—కాని, నాస్వయంకృతానర్థముచే ప్రస్తుతము నష్టమైయుండు నన ర్ఘరత్న మొకటి, దానికనుగుణములగు మఱికొన్ని రత్నవిశేష ములును లభింపఁబోవుచున్నవి. అనుమాట ... నాకు బోధపడ కున్నవి.

...:—శ్రీ యేలినవారికి సంతోషము గలిగించుటకై యన్నమాటలే కాని వేఱుకాదు.

త్రిసర్వా:—సిద్ధులమాటలు సహేతుకములై యుండునుగాని నిరర్థ కములై యుండునా ?

:—(కోపముతో) సార్థకములగుట కేమియున్నదండీ ?

:—కోపమేల మహాత్మా, ప్రపంచమునం... మహాత్ములున్నారు మీరెఱు కు విని కని యెఱుఁగని విశేషలు పెక్కు గలవు. మనకుఁ దెలియని యంశమా?

—(ఆత్మగతము) వీరిద్దఱును చేరి యేమిమంత్రముచేసినను లాభమేమి.?

—పోనీ, లేని కాని మానినిగుఱించి చర్చించుటయేల ? ఏమౌనున్నదో చూచుకొందముగాక.

:—చిత్తము దేవా !

—ఇప్పుడు నాయుల్లము కొంచె ముత్సాహమును బొందియున్నది. ఆయుత్సాహమును వృద్ధిఁజేయుదగిన వ్యాపారమేదైన వెదక వలెను. (కొంత ఆలోచించి) సరయే, సర్వానన్దులుగారు ! ఎవరో జ్యోతిష్కులును, సంగీతవిద్యాంసులును, వచ్చియున్నారంటిరి కదా. వారిని రప్పించినచోఁ గొంతవఱకు సంతోషముగా కాలక్షే పముఁ జేయవచ్చును.

సర్వా:—వారు ప్రతిదినమును వచ్చి సహాయము కాలేదని వెళ్ళిపోవుచున్నారు. ఇపుడును వారితోఁగూడనే వచ్చి,సింహద్వారములోఁ గని పెట్టియున్నారు.

వేత్రవతి:—నేనుకూడ చూచేను, మహాప్రభూ !

భీమ:—ఆలాగా? వేత్రవతి! వెళ్లి వారిని తోడ్కొని వేగముగా రమ్ము

వేత్ర:—చిత్తం మహాప్రభు. (కొన్నియడుగులు నడిచి మరలివచ్చి)మహాప్రభు, వారిద్దఱును ఈలోకములోనివారుగా కనఁబడలేదు, మహాప్రభూ !

భీమ:—మఱెవరుగాఁ గనుపడుచున్నారు?

వేత్ర:—నాకుఁజెప్ప శక్యంగాదు మహాప్రభు, వారిముఖముయొక్క తేజస్సు, వారిసొగసు, ఠీవి, స్థితిగతి, యేమిచెప్పను మహాప్రభు మన్మథుఁడు వారిని జూచితే సిగ్గుపడకమానఁడు.

భీమ:— ఆర్యులారా! వేత్రవతిమాటలు వినుచున్నారా!

సర్వా:—వేత్రవతి యన్న ప్రతిమాటలోని ప్రత్యక్షరమును నిజమే.

భీమ:—ఆలాగా, సరియే, మీకందఱికిని నేత్రశ్రోత్రానన్దము సిద్ధమ నామట్టుకొక్కటియే; సిద్ధులు వరమిచ్చినరీతిని త్వరలో రెండును లభింపవచ్చునేమో, ఆయాశతోనే యుందుముగాక, ఆశలేనియెడ ప్రపంచకృత్యమే యుండదుగదా?

మంత్రిసర్వా:—శ్రీయేలినవారికి పైయానన్దములు రెండును వెంటనే లభింపకతప్పవు.

భీమ:—అనుగృహీతోస్మి. వేత్రవతి! వారిని వెంటనే తోడ్కొనిరమ్ము.

వేత్ర:—చిత్తం మహాప్రభూ (అని వెళ్లుచున్నది.)

భీమ:—వేత్రవతి చెప్పినది వాస్తవమేనా.

సర్వా:—ప్రత్యక్షరమును వాస్తవమే. వారినిజూచి నాకు మతిభ్రమ గాఁబోయినది, మహాప్రభు! శ్రీయేలినవారు చూచినతరువాత మమ్మంపఁడని మీరే యాసక్తింతురని గట్టిగ మనవి చేయఁగలను

ఆత్మా:—రాజు మెచ్చినది రంభకదా!

సర్వా:— రాజుమెచ్చినదిరంభో రెడ్డిమెచ్చినదిరంభో యీక్షణమే తేట పడుచున్నది, ఇదిగో వారువచ్చిరి.

వేత్ర:—ఇలాదయచేయండి (అనుచు నిద్దరితోఁ బ్రవేశించుచున్నది.)

లలిత, తిలో:—విజయతాం విజయతాం దేవః.

భీమ:—ధన్యోస్మి, అనుగృహీతోస్మి, విద్వాంసుల కాసన మొసగుఁడు.

లలిత, తిలోత్తమ:—కూర్చున్నాము మహాప్రభు.

ఆత్మా:—(జనాన్తికము) అవునోయి! నీవన్నయది వాస్తవమే ఈ రీతివ్యక్తులు అశ్రుతదృష్టపూర్వములే. అహాహా! ఏమిసొగసు, నేఁడు మంచిసుదినము వీరిని జూచినాను.

సర్వా:—నా మాటంటే మీకు లక్ష్యములేదు, ఏమిచేయుదును.

భీమ:—సంగీతవిద్వాంసుల నామధేయ మేమో.

తిలో:—నాద బ్రహ్మాయందురు.

భీమ:—జ్యోతిష్కులదో.

లలిత:—గణితమూర్తి యందురు.

భీమ:—మిమ్ముఁ జూచునంతటిపుణ్యము నేఁజేసికొనలేదు.

ఇద్దరు:—త్వరలోనే తమ కావిచారము దీరునుగాక.

భీమ:—కొంచెము సుస్తిగా నుండినందున వెంటనే దర్శన మిప్పింపలేక పోతిమి. వేఱొకవిధముగా నెంచవలదు.

ఇద్దరు:—ప్రభువుగారు ఆలాగు సెలవియ్యవలసినదిలేదు. "రాజ్యంస్వహాస్తధృతదండమివాతపత్రం" అను సంశయము మేము నెఱిఁగినవారమే.

భీమ:—చాల బాగుగ నన్నారు. సర్వానందులుగారు! సంగీతములో కొంతకాలక్షేపము చేయుదమా.

అందఱు:—చిత్తము మహాప్రభు!

భీమ:—మీరు గాత్రయంత్రములలో దేనిని వినియోగించెదరు?

[illegible]

భీమ:—అయిన గాత్రముతో పాడెదరుగదా!

తిలో:—చిత్తము.

భీమ:—సరియే. కాని, సంగీతశాస్త్రవిచారము కొంతచేయవచ్చునా.

తిలో:—నామనవియే యది.

భీమ:—చాలసంతోషము, కమలామనోహరి యే రాగజన్యము?

తిలో:—సరసాంగిజన్యము. ౨౭ వ మేళకర్త.

భీమ:—గానమూర్తి జన్యరాగములేవి?

తిలో:—లలితతోడి, సారంగలలిత, సామవరాళి, భిన్నపంచమము, గిరి కర్ణిక, సురటి, మలార్, మంగళగౌరి, త్రియంబకప్రియ.

భీమ:—కోకిలధ్వనికి ఆరోహణావరోహణక్రమమును, దెలుపవలయు.

తిలో:—సరిగమ, ధనిధస, సనిధనిపమగరిస.

భీమ:—చాలబాగుగ నన్నారు. పుష్పలతికారాగములో వర్జ్యస్వరము లేవి. అది యే మేళకర్త జన్యము?

తిలో:—ధైవతమొకటియే వర్జ్యము; ౨౨ వ మేళకర్త;ఖరహారప్రియా జన్యము.

భీమ:—నాయకికిని దర్బారునకును దేనిలో భేదము.

తిలో:—ఆరోహణములో పధపస-నాయకి పధనిస-దర్బారు. రెంటికిని గాంధారము వర్జ్యము.

భీమ:—మీజ్ఞానమునకుఁ జాల మెచ్చితిమి. విశేషముగఁ బరిశ్రమచేసి పరిజ్ఞానము సంపాదించియున్నారు.సర్వానందు లేమనుచున్నారో.

సర్వా:—పలినవారు సెలవిచ్చినదే నాయభిప్రాయముగూడ. సెలవైన చో శృంగారరసవిషయములందుఁ గొన్నియంశముల నడిగెదను.

భీమ:—ఆలాగే. విద్వాంసు లేమనుచున్నారో?

తిలో:—తెలిసినంతవఱకుఁ జెప్ప బద్ధుడనై యున్నాను.

సర్వా:—మంచిది అడిగెదను. శఠనాయకునికి లక్షణమేమి?

తిలో:—"గూఢవిప్రియకృత్ శఠః"

సర్వా:—ఖండితనాయికకు లక్షణపద్య మేదైనఁ జదివినఁ జాల సంతోషింతును.

తిలో:—చిత్తము. జ్యోతిష్కులుగారు తమ కేదైనఁ దెలియునా (అనగా)

లలిత:—నాకొకటి తెలియును. "జాతస్తే నిశి" అనునది.

తిలో:—నాకును అది తెలియును గనుక మనమిద్దఱమును గలసి చదువ వచ్చునుగదా.

లలిత:—ఆలాగు చేయవచ్చును. (అని యిద్దఱును జదువుచున్నారు)

(రాగము - భైరవి.)

"జాతస్తే నిశి జాగరః, మమపునః, నేత్రాంబుజే శోణిమా
నిష్పీతం భవతా మధుప్రవితతం, వ్యాఘూర్ణితం మే మనః।
భ్రామ్యద్భృంగఘనే నికుంజభవనే, లబ్ధం త్వయా శ్రీఫలం
పంచేషుః పునరేవ మాం, హతనహా క్రూరైశ్శరైః కృంతతి."

భీమ:—సెబాస్! మనసంస్థానపండితు లందఱును వీరివద్ద శిష్యత్వము చేయవలసియుండు నన్నట్టులున్నదే.

సర్వా:—ఆలాగేయున్నది మహాప్రభు. వీరిప్రజ్ఞ, చాలదొడ్డదిగఁ గనఁబడుచున్నది. మఱియొకప్రశ్నమాత్ర మడుగుచున్నాను. దానికేమి సమాధానము చెప్పెదరో చూడవలెను.

లలి, తిలో:—మాకుఁ దెలిసినంతవఱకు మనవిచేసికొనుట మాకు విధాయకముగదా.

సర్వా:—విధాయకమని నేననుగాని మీరు చెప్పఁదగిన సామర్థ్యము గలవారనియే యడుగుచున్నాను.

లలి, తిలో:—సెలవియ్యవలయును.

సర్వా:—నాయకులను, అనుకూలుఁడు, దక్షిణుఁడు, శఠుఁడు, ధూర్తుఁడు అని నాలుగుతరగతులుగా మాత్రమే విభజించి పాఱవేసిరే. నాయికలనుమాత్రము దిక్కుమాలినన్ని తరగతులుగా విభజింపఁ గారణమేమి?

తిలో, లలిత:—ఈచర్చ చాలసొగసైనదిగాని, తగిన సమాధానము చెప్పఁగలమో లేమో. అయినను ప్రస్తుతము స్ఫురించుదానిని మనవిచేసికొనుచున్నాము. సృష్టిలోనే, పురుషులకును స్త్రీలకును భేదముగొప్పది. ఇదిగాక, పురుషులపద్ధతులు, అవస్థలు, ఊహలు, బుద్ధికౌశలములు వేఱు. ఇవియే స్త్రీలయందు వేఱుగానున్నవి.

భీమ:—అయిననేమి.

తిలో:—ఈభేదములనుబట్టి స్త్రీలకు సహజములగు కొన్నియంశములు పురుషుల కమరవు.

సర్వా:—నాకు బోధపడలేదు, తేటతెల్లముగ దయచేసి చెప్పవలెను.

తిలో:—చిత్తము; నాయికలను స్వీయ, పరకీయ, సామాన్య, అనివిభజించియున్నారుగదా. నాయకునకు పరకీయత్వము ఎంతమాత్ర మదుకదే.

సర్వా:—ఏల ?

తిలో:—పరకీయత్వము నాయకులకుఁజెప్పినచో, ప్రతివత్నీనాయకుఁడును పరకీయుఁడగునుగదా.

భీమ:— బాగు.

తిలో:—మఱియు నాయికలకష్టవిధావస్థలు చెప్పియున్నారుగదా. ఈయష్టవిధావస్థలు నాయకుల కదుకవే.

సర్వా:—ఏలయదుకవు ప్రోషితనాయికత్వము, విరహోత్కంఠితత్వము, కలహాంతరితత్వము, అభిసారికత్వము, నాయకుల కుండవచ్చును గదా.

తిలో:—చిత్తము, ఇవియుండవచ్చును, గాని స్వాధీననాయికత్వము, వాసకసజ్జికత్వము, ఖండితత్వము, ఇవినాయకుల కుండఁదగినవి కావుకదా ?

సర్వా:—ఖండితత్వ మేలకూడదు ?

తిలో:—నాయకుఁడు ఖండితుఁడగునేని, తన్నాయిక కులటయగునట్లునా యకుఁడా నాయికయొక్క ముఖముఁ జూడఁడు.

సర్వా:—అటులేల? సన్నాయిక పరకీయగ నుండఁగూడదా ?

తిలో, లలిత:—ఒకనాయిక కులకాంతగనుండియు, తనభర్తపైఁగాక యితరపురుషునిపై మోహాతిశయచిత్తురాలై, కపటకృత్యములఁ జేయునది పరకీయగాని, వ్యవస్థలేక యనేకులతోఁ బ్రవర్తించునది కాదు గదా.

సర్వా:—మీరన్నది సత్యమే; (కొంత యాలోచించి) కాని యానాయికను సామాన్యయన్నచో ?

తిలో, లలిత:—సామాన్యకునయితము కులమున్నదిగదా, తనకులమునకు నుచితమగు ప్రవర్తనల వదలిపెట్టి యథేచ్ఛముగఁదిరుగునది కులట కులకాంతగనుండి, అన్యసంగవికృతగ, స్వనాయకుని కగుపడునదికులటయేగాని సామాన్యకాదు. నాయకుఁడట్టినాయికను కన్నెత్తిచూడఁడు. కనుక నాయకునికి ఖండితత్వముఁ గల్పించుట కదు రసభంగద్యోతకముగనుండును.

సర్వా:—మంచిసమాధానము.

తిలో:—ఈకారణములంబట్టి నాయకులకును నాయికలకును నేకరీతిగ విభాగము గల్పించిన అవ్యాప్తిదోషము, అతివ్యాప్తిదోషము రెండును సంభవించునని మాని వేసిరని తోఁచెడిని.

ముఁడు:—చాల ప్రశస్తమైన సమాధానము.

లలిత:—మఱియొక కారణముగూడ తోఁచుచున్నది, మహాప్రభు!

ముఁడు:—ఏమది ?

లలిత:—ఈయష్టవిధావస్థలఁదెలుపుమాటలుగాని కల్పనలుగాని నాయికల నోటవచ్చిన చాల నాజూకుగనుండును. నాయకులనోట మోటుగా నుండుటయేగాక అంతగా పొందిపొసగియుండదనుట.

ము:—సేబాసు, సేబాసు, మీరు చెప్పినది బహుయుక్తియుక్తముగ నున్నది. ఏమనుచున్నారు సభవారందరును.

సదలు:—నోరెత్తనెవరికిని శక్యముగాకయున్నది. వీరిద్దరి విద్వత్తును కడునిర్మలమైనది.

భీము:—సంగీతవిద్వాంసులకు ఇతరల శ్రమము కొంచెము గలుగజేయ వలయుననుకోరిక కలిగి యున్నది.

తిలో, లలిత:—శ్రీయేలిన వారియాజ్ఞను శిరసావహించుట మాప్రధాన ధర్మము.

భీము:—కొన్ని రాగప్రయుక్తశంక చిరకాలముగ నాకు గలిగియున్నది. దాని నివారణము గలిగించదగిన సందర్భ మిదివరకుదటస్థించలేదు. సంగీతములో వీరిప్రజ్ఞచాల దొడ్డదిగనున్నది. కనుక వీరే యాశంకను దొలగింతురని దృఢముగ నమ్మెదను.

తిలో, లలిత:—దయచేసి సెలవియ్యవలయును.

భీము:—ఆభేరిరాగమే మేళకర్తాజన్యము ?

తిలో:—ఈప్రశ్నచాల నాజూకైనది. కాని యీశంకయే నాకునుగలిగి యొకరీతిని నివారించుకొని యున్నాను. దాని మనవిజేసికొనియెద. ఈరాగమును శుద్ధధైవతముతో కొందరును, చతుశ్రుతిధైవతముతో మరికొందరును పాడుట వాడుకలో నున్నది. రెండుపద్ధతులును రమ్యములుగానే యున్నవి. కనుక పైరాగము నటభైరవిజన్యముగనుండిన నుండవచ్చును, లేక ఖరహరప్రియజన్యముగ నుండిన నుండవచ్చును. (కొంతతాళి) ఇది నాసిద్ధాంతము.

భీము:—సారంగ శుద్ధమధ్యమరాగమా, ప్రతిమధ్యమరాగమా ?

లలిత:—ఈరాగములో రెండుమధ్యమములును బలుకుచున్నవి. కాని ప్రతిమధ్యమ మూర్ఛనకే ప్రాధాన్యమిచ్చియున్నారు గాన శుద్ధమధ్యమరాగమనుటకు వీలులేదని తోచుచున్నది.

భీము:—సౌరాష్ట్రమే మేళకర్తాజన్యము ?

తిలో:—ఈరాగము మాయామాళవగౌళజన్యమని పెక్కుగ్రంథములలో జెప్పబడి యున్నది, కాని ప్రకృతము గొప్పవిద్వాంసులు పాడుచుండురీతింబట్టి ధీరశంకరాభరణజన్యమని తోచుచున్నది.

భీమ:—మీాయభిప్రాయములంబట్టి చూడ, ప్రాచీనసంగీతలక్షణగ్రంథములలో వివరించియుండు పద్ధతికిని ప్రకృతము సంగీతవిద్వచ్ఛిరోమణులు పాడుటలో నవలంబించు పద్ధతికినికొన్ని యంశములలో భేదమున్నదని యూహించవలసినదే కదా ?

ఇద్దరు:—చిత్తము లక్ష్యములోనుండి లక్షణముబుట్టుట సహజము. లక్ష్యము ప్రధానము. లక్షణము తల్లక్ష్యములోనుండి కల్పింపబడి, దానికి సహకారిగ నుండవలసినదే ; కనుక ప్రాచీనసంగీతోద్గ్రంథములలో వివరింపబడియుండు పద్ధతికిని, ప్రస్తుతము పాడువారపద్ధతికిని, యథోచితముగ సవరణముజేయ నిప్పటిసంగీతవిద్వాంససార్వభౌములుద్యమించుట సుతరాం శ్లాఘనీయమని మా మనవి.

భీమ:—సర్వానందులుంగారు! సంగీతము, జ్యోతిషము, రెంటిలోను వీరిద్దరికిని సమానమైన దొడ్డప్రజ్ఞ కనఁబడుచున్నది. కొన్నిరాగప్రయుక్తమైన నాకు గలిగియుండు శంకను నివారించుటకై వీరిచ్చిన యభిప్రాయములు ఇదివరకు నాకు గలిగియుండినవియే, నాయభిప్రాయములనే వీరు కనుగొని చెప్పుట గొప్ప విచిత్రము. జ్యోతిషముయొక్క శక్తి కాబోలు.

ఇద్దరు:—శ్రీయేలినవారికి మాయందు గలిగియుండు నిర్హేతుక జాయమానకటాక్షఫలమే కాని వేఱుకాదు.

భీమ:—శాస్త్రచర్చనుచాలించి, సంగీతము కొంచెము విందుము గాని.

అందఱు:—చిత్తము మహాప్రభూ!

భీమ:—జ్యోతిష్కులకు గూడ గీతములో మంచిప్రవేశమున్నది. ఇద్దఱును కలసిపాడుట మంచిది.

ఇద్దఱు:—చిత్తము (కలసిమాటలాడి) సెలవుప్రకారము పాడెదము (అని పాడుచున్నారు.)

(రాగము-కాపి. తాళము-చాపు.)

పల్లవి:—పరిపాలయ, కేశవ! మాం, పరిపాలయ కేశవ.

అనుపల్లవి:—పరిపాలయ, కేశవ! మాధవ,
శ్రీధర దామోదర! — పరిపాలయ కేశవ.

చరణము:—జానకీజీవ మనోనాయక, రఘు
దానవవంశ దాహక సాహసిక !
శ్రీనివాసదాస శ్రేయోదాయక ! — పరిపాలయ.

భీము:—కడు రమణీయమగు సంగీతము, భావమును తదనుకూలముగ నున్నది. భక్తిరసము చాలు శృంగార రసములలో నొకటి పాడిన జాల సంతోషించెదము.

ఇద్దరు:—అలాగే (అని పాడెదరు).

(రాగము-యదుకులకాంభోజి. తాళము-త్రిపుట)

పల్లవి:—విజయకుమార! విజయావతార!, వినుమా మా విన్నపము.

అనుపల్లవి:—సుజనాంబుధిచంద్ర! సుగుణసాంద్ర! నిన్నే
గజరాజగమన గతిగా నమ్మియున్నది. — విజయ.

చరణములు:—పుష్పబాణరూప! పురుషసింహా! నిన్నే
పుడమిలోనందరు పొగడగ వినియే, యీ
పూబోణి వలచి, యూహించి మనసులో
పోరాడలేక నీ పొందే కోరియున్నది. — విజయ.

మోహనాకార! యీ ముద్దియ మారుని
మోహాగ్నివలె వచ్చి, కాలబెట్టుచున్నది
మోసమయ్యె నాకు మురవైరిసుతునిచే
మోముజూపి యొక ముద్దైన నిమ్మని. — విజయ.

గానలోల! వేఱు మానవేశుని, నీ
మానిని కోరదు, శ్రీనివాసుని సాక్షి.

ప్రాణత్యాగము జేయ, బూనుకొన్నది, దీని
పాణిగ్రహణముజేసి పాలింపవలె దేవా. విజయం.

భీము:—మీరందరును విన్నారుగదా! ఇదిగదా సంగీతము. ఒకతూరి కాదు నాలుగు మారులు, అతిజాగ్రత్తగా వడపోసిన సంగీత మిది. ఆధీనము, భావానుగుణముగ రాగము, సంగతులు అన్నియు చాల సొగసుగ పొంది పొసగియున్నవి. మంత్రి! మీయభిప్రాయ మేమో? పండితు లేమనుచున్నారో.

అందఱు:—శ్రీయేలినవారు సెలవిచ్చినదంతయు వాస్తవమే. విన్న నిటువంటి సంగీతమే వినవలెను.

ఆత్మా:—విషమతాళములతో బని సేతురేమో ?

తిలో:—చిత్తము చేయగలనుగాని ఉపయుక్తమన్నియు సంగీతపుగరిడియే, కాని వానిలో సుఖభాగము చాలతక్కువ.

ఆత్మా:—ఆపసులు చాల కష్టమైనవి కావా ?

తిలో:—చిత్తము, అవును. ఇనుపగుండ్లు మ్రింగుట కష్టమే. కొండదరద్దమును గోటికొనవలదరు. ఇదియును గష్టమే. వీనిజేయువారి కేమిలాభము? ఇతరులకైన నేమిలాభము? సంగీతము సుఖమునకై పుట్టినది. పాడువారికిని, వినువారికిని, సుఖమునిచ్చుసంగీతమే సంగీతము. విషమతాళములతో బల్లిపాడుచు, అవృత్తమొకటి నాలుగుగడియలసేపు పాడుచు నా యనుక్రమించుపులియ్య ప్రయత్నముచేయు వారిసుఖమేమియో, కరచరణాద్యవయవముల యవస్థలు సంతసింపగనుండునో, శ్రోతలు దానిని యత్రగించినయంశములే గదా! అట్టియవస్థలో రసికులు నవ్వు నిలుపుకొనుచుండెదరో వారికి వారే సిగ్గుపడవలెను.

సర్వా:—సెబాసు! మంచిదెబ్బ కొట్టితిరి. మంచిరసభరితములగుమాట లంటిరి.

భీము:—వీరికి జాల సన్మానము గలుగగ జేసినాము.

ఇద్దరు:—ఎంతమాత్రములేదు మహాప్రభు, రెండునిమిషములు సెలవుదయచేయవలయును. ఇప్పుడే వచ్చెదము.

భీము:—ఆలాగే.

ఇద్దఱు:—(ప్రైకివచ్చి) ఈరాజుగారు రసికాగ్రేసర శిరోమణిగ నున్నారు.

లలిత:—కాని, ఆత్మ బుద్ధి యంతగా శ్లాఘ్యములని నాకుతోఁచలేదు.

తిలో:—ఏలాగు.

లలిత:—వెనుక గునివిచేసెద (అనివెళ్లుదురు).

భీము:—మంత్రీ రెండవతూరిపాడినశృంగారపదము ఏమో భావగర్భితముగనుండ నటులు దోఁచుచున్నది కాదా!

మంత్రి, సర్వా:—అవును మహాప్రభూ!

మంత్రి:—(జనాన్తికముగ) సర్వానన్దులు గారు! వీరిద్దఱిమోములును జక్కగఁ జూచినారా?

సర్వా:—(జనాన్తికముగ) నేనడుగఁ దలఁచి యుంటిని, మీరే యడిగితిరి. మంచిది. వీరెవరో లోకోత్తర స్త్రీలు, ఏదోకార్యార్థముగఁ బురుషవేషములు దాల్చి వచ్చియున్నారని తోఁచుచున్నది.

మంత్రి:—బాగుగా సెలవిచ్చినారు. "విజయకుమార" అనియారంభములో నుపయోగించిరి. ఇందేదో పరమాద్భుతరహస్యమున్నదనుట స్పష్టము.

సర్వా:—అవును. అదియు వేగమే తేటపడును.(ఇంతలో నిద్దఱునురాఁగా) ఇదిగో వారేవచ్చిరి.

భీము:—జ్యోతిష్కులకు కొంత శ్రమనియ్యవచ్చునా.

లలి:—చిత్తము కనిపెట్టికొనియున్నాను.

భీము:—నానలుగురు కుమారు లెప్పుడువత్తురు?

లలి:—"ప్రశ్నాక్షరం ద్విగుణితం ద్వాదశాక్షర మిశ్రితం, గ్రహాసంఖ్యాహరేద్భాగం శేషం ఫల ముదీరయేత్." (కొంత లెక్కచూచి) "రసైశ్చతుర్భిః నిజకార్యసిద్ధిః" మహాప్రభు! అతివేగమే వచ్చుచున్నారు.

దౌవారి:—(తొందరతో బ్రవేశించి) మహాప్రభూ! కుమారులు నలుగురు ను చాలతొందరతో పరుగెత్తివచ్చుచున్నారు.

అందఱు:—ఏమాశ్చర్యము! జ్యోతిష్కులకోటిమాటకోటయుండగానే వచ్చిరే! (కుమారులు, మూర్తితప్పముగ్గురును నొకరిపై నొకరుపడుచు బ్రవేశించి) నేను తెచ్చితిని. మహాప్రభు! నేను తెచ్చితినిమహాప్రభు! అని కేకలు వేయుదురు).

భీము:—బిడ్డలారా! సురక్షితులై వచ్చినారుగదా చాలా సంతోషము. నేడుమంచిసుదినం.

ముగ్గురు:—(మూర్తితప్ప ముగ్గురు కమలమునుబట్టుకొని) చాలగొప్ప సాహసములుచేసి యీపూవుఁదెచ్చినాము తండ్రీ మేము దీనికై పడినపాట్లు చెప్పశక్యముకాదు. (అని పూవునుతండ్రిగారు కంటి మీదనుంచుదురు).

లో:—(ఆత్మగతము)నలుగురేమి! నాస్థలమునకువచ్చుటేమి! ఈపూవును తెచ్చుటేమి! ఏమో గొప్పవింతజరిగియున్నది. త్వరలోనే తేడపడ వచ్చును.

లిత:—(తిలోత్తమతో జనాంతికము) ఏమోగొప్ప ఘోరముగజరిగియున్నది. పూవుదెచ్చినవారువీరుకారు, వేఱొకరుండవలెను. అతనికిని వీరికిని సంబంధముండునటులనున్నది. ఈపూర్వోత్తరము వెనుక మనవిచేసెదను.

ముఁడు:—(ఆపూవు కంటికిదగిలినంతనే దృష్టిరాఁగా (గన్నులు తెఱచి చూచియశేషానందముతో నలుప్రక్కలముఖము ద్రిప్పి) ఓహోహో! ఏమివింత! ఈకుసుమముయొక్క మహామహిమనేమనవచ్చును! నాకిపుడొకవిజాతీయమగు బుద్ధికుశలతయును బ్రహ్మానందమును గలుగుచున్నవి. బిడ్డలారా! పుత్త్రులనఁగా మీరేపుత్త్రులు, మఱే మననక్కఱలేదు. క్రొత్తజన్మము గలిగించితిరిగా (అని వారిని వేఱువేఱుగా నాలింగనము జేసికొనును.)

త్రా:—చూచితిరా! కుమారులేలాటిగొప్పపని చేసినారో.

మంత్రి, సర్వా:—బాగుగనున్నది. (జనాంతికముగ నొండొరులతో)

ఏమిపంపించితివన్నా? ఏమహాత్మా గొప్పపనిచేసి జరిగినట్టున్నది. (అని మంత్రియనఁగా సభ్యావలందఱు) ఇంతేకాదు గొప్పకృత్రిమము మోసమును జరిగియున్నవి. గొప్పశోధనము కాని యన్నియు వెంటనే బయలుపడకపోవచ్చు. కొంత తాళవలెను.

భీము:—సర్వేశ్వర! నాజీవితకాలములో నేఁటిదినమువంటి దిన మిదివఱకును లేదు. ఇంక నాకు నాపుత్రికలు పుత్రులు. (అని వారిని మఱిమఱియుఁ గౌఁగిలించుకొనును.)

ముగ్గురు:—తండ్రీ! ఇదియేమి గొప్పపని. నెలవైన సేవకజనమే యింద్రునికి సంకెళ్లుతగిలించి తనుమొహటఁ బెట్టెను.

భీము:—ఈరీతిని మీరు వాక్రుచ్చుచుండుట శ్రేయోదాయకముగాదు. ఇంద్రుఁడు అంతటికిం బూజనీయుఁడు (దౌవారికుఁడు ప్రవేశించి మంత్రిచేతికి జలదాపత్రికను అందించుచున్నదియొకటియియ్యఁగా దానిలో నుండు ఖూర్జరపత్రమునందు వ్రాసియున్న యుత్తరమును మంత్రి చదువుకొని)

మంత్రి:—మహాప్రభు; మనరాజ్యమునకొక్క సరిహద్దులో మనరాజధానికి కొంతదూరములో నున్నట్టి మహానుభావుఁడు కొన్నాళ్లకు ముందువచ్చి, గొప్పనగరమొకటి నిర్మించెననియు, మనపురవాసులనేకులు మననగరమును వదలిపెట్టి, యామహానుభావునియాశ్రయముచే నతని నగరమునకు వెడలిపోయి, యక్కడనే కాపురస్థులయి యుండిరనియు శ్రీయేలినవారి దివ్యచిత్తమునకు విశదమైనదే కదా.

భీము:—అవునవును, అతఁడు మనదర్శనముగోరి మనపురమునకు దయచేయుఁడని యీవఱకే ఒకటి రెండుసారులు ఉత్తరములు వ్రాసెను. మీరిప్పుడు చదివిన యీయుత్తరము అతనినుండి వచ్చినదేనా.

మంత్రి:—చిత్తము మహాప్రభూ!

భీము:—ఏమనుచున్నాఁడు చదువుఁడీ.

మంత్రి:—మహాఘనతవహించిన శ్రీ శ్రీ శ్రీ భీమేశ్వర మహారాజుగారి

దివ్యపాదపద్మములకు, అనంతకోటివందనము లాచరించి, అతి వినయపురస్సరముగా జేయువిజ్ఞాపనము ; శ్రీమహాప్రభువువారు సకుటుంబపరివారులై యిప్పుడైనదయచేసి, నాగృహమును దమ పాదాంబుజస్పర్శముచే పునీతముఁజేసి, నాయందు కరుణార్ద్రచిత్తులై నాయాతిథ్యమును జేకొనవలయునని మిగులఁ బ్రార్థించుచున్నాఁడను. మీనా సేవకులలో నొకఁడు.

భీముఁడు:—అతనిపే రేమియుఁ దెలుపలేదా?

మంత్రి:—లేదు మహాప్రభు.

భీముఁడు:—సభ్యులయభిప్రాయమేమో.

మంత్రి, సర్వా:—మహాప్రభు! అతఁడు గొప్పవాఁడుగ నగపడుచున్నాఁడు, అతనివ్యవహారవ్యాపారములు కరుణాద్భుతరహస్యమిశ్రములై యున్నవి. శ్రీయేలినవారు అతనిప్రార్థననంగీకరించి, దయచేసినచో నతని పూర్వోత్తరములు దేటపడును ఇది మామనవి.

కర్తా:—అతనియందుండు గొప్పతనమును కరుణాద్భుతరహస్యములు నేవో సెలవిచ్చెదరా?

సర్వా:—మనవిచేసెదను. నాస్తి యనుమాట యతని నోటలేదు ; సరి కదా. అడుగువారికోరికకు ద్విగుణమునకుఁ బైఁగానే యేదిగాని సర్వమైనది యడిగిన నిచ్చుచున్నాఁడు. ఇది కరుణాసూచకము. అతని నగరము ప్రస్తుతమేస్థలమునందుఁబుట్టి పెరిగియున్నదో యాస్థలముకొన్నాళ్లకుఁగ్రింద క్షుద్రజంతుభూయిష్ఠమగు ఘోరారణ్యమైయుండెను ; అతని మహాలన్ననో విశ్వకర్మనిర్మితముగాని మనుష్యులు కట్టినదికాదని చూచినవారందఱు నుద్ఘోషించుచున్నారు. అతనిసదవి యింద్రుని పదవికన్న దశాంశమధికముగ నీభూలోకములో నున్నదని మననగరవాసులు, ఆబాలవృద్ధముఁ జెప్పుచున్నారు. వేయేల? ఈనగరవాసులలో మూఁడుభాగముల వారు, ఆనగరమునఁ జేరిరి. ఇచ్చట గూడిసెలకు గతిలేనివారికి అచట మిద్దెలు మేడలు వస్తువాహనములు అతిసులభముగ సంప్రాప్తములైనవి. ఇవి యన్నియును అద్భుతములుకావా?

వీని నన్నిటిని గల్పింప నతనికి శక్తియేలాగు కలిగెనో యది రహస్యముకాదా? ఇతఁడెవఁడో, ఏవర్ణస్థుఁడో, ఎక్కడివాఁడో, తెలియదు. అతిస్వల్పకాలములో నిట్టివింతలును లోకోపకారమును గలుగఁజేసినవాఁడు గొప్పవాఁడు గాఁడా!

భీముఁడు:—బాగుగనన్నారు అతనిగురించి నేను గూడ కొన్నియంశములువిన్నాను. గొప్పవాఁడే. మనము దర్శనమియ్యఁదగినవాఁడే. అక్కడికి వెళ్లుటకు మీకిష్టమేనా?

మంత్రి, సర్వా:—మాప్రార్థనయే యది.

భీముఁడు:—అయిన రేపే వెళ్లుదము. ఇది మనకుత్సవకాలము గనుక నీయుత్సవానందమునుగూడఁ బొందుదముగాని. ఆనగరము చాల దూరమున నున్నది గదా!

మంత్రి:—ఏలినవారు దయచేతురని తలఁచి, యొకవారమువఱకు గజతురగాందోళికలను అచ్చటఁబెట్టి యంతయు జాగ్రత్తచేసియున్నానని వ్రాసియున్నాఁడు. కనుక జాముకాలములో నానగరముఁ జేరవచ్చును.

మూర్తి మొదలు నలుగురు:—మహాప్రభూ! మేముగూడఁ జూచినాము. దారిలో నెక్కడఁజూచిన నేనుఁగులు, గుఱ్ఱములు, పల్లకీలు మున్నగునవి నిండియున్నవి. వాఁడెవఁడో గొప్పవాఁడుగా నేయున్నాఁడు. మేము వెళ్లునప్పుడు ఆచోటు పట్టెడుదవిగనే యుండెను, మరల తిరిగి వచ్చునప్పుడుకూడ సదియడవిగనే యుండెను. అక్కడ నుండి పైకివెళ్లిపోయి మరల తిరిగి యాదారిగానే వచ్చినాము, అప్పుడా జాగాలోనే గొప్పబ్రహ్మాండమంతపట్టణమొకటి కనఁబడెను. మానపట్టణముకన్న నది చాల గొప్పది మహాప్రభూ!

భీముఁడు:—ఆలాగా, మీరుగూడ వానిఘనతను జూచితిరా, మంచిది. మీరు చాలకాలము దేశాటనముఁ జేసితిరిగదా. మీకందఱికిఁ బ్రయాణసదుపాయము లేలాగు జరిగెను?

వరముఁడు:—(మూర్తివద్దువద్దని సంజ్ఞలుచేయుచుండఁగా) మేముకాశికిఁ

జేరితిమి మహాప్రభు. అచ్చట నొక పదునెనిమిదేండ్లప్రాయముగల యాఁడుపడుచు రాజ్యముఁ జేయుచున్నది. అది గొప్పసొగసుకత్తె యని యందఱుఁ జెప్పఁగా దానిని జూడవలెనని మా కాశ పుట్టెను.

భీముఁడు:—చూచినారా?

వజ్రుఁడు:—చూచినాము, చూచినాము, ఓహోహో!! ఏమి చెప్పుదుము మహాప్రభూ! దానివంటి యందకత్తెను కని విని కూడ నెఱుఁగము. మన మెచ్చిన రాజస్త్రీలందఱును దానికి దిష్టితీసి వేయుటకుఁగూడఁ దగినవారు గారు. సాక్షాద్విశాలాక్షీ దేవి యవతారమేమో (అటునిటుఁజూడ లలిత కనఁబడగా దాని ప్రక్కకుఁ దిరిగి చేతితోఁజూపి) ఈముఖముయొక్క చాటమే యామెముఖము; కాని దానిసౌందర్యము వర్ణింపతరమే కాదు మహాప్రభు.

భీముఁడు:—సరే కాని దానిసౌందర్యముతో మన కేమిపని యిపుడు?

భట్టుఁడు:—ఆపడుచు మాకు దారిలో కావలసిన సదుపాయములకు అన్నిసన్నాహములు చేసిపెట్టెను. కాని యాపడుచు చాలగడుసుదియు పెంకెదియు కూడ. (ఈమాటలన్ని విని లలిత మోము నొకప్రక్కకుఁ ద్రిప్పుకొనును; తిలోత్తమ లలితనే చూచుచుండును.)

భీముఁడు:—మీకుఁ జేసినసదుపాయములకై నెనరుంచక ఆపెను దూషించుట బాగుకాదు. మంచిది మనము రేపే సకుటుంబపరివారముగ నక్కడికి వెళ్లి నిశ్చయించుకొన్నాము, మంత్రీ! ఈవర్తమానమతనికి తెలియఁ జేయవచ్చును.

మంత్రి:—చిత్తము మహాప్రభూ!

భీముఁడు:—ఆత్మానందులుగారు! సర్వానందులుగారు! మీరును తప్పక రావలెను.

ఇద్దఱు:—చిత్తము, చిత్తము.

భీముఁడు:—ఈగడబిడలో విద్వాంసులనుమఱచితిమి (వారింజూచి మంత్రి మొదలగువారితో జనాంతికముగ) అవునవును. సర్వానందులు

గారు! మీరును వేత్రపతియును జెప్పిన ప్రత్యుత్తరము నిజమే. వీరు మిక్కిలి చక్కనివారిలోఁ జక్కనివారు. (ప్రకాశముగ) విద్వాంసులార! మీరు కూడ మాతో నాస్థలమునకు రావలయునని మాయిష్టము. అక్కడి వింతలు మీరును జూడవచ్చును.

ఇద్దఱు:—మాప్రార్థనయు నదియే.

భీముఁడు:—మేమిపుడుకుమారులతో నంతఃపురమునకుఁబోయెదము. ఆత్మానందులుగారు రండు. (భీముఁడు కుమారులు ఆత్మానందుఁడు వెళ్లుదురు)

మంత్రి:—(జనాన్తికముగ సర్వానందునితో) ఇదేమిస్వామీ! "వినాయకం ప్రకుర్వాణో రచయామాస వానరః" మ్మనినట్లే అయినదే.

సర్వా:—ఱేపే అన్నియంశములు శుభ్రిముగ బయలుపడకమానవు. వాఁడు మనవాఁడే అనియెంచవలసియున్నది.

మంత్రి:—మీకు నాలాగేతోఁచుచున్నదా?

సర్వా:—తోఁచుటయేకాదు, దృఢమైననమ్మకముగూడఁ గలిగియున్నది. కాని యీపూవు వీరిచేతికిదొరికినదిమాత్రము కడువింతగనున్నది.

మంత్రి:—ఏమోగొప్పమోసముజరిగియుండును. తేవంతియుఁబరిష్కారము గాకమానదు. ప్రస్తుతముమనము చేయునదియేమియులేదు, వెళ్లుదమురండు. (విద్వాంసులతో) మీరుసన్నద్ధులైయుండవలయును (అనిమంత్రియు, సర్వానందుఁడు వెళ్లుదురు.)

లలిత:—మనముఁగూడ వెళ్లుటబాగు.

తిలో:—వీరివృత్తాంతము వెనుకఁ జెప్పెదమంటిరే.

లలిత:—నేను కాశికివచ్చియుంటిని. అపుడురాచకొమరులు నలుగురు కాశీరాణిగారి చెఱసాలలోఁ బడియుండి విడిపింపఁబడిరని లోకులనఁగా వింటిని, వీరే వారుగనుండవచ్చును.

తిలో:—అలాగా, తామిచెప్పినదినమ్మఁదగినదే. (ఆత్మగతముగ) ఆరాణి యీమెయే యైయుండనోపు అన్నివింతలు ఱేపుబయలుపడవచ్చును.)

శిలో:—(ఆత్మగతము) తేపుచూడఁ బోవునగరాధిపుఁడునాప్రాణే శుఁడై యుండవలయును. అతఁడును వీరును ఏకకుటుంబములోఁ జేరినవారుగ నుండవలయును. ఈయంశమును దెలుపఁదగినపోలికలు వీరందఱియందును బాగుగఁ గనపడుచున్నవి. మేమిద్దఱమునతనినే కోరి వెదకుచున్నాముగాఁ బోలు. అహాహా! ఏమిసంవిధానకము!!


రాగము-సావేరి లేక వరాళి.

సఖియఁ బోలుఁ దొలుత, సవతిఁబోలును వెనుక
మదికిఁ గానవచ్చు నెదుటివ్యక్తి
మైత్రివిడువదెటులో మదికసూయతగ్గుఁ
గలుగఁ బోవుఫలము దెలియరాదు.

(అందఱును నిష్క్రమించుచున్నారు.)

కమలాపహరణము.

సప్తమాంకము - ప్రథమస్థలము.



[సర్వంసహాదేవిగది]

(విజయుఁడు సర్వంసహాదేవియుఁ బ్రవేశించుచున్నారు)

విజయుఁడు:—అమ్మా! మాతండ్రిగారికి మనపై నుండువిసువును ద్వేషమును నేఁడుపూర్తిగా తొలఁగునుగదా?

సర్వం:—మనమిన్నాళ్లదాఁక నీప్రపంచములో నుంటిమని వారికి జ్ఞాపకమే యుండదు. ప్రస్తుతమెక్కడనైన నుండవచ్చునేమో యనుతలంపుసయితమునుండదు.

విజయుడు:—నీవన్నదివాస్తవమే! కానిమనకికరిన్నాళ్లదాకనుంతయులేకుండనేయుండి, యిప్పుడు గభీమనియాకాశమునుండి దుమికినట్టు కనఁబడి,యీయత్యుచ్ఛ్రాయదశలో మనముండుటంజూడఁగా, వారికి మనమీఁదను గనికరముఁ బ్రేమయుఁగలుగవా?

సర్వం:—కలిగించఁగలవాఁడవు నీవేకాని నాచేత నేమియుఁ గాదు నాయనా!

విజయుఁడు:—ఔను! దానికిఁదగినశస్త్రాస్త్రములు నాయొద్దనున్నవి.

సర్వం:—నీకాధైర్యముండిన నాకుఁ బరమానందము. కాని నాబంగారు తండ్రీ! ఈపనికిఁ బూనుకొనుటచే నీకేకీడును రాకుఁడునా?

విజయుఁడు:—నన్నుగూర్చి నాకేచింతయులేదు.ఇప్పుడే యీచింతలఁ బెట్టుకొనఁ గూడదు. ఇఁకనాస్థితిగతులు పెక్కుమార్పులం బొందవచ్చును.పొందకమానవు.ఇపుడిపుడేనేనీ ప్రపంచముంజూడనారంభించియున్నానుగదా? ఇఁకననేకసుఖదుఃఖములు,మేలుగీడులును రా

కమానవు. కనుక నన్నిటిం జేకొొన సన్నద్ధుఁడనై యున్నాను. కాని నీ గర్భవాసమునఁబుత్త్రుడనై పుట్టినందులకు నిరపరాధురాలవగు నీ యందు నీభర్తకు నిష్కారణముగఁ గల్గిన ద్వేషమును దొలఁగించి, ప్ర ప్రథమముననిూకిద్దరికినుండిన సౌదాంపత్యమునుమరలఁగలుగఁ జేయుట నాప్రధానధర్మము. ఆధర్మమును నేఁటికాచరించెదను.

ప్వం:—నీకు నేనుజెప్పవలసినదికాని నీకు దెలియునిది కాని యేమి యున్నది?

యుఁడు:—ఏమియులేదు. కానినేనువర్తమానముంబంపునపుడువెంటనే సభకురావలయుననినాప్రార్థన.

ప్వం:—అలాగే! నేనువెళ్లుచున్నాను

(అని నిష్క్రమించును).

యుఁడు:—ఎవరోయి అక్కడ?

రకుఁడు:—(ప్రవేశించి) చిత్తం!

యుఁడు:—ఇపుడు ప్రొద్దెంతాయెను.

రకుఁడు:—మూఁడుఝాములు.

యుఁడు:—నాసెలవందఱును బోధపఱచుకొన్నారా?అన్నియు సన్నద్ధములయియున్నవా?

రకుఁడు:—చిత్తం!

యుఁడు:—నీవు సింహద్వారమునఁ గనిపెట్టియుండి వారిసవారియర క్రోసులోఁ గనఁబడఁగా, నాతో మనవిచేయవలెను. నేను సభామంటపమునఁనుందును.

రకుఁడు:—చిత్తం! (అని వెళ్లును)

యుఁడు:—నాతల్లిగారిని బట్టినశని నేఁటికివదలునుగా

(అనినిష్క్రమించుచున్నాఁడు)

సప్తమాంకము - ద్వితీయస్థలము.

(విజయునిహర్మ్యములోఁ బ్రధానమంటపము)

(స్వర్ణరజత మిళితములగు శిల్పికల్పితాలంకారములతో నిండి యుండు మంటపములలో గొప్పచక్రవర్తికిఁ దగినశ్వేతచ్ఛత్రము, వాలవ్యజనములు, శిఖిపింఛతాళవృంతములు చేతఁబట్టుకొని సేవకులును, మంగళహారతులుపట్టుకొని కన్నియలిద్దఱునుండ, విజయుఁడు సాధారణములగు వస్త్రాలంకారములు ధరియించినవాఁడై ప్రవేశించుచున్నాఁడు)

విజయుఁడు:—(నిలఁబడి అంజలిఁ జేసి) శ్రీరామచంద్రప్రభూ! నేఁటిదినము అన్నియంశముల సుదినమై యుండునటుల ననుగ్రహింపవలయునని నీపాదపద్మములఁ బ్రార్థించుచున్నాను.

రాగము - బలహంస. తాళము - ఆది.

పల్లవి:—కరుణతోఁ జూడుమా రఘుపతీ.
శరణంబని నిన్నె కోరితి.

అనుపల్లవి:—ఎఱుక లేక నాతండ్రి చేసిన
పరిభవంబులం బాఱఁద్రోలి - కరుణ.

చరణము:—ఇఁక నైన గృహచ్ఛిద్రము లేక
యింటనంద ఱేకచిత్తులయి
సుఖముతోఁ గలసిమెలసియుండు
శుభము మాకొసఁగి సుప్రసన్నుఁడవై. కరుణ.

(అని యాసనముపైని గూర్చుండ పరిజనులు సమీపింపఁగా) ఈ మర్యాదలు నాకుఁగావు రాఁబోవువారికి.

సేవకుఁడు:—(ప్రవేశించి) సవారీవచ్చుచున్నది.

విజ:—అలాగా! (అనివెళ్లి వారితోఁ బ్రవేశించి) సుదినము! స్వాగతము! నాజన్మమిపుడే సఫలము. నాగృహమిపుడే పావనము, దయచేసి

యందఱు నాసనముల నలంకరింపవలయునని ప్రార్థించుచున్నాఁడను (భీముఁ డగ్రాసనముపై నతనికుడిప్రక్క కుమారులు, ఎడమప్రక్క నొకయాసనము వదలి, ఆత్మానందుఁడు, మంత్రి సర్వానందుఁడు, లలిత, తిలోత్తమ కూర్చుందురు. (లలితయును తిలోత్తమయును విజయునిచూచి)

లలిత:—(ఆత్మగతము) దేవ దేవ! నాప్రాణేశుని ముఖచంద్రదర్శన మాయెను. ఇఁక నాజన్మము సఫలమే.

తిలోత్తమ:—(ఆత్మగతము) నాహృదయచోరుఁడు హృదయానందుఁడు దొరకినాఁడు. ఇఁక నేచింతయు లేదు.

విజయుఁడు:—మంగళహారతి ! (అనఁగా నిద్దఱుకన్నెలు హారతినెత్తుచు పాడుదురు.)

రాగము - ఆనందభైరవి. తాళం - అది.

పల్లవి:—మంగళం మంగళం మంగళం
మధురాపురీశ మంగళం.

అనుపల్లవి:—సంగరరంగభీకరధామ
సజ్జనసంఘ సన్నుతనామ. మంగళం॥

చరణము:—నిమివంశాంబుధిచంద్రా
కమలాకటాక్షసాంద్రా
అమరేశ రమాలంకృతభూప
సుమశరతుల్యసుందరరూప. మంగళం॥

మంత్రి-సర్వా:—(అమితానందముతో జనాంతికముగ) మనయూహలు నిజమాయెనే ! ఈగడియలోనే పెక్కు గొప్పవింతలు చూచుచును కాంబోలు. ఏమి మహాదశవీనికి ! ఏలాగువచ్చెను ? (భీముఁ డత్యాశ్చర్యముతో మయిమఱచి మెల్లగ నలుప్రక్కలు చూచుచుండ)

మూర్తి:—(జనాంతికము) తమ్ములారా ! చూచితిరా ? ఈక్షణమే మన

భవిష్యము నున్నగనారఁబోవుచున్నది. అనుభవింపుఁడు. నా మాట వినకపోవుటకు ఫలమిది! మనకుగతి దేవుఁడే! (తమ్ములు లజ్జచే తలవంచుకొందురు)

భీముఁడు:—ఇదేమిమంటపము! ఇదేమిమహలు! ఇదేమినగరము! ఈ పరిజనపరివారములేమి! ఈయేర్పాటులేమి! ఈమహాసంపదయేమి! ఈనగరముచుట్టు కొన్నియామడలవఱకు లేమి యనుమాటయే యుండదనితోఁచుచున్నదే! ఈయేఁబదియాఱు దేశములరాజుల సంపదలన్నియుం గూడఁబెట్టిన నీసంపదలో సగము కానేరదే! ఇదేమి యశ్రుతదృష్టపూర్వాద్భుతము! సభ్యులారా! ఏమను చున్నారు?

కుమారులుతప్ప నితరులు:—మహాప్రభూ! మాకిదమిత్థమ్మని తోఁచక యున్నది. అమరావతి యనునగరమిదియే కాఁబోలును.

భీముఁడు:—సుధర్మయునిదియే! కాని దేవేంద్రుఁడును, బృహస్పతియును లేకపోవు టొక్కటియేలోపము.

విజయుఁడు:—(అతివినయముతో) కొద్దియో గొప్పయో అన్నియు భగవంతునియొక్కయు తపయొక్కయు అనుగ్రహామహిమయేగాని వేఱుగాదు. నాసాష్టాంగదండప్రణామంబులం జేకొనవలయునని వినయముతోఁ బ్రార్థించుచున్నాను. (అని నమస్కరించును.)

భీముఁడు:—దీర్ఘాయుష్మాన్భవ! సకలసంపత్సద్గుణ సంపన్నోభూయాః! (లేచికౌఁగిలించుకొని) నాయనా! నిన్ను నేను "నాయనా" యని పిలువవలయునని నామనసు ప్రేరేపించుచున్నది. ఏలయనగ, నీదర్శనముం జేసిన నిముసముమొదలు నీయెడల నాకుఁబుత్త్రవాత్సల్యమేకలిగియున్నది. కనుక వేఱు మర్యాదచేయ నక్కఱలేదుగదా? నాప్రక్కను గూర్చుండుము.

విజయుఁడు:—ధన్యోఽస్మి! అనుగ్రహీతోఽస్మి! నామనఃపూర్వక ప్రార్థన యిదియే! వేఱేమియుఁగాదు.

భీముఁడు:—(ఆత్మగతము) ఇదేమి యద్భుతము? వీనిముఖము సర్వాంసహా

దేవిముఖమువలెనేయున్నదే! ఆతల్లీపిల్లలను బహిష్కారముచేసి రసూరమి పదునెనిమిదివర్షములాయెను. ఇంతకాలము వారిప్ర స్తావమే లేకపోయెనుగదా! ఆపిల్లఁడు వీఁడుగనుండునా? (ప్రకాశముగ) నాయనా! నీపూర్వోత్తరములు మాకేమియుఁ దెలియవు. కొంత తెలిపిన చాలసంతోషింతుము.

ఆత్మా:—(ఆత్మగతము) వీఁడు సర్వసంపూ కొడుకుగనుండునా!

జయుఁడు:—తమయనుగ్రహమే నాపూర్వోత్తరము. మఱియేమియు లేదు.

మంత్రి-సర్వా:—(జనాంతికము) సెబాస్! మంచి గడుసైన ప్రత్యుత్తరము.

జయుఁడు:—కాని తమతో దయచేసినవారికి నమస్కారములు సేయవలయునుగదా? (అని లేచి) వీరుమంత్రిగారుగదా? నమస్కారము. వీరుపండితులు! నమస్కారము.

మంత్రి-సర్వానందుఁడు:—దీర్ఘాయుష్మాన్భవ! సర్వమంగళాభీష్టసిద్ధిరస్తు. (ఆత్మానందుఁడు కన్నులెఱ్ఱఁజేసి ఊరకుండును.)

జయుఁడు:—(లలితాంతిలోత్రపుల ప్రక్కఁజేరి) వీరును పండితులే. (వారి ముఖములు నింపాదిగఁజూచి యాత్మగతము.) ఈముఖములు క్రొత్తముఖములుగావే! చూచినవిగానే కనఁబడుచున్నవి. ఏమి గాత్రము! ఏమి తేజస్సు! ఏమిసౌందర్యము! కొంతిసేపుతాళుదును గాక (ప్రకాశము) వీరు నాకన్న చిన్నవారివలెనున్నారు, తమదర్శనముచే నేను ధన్యుఁడను సఫలజన్ముఁడనునైతిని. (కుమారులవైపు తిరిగి) కుమారులుగదా! నాకన్న కొంచెము పెద్దలవలె నున్నారు. నమస్కారము. (వారు చేతులుమాత్రము జోడించి యూరకుందురు. విజయుఁడు ధనుని ప్రక్కనున్న యాసనముపైని గూర్చుండును.)

ధనుఁడు:—నాయనా! నీవు గొప్పసుజనుఁడవు. నీసాంగత్యము మాకు మిగుల శ్రేయోవహము.

విజయుఁడు:—తమకన్న నాకు సహస్రాంశ మధికము. తమకు దృష్టిలో నేమో లోపముండెనని ప్రజలు చెప్పఁగా విన్నాను. భగవంతుని కృపచే నది తొలఁగినటులున్నది. ఇదియు నాభాగ్యమే.

భీముఁడు:—ఈనాకుమారుల సాహాయ్యముచే నాకు మరల దృష్టిలభించెను. ఆమహిమ వీరిదే.

విజయుఁడు:— ఆలాగా, వీరికి మరలవందనము చేసెద. తలిదండ్రులకును తమకును సుఖముగలిగించువారే సుపుత్త్రులు. (అని చిఱునవ్వుతో వారిని చూచును, వారు తలవంచుకొందురు) ఏరీతిని వీరు తమకు మరలదృష్టి నిప్పించిరో? (కొంతతాళి) అదియొక పురాణము కాఁబోలును.

భీముఁడు:—అవును, నాయనా!

విజయుఁడు:—ఈ కుమారరత్నములుగాక తమకు వేఱొకకుమారుఁ డెవఁడైనగలఁడా?

భీముఁడు:—వేఱు కుమారుఁడా! (కొంతతాళి) చాలకాలమునకు ముందొకఁడు గలిగెను. ఏమీ?

విజయుఁడు:—వానికి నామకరణము జరిగెనా?

భీముఁడు:—(ఆత్మగతము) వీనిముఖమో సర్వాంశసహాదేవి ముఖమే! వీని ప్రశ్నోత్తరములో, మిగుల గూఢార్థములుగలవై యున్నవి. ఏమో గొప్పవింత బయలుపడునటులున్నది. (ప్రకాశముగ) వాని జననకాలము కడుశ్లాఘ్యమనియు, వాఁడు గొప్పసాహసిగ నుండుననియు, జ్యోతిష్కులుచెప్ప, విజయుఁడని వానికి నామమిడిరి. (కొంతతాళి) కాని వాని జననాంతరమే మాకు దృష్టిహానికలిగెను. కనుక వానియందును వాని జననియందును మాకు జుగుప్సకలిగెను. వారేమయిరో మాకుఁ దెలియదు.

విజయుఁడు:—ఆలాగా? ఈయంశములో తమరును, వారును, ఇరుప్రక్కవారును శోకింపవలసినదే! కాని భగవంతుని యనుగ్రహముచేతఁ దమకు మరల దృష్టివచ్చెనుగదా? ఆరీతిగనే భగవంతుని యనుగ్ర

హామునచేత నావిజయుఁడును సజీవుఁడై యుండి, యిపుడు తమయె దుటఁ బడిననో?

భీముఁడు:—(ఆత్మగతము) వీఁడే. నిస్సంశయము. లేనిచోఁ బుత్రవాత్స ల్యము నీసియుం దెలాగుకలుగును? (ప్రకాశము) మిగుల సంతో షించి యాలింగనముఁజేసి ముద్దుఁబెట్టుకొందును.

విజయు:—(లేచి పాదములపైఁబడి) మహాప్రభూ! నాతండ్రి! సర్వంసహా దేవిపుత్రుఁడు విజయుఁడు వీఁడే. ఏకమలముచే దమకు మరల దృష్టివచ్చెనో యాకమలమును దెచ్చినవాఁడనువీఁడె! వీరుకారు.

మంత్రి-సర్వా:—సెబాస్! నిక్కము దాగునా?

మూర్తితప్ప ముగ్గురు:—మహాప్రభూ! వీఁడెవఁడో పెద్దదొంగ. ఇచ్చకు వచ్చినమచ్చున డచ్చీలుకొట్టుచున్నాఁడు. వీని వ్యవహారవృత్తాంత ములంజూడఁ జిత్రదీపకథగానున్నది. మహాప్రభూ!

విజయుఁడు:—చాల బాగుగ సెలవిచ్చిరి. నా వ్యవహారవృత్తాంతములు చిత్రదీపకథవంటివే. నిస్సంశయము. అవి యింతటితో బరిస మాప్తినొందునవి కావు. వీనికన్న గొప్పచిత్రములువింతలు నావిషయమై యింకమీఁదనుగూడ కలుగునేమో! నేనువిం తలకై జన్మించినవాఁడనుగనుసన్నాను. కాని "డచ్చీ" అనఁగ నేమో? 'ఇచ్చకు వచ్చిన మచ్చునడచ్చీలుకొట్టుట' యనఁగ నేమో నేనెఱుఁగను. నేను దొంగనో మఱియెవరు దొంగలో యీక్షణమే నిరూపించెద. (చేతులు జోడించి) యక్షరాజా (అని పిలువఁగా అతఁడు ప్రత్యక్షమౌను. అదిచూచి యందఱును ఆశ్చర్యముతో స్తబ్ధులయి నిలఁబడుదురు.)

యక్షరాజు:—(విజయునితో) ఇది మంచిసుదినము. తమదర్శనము మరల లభించెను. నా మనవి జ్ఞాపకముంచి నారాకనుగోరితిరే. చాల సంతోషము. ఏమి యాజ్ఞ!

విజయుఁడు:—నన్నుగుఱించి తమకేమిదెలియునో దయచేసి సెలవియ్యవల యును.

యక్షరాజు:—ఇంకేసా? అందఱువినుడీ! నాకుశాపముచే దృష్టినష్టము సంభవించియుండెను. అందుచే బ్రాణమువిసిగి దేశాటనముజేయు చుండఁ గొన్నాళ్లకుము నుపు ఒకానొకస్థలములో 'కన్నుపోడిపించు కొండి-పోయినకన్ను మరల నిప్పించెద' అనుమాటలు నాచెవింబడె ను. వెంటనే "ఎవరోయామహాత్ముఁడు పోయినకంటినిప్పించువాఁడు నాకుగన్నుపోయెను దయచేసియిప్పించవలెను" అని కేకలువేసితిని. అపుడు (విజయునిజూపి) ఈమహానుభావుడు కిపుల మొకటినాకంటి మీఁదను బెట్టగానే యథాపూర్వకముగ నాకు దృష్టివచ్చెను. అపుడు "మహాత్మా! నీకృపచే నాకుఁబోయినకన్ను మరలవచ్చెను. నాచేత నీకెపుడైన సాహాయ్యముగావలసియుండునేని యక్షరాజా! అని పిలిచిన ప్రత్యక్షమయ్యేదను." అని మనవిచేసి సెలవుపుచ్చు కొని వెళ్లితిని. (కుమారుల ప్రక్కఁజూచి) ఈనలుగురును శృంగ భంగ మయినవారివలె నితనివెనుక నిలఁబడియుండిరి. సెలవు. అని యంతర్ధానమౌను.)

పరముఁడు:—(లేచి గెంతుచు) మహాప్రభూ! వీఁడుగారడి, ఇన్ద్రజాలము నుమహేంద్రజాలము, చిల్లంగి, మొదలగు నీచవిద్యలచే జీవనోపా యము వెదకుత్తుద్రుఁడు. మంచిది! ఇప్పుడువచ్చినాఁడే యెవఁడో యక్షరాజని, వాఁడేమన్నాఁడు? ఈ పువ్వును కంటిమీఁద బెట్టె నన్నాఁడుగాని తెచ్చెనన్నాఁడా! పైవారుదెచ్చినదాని లాగు కొని వీఁడు కంటనుంచియుండఁగూడదో?

భీముఁడు:—ఇదంతయు నేమో అయోమయముగనున్నది. ఇదమిత్థమని నాకేమియుఁదోఁచలేదు. మంత్రి; సర్వానందులు! ఆత్మానందులు! మీరే యీవ్యవహారమును బరిష్కరింపవలయును.

విజయుఁడు:— ఆత్మానందులుగారును కరటకసిద్ధాంతిగారును కలసి చేసిన కుట్రచేతగదా యింతదూరమునకువచ్చెను. కనుక నీవ్యవహారము పరిష్కారముగాకపోవుటయే వారిప్రార్థన, మంత్రిగారికిని సర్వా నందులగారికిని, నాయన్నలు నలుగురును నాకమలములనకై బయ

లు చేరిన పిదప నేను దానికై బయలుదేరి వెళ్లినంతవఱకును దెలియునుగాని పై నిజరిగినదేమియు తెలియదే!

ముడు:—ఏమనియెదరు? ఇది నిజమేనా?

మంత్రి-సర్వానందులు:—నిజమే.

లిత:—(తిలోత్తమతో జనాన్తికము) ఈ రాజుగారికి మనస్థైర్యము స్వబుద్ధి లేదని ముందు మనవిచేసితినిగదా?

లోత్తమ:—(జనాన్తికము) అది యిప్పుడు చక్కగఁ దేటబడెను.

ముడు:—అయిన పెద్దగమ్మత్తే!

జయుడు:—జరిగినవృత్తాంతమును మనవిచేసెద. నేనాకమలమును సంగ్రహించి మననగరముంగూర్చి వచ్చుచుండ నీస్థలములోనే నా యన్నలు నలుగురునుగనఁబడిరి. ఈస్థల మప్పుడు ఘోరారణ్యమై యుండె. వీరితో నాకమలవృత్తాంతముం జెప్పితిని. అప్పుడే కన్ను పొడిపించుకొన్న వీరల కంటినిచ్చెద ననుమాటలు వినవచ్చినవి. ఈయనకు రాజనకు దృష్టివచ్చుటంజూచి యేరీతినైన నీపూవును సంపాదింపవలయునను దుర్బుద్ధివీరికిఁగలిగెను. "అన్నలార! మనము కలసి మననగరమునకు వెళ్లుదము." అని పలువిధముల నేను ప్రార్థించినను నామాటలువినరైరి. వీరిజాడలగనుకొని నావానాన నేను వెళ్లుచుండ, క్షత్రియధర్మముమాని, నాకుఁ దెలియకుండనే వెనుకప్రక్కకు వచ్చి, నన్నుబడద్రోసి, కాళ్లుచేతులు గట్టివేసి యాపూవులాగుకొని పరుగెత్తిరి. ఇది జరిగినవృత్తాంతము. దీనికి త్రిమూర్తులుసాక్షులు.

న్త్రి-సర్వా:—(జనాంతికము) ఆహాహా! ఏమిఘాతుకత్వము!

త-తిలోత్తమ:—(జనాన్తికము) ఎంతగొప్పశౌర్యము?

లోత్తమ:—(లలితతో జనాన్తికము) ఇది మంచిసమయము. వీరివృత్తాంతము మీకు దెలిసినంతవరకు స్పష్టముగఁ బలుకుట బాగు. ఈమహాపురుషునికిని మఱికొందఱికింగూడ పరమోపకారముఁ జేసిననావారెవరు. లజ్జకుసమయ మిదికాదు.

భట్టుడు:—వీడు చెప్పినదంతయు నబద్ధమే. సర్వానందమునను. మంత్రియ మాకు విపక్షులేకదా ?

లలిత:—(పైకివచ్చి) సభ్యులార ! ఈవ్యవహారము నాకు కొంచెముదెలి యును. అదిమనవిచేసెద. కాశిలో నొకపడు చేలుచున్నదనియు అది మిక్కిలి గడుసుది, పెంకెది అనియు, నిన్న తమతో నీవలుగుర ను మనవిచేసిరి కదా? దానిం బెండ్లాడఁగోరి, చదరంగములో దానిం జయింపలేక, దాని కారాగృహములోఁ బడియుండిరి. ఈ మహాపురుషుఁడు వీరిని విడిపించెను.

ముగ్గురు:—(అతికోపముతో) నీకేలాగు తెలియును. పెంకెమనిషి ?

లలిత:—వీరివీపుమీఁద నారాణి రాజ్యాంగముద్ర కాలవేసి ముద్రిం పించినది. చిత్తగింపవచ్చును. (అనఁగా నలుగురు చిన్నబోయి తలవంచుకొందురు.)

భీముడు:—మూర్తి ? నిన్నటినుండి నీవు మర్మముతో నన్నిటికిని నో రెత్తకనేయున్నావు. ఈవ్యవహారముయొక్క తత్వమేమో అందటికి బోధపడినటులే, అయినను నిజమేమో నీనోరారఁ జెప్పుము.

మూర్తి:—(సాష్టాంగము చేసి) మహాప్రభూ ! విజయుఁడన్న మాట లన్ని యు సత్యము. సత్యము. సత్యము.

ముగ్గురు:—(దీని లక్ష్యపెట్టక) నీవెవరు ?

లలిత:—నేనా ? ఖైదీలైన మగుగురు నెఱిగినవ్యక్తినే (అనఁగా విజయుఁడు దానిదగ్గఱకు వెళ్లును. లలిత నిజరూపమును జూపును.)

విజయుఁడు:—నాప్రాణేశ్వరీ ! లలితాదేవి! ఏమిమహాభాగ్యము ! ఏమియ ద్భుతము ! ఏమిబ్రహ్మానందము! (అని రెండుచేతులుపట్టి తనకంట నద్దుకొని చేతులముద్దాడి) నేఁడు కడుసుదినము. ఈసమయమో మహా సమయము. లజ్జకిది వేళకాదు. నాతోఁగూడరమ్ము: ఇదిగో మామగారు. నమస్కారము చేయుము:

లలిత:—(నమస్కరించును.)

భీముఁడు:—దీర్ఘసుమంగలీభూయాః! ఏమిబ్రహ్మానందము!! ఏమిభాగ్యము!!!

విజయుఁడు:—వీరు నీబావలు. నీకుఁ దెలిసినవారే. నమస్కారము సేయుము.

లలిత:—(నలుగురు బావలకును వరుసగ నమస్కరించును.)

మూర్తి:—ధీమతీభవ! గుణవతీభవ! (తతిమబావ లూరకుందురు)

తిలోత్తః:—(ఆత్మగతమున) లలిత! నీభాగ్యమేభాగ్యము. నన్ను మించు కొన్నావుకదా? బాధకము లేదు.

విజయుఁడు:—వీరు మహాపండితులు. వీరు మంత్రిగారు. వీరే మనభాగ్యములకుఁ గారణభూతులు.

లలిత:—(నమస్కరించును.)

ముగ్గురు:—దీర్ఘసుమంగలీ భూయాః మరేమియు మేమాశీర్వదింప నక్కఱలేదు.

భీముఁడు:—ఇవన్నియు నటుండనీ. నీతల్లియెక్కడ? ఈగడబడలో దానిని బొత్తిగా మఱచినాము.

విజయుఁడు:—ఎవరక్కడ?

సేవకుడు:—చిత్తం.

విజయుఁడు:—అమ్మగారిని దయచేయుమను. (అనఁగా వెళ్లి సర్వంసహాతోఁ బ్రవేశించును. అందఱు నిలఁబడుదురు).

భీముఁడు:—(పరుగెత్తి) దేవిసర్వంసహా? నేను నీకును మనకుమారరత్నమునకును పరమాపరాధముంజేసితి. నీవు నన్నుదయతో క్షమింప వలయును. కాలములో నాకు బుద్ధిస్థైర్యములేకపోయెను. కనుక, అబుద్ధిపూర్వకముగ కొంతవ్యవహరించియున్నాను.

సర్వంసహా:—ఆర్యపుత్రులాలాగు సెలవియ్యనక్కఱలేదు. నాపూర్వ జన్మకృతపాపఫలములు లప్పుడాలాగు పరిణమించినవి. ఇదిగాక ఆర్యపుత్రు లాలాగుసేయకపోయిన మనముద్దుకుమారుని కీమహా దశ, ఈభాగ్యము, ఈవైభవము, ఏలాగునంప్రాప్తములౌను,

భీముఁడు:—భాగ్యమన్న భాగ్యమా? భాగ్యమటుండనీ. నీకోడలినింజూ నావా? ఈనారీరత్నము మనకోడలౌటకు నేనుచేసిన మహాపరా మే కారణము.

అత్త:—దేవిగారు! నేనే యీభాగ్యాతిశయములకు ముఖ్యకారణభ తుఁడనై యున్నాను గాన నామీఁద నాగ్రహింపఁగూడదు.

సర్వం:—చిత్తము. ఈవ్యవహారములో నాకుఁ గీడుచేయఁదలచినవారం అను నాకును కుమారునికిని బరమాప్తులే. వారికి సదానమస్కరి చెదను.

భీముఁడు:—లలిత! అత్తగారికి నమస్కారము నేయుము.

లలిత:—(నమస్కరించును.)

సర్వం:—అన్నియంశములలో విజయునికిఁదగిన దేవిగ సుందుపుగాత! (ర్వానన్దునిమంత్రినిఁజూచి) తమరిద్దరు మాకుఁజేసినమహోపకా మునకుఁ దగిన ప్రత్యుపకారముం జేయ మాతరమా? కానేకాదు ఉపచారపుమాటలాడుటచే ఫలమేమి? మాకృతజ్ఞతకు మామనస్సే సాక్షి.

ఇద్దరు:—దేవిగారు! మాధర్మము మేముచేసితిమిగాని గొప్ప యేమియున గాదు. తమకటాక్షమే మాభాగ్యము. తమవైభవమే మాకుఁ ప్ర త్యుపకారము.

భీముఁడు:—సంగీతవిద్వాంసులుగారు! మాకు నేటిదినము శ్లాఘ్యతరమైన దినము. మేమందఱము కడుస్వాదువైన యానందామృతమును బానముచేయుచున్నాము. అమృతములో మధువు కొంచెముగలి పిన దానిరుచి ద్విగుణమౌనుకదా?

అందఱు:—చిత్తముమహాప్రభూ!

భీముఁడు:—మీసంగీతము శుభ్రమైనమధువే! కనుక మీసంగీతమును తేనెను మాయానన్దామృతముతోఁ గొంతగలుపవలయునను నుత్సా హము మాకుఁగలిగియున్నది. మఱియు మంగళకాలములో సంగీ తము నితరాము శ్రేష్ఠ్యముగదా? కనుక భైరవియందు నాకుపక్షపా తము; ఆరాగముతో నొకచిన్నశ్లోకమును చదివి యొక పాటఁ బాడవలయునని నాప్రార్థన.

తిలోత్తమ:—చిత్తము! అలాగే. (అనిపాడుచున్నది)

రాగము భైరవి.

తవేదంపశ్యన్త్యాః ప్రసరదనురాగంబహిరివ
ప్రియాపాదాలక్త స్ఫురితమరుణచ్ఛాయహృదయం
మమాద్య ప్రఖ్యాత ప్రణయభరభంగేన, కితవ !
త్వదాలోకః శోకాదివ, కిమపిలజ్జాంజనయతి.

భీముఁడు:—విన్నా రాశ్లోకముచదువుట. ఇదిపద్ధతి, రాగముయొక్క తేటులు కళలుపూర్తిగవచ్చినవిగదా. రాగమాలాపించినటులేయున్నది.

సర్వా:—ఇంతియేగాక మఱికొన్నిసొగసులు గనఁబడుచున్నది. మంచి పండితు లనేకులుచదువునప్పుడుగూడ, అక్షరములుగాని పదములు గాని శ్రోతలకేమియు వినరావు "తననరిరిరిరి" తో శ్లోకములు గప్పఁబడుచుండును. శ్లోకము లేమిటయుబోధపడవు. వీరు చదువు పద్ధతిలోఁ బ్రతియక్షరము బ్రతిపదము శుభ్రముగవినువారికిఁ దెలియవచ్చుచున్నది. "తననరిరిరిరి" పిసరైనను లేదు. విరామములు కడురమణీయములుగ నున్నవి. ఏయచ్చులో విరామమో ఆయచ్చులోనే రాగాలాపనము. వీరిపద్ధతిలో శ్లోకభావము వినువారికి స్పష్టముగ తెలియవచ్చుచున్నది. గొప్పఖండితనాయిక యొకతె, అన్యాసంగ విశ్రుతుఁడగు తననాయకుని యెదుటనిలఁబడి, తన యవస్థను దెలుపుటకై చదివినటులున్నదిగాని, మగవారు చదివినటుల లేనేలేదు. (అని తిలోత్తమనుజూడఁగా ఆపెతలవంచుకొనుచున్నది).

భీముఁడు:—శ్లోకముచాలును.

తిలోత్తమ:—(పదముపాడుచున్నది.)

రాగము - భైరవి - తాళము త్రిపుట.

పల్లవి:— ఇటువంటివిభుఁడు నీకెటులభించెనె
ఇది నీపూజాఫలమే

అనుపల్లవి:— కుటిలాక్షిరో ! నీదుకోరికలెల్లను
కొనసాగివచ్చెనుగా యీయిలలో. నిట.

చరణము:—భూలోకమారుఁడే భువనైకవీరుఁడే, లోలాక్షీహృచ్చోరుఁ
పాలకడలికన్యాపతి కువతారుఁడే, నీలనీరదసన్నిభోదారుఁడే. ఇటుఁ

నానాశ్రితజన నవనిధిసమానుఁడే, మానైకయానుడే
గానాద్యానందకరకలాభిమానుడే, శ్రీనివాసకృపాశ్రేయస్సంపన్నుడె
ఇటు

లలిత:—(జనాంతికము విజయునితో) వినిన్నారా! ఈపదముయొక్క భా
ము. (అని సిగ్గుతో తలవంచుకొనుచున్నది.)

భీముఁడు:—వీరిపాటలో ప్రతిపదము సాభిప్రాయమైయున్నది. చిత్రము
(అనగా తిలోత్తమ సిగ్గుచూపును.) వీరికి చాలశ్రమ మిచ్చి
నాము. కాని తగినసమ్మానముచేయ మాకశక్యముగాదు. విజయ
కుమారుఁడే చేయఁదగినవాఁడు.

తిలో:—(కొనమాటలు విని ఆత్మగతము) సత్యం! సత్యం! పునః సత్యం

భీముఁడు:—కుమారా! ఈస్థలము ఘోరారణ్యముగా నుండెనంటివిగదా
ఈస్వల్పకాలములోనే యమరావతిం ధిక్కరింపఁదగిన యీనగ
రవరము, వైజయంతముంబరిహసింపఁదగిన యీప్రాసాదము, ఈవ
హావైభవము, ఇవియన్నియు నీస్థలములో బాలుఁడవగు నీకే
లాగు లభించెను? ఇదీ చిత్రములో చిత్రముగనున్నది. (అన
గా సంపఱును వానిప్రక్కఁదిరిగి శ్రద్ధతోఁ జూచుచుండ నతఁడు
కొంత యాలోచించుచుండును.)

తిలోత్తమ:—(ఆత్మగతము) లలిత! నన్ను మించుకొన్నావుగదా?
మంచిది! బాధకములేదు. కాని నీభాగ్యములో నాకును భాగము
గలదు. "తనదువిభునివేలు తరుణిచేతికిసిచ్చి తాళపళమెయెట్టితరుణి
కయిన" అనుమాట లున్నవిగాని నిజమయినసాధ్వి కది లక్షణ
ముకాదు; కనుక నీయందు నా కసూయ యుండదు. నీకును
నాయందుండదనినమ్మెదును. మనస్సునకు మనసేసాక్షి. నీభాగ్యము
లోని నాభాగమును రేపే గలుగఁజేసికొనుచున్నాను. (అనియంత
ర్ధానమౌను.)

విజయుఁడు:—(ఆత్మగతమున) బదులేమిచెప్పను? ఇది పరమరహస్యమే! నాకు నది సమూలముగఁదెలియదు. కాని యీలాగనుట బాగు. (ప్రకాశము) ఇవి యన్నియు నీయుంగరముయొక్క మాహాత్మ్యములు. (అని యుంగరమును జూపి) కాని "ఇదియెవరిది? యెక్కడిది"? అనిమాత్రము ప్రస్తుత మడగకయుండవలయు నని నా ముఖ్యప్రార్థన. కాలక్రమమున నన్నియుఁ దేటపడును.

భీముఁడు:—మంచిదాలాగే (తిరిగిచూచి) సంగీతవిద్వాంసు లేమైరి?

అందరు:—(నలుప్రక్కలంజూచి) కనఁబడలేదే!

లలిత:—విజయునితో (జనాన్తికము.) విద్వాంసురాలనుట బాగు. ఆమె నావలెనే యేకారణముచేతనో పురుషవేషముదాల్చి వచ్చియుండెను.

భీము:—ఇదేమి వింత? అంతర్ధానమైరే? కుమార! నీ వేమనుచున్నావు?

విజయుఁడు:—ఏమో నాకును వింతగానే యున్నది (ఆత్మగతము). లలిత చెప్పినది నిజముగ నుండవచ్చును.

పర్వా, మంత్రి:—మహాప్రభూ! మాకుఁ దోఁచిన కొన్నియంశముల మనవిచేసెదము. అన్తర్ధానమైనవ్యక్తి విద్వాంసురాలేగాని విద్వాంసుఁడుగాఁడు. కోడలుగారివలె నేకారణముచేతనో పురుషరూపమున వచ్చియుండెను. మనకుమారుఁడు వింతముద్దుపట్టియై పుట్టియున్నాఁడు. ఈసంగీతవిద్వాంసురాలు టకీమని కనఁబడకపోవుట, యీయుంగరముయొక్క మహిమ, ఇదివఱకు మనము చూచినవింతలు, ఇవియన్నిటి నాలోచించిచూడ నిటుపయినిగూడ మనము కొన్నివింతల ననుభవింపఁబోవుదుమని మాకుఁ దోఁచెడిని.

భీముఁడు:—నాకును నాలాగే తోఁచుచున్నది. కుమారుఁ డేమనుచున్నాఁడో?

విజయుఁడు:—నేనేమియుం జెప్పఁజాలను మహాప్రభూ! ఇప్పట్లో సమర్థకముగ నాకు నేమియుఁదెలియదు.

పార్తి, ముగ్గురు:—దొడ్డమ్మగారు! తమకు మేమేమియు కీడుచేయలేదు గదా?

సర్వాం:—అయ్యో! మీ రేమిచేసితిరి? మీరు నాకుమారులేగా? మీ పెద్దలు. విజయుఁడు చిన్న. అంతే!

నలుగురు:—మామీఁద నాగ్రహము లేదుకదా?

సర్వాం:—ఎంతమాత్రము లేదు.

భీముఁడు:—మూర్తీ! ఈకర్మ్యాకర్తవని యేలచేసితిరి?

మూర్తి:—మతిలేక మహాప్రభూ! వలదువలదని పలుమాఱు చెప్పిన విన్నారుకారు.

భీముఁడు:—తుచ్ఛులార! మీకేమిశిక్షచేయఁగలెను?

విజయుఁడు:—(అడ్డపడి) మహాప్రభూ! శ్రీయేలినవారలాగు విచ్చుట ధర్మముగాదు. ఏయుపాయముచేతనైనను దనకుధా యాదశను సంపాదింపఁగోరుట మనుష్యసహజమైన ధర్మము. ఆ స్థితిని నేనుండిన నేను నాలాగే చేసియుందునేమో?

భీముఁడు:—అయిన నీయభీష్టమేమి? కుమార!

విజయుఁడు:—శ్రీయేలినవారికి నెనరయం జేరీతి నాగ్రహ ముండఁ డదు. మనకుటుంబములో కలహము, మనస్తాపము, అల్లరి,వినఁ గూడదు. ఇది నాప్రార్థన. (అని పాదములమీఁదఁబడును.)

ఆత్మా:—(విజయుని లేవఁదీసి కౌగలించుకొని) నీవింతటిసుజనోత్తము డవవుదువని కొండఱు దలఁపకే పోయిరిగదా! వారియందు నీ గ్రహ ముండఁగూడదని మిగులఁ బ్రార్థించెదను.

విజయుఁడు:—స్వామి! ఆగ్రహమనుమాట మనకుటుంబములో నికనె నోటనురాదు, ఈసభకుఁ దమరందఱును దయచేయుటకు మున నేనుచేసినప్రార్థనచే నాసిద్ధాంతము నందఱును గనుఁగొనవచ్చు అది మరలఁబాడెదను. అమ్మ! కలసిపాడుదము, (ఇద్దఱును పా దురు.) కరుణతో... ...


భీముఁడు:—"సుపుత్రః కులదీపకః" అనువాక్యము విజయునికై పుట్టె

కంచుకి:—సంధ్యాకాలము మహాప్రభూ!

(అందఱు నిష్క్రమింతురు).

కమలాపహరణము.

అష్టమాంకము - ప్రథమస్థలము.



(తిలోత్తమనగరుతోఁ జేరిన యారామము.)

(పై యారామములో నేకాంతస్థలమునందు లతాగృహమందు పర్యంకమునం గూర్చుండి, విశేషానందోత్సాహభరితులై, తిలోత్తమావిజయులు ప్రవేశించుచున్నారు).

విజయుఁడు, సుందరి:—

(రాగము - తోడి.)

కొంటివి నాదు దృష్టి నతికోమలరూపముచేత, దానితోఁ
గొంటివి శ్రోత్రనాసికలఁ గూడ సునాద సుగంధ శక్తిచే
తుంటరివైన జిహ్వయును ధూర్త శరీరము నేల నాకు, ని
న్నంటియె యుంట వీనివిధి యానతి యిమ్మటు సేయ మానినీ.

మఱియు.—

నాదు మనంబుఁ గొంటివి, గొనందగుఁ గాని మనంబు లేక, కా
లూఁదఁగ నౌనె, జూడుము తలోదరి! నీమనమైన నిమ్ము, స
న్మోదమునం జరింతు, నిట ముద్దులగుమ్మ! యొసంగు టాత్మకుం
జేఁ దగునేని, ముద్దొకటి చిన్నది యిమ్ము మనంబు పుట్టెడిన్.

తిలో:—నా మనోహార!

(రాగము - తోడి.)

వపువు, హృషీకము, న్మనము, ప్రాణము, మానము, చేతనాత్మలుం
గపటి యొకండుఁ దాఁ గొనియె. గానకరోసెద, వాఁడు నీవొకో,
నృపవర! నిన్నె నీ వడిగి, నెమ్మదినేమో, మఱి ముద్దొ, మోహమో
వపువొ, రుచించు నెద్ది, యది వారక గొమ్మొరులేఁడ వేఁడఁగన్.

(ఇది నాయకనాయిక లేకాంతముగనుండునమయము గన దత్సూచకముగ మొదటితెరను దింపి, రెండుమూడునిమిష లుంచి, మరలఁ బైకెత్తవలయును.)

తిలోత్తమ:—సామి !

(రాగము - కళ్యాణి, తాళము - చాపు.)

పల్లవి:—ఏమని విన్నవింతు, నామోహము, నేమని విన్నవింతు

అనుపల్లవి:—నామనసువంటిదే నీమనసైన
కామదేవునికోర్కెల్ కడతేరు నాసామి. ఏమ

చరణము:—ముందు, వెనుక, ప్రక్కలెందుఁజూచిన నీదు
సుందరరూపై యుందురా, నీపై
తంత్రీయుక్తమైపాడ, నీవు నాతోడపైని
తాళమువేసినట్లుండురా,
మందయానలు వీఁడెనుగఁడు నీకన
బ్రహ్మానందమగ్ననాదురా
కందర్పజనకునిసాక్షిగ నీకు నాడెంద మర్పించితిరా,
ముద్దులసామి. ఏమ

విజయుఁడు:—ప్రియురాల ! నీమోహమును వర్ణించితివిగాని, నావె హమెట్టిదో తెలిసికొన్నావా ?

తిలోత్తమ:—తెలిసికొన్నాను, కాని నామోహమునకు సరికా సామీ!

విజయుఁడు:—అయినను కొంతదయచేసి వినుము.

(రాగము - కళ్యాణి, తాళము - చాపు.)

సోముని బింబముఁబూఁదిన నీముద్దుమోముగానే యుండునే,
సౌదామి నీలతను, వేమాఱుఁజూడ నీమేనుగగనఁబడునే.
కామదేవునిపూజఁ గావింపఁదలఁపనీ నామమె మునువచ్చునే
కోమలీమణినాదు ప్రేమాతిరేకంబీ పమినెందుండు నే, నాముద్దియ
ఏమ

తిలోత్తమ:—ఇప్పుడు మన మోహములు సమానములే; అయిన నొక చిన్న మనవి?

విజయుడు:—ఆజ్ఞాపింపుము, సుందరీ!

తిలోత్తమ:—

(కందార్థము. రాగము - తోడి.)

వలపెఱుఁగదు సిగ్గనునది
తెలియుముగా స్వామి! నేను తెలిసినవిషయం
బుల, వేగఁ దలచినను
జులకనగా నెంచఁ దగదు

(తాళము - ఆది.)

సుగుణిగణాగ్రగణ్యా గంధర్వ జాతిసుమతిలోత్తమపుణ్యా!
పొగసిదేయని యెంచి, మగనిగా నినునాను
భగవంతుఁడేచనె నాభాగ్యమెభాగ్యము, సుగుణిగణాగ్రగణ్యా.

విజయుఁడు:—ప్రాణేశ్వరీ!

(కందార్థము రాగము - తోడి.)

నగుఁ డోఁడు సిరిని గోరం
దొరకునొ దొరకదయొ పోనొ, దుర్లభయగునా
సిరి కెవ్వఁడు దుర్లభుఁడగు,
బరమాద్భుతకరముగనా

(తాళము - ఆది.)

భువనలక్ష్మి నీవైతివి, దానిచే నేను వాసవుండనైతిని
ఎవరు నాసాటి నాగిలలోన లేరు, త్రి
భువనములోను నాబోటిధన్యుఁడు లేఁడు, భువనలక్ష్మివి వైతివి.

తిలోత్తమ:—(ఆత్మగతముగ) ఏమి యదృష్టమీ మాటలు, ఏమి ప్రేమాతిరేకము!

విజయుఁడు:—(తిలోత్తమను కౌఁగిలించుకొని) నా ప్రాణనాయికా! నా జన్మ మిప్పుడే సఫలము నయినది; నా జీవితకాలమునందు నేఁటిదినము

వంటిదినము నుజిరెయొుకటి యింకదొరకదు. నీవిట్టులేయుండుము.
తాంబూలమిచ్చెదను.

తిలోత్తమ:—చిత్తము అని శ్రమముగనున్నది (అని ప్రియుని ముఖము బహ్వాలించుచున్నది. విజయుఁడు తాంబూలమిచ్చుచు, లో సగము వేసికొనుచు).

విజయుఁడు:—ప్రాణేశ్వరీ!

(రాగము - సావేరి.)

నీవే నాగృహలక్ష్మివి, నీవే నాకన్నులకువకు నిర్మలసుధవుగ
నీవు శశిశిశిర దేహవు, నీవిరహమునుదప్ప నీకు నిఖిలముసుఖమా

(ఇంతలో తిలోత్తమ తల్లిదండ్రులు ప్రవేశించుచున్నారు)

తల్లి:—(తిలోత్తమ దగ్గఱకుఁ జేరి) ఎక్కడనావంశ నాశకురాలు? దా గుర్వరాలా! ఈలాటినీచపుఁబని చేయుటకా నాకడుపునఁబుట్టిన (తిలోత్తమ భయముతో లేచుచున్నది, తల్లిదండ్రులిద్దఱును యుని చెయ్యిపట్టిలాగి) ద్రోహీ! నీకీపసితనమా? నీరూపముచే గదా యీపిల్లను మోహింపఁజేసినవాఁడవు. నీకీరూపముపోఁ పిశాచరూపమువచ్చి పిశాచలోకములోఁ బడుదువుగాక. (తోసిసివేయుచున్నారు)

తిలోత్తమ:—(ఇది యంతయుఁజూచి) హా నాప్రాణేశ్వరా! (అని మూ పొంది క్రిందఁబడుచున్నది)

తల్లి:—ఎవరక్కడ? దీనినింటిలోపలికిఁ దీసికొనిపొండు (అనఁగా నిరుగ చెలులు వచ్చి తిలోత్తమ నెత్తుకొని లోపలికిఁబోవుచున్నారు) మనము వెళ్లిపోదమురండు.

తండ్రి:—(కోపముపోవఁ బశ్చాత్తాపమునొందుచు) అక్కటా! ఈచం లపుఁగోపమ్మున నెంతటిపని నేసితిని! (అని దుఃఖించుచు నందఱే డని నిష్క్రమించుచున్నాఁడు.)

కమలాపహరణము.

నవమాంకము - ప్రథమస్థలము.

ఒకగుహాలోఁ జేరిన ఘోరారణ్యము.

(విజయుఁడు వికృతరూపుఁడై ప్రవేశించుచున్నాఁడు.)

విజయుఁడు:—(తన దేహమును తాను పలుమాఱుచూచుకొనుచు) హా! దేవదేవా! రామభద్ర! ఈగతి నాకుఁ గల్పించినావే! నేనేమి సేతును! నీవు పరమకారుణికుఁడవే! ఇదివఱకు ననేకాపదలనుండి తేల్చినావే! అది యంతయు నీఘోరగతిని గలుగఁజేయుటకేనా! హా! ఆశ్రితవాత్సల్యజలధీ! నీకరుణ తప్పునంతటి పాపము నేనేమి చేసినానో! అయ్యో! నన్నిందులకా కంటివి? యథాక్రమముగ రావలసిన రాజ్యమూ పోయినది. హఠాత్తుగా వచ్చిన లలితరాజ్యమూ పోయినది. మహానాయికయగు లలితసాంగత్యమూ పోయినది. తల్లిగారిసన్నిధానమూ పోయినది. తుదకు నాదివ్యమంగళవిగ్రహము గూడఁ బోయినది. ఇవి యన్నియుఁ బోవుటచేత చింత లేదు. తిలోత్తమా! నీముఖచంద్రదర్శనము పోయెనుగదా! హా ప్రాణసఖి! (అని మూర్ఛనొందిపడుచున్నాఁడు.)

(ఇంతలో గుహలోనుండి ముగ్గురుపిశాచపుపిల్లలు వచ్చి విజయుని నూరడించి "నానా" "లేలే" (అనఁగానే విజయుఁడు కన్నులు తెఱచిచూచి)

విజయుఁడు:—హా దైవమా! దేవదేవా! ఇదేమిప్రారబ్ధము. ఇదివఱకుపడిన పాట్లుచాలవా. ఈఘోరము గూడనా! (అని మరల కనులు మూసి

కొనుచున్నాడు. పిశాచపుపిల్లలు విజయునిచుట్టు గెంతుచు చున్నారు.)

పిశాచపుపిల్లలు:—మేలుకొంటివా? నాయనా! చాలు, చాలు, కో
మాలిమిగో [illegible] సేయుమయా.

విజయుడు—(లేచి) మీరెవరు? ఓహో [illegible]

పిశాచపుపిల్లలు:—[illegible] దరిద్రపిశాచ [illegible]

హద్దులేల మీరు రేపు? నద్దు పెంక వేయను
నిద్దురించె మాయమ్మ సద్దువింటు లేచును.

విజయుడు:—ఓరి దరిద్రపిశాచపుపిల్లలారా? మీరెవరు? మీత
వరు? ఈశ్వరా! ? ఇదేమి ప్రారబ్ధము! మీయమ్మ లేచిన నా

పిశాచపుపిల్లలు:—అలాగా! మాఅమ్మనస్తే తెలుస్తుంది, గమ్మత్తు.

అమ్మన స్తే పిలకబట్టి పిస్కి గుద్దులాడును
ఉమ్మను నీమూతిపై, రమ్మురమ్ము యిప్పుడే.

విజయుడు:— అయ్యయ్యయ్యో! ఇదేమి గ్రహచారము. దేవ!
మంచికాలంబును గల్పించినావు!

పిశాచపుపిల్లలు:— మేము అమ్మను తీసుకొస్తాం ఉండు (గుహలోనికి వెళ్లిపోద

విజయుడు:—ఇదేమి ఇది! అమ్మయేమి. పిల్లలేమి! ఇదేమి అమ్మ
రామచంద్రా! ఇదియన్నియు నీకు ఉపహాసములే! అన్నియు
ఇట్టి ఘోరసంసారమొకటి నాకు తెలియకుండనే కల్పించినావే!
మి! అనుకూలురును మనోహరులు నైన దారాపత్యములు
యుండు సంసారము స్వర్గమే. ఆసంసారసుఖమునకు సమ
సుఖాంతరము దైవసృష్టిలో లేదు. బ్రహ్మచర్యాశ్రమము, గార్హస్థ్య
వానప్రస్థము, సన్యాసము, అను నాలుగాశ్రమములలో గ
స్థాశ్రమము, అన్నిధర్మకర్మములకును అనుకూలముగ నుం

చేతను, సమస్తసుఖావహముగ నుండుట చేతను, శ్రేష్ఠతమమని పెద్దలు చెప్పియున్నారు. దీనికి గొప్పనిదర్శనము త్రిమూర్తులు గృహస్థాశ్రమము నవలంబించియుండుటయే. ఇట్లుండ కొందఱు ఇట్టి రసవిశిష్టమైన సంసారమును ఘోరసాగరమని నిందించుచున్నారు. కారణమేమో వారికే తెలియును. అయినను అట్టి ఘోరసంసారమునుగూడ ఇప్పుడు నాతో బంధుత్వమునుగోరుచున్న యీ తుచ్ఛవ్యక్తులతోఁ జేరియుండుసంసారమే, నిస్సంశయము. (ఇంతలో పిశాచపుపిల్లలు తల్లితోఁ ప్రవేశించుచున్నారు.)

తల్లి:—(గెంతుచు)

రారా నాసామి! ఇంటికిరా. రాకుంటే నిన్ను నేవదలనురా,
పోలాదు, నన్నువదలకురా, పోతే నీకాళ్లను విరిచేనురా
కూఁగలు నారలు లేనంటి రా, కొని తెస్తానన్నావు యేమాయెరా
గారెలు బూరెలు జేసేనురా, జోరుగా దినవచ్చు వెంటనేరా
బిరాన నాకొకముద్దియ్యరా, భేషైన గమ్మత్తు చేస్తానురా.

విజయుఁడు:—ఓ బ్రహ్మహంత్రీ! నన్నెందుకు పిలచెదవు? నీ వెవరు? నే నెవరు?

తల్లి:—నీవు మొగుడు. నేను పెళ్లాం. అందరు పెళ్లాలు మొగుళ్లను ఎందుకు పిలుస్తారో అందుకే పిలుస్తాను.

విజయుఁడు:—ఇటువంటి కర్ణకఠోరములగు మాటలను గూడ వినవలసివచ్చెనుగదా! హరిహరీ!

తల్లి:—(విజయుని పిలకబట్టుకొని) ఇంటికొస్తావా లేదా? (అనిలాగగా విజయునికి కోపమువచ్చి తల్లి పిల్లలను గట్టిగా తన్ని కొట్టగా, వారు గుహాలోనికి పారిపోవుచున్నారు.)

విజయుఁడు:—ఇంకనింతటితోఁ ఈప్రారబ్ధము వదలినది. ఇఁక నేమిసేయుదును? సర్వము పోయినది. దేహముగూడ ఘోరవికృతిజెందినదే! ఆహా! ఏమిగతి నాకు వచ్చినది ఈశ్వరా!

(రాగము, శ్రీరంజని - తాళము, ఆది.)

పల్లవి:— కరుణించుమురా, శ్రీరామచంద్ర, కరుణించుమురా!

అనుపల్లవి:— సురబృందమున కమృతంబొసగి
పరసౌఖ్యములను వర్షించిన దేవా, కరుణించుమురా

చరణము:— పరమాదరమునఁ గను దైవనీవే
పరదైవమని భజియించు నాకు
నరమాత్రుఁడైన నాకీవిపదా
కరణంబుచేత ఘనమానమీకు, కరుణించురా

పోనీ, ఈమహాఘోరశిక్ష కర్హుఁడగునట్లుగా ననుజేయుఁదగిన
నేరమేమిచేసినాను? రామ చంద్ర, కరుణా సాగర!!!

(రాగము యదుకుల కాంభోజి)

అతిశాంతమోము నాకుఁగల
సతిపై నేనుంచు ప్రేమనెంచక, నాకీ
గతిని విధించితి వకటా!
క్షితిఁ బాపుల నెటులనీవు శిక్షించెదవో.

ప్రాణత్యాగముచేయువారికి సూర్యప్రకాశము లేని గాఢాంధకార నిబిడమగులోకము విధింపఁబడుచున్నది. అని ఋషులు చెప్పుచున్నారు, అయిన నాకిప్పుడే యీలోకము విధింపఁబడియున్నది ఎటులనిన, నీపిశాచలోకములో సూర్యరశ్మి లేనే లేదు. ఇదే కాఁబోలు ఆలోకము. కనుక నాకు నేరముచేయుటకు మునుపే శిక్ష తటస్థించినది. ఈకారణమునుబట్టి ప్రాణత్యాగముచేయుట కన్న గత్యంతరము కానరాదు. నాయొద్దను ఏయాయుధమును లేదాయెను. (అని నలుప్రక్కల తిరిగిచూచి) ఇదిగో నుయ్యొకటి గనఁబడుచున్నది. దీనిలోఁ బడిపోయెదను. (అని దానిప్రక్కఁ జేరి కూర్చుండి) ఆహా! నేను పుట్టినదెక్కడ! పెరిగినదెక్కడ! అనుభ

వించిన దేవార్చ్యములును లోకోత్తరములు నాకు సుఖము లెక్కడ? ఇప్పుడు నాకు వచ్చియున్న యీగతి యెక్కడ! ఇరువదియేండ్ల ప్రాయములోనే యున్నిపాట్లు లయినవిగా! (అని నూతిలోఁ బడఁ బోయి మనసులోన) హాహా! ఈనశ్వరదేహ మెంత తీపుగ నున్నది! ఈలోకము మెంత గొప్పది! ఇఁక నాకేరీతి సుఖముండ దని దృఢముగ తెలిసియు నీఘోరరూపముగల దేహమును వదలి వేయ మనస్సు రాదే! అహాహా! ఏమి తెల్పవచ్చు! ఇక నెంత యాలోచించిన నిదేగతి. ఈసారి మనస్సు గట్టిచేసికొనియెదను.

రాగము ఉశేని. తాళము రూపకము.

హరి హరి హరి దీనరక్షక! ఓ నారాయణ!
ఆపద్బంధు! దుష్టశిక్షక!
పరమపురుష! భక్తపోషక ఓ దేవదేవా!
పాపబృందపంకశోషక!
పంకజాక్ష! గరుడవాహన! శ్రీదైత్యరిపు!
శత్రుకులహవ్యవాహన!
కరిమొరవిని కాచినావుగా! సర్వేశ నాపై!
కరుణయుంచిప్రోవ నీవుగా!
శరణము వేడలేనురా! శ్రీనాథ! నీదు
చరణముల నే నమ్మినానురా!
గరళమమృత మరియు మిత్రము నీయాజ్ఞచే, నా
గాత్రము నీకరుణావశము.

(అని నూతిగట్టుచేరి) తల్లి! సర్వమంగళా! సఖి నిర్మలచిత్తా! దేవి లలితా! ప్రియసఖి మారీచూడ! సఖి హిడింబి! హృదయేశ్వరి తిలోత్తమా! నాగతి యింతే! ఇదే కడసారి మిమ్ము తలంచుట. నేను జనిపోయెదను. (అని నూతిలోఁ బడిపోవును. ఆనూతియందు

వికృతరూపమును పోగొట్టి యథార్థరూపము నిచ్చు శక్తియుం టంజేసి, విజయుండు మునింగి తేలగా తననిజరూపము వచ్చియుం డుటంజూచి) ఓహోహో! ఇదేమిచోద్యము! (అని గట్టుమీ దికివచ్చి తన దేహమును లెస్సగా చూచుకొని) నా నిజరూ పము మరలవచ్చినది! ఇది కొంతపుణ్యమే! ఈనూతిలో నేమో వి శేషమున్నది. మరల మునింగిచూచెద (అని మునింగి తేలగా, మ ముందటివికృతరూపము వచ్చుటనుజూచి గట్టునకువచ్చి) ఇదేమి మరల వికృతరూపము వచ్చినదే! పరీక్షచేయంబోయి ప్రమా దము దెచ్చుకొన్నట్లున్నదే! అయిన మరల మునింగిచూచెద. (అ మునంగంగా, మరల నిజరూపవచ్చినం జూచి) ఇంతటితోం జా విపరీతము. ఈనూతిస్వభావము తెలిసికొన్నాను. నా నిజరూప దొరకినది చాలు. ఇదియు గోపచంద్రుని కృపాబలమే! ఇక నే చేయుదును. (నాలుగడుగులు ముందుపెట్టి) ఇదిగో ఒకదారివె మున్నది. దీనింబట్టి పోయెదను. ఇదివఱకు సకలశాస్త్రకోవిదు ను, తత్త్వజ్ఞానుండను, కనుంగొనుట గూఢరహస్యము లనేక విధరణీయము మున్నవి. కనుక వెళ్లుచు వెళ్లుచు నుండగాం గొం వింత లేమేమి పొటస్థిలనున్నవో! (ఇంతలో కుటీర మున్నదియుం జూచి సంతోషముతో) ఇక్కడేమి శుభసూచన.

రాగం - పున్నాగవరాళి.

అదరెదవేలే కన్నా!

యిదివఱకును సౌఖ్యబృందమొందితి వికి

న్నదిదలచినదుఃఖాసహా

మదియే, నిను నమ్మరాదింకాంగడుగు చాలుక.

(అని నిద్ర నటించుచున్నాండు

నవమాంకము - ద్వితీయస్థలము.

అగస్త్యాశ్రమములో మఱియొకభాగము.

(విజయుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

విజయుఁడు:—ఈయడవి బ్రహ్మర్షియొక్క తపోవనము. అతిరమ్యముగ నున్నది. (చుట్టుప్రక్కల తిరిగిచూచి) అయినను బహుదినములుగా మనుష్యసంచారము లేనట్లున్నదే! కట్టవేసిన కాషాయవల్కలములు ఆరవేసినట్లే యున్నవే! అనేకదినములకు ముందు ప్రేల్చఁబడిన అగ్నిత్రయము ఉన్నచోటనే యున్నట్లున్నది. దర్భ, సమిధలు బహుదినములుగా కోయఁబడక యథేచ్ఛముగా పెరుగుచున్నవి. మఱియు చిలుకపంజర మొకటి, దానిప్రక్కను ఒకటి, రెండు, మూఁడు, నాలుగు, ఐదు, ఆఱురాళ్లదిబ్బలున్నవి. ఇదేమిది! (అని యాలోచించుచుండును.)

ఆకాశమున:—"ఓమహాత్మా! ఈచక్రముపై నిలువఁబడి, ఈపంజరమునందుండు చిలుకను మూఁడుదెబ్బలు కొట్టితివేని మాశాపము పోయి నిజరూపము వచ్చును, మాశత్రువును హతుఁడౌను. తప్పితివేని నీవును రాయియై పోదువు" (అని వినబడును).

విజ:—ఇది యొకవింత! వింతలకై నేను పుట్టితినిగదా! ఈరాళ్లదిబ్బలన్నియు నావంటి ప్రయత్నకారులు! అయ్యో! వీరలకెంతటికష్టము వచ్చినది! పాపము, కొన్నిసమయములలో దేవుఁడు నిర్ఘృణుఁడుగ నగుచున్నాఁడు ఏలొకో! ఈలోకములో ఎవఁడు తనప్రక్కవారిని ఎల్లరను ఆపదలనుండి కాచి సుఖించునో వాఁడే యశస్వి యగునని పెద్దలు సిద్ధాంతముచేసియున్నారు. మఱియు ప్రతిమనుష్యుఁడును ఇతరులకు బుద్ధిపూర్వకముగా మేలుచేయవచ్చునే కాని, యొరులకపకారముమాత్రము గీడు చేయఁగూడదు. తనవంటివాని

చేసికొన్నం జేసికొనవచ్చును కనుక నేనీపనికి పూనుకొని సాగించితినా ఇతరులు సుఖపడుదురు నేనును సుఖపడుద తప్పపోతినా వారికేమియును హానిలేదు. నాకేకదా హాని ! మం కొన్నాళ్లు కళాచనూపమును వరించి యుంటినికదా ! ఇ శిలయయిపోయిన దానికన్న మనుష్యు, ఏ జ్ఞానమును లేక య వచ్చును. (అని ధనుస్సునెత్తి గుణముసెక్కించి బాణసంధా చేసి) రామభద్ర ! నీకటాక్షముండిన నాకే కొంతయు ర (అని యొక బాణము వేయఁగా తప్పిపోయి ఓజగమూఁడు మో లువలకు రాయైపోవును) ఇంతలోనే మోఁకాలువఱకు ర యైనదే, ఏమిచేయు నిఁక ! "శ్రీ రామునిసి బహువిఘ్నాని" తెలుంగున నేనే మంచిపనియారంభించిన ప్రథమమున కీడే : చున్నది మఱియొకదెబ్బ కొట్టిచూచెదను. (అని రెండవ బాం వేయఁగా నదియును తప్పిపోయి నడుమువఱకు శిలయైపోవును, (ముతో) హా దేవ ! నాగతియు సగ్గరించినదే ఏమిసేతు ? మగమో దెబ్బతో త్వరగానే నావెమో, పరిహారమై : చున్నది. దీనిని కొట్టిచేసెదను. రామభద్రా ! నన్ను కా పలయుము. (అని పాడుచున్నాడు)

నా గమణిరాగ. తాళము. ఆది.

పల్లవి:— రామ నిన్నె నమ్మినాను రాజీవనయనా !

అనుపల్లవి:—తామసులు నాకైన గుణము
తాళజాలను నే ప్రార్థించెదను ॥ ౮

చరణము:— ఇఁ నీకులాంతని నగరమేనా, యోగ్యమేరు నాకు
ప్రకటించి కోనిన్ను గదేవి సాధుజనులతోనే
నీకడుల ప్రసిద్ధు పిల్లి తోట రాక్షసవధముం చితివే
సకలలోకపాలక శ్రీనివాస !
సంతసించిననా సంరక్షింపుమా॥ ౧

(అని మూఁడవదెబ్బకొట్టఁగా అది చిలుకపై తగులుచున్నది, విజయునికి మొలవఱకును కలిగియుండెడు శిలాత్వముపోయి నిజరూపు మరల వచ్చుచున్నది, అప్పుడు అదివఱకు నొకకొమ్మమీఁదను గూర్చుండి ఘోరాకృతిని వహించుచుండెడు నొక బ్రహ్మరాక్షసి క్రింద కుదిగివచ్చి, అతి వేగముగ విజయునిదగ్గఱఁజేరి అతివినయముతో)

బ్రహ్మరాక్షసి:—ఓ మహాత్మా! నీకృపచే నేను, ముక్తిఁగాంచితిని, ధన్యులనైతిని. నీకు అనంతకోటిపుణ్యములు గలవు. నీవు దీర్ఘాయుష్మంతుఁడవుగాను, సకల సంపత్సంపన్నుఁడవుగాను, నుందువు గాక.

విజయుఁడు.—(వానింజూచి భయభక్తులతో) మునినాథా! మీరెవరు? ఈ ఘోరరూప మేలవచ్చె? ఈఘంటలేమి? మువ్వలేమి? దయతో సెలవియ్యవలయును.

బ్రహ్మరాక్షసి:—నేను భరతమునిశిష్యుఁడను, ఒకగంధర్వకన్యక నాదగ్గర సంగీతనృత్యవిద్య లభ్యసింపఁగోరి నన్నడుగఁగా, నాకు మతిపోయి నాతో కలసిననేకాని నీకు విద్యచెప్పనన్నాను. అందుపై ఆపె కోపగించి, నాసహపాఠియగు మఱియొక ఋషియొద్దచేరి, ఈవృత్తాంతములు చెప్ప, నతఁడు నామీఁదనాగ్రహించి, కన్యాతురపడి విద్యచెప్పనందున బ్రహ్మరాక్షసివై పోవలయునని నన్ను శపించినాఁడు. అంతమీఁద నాకాగ్రహముపుట్టి, ఆగంధర్వకన్యకయును ఆఋషియును శిలలై పోవలయునని, నేను శపించినాను. వారును మాకెప్పుడు శాపవిమోచనమనియడుగ, నీచిలుకపంజరమును ధనుర్బాణములను నీచక్రమును గల్పించి, ఎవ్వఁడైననొకఁడీచక్రము మీఁద నిలఁబడి, మూఁడుదెబ్బలలో నీచిలుకను ఎప్పుడు గొట్టునో అప్పుడనియు, అలాగు కొట్టఁదప్పిపోయిన వాఁడును శిలయై పోవుననియు, ఏరండవాఁడు నీలాగుననొకఁడు కొట్టునప్పుడు శాపవిమోచనమనియు నేను చెప్పినాను. నాకును నాశాపవిమోచనమప్పుడే యగునని, ఆఋషియు చెప్పినాఁడు. వేదచతుష్టయమును ఈచేతనున్న

నాలుగు పెద్దఘంటలయునవి, షట్శాస్త్రములును ఈచేతి చిన్నఘంటలైనవి, సంగీతశాస్త్రము తెలుపుచున్న మువ్వలయి నృత్యశాస్త్రము కాళ్లకు కట్టబడ్డవైనవి. నీయనుగ్రహము న నాయందు ప్రసరింపజేసిన. ఇక నేనిచట నుండ రాదు. వెళ్లిపో యెదను. సెలవు. రక్షించవలెను నీయందుకె చూచుచున్న.

విజయుడు:—మునినాథ! నాకీ దివ్యదర్శనము నొసంగినందుకు, నాపవిత్ర నయనములను సార్థకములనుగ జేసినావు. దయయుమాత్రము సలయును.

బ్రహ్మరాక్షసి:—నా మనోభీష్టమంతయును తీరినది. ఇక సెలవు. నే చేయ బోవుచున్నది. నీ కొంతకాలము (అని నాలుగుమూలలున ఇటు నందరు లెంక (ఎవి తప్పించుకొనుచున్నారు. ఈమాట చెప్పు అట్టు రాక్షసబ్బలను చెలి, ఒకఋషి, ఒక గంధర్వకన్యక, గుహ ద్వారమునకు వచ్చి వేచియున్నారు.)

విజ:—(నారింజాంచి అత్యాశ్చర్యాకులతో) ఇదేమి గొప్ప గనున్నదే!

ఋషి:—ఓమహాత్మా! నీ సత్యవ్రతనిష్ఠకు బద్ధుడను గాక! నీకృపచే మాకు నడచిన శాపవిమోచనమాయెను. ఇంతటి నను గౌరవముచేసిన నీభా మే భాగ్యము.

విజయుడు:—మునినాథ! మీరెవరు? నన్నేమిటి సంబంధించియున్న

ఋషి:—నే భరతమునిశిష్యుడను.

విజయుడు:—ఇప్పుడు నాకిప్పుడు తెలిసినది, తప శిష్యురా గంధర్వకన్యక కాబోలు?

ఋషి:—ఔను.

విజయుడు:—ఈసరలుగాయి రాజకుమారుని లెవరో!

ఋషి:—నాకును తెలియదు.

విజయుడు:—(గంధర్వకన్యకను జూచి ఆశ్చర్యముతో) ఆహాహా! ఎంత లోకోత్తరమైన సౌందర్యము! (దగ్గఱకు జేరి) ఓ భాగ్యవతీ! పేరు ఏ

కుమారులై యున్నారు. వీరిని బలుకరించి వెనుక నిన్ను కుశల ప్రశ్న చేయవచ్చునా? ఆజ్ఞ యిచ్చెదవా?

గంధర్వ:—చిత్తము భద్రముఖా! అలాగుననే కానిమ్ము. (అనఁగా విజయుఁడు వారి దగ్గరగాఁ బోవ ఆత్మగతము) ఈమహాపురుషుఁడెవఁడో! వీనిచూచినంతట నాకేమో చిత్తవికారము కలుగుచున్నదే!

రాజపుత్రులు:—మహాత్మా! మేము నలుగురమును సవినయముగ మీకు వందనము చేయుచున్నాము.

విజయుఁడు:—రాజపుత్రులార! నాయనంతకోటి వందనములు దయతోఁ జేకొనవలయును. మీరెవరో మీకేల యీఘోరదుర్గతివచ్చినదో. దయచేసి సెలవిచ్చితిరేని సంతోషించెదను.

రాజపుత్రులు, ఒకఁడు:—నేను కాశ్మీరదేశపు రాజపుత్రుఁడను. దేశాటనము చేయుచు ఈయరణ్యమునకు రాఁగా నొకయశరీరవాక్కు వినవచ్చినది.

విజయుఁడు:—నాకును అలాగుననే వినవచ్చినది.

రా. ఒకఁడు:—ఆయిన వెనుక జరిగినది మీరూహింపఁగలరు.

విజయుఁడు:—ఔను.

రెండవ రాజపుత్రుఁడు:—నేను పాంచాలరాజకుమారుఁడను. వీరికివచ్చినరీతిని నాకు నీగతివచ్చినది.

మూఁడవ రాజపుత్రుఁడు:—నేను ఘూర్జరరాజకుమారుఁడను, నావృత్తాంతము నిదియే.

నాల్గవ రాజపుత్రుఁడు:—నేను కేరళరాజకుమారుఁడను, నావృత్తాంతము నిదియే.

విజయుఁడు:—నాచేత మీకిఁ దరిత నీయుపకారము గలిగినది నేనెంత పుణ్యుఁడను!

రాజపుత్రులు నలుగురు:—మహాత్మా! మీరు మహాపురుషులు, కానియెడల నీలాటి సత్కార్యము చేయ సమర్థత కలుగదు. మేము ఎప్పుడుగాని ఈమహోపకారమునకు తగిన ప్రత్యుపకారముల జేయసమర్థులము

కాంజాలము. మీయొక్క వినయసాధ్యంబ్యన్ స్నేహ పూర్ణ
లగు వందనములను కృపతో నంగీకరింపవలయును. మేము
ము నేకమనస్కులమయి ప్రార్థించుచున్నాము.

విజయుఁడు:—చిత్తము. నావందనములను తమరంగీకరించి కృపతో న
రించి నన్ను మఱచిపోక నాయందు భాతృవాత్సల్యము నుంచ
యనని నాముఖ్యప్రార్థన.

రాజపుత్రులు నలుగురు:—పరస్పరము—అలాగే. ఒకమనవి. మీవృత్త
ము కొంత తెలిసిన సంతోషించెదము.

విజయుఁడు:—మీతో మనవిచేయఁదగిన నావృత్తాంత మేదియు తె
ఏదోకొంచెముండిన, దానిదెలుప సమయముదికాదు. దయ
మన్నింపవలయును.

రా. నలుగురు:—మీవినయ మనన్యాదృశము. కాలక్రమమున తె
లోనవచ్చునుగదా?

విజయుఁడు:—చిత్తము, అలాగే.

రా. నలుగురు:—ఇఁక మేము సెలవుపుచ్చుకొందుమా?

విజయుఁడు:—చిత్తము.

రా. నలుగురు:—(గంధర్వస్త్రీ దగ్గరఁ జేరి) సౌభాగ్యవతి! న
(ఋషితో) ముసినాథా! సెలవు (అని వెళ్లుచు జనాంతికమ
ఈ స్త్రీ) దేవతాస్త్రీ) కాఁబోలు. ఏమిలావణ్యము! ఇట్టినారీ
దర్శనమైనదే! ఈదినము కడుగొప్పది. (అని వెళ్లిపోవుచున్నా

విజయుఁడు:—(గంధర్వకన్యకను జూచి) సౌభాగ్యవతి! నీపూర్వ
త్తాంతమును దయచేసి కొంచెము తెలియఁజేయుదువచ్చు
నీవు వీరివద్ద విద్యాభ్యాసమునకై వచ్చి శాపమును బొంది
మాత్రము నాకు తెలియును.

గంధర్వ:—ఓపురుషోత్తమా! నాపేరు విద్యుల్లత.

విజయుఁడు:—ఆనామ మన్వర్థమైనది.

విద్యుల్లత:—నేను తిలోత్తమయను గంధర్వకన్యక పిల్లలను.

విజయుఁడు:—(ఆమాటవిని) హా! ప్రాణేశ్వరీ! (అని మూర్ఛిల్లి పడిపోవుచున్నాఁడు.)

విద్యుల్లత. ఋషి:— ఇదేమి కరుణాద్భుతరసము! భద్రముఖ! సమాశ్వసిల్లుము. (అని యుపచరించుచున్నారు.)

విజయుఁడు:— (సమాశ్వసిల్లి) హా! సుందరీ! హా! మనోన్మణీ! హా! జీవాధారమా! నిన్నెటులఁజూతునే! ప్రాణనాయికా! (అని ఏడ్చుచున్నాఁడు.)

ఋషి:—(జనాంతికము) విద్యుల్లత! ఇతఁడు మీతిలోత్తమనాయకుఁడుగా నుండవలయును.

విద్యుల్లత.—నాకును నాలాగే తోఁచుచున్నది. అయిన నడిగి తెలిసికొందము. (ప్రకాశముగ) ప్రియవయస్యుఁడ! నామనవియొకటి చిన్నదున్నది.

విజయుఁడు:—సౌభాగ్యవతీ! నిర్భయముగఁ జెప్పుము.

విద్యుల్లత:—ప్రియవయస్య! తిలోత్తమనెటుల కలిసికొని యున్నాఁడాయెను? ఈ వియోగ మెట్లాగున వచ్చెను?

విజయుఁడు:—ఒకరాత్రి నిర్మలుఁడుగ చంద్రుఁడు వెలయుచుండ, నేనును, నాప్రియురాలును, నుద్యానవనమందలి లతాగృహంబున నత్యుత్సాహమునంద స్నేహావిష్టచిత్తులమై, శృంగార వ్యాపారములచే [illegible] విహరించుచుంటిమి. మరల నట్టిసమయము దొరకునా! దొరకదు! దొరకదు! ఆమనోహర... [illegible] కాలములో కడకొకసమయమున స్త్రీపురుషులిద్దరు, మాతలిదండ్రులు కాఁబోలు, వచ్చి [illegible] పొంచుకొని ప్రవేశించి, ఆసమయమును [illegible] నిద్రపోయిరి. నాప్రాణసఖి మూర్ఛిల్లి పడిపోయి [illegible] ఎక్కడనో ఏలాగున్నదో నాకుఁ దెలియదు. నాస్థితియు నాకే తెలియదు. ఆపిశాచసమయముతో పడరానిపాట్లు పడుచు నిన్నాళ్లు గడపినాను. తుదకు దైవకృపచే నిజరూపమువచ్చినది. ఇన్నాళ్లు నేలాగున ప్రాణేశ్వరిని జూడక, ప్రాణత్యాగమును జేయక

గడపినానో నాకే ఆశ్చర్యముగనున్నది. ఎట్టులు నీహాతజీవిత నా దేహమును త్యజింపకున్నది. ఇది నాస్థితి. నావంటి దౌర్భాగ్యుడు లోకములో నెవఁడైన కలఁడా ?

విద్యుల్లత:—ప్రియవయస్య! అయ్యో! మీకీలాటి యిక్కట్లు వచ్చిన గతించినదానికై చింతించుటచే రాఁగలదేమి? ప్రకృతము జరుపవలసినదాని నాలోచింపవలయును. మనమిద్దరము కలిసి నగరునకు వెళ్లుదము. రండు! నేను మీకు మరల సమావేశ చేయించెదను.

విజయుఁడు:—నీయాజ్ఞ చొప్పునఁ జేయ సన్నద్ధుఁడనై యున్నాను. కాని మీతల్లిదండ్రులకు మరల కోపము వచ్చునేమో యని కొంచెము చింతింపవలసియున్నది.

విద్యుల్లత:—అట్టిచింతవలదు. నేనన్నిటిని సమగసపఱచఁగలను. యు చుంగాక, తల్లిదండ్రులు, భర్తృవియోగముచే దుహి దుఃఖపడుటను జూచి దీర్ఘకాలమోర్వలేరు. నిర్భయముగ రండి నామనవి దయచేసి అంగీకరింపవలయును.

ఋషి:—మహాత్మా! విద్యుల్లత చెప్పినదంతయు వాస్తవమే. నీకేచింత వలదు. జ్ఞానదృష్టిచే నేనును జూచినాను. అన్నియు ననుకూలము నున్నవి. ఇదే మంచిసమయము. తప్పక వెళ్లవలయును.

విజయుఁడు:—చిత్తము మునినాథ! నాప్రాణనాయిక ముఖచంద్రద నము చాలును. వెనుక నేగతివచ్చినను సంతోషమే. సఖీ! వె దము వచ్చెదవా ?

విద్యుల్లత:—చిత్తము. ఇదిగో సన్నద్ధురాలనే! మీరు నాకుఁ జేసినమహో పకారమునకు నింతటి ప్రత్యుపకారమైనఁ జేయకపోయిన నాజ మేల? కాల్పనా ?

విజయుఁడు, విద్యుల్లత:—మునినాథ! మేము సెలవు పుచ్చుకొ చున్నాము. అనంతకోటివందనములు.

ఋషి:—సకలసన్మంగళానిభవన్తు—వెళ్లుఁడు!

విద్యుల్లత:—(నిట్టూర్పుతో జనాంతికము) వీరి కన్యోన్యమోహాతిరేక మీలాగున్నది. నామనోభీష్టమునకుఁ బ్రవృత్తియేలాగు. (దుఃఖముతో) ఇప్పుడు నాయాత్మ వ్యర్థమైనదిగాను, శోకింపఁదగినదిగాను నాయెను. హా! దేవ!

(అని యందఱును నిష్క్రమించుచున్నారు.)

నవమాంకము. తృతీయస్థలము.

తిలోత్తమనగరుతో జేరిన యారామములోని తటాకమువద్దనున్న వేదిక. (మనోరమ చింతాగ్రస్తురాలై పైవేదికమీఁద గూర్చున్నదై ప్రవేశించుచున్నది.)

మనో:—సుభాషిణి యూరినుండి యెప్పుడువచ్చునో! నాకేమియు తోఁచకున్నది.

సుభా:—[ప్రవేశించి] మనోరమ! నీమనను మిగులఁ గలతఁజెందియున్నటుల నున్నదే! క్రొత్తవిశేషము లేమైనగలవా?

మనో.—(నిట్టూర్పుతో) ఇదివరకునుండు విశేషములు చాలవా, ఊరినుండి యెపుడువచ్చినావు?

సుభా.—ఈనిమిషమే. వెంటనే మనసఖి తిలోత్తమ యెటులున్నదో యనుచింతతో, మేడంతయు వెదకి చూచినాను, ఎక్కడను గనఁబడలేదు; తుదకు నాపె తల్లిదండ్రులుండు గదిలో దూరితిని. కటకటా!! వారిస్థితి నేమనను!

మనో:—వారిస్థితినిబట్టియే నాకీమనఃక్లేశము. ఇది వారి స్వయంకృతానర్థము. కోపము సర్వచండాలమైనదికదా, దానిచేత నీదశను దెచ్చుకొన్నారు. మనకును తమ ముద్దుకూతునకును నివారింపగూడని యీదుర్దశఁగల్పించిరి. పోని వారేమన్నారు నీతో?

సుభా:—నన్ను జూచినవెంటనే "అమ్మ! సుభాషిణీ;మీసఖి తిలోత్తమ భర్తృవియోగదుఃఖసాగరమగ్నయై యున్నదనుట నీకుఁ దెలిసి కదా! తిండికూడ మానుకొనియుండుట యటుండనీ; ఉరి కొనునోయని మేము బెంగపెట్టుకొని యున్నాము. ఇల్లంతవె నెక్కడనుగనఁబడదు. కాని వెతకి, కనిపెట్టి నీశక్తికొలది యోదా మావద్దకుఁదీసికొనిరమ్ము" అని తల్లిగారుసెలవిచ్చిరి. తండ్రిగా నో మాట, పలుకు, ఏమియును లేక శల్యత్వచర్మావశిష్టులై యున్నా

మనో:—ఈలాగే నాతోను సెలవిచ్చిరి. నేను రెండుగడియలు ఇల్లు, తోట, అంతయు వెతకిచూచినాను. మనసఖి యెక్క గనఁబడలేదు. నేనుగూడ బెంగపెట్టుకొనియున్నాను.

సుభా:—అయ్యో, వీరికివచ్చియుండు నీచండాలపు దుర్దశ, పరమశత్రు నకుగూడ రాఁగూడదు; వీరి ముద్దుముచ్చటలు చెల్లించుటకు కుండువారు ఆఁడుపిల్ల లిద్దరేకదా. వారిలో రెండవదిర విద్యుల్లత యేగతినొందినదో జీవమ ంతోనైన నున్నదో, తె తెలియదు. మొదటికూతునకు నచ్చియుండుగతియా, ం లున్నది. ఈలోకప్రయుక్తసుఖము వీరి కేమున్నది! మనమి ముఁగలసి మరల నీయారామమును జక్కఁగ వెతకిచూతము

మనో:—ఆలాగే. (కొంచె మాలోచించి) సుభాషిణి! తిలోత్తమ ను దానిప్రియుఁడును ఇంటికి కొంచెముదూరమున నేకాంత ములో నుండు లతాగృహములో కదా మొట్టమొదట కొన్నారు.

సుభా:—అవు నవును. దాని నేను వెతకకపోతిని.

మనో:—అక్కడనే మన సఖియుండును; అక్కడికి వెళ్లుదము.

(అని నిష్క్రమించుచున్నా

నవమాంకము- చతుర్థస్థలము.

(తిలోత్తమ నగరుతోఁ జేరిన యారామము.)

(తిలోత్తమ పతివియోగదుఃఖముచేతఁ గృశించినదై, అలంకార మెద్దియు లేక, మైలగా నుండు బట్టగట్టుకొని, ఏకవేణీధరయై, పై యారామంబున నేకాంతస్థలములో నుండు లతాగృహములో, రాతిబల్లపై కూర్చున్నదియై ప్రవేశించుచున్నది.)

తిలో:—దేవదేవా, రామభద్రా, రామచంద్రా, కృష్ణా, దేవకీనందనా, శ్రీనివాసా ఇక నాగతియేమి!

మనో, సుభా:—(ప్రవేశించి) అదిగో మన సఖి! ఏలకో పలవరించుచున్నది. చాటున నుండి విందుముగాని రమ్ము.

తిలో.—

రాగము - పున్నాగవరాళి, తాళము-త్రిపుట.

పల్లవి. శ్రీనివాస దేవా, శ్రితపాలక నేను
మానిని నని యెఱుగవా!

మనోసుభా:—అయ్యయ్యో!!! మనసఖి లావణ్యమంతయు భూతపూర్వమైనది కదా, ఏమి ఘోరదుర్దశ.

తిలో.—

అనుపల్లవి. మానము గోరువారు ప్రాణము సైతము
మడియింప తెగింతురే, నుహీని నెచ్చోటను, శ్రీనివాస,

చరణము. ఏరీతి కీడును నెవ్వారికైనను
ఎందుకైన జేసి, యెఱుగనుగా
ఈరీతి దుర్గతికేలా నేపాలైతి
మాంరెక దశనాకుఁ బొరివచ్చియున్నది, శ్రీనివాస.

మనో, సుభా:—(తిలోత్తమ చెంతఁజేరి) సఖీ, తాళుకొనుము, తాళ
నుము, వేగమే మంచికాలము వచ్చును.

తిలోత్తమ.—

రాగము - తోడి, తాళము - ఆది.

పల్లవి. ఏమిసేతునే చెలి, ఎటులోర్తునే చెలి.

అనుపల్లవి. కామకాముఁడౌనా - సామినెడఁబాసినే

చరణములు. ఎల్లలోకములనా, వల్లభునిమాటలే
చల్లని తేనె యవి - దుర్లభములాయె చెలి.
భామరో ప్రాణేశుని - సోమసుందరమైన
మోమునుజూడలేక - తామ దేవతనైతి
చానరో నాపైని - శ్రీనివాసునిదయ
గానరాలేదాయె భాగ్యహీననే నైతినయ్యో !

మనోరమ.—సఖి తిలోత్తమ ! నీవీలాగుచింతించుట ధర్మముగాదు-
మే మంచికాలము నీకురాకమానదు - దేవుఁడు పరమకా
కుఁడు గదా !

తిలోత్తమ.—చెలి ! దేవునిపరమకారుణికత్వము నేమనను! - ఏలాగ
బాగడను ?

రాగము - ఉశేని లేక యదుకులకాంబోది.

అతిమోహము నాపైఁగల
పతిపైనే నుంచియున్న భక్తికి, నాకీ
గతిని విధించెనె యకటా !
క్షితిఁబాపుల దేవుఁడెటుల శిక్షించునో

సుభాషిణి:— సఖి! బ్రహ్మదేవుఁడు లోకములో నిదివఱలోఁ దానేపు
చిన సుందరులందఱిని దిగఁద్రొక్కఁదగిన యొకసుందరిని బుట్టి

నిశ్చయించి, ప్రపంచములో నక్కడక్కడ రమణీయతమము లగు వస్తువులలో రమణీయతమములగు భాగములలో తిల ప్రమాణముదీసి, నీమేనునుం జేసెనుగదా! కనుకనే నీకుఁ దిలోత్తమ యనునామమిడిరి. అదియునుంగాక, మనగంధర్వమానినులు సైతము ఏకమనస్కులై, గంధర్వసుందరీనవమాలికావల్లికామతల్లికయను బిరుదు నీకిచ్చియున్నారుగదా! అట్టి సర్వమంగళకరమైన నీమేనును నీవే యీలాగు పాడుచేయుట న్యాయమా?

తిలోత్తమ:—చెలీ! ఈమే నిఁకనెందుకే?

(రాగము-ఘంట, తాళము-జంపె.)

పల్లవి. ఈమేను జీవునకు నిఁక నేలనే?

అనుపల్లవి. పామాదిరోగములు పట్టితినుటకెగాని, ఈమేను.

చరణము. మానినికిఁ బతియె, యీ మహినిసర్వస్వంబు
మరియెద్దియునువాని సరికాదుగా.
శ్రీనివాసుఁడెతిన శ్రీగిఅొమ్మునఁ దాల్చి
చానరోసనునాధ హీనయగునటుచేసె, నీమేను.

సుభాషిణి:—సఖి! బంగారుబొమ్మవంటిపిల్లవాఁడున్నాఁడే, వానిమోముఁజూచి యోదార్చుకోవద్దా.

తిలోత్తమ:—చెలి!

(రాగము - ఆనందభైరవి.)

పిల్లఁడుండిననేమి, పెనిమిటిలేనిచో
రామకుదైవంబురమణుఁడుకదె
ఏమిసేయుదుదైవమేల నన్ బుట్టించెఁ
గోమలిగా, నేనుగోరినానె
అటుగోరియుండిననన్నియంశములలోఁ
గించలేకుండ నన్నుంచరాదె

సకలలోకములలోసాటిలేనట్టినా
సామినేనెడఁబాసిసైఁపఁగలనే.

(విజయుఁడు విద్యుల్లత ప్రవేశించి, కొంతదూరములో చాటు నిలఁబడి)

విద్యుల్లత:—(విజయునితో) ప్రియవయస్య! తిలోత్తమ కడుదీన రముతో విచారించుచున్నటులున్నదే.

విజయుఁడు:—నీవు ముందుపోయి యోదార్చుము. వెనుక నేనువచ్చు బాగు.

మనోరమ:—నీసామి ఘోరవికృతరూపుఁడై పోయెనే!

తిలో:—

(రాగము – ముఖారి.)

చూచువారికి, ఘోరపిశాచరూపి
యైననాకది రమ్యమే, యానబెట్టి
చెప్పుచున్నాను, మఱచిమాతప్పులన్ని
శ్రీనివాసావతార నాచెంతరావా ?

హాప్రాణనాథా! (అని మూర్ఛిల్లును.)

విజయుఁడు:—ప్రమాదము వచ్చునటులున్నది. వేగమే వెళ్లుము. (అనఁగ విద్యుల్లత పరుగెత్తివచ్చి).

విద్యుల్లత:—వచ్చినాఁ డిదిగో నీప్రాణేశుఁడు. తాళుకొమ్ము తాళుకొమ్ము (అని తిలోత్తమ కుపచారముచేయును. ఆపెకు మూర్ఛనుండి తెలివిరాకపోవుటఁజూచి) ప్రియవయస్య! నాకశక్యముగనున్నది. రమ్ము రమ్ము!

విజయుఁడు:—(పరుగెత్తివచ్చి) నాప్రాణనాయికా! ఇదిగో నేను వచ్చి నాను. తాళుకొమ్ము. (అనఁగా నాధ్వనివిని లేచి.)

తిలోత్తమ:—ప్రాణేశ్వరా! (అని విజయునియొమ్ముపైఁబడి చేతులతోఁ గౌఁగిలించుకొని, గద్గదస్వరముతో నేడ్చును. అందఱును ఆశ్చర్యముతో స్తబ్ధులై నిలఁబడి యుందురు.)

విజయుఁడు:—ప్రాణేశ్వరీ! ఇఁక మనకానందమే! శోకమేల?

తిలోత్తమ:—(విజయుని బాగుగఁ బ్రేమానన్దములతోఁ జూచుచు) కన్నులు నన్ను మోసపుచ్చలేదు గదా; నాముద్దుల సామి యేనా!.

విజయుఁడు.—నీముద్దులసామియే, చక్కఁగఁజూచుకొనుము.

తిలోత్తమ.—నీవు పిశాచరూపివైనావన్నారే?

విజయుఁడు.—నారూప మిపుడేలాగున్నది సుందరీ?

తిలోత్తమ.—ముందటికన్న నధికముగముద్దులొలుకుచున్నది-నాబంగారు సామీ! (అనఁగా నిద్దఱును ఒకరినొకరు మిక్కిలి ప్రేమాతిరేకముతో ముద్దులాడుకొనుచుందురు).

మనోరమ.—సుభాషిణి! ఈమంగళానంద వృత్తాంతము నమ్మగారితోఁ జెప్పుదముఁరా! (అని యిద్దఱును వెళ్లుదురు.)

తిలోత్తమ.—నాముద్దులసామి! ఈయానన్దమనుభవించి యెన్నాళ్లాయెను! ఇన్నాళ్లు నేనుబడినచిన్త దుఃఖము చెప్పఁదరముగాదు.

విజయుఁడు.—ముద్దియ! నేనుబడినదుఃఖ మటుండనీ-ఇడుమపాటుల నేమనునది!

తిలోత్తమ.—ప్రాణేశ్వర, నావలనఁగదా నీకు దుఃఖము, ఇడుమపాటులు గలిగెను (అని కన్నీరునింపుచున్నది.)

విజయుఁడు.—శోకమువలదు ప్రాణేశ్వరీ! నీతల్లికిమాత్రము కోపములేకుండునేని మనకిఁపై నేలోపము కలుగదు - ఆనందముతోనేయుండవచ్చును.

తిలోత్తమ.—ఆచిన్తవలదు. నాతల్లి మనగతినిగుఱించి మిగులదుఃఖగ్రస్తురాలై, సదా తన్ను తానేతిట్టుకొనుచున్నది.

విజయుఁడు:—అయిన మనకిఁక నేరీతి యడ్డుచులేనిపండుగే- (వీరిద్దరియానన్దమును జూచి విద్యుల్లత చిన్తాగ్రస్తురాలై నిలబడియుండును).

తిలోత్తమ:—మనకీబ్రహ్మానందమునుగలిగించిన దేవునికి మననెనరును దెలుపుట సాధ్యమా! కానేకాదు!

విజయుఁడు:—దేవుని మాటయటుండనీ ! ప్రధానకారణమైన వ్యక్తి మనచెంతనే యున్నది. ఇటుతిరిగిచూడుము. (అని తిరిగి విద్యుల్లతనుజూపును.)

తిలోత్తమ.—ఓహోహో! ఏమివిచిత్రము ! నాముద్దుచెల్లెలు విద్యుల్లత (అని కౌఁగలించుకొని ముద్దులాడి) చెల్లెలా ! కొంతనై మఱచియుంటిఁగాన నిన్నుఁ జూడనైతిని నాభాగ్యమే భాగ్యము. ఆనందముపై నానందము. నీశాపవిమోచన మాయెనుగదా నీభాగ్యమనన్యాదృశము. నాప్రియుని నన్ను మరలఁగూర్చుటకు నీవే కారణ భూతురాలవఁట!

విద్యుల్లత.— నాశాపవిమోచనమునకు నీప్రియుఁడే కారణభూతుఁడు.

తిలోత్తమ.—ఆలాగా ! ఈసంవిధానముయొక్క పూర్వోత్తరములు వెనుకఁ దెలిసికొందునుగాని నీకు పరమోపకారము నాప్రియుఁడు చేసె. అంతటి పరమోపకారము నాకు నీవు చేసినావు కదా! ఈమహోపకారమునకుఁ దగినప్రత్యుపకారముఁ జేయ నాతరమా !

విద్యుల్లత —(సిగ్గుతో తలవంచుకొని విజయుని క్రేగంటితో నాజూకుగఁజూచుచు) నీతరమేకాని (కొంతతాళి) మరియెవరితరమునుగాదు. (అని సిగ్గుతోను చింతతోను కన్నెత్తి విజయునిచూచును.)

తిలోత్త:—నాతరమేగాని మరియెవరితరమును గాదా ? చక్కగ బోధపడలేదే! (అని కొంతసేపాలోచించి విద్యుల్లతా విజయులముఖముల నింపాదిగ రెండుతడవలు చూచి) బాగు! బోధపడెను విద్యుల్లతా! నాభాగ్యములో పాలు నీకును గావలెనా ?

విద్యుల్లత:—(విస్మయ [illegible]) [illegible]! [illegible] నీవు [illegible] వేగదా! (అని [illegible]).

తిలో [illegible]:—[illegible] (కొంతతడవు) [illegible]. అలాగే! నీవు [illegible] ప్రాణసమా [illegible] నీవు [illegible] లలిత నన్ను మించి [illegible]?

విజయ [illegible]:—[illegible]!

తిలో [illegible]:—[illegible]! [illegible] మేము [illegible] భూనీళా దేవులము; [illegible] నాయికలను [illegible] బుద్ధుసామి! నేనే [illegible] చేతని విభుని చేతనుంచి), [illegible] దేవి [illegible] గంభీర [illegible] జూపఁగూ [illegible]!

విద్యు [illegible]:—[illegible] కూడదాఁటను, [illegible]

ఇద్దరు:—[illegible].

విజయ [illegible] నయము [illegible] మియు [illegible] పురజనులం [illegible] గదా.

తిలో [illegible]:—[illegible]! [illegible] మనగరము [illegible].

విజయ [illegible]:—[illegible]! [illegible] భీష్టము లన్నియు కొనసాగనుగాని [illegible] నవే యనుగ్రహింప వలెను.

తిలో [illegible]:—[illegible]!

విజయ [illegible]:—[illegible] సుఖానంద [illegible] యున్నల కేమియు [illegible].

తిలోత్తమ:—వారు మనకు కొంచెముపకారము. . . .

విజయుఁడు:—(అడ్డపడి) ఆమాటనవలదు, ఇఁక నది యేమియు నుండదు.

తిలోత్తమ:—అయిననరి. నాచెలు లిద్దఱున్నారు.

విజయుఁడు:—మఱి యిద్దఱో !

విద్యుల్లత:—మనపినతల్లికూఁతు లిద్దఱున్నారే.

తిలోత్తమ:—అవునవును ! నలుగురికి నలుగురునరిపోయిరి. సామి ! ఇల్లు గంధర్వ స్త్రీలతో నిండియుండఁ బోవుచున్నది.

విజయుఁడు:—నాభాగ్యమేభాగ్యము.

తిలోత్తమ:—సామి ! నావంటిమూఢురా లెవతెయైనఁగలదా ? ఈ యానందములో మన కుమారరత్నమును బొత్తిగ మఱచినానే.

విజయుఁడు:—ఏమి ! కుమారరత్నమే! కుమారరత్నమే ! ఏమిభాగ్యము! ఎక్కడనతఁడు ?

తిలోత్తమ:—అర్భకుఁడు అన్తఃపురములో నున్నాఁడు. చూతమురమ్ము !

విజయుఁడు:—ఓహోహో ! శృంగారమా ! నీమహిమ యిట్టిదని యెవరు చెప్పఁగలరు ! కాని నాయనుభవమును బట్టి నిన్నుగురించి యొక నిర్వచనముచేసెద.

తిలో:—ప్రాణనాయక! నాకు నీభావ మిప్పుడుతోచెను, కనుక మనమిద్దరము గలసియే యాభావమును విశదము సేయుటబాగని నాకుఁదోచెడిని.

విజ:—బాగుగనన్నావు, అలాగే.

ఇద్దరు:—

(రాగము, పంతువరాళి.)

రసరాజము శృంగారం
బసలగుసంభోగమైననదియమృతంబే,
ఇసుమంతేయునుఖమియ్యక
విసికించును విప్రలంభవిధిదోడరునెడన్.

(అని నిష్క్రమించుచున్నారు.)

కమలాపహరణము.



దశమాంకము - ప్రథమస్థలము.



విజయునినగరుతోఁజేరిన సింహద్వారము.

విజయుఁడు, తిలోత్తమ, విద్యుల్లత, మరినలుగురు గంధర్వకన్నియలు ప్రవేశించుచున్నారు.

విజయు:—(స్త్రీల దూరమున నుంచి తానుమాత్రము దగ్గరించి) ఎవరోయి యక్కడ పారాసిపాయి?

సిపాయి:—(పెద్దగొంతుతో) ఎవరది యీవేళలో కేకలేసేది?

విజయు:—నారాయణ! ఇట్లురా.

సిపాయి:—(దగ్గరించి విజయునికనుఁగొని పాదములపైఁబడి) ఓ మహాప్రభూ! యేలినవారిదర్శనము లేక యీనగరమంతయు శోకసముద్రంలో మునిఁగియున్నది. మహాప్రభూ! యెన్నాళ్లాయె మహాప్రభూ (అని పాదములపైఁబడును.)

విజయు:—ఇక శోకింపనక్కరలేదు, కేకలు వేయక నేను చెప్పునదంతయు చక్కఁగ బోధపఱుచుకొనుము.

సిపాయి:—చిత్తం చిత్తం, మహాప్రభు!

విజయుఁడు:—మేమందరము సభామంటపములో నుండెదము. మేము వచ్చియున్నామని యెవరికిఁ దెలుపక, కంచుకితోమాత్రము చెప్పి యంతఃపురములో లలితాదేవిని లేపించి, గొప్పవింతఁ జూపించెదమని యిక్కడికిఁ దోడ్కొనిరమ్మను.

సిపాయి:— [illegible]

విజయుడు:— ([illegible]) [illegible] సమాప్తి [illegible]

తిల్లో[illegible]:— [illegible] ఆ [illegible]కుండ
కుం[illegible] [illegible]

విజయుడు:— [illegible] లెను.
వింతలలో [illegible] [illegible]
[illegible]లో[illegible]

([illegible] రు.)

[illegible]

విజయుని [illegible]

విజయుడు మొదలగువారు [illegible] కంచుకి
ప్రవేశించుచున్నారు.

లలిత:—(చాటుగనిలచి) [illegible]
గదా ; ఇప్పుడు [illegible]
దలపడలప మనసునకు [illegible] సుఖ
మిక గల్గునా.

కంచుకి:— దేవిగారు ! [illegible] జూచిన
వింతలకువింతగ [illegible] బము
లోని వారందరికిని [illegible] సంతోషోత్సాహాకర
ముగను, భవిష్య[illegible] నుండును. ఇదిచూచిన
[illegible] లందరికిని
మనః క్లేశము దొలగిపోయి [illegible]నుగలుగును.

లలిత:—అలాగా, సంతోషమే. నీమాటలు సఫలమౌనుగాత.

కంచుకి:—అదిగోయిదిగో (అని సమీపవనములో నుండువారిని జూపుచున్నాడు)

లలిత:—(అటు తిరిగి జూడగానే) హా! ప్రాణనాథా! (అని పరుగెత్తి విజయుని రొమ్మునపై మోముంచి కౌగలించుకొని, గద్గదముతో నేడ్చుచున్నది.)

విజయుఁడు:—(చెక్కిలిముద్దాడి, శిరము మూర్కొని) ప్రాణనాయకీ! గద్గద మేల, శోకమేల? ఇక సంతోషమే గాని మరేమియు నుండదు. మోమెత్తి ననుజూడుము.

లలిత:—(అలాగుచేసి) ఇది సుఖమో, దుఃఖమో తోఁచకున్నది. ఏమి జెప్పను నోటరాకున్నది. నాచైతన్యము వింతయైన భ్రమనుఁజెందియున్నది. నాసామీ! ఇది నిజమేనా లేక నాకతిభ్రమయా.

విజ:—నిజము, నిజము, నిజము, వేరేమియు గాదు. ఎదురుచూడని యమితానందము మనకిగల్గెను. నేడు సఖీ నీ స్వప్నమాతే. ప్రాణేశ్వరి! ఇక నేరీతి చింత యుండదు. నీచక్క వచ్చిచేరితిని. ఇఁక మనకు వియోగ మెన్నఁడను గల్గదు, సత్యం, సత్యం, పునస్సత్యం.

లలిత:—దేవా! నా యీశ్వరానుగ్రహము; నీకేమి నేను జేయగలను? ఏమితే నేమి; నా జన్మము సఫలము. నాసామీ! నీవిన్నాళ్లెక్కడనుంటివి, ఇచట నుండి యేలాగు వెళ్ళిపోయినావు? నిన్నుజూచి యెంత యుగమాయె నుగదా! ఆరాత్రి స్వప్నక్షణమునుండి యెచటను గనబడకపోతివే.

విజ:—ముగ్ధరో! అదియంతయు గొప్పకథ. వెనుక చెప్పెదను గాని, నీవిప్పుడు గనుగొనవలసినవింతలు మరికొన్నియున్నవి.

లలిత:—ఏమియవి. (అని నలుప్రక్కలఁ దిరిగిచూడ తిలోత్తమ మొదలగు వారు గనఁబడ) ఓహోహో! ఎంతలే వింతలే, (తిలోత్తమను దగ్గరించి చక్కఁగఁజూచి) సంగీతవిద్వాంసులువీరు, విద్వాంసురాలు అని అనవలెనని నీతో నప్పుడే చెప్పలేదా?

తిలో:—జ్యోతిష్కులుకదా మీరు. (అనగా నిద్దరు పకపక నవ్వుచున్నారు) మన మిద్దరము నేకమనస్కులమై యొకపనినిగురించియే పురుషవేషముఁదాల్చి, దేశాటనముఁజేసి, తుదకు నెక్కడమనము గలసిమెలసి యుండవలయునో అక్కడనే ప్రప్రథమమున గలిసికొంటిమికదా.

లలిత:—బోధపడినది, (అని విజయుని జూచుచున్నది) (జనా) మాటలు భావగర్భములై యున్నవే.

విజయుఁడు:—లలిత! ఈమె తిలోత్తమ, గంధర్వకన్యక, ఈమె తోటలోని కమలమే నీమామగారికి కన్నుల మరలనిచ్చినది.

లలిత:—(ఆమాటలువినగానే తిలోత్తమను కౌఁగిలించుకొని సుఖవికాసముతోను, సంతోషముతోను, స్నేహాభావముతోను) ఎంతగొప్ప మంగళవాహియగు సంగతివింటిని. నేటిదినము అన్నియంశములలో గొప్ప సుదినము. స్వామిదర్శనముతోకూడ మాకుటుంబమునకుఁ బరమోపకారియగు నీదర్శనమును లభించెను. ఇట్టి పరమోపకారముఁజేసిన నీకుఁదగిన ప్రత్యుపకారముఁజేయ మా తరమా?నీమంచికోరిక లన్నిటిని భగవంతుఁడు కొనసాగించుఁగాత! నేను జేయదగిన ప్రత్యుపకారము మీప్రార్థనయే. (విద్యుల్లతను జూచి) ఈమెయో.

విజయుఁడు:—ఈమెపేరు విద్యుల్లత.

లలిత:—ఇక్కడనే యీనామము సార్థకము. ఆపేరునకు మెరుగుఁబెట్టిన దాయెను. వీరిద్దరును (కొంతతాళి) అప్పసెల్లెండ్రు గాఁబోలు.

తిలోత్తమ:—అవును. మనము ముగ్గురమును అప్పసెల్లెండ్రమే;నీవు మా కక్కయ్యవు; మేమిద్దరము నీకు చెల్లెండ్రము.

లలిత:—(విజయునితో జనాంతికము) సామి! ఈమాటలభావము కొంచెముకొంచెము బోధపడుచున్నది. అంతేనా.

విజయుఁడు:—(జనాంతికము) నీబుద్ధికి గోచరముకాని దేమియున్నది (ప్రకాశము) నేను తిలోత్తమను గలిసికొన్నవెంటనే పడరాని

యిక్కట్లు తటస్థించినవి. భగవంతుఁడు పరమకారుణికుఁడును భక్తవత్సలుఁడును గనుక నాయిక్కట్లను తొలగించెను. కాని నన్ను మరల తిలోత్తమతోఁ జేర్చినది యీవిద్యుల్లతయే.

లలిత:—ఆమహోపకారమునకుఁ బ్రత్యుపకారము విద్యుల్లతకు తిలోత్తమ యేమిచేసెను ?

తిలోత్తమ:—ఆపెను మననాథునిచేతి కప్పగించితిని.

లలిత:—సెభాస్, మొట్టమొదట మిమ్మందరిం జూచినపుడే యీసంగతి స్ఫురించెను. ప్రాణేశ్వర! నీముఖారవిందమును మరలజూచునంతటి మహోత్సవమును నాకు గలిగించిన వీరిద్దరికిని తగినప్రతి నే నేమి చేయఁగలను ?

తిలోత్తమ, విద్యు:—అక్కయ్య ! నీకుఁదెలియని యంశ మేమున్నది ?

లలిత:—నేను జేయఁదగినదొక్కటే. (విజయునిచేతులంబట్టి) నాప్రాణనాథుని మీకప్పగించుటయే. (అని వారిచేతులఁబట్టి విజయుని చేతనుంచుచున్నది.)

తిలోత్తమ, విద్యు:—అక్కయ్యా! నీవంటి పరమసాధ్వి లోకములో గలదా, నీకు నీవేసాటి. (అని కౌఁగిలించుకొనుచున్నారు.)

లలిత:—నేటిదినము కడుగొప్పదినము. నాకు బ్రహ్మానందముగనున్నది. (శాంతతాళి) కాని చెల్లెలా! నేనిప్పుడు చెప్పఁబోవునంశము మాత్రము మనమున దృఢముగ నాటించుకొనవలెను. ఉదారబుద్ధిలేని కొందఱపడుచులు, తమనాయకుఁడు దక్షిణుడగునేని, అసూయఁ దెచ్చిపెట్టుకొని, గృహచ్ఛిద్రము గలిగింతురు. ఈయంశముమాత్రము లేకుఁడవలెను. మనస్వామి మనవంటి నాయికల మఱికొందరిం గూడ సమముగ నేలఁదగినమేటిమగఁడు. కనుక మన కసూయ యనునది సుంతైన నుండకూడదుసుమా.

తిలో, విద్యు:—ప్రియసహోదరి ! అట్టితుచ్ఛపుఁబని మే మెన్నఁడుఁ జేయము. సత్యం, సత్యం, సత్యం. నీయాజ్ఞను శిరసావహించెదము. (అని చేతులు జోడించి భక్తివిశ్వాసములతో లలిత మోమును జూచెదరు.)

లలి:—చేనిప్పుడు పరిపూర్ణ కామునైతిని. [illegible] (కొంగత్రత్రాళ్ళి) త్రోటికోడవచ్చేనా?

విజయుఁడు:—నీరును గంధర్వ [illegible]లే.

లలిత:—అనిచెప్పనక్కరలేదు తేనిదో నీయుద్భ్వాసనాంచక్క కొట్టుందును?

శ్రీలంద:—మేము గంధర్వ [illegible] నీసా [illegible] మొందు మూడి దీపటికి కింద [illegible].

లలిత:—ఆలాగనుట [illegible] కాదు ఏ [illegible] సౌందర్యమునిమాటకే సౌందర్యము [illegible] గుణములు. ఋష్యుఁ [illegible] గూడ [illegible] మోక్ష [illegible] దగినదానను మాత్రము కాను. అ [illegible] మానం దించుట యెందరికి సహజ [illegible] గదు సంతోషము నిచ్చు [illegible] దేమి?

తిలో, విద్యు:—నీవన్నమాటే.

లలి:—(విజయుని కౌఁగిలించుకొని) [illegible] మాట నీకే తగును. [illegible] చేసి [illegible] నిన్నుఁ బొగడ నెవరికి శక్యము [illegible] ముత్తా [illegible] కాలము [illegible] తెలియ వద్దా? అత్తగారును [illegible] రే! ఎవరక్కడ? కంచుకి! వేగ [illegible] చెప్పు అత్తగారు, మామ గారు, కుమారులు, మంత్రి, [illegible] జూ డని గొప్పవింత [illegible] యును.

కంచుకి:—చిత్తం (అని వెళ్లుచున్నాఁడు).

విద్యుల్లత, మరినలుగురు:—అక్కయ్యా [illegible] దేనీవు చేసినావుగదా?

తిలోత్తమ:—చేసినానుగాని [illegible] ఇప్పుడు నన్ను పోల్పఁగలరేమో ?

లలిత.—ఎవరుపోల్చినం బోల్చకపోయిన మంత్రి, సర్వానందులు, పోల్చక మానరు. నీవంతర్ధానమైన వెంటనే సంగీతవిద్యాంసురాలను మాటను వారే తెచ్చిపెట్టిరి.

తిలోత్తమ.—ఆలాగా. సంగీతశాస్త్రవిచారము గొంతచేసిరే వారేకాం బోలు సర్వానందులు.

లలిత.—అవును.

(కంచుకి వేత్రవతి యందఱితో బ్రవేశించుచున్నారు.)

భీమ, సర్వా.—వేత్రవతి! ఏమి వింతజూపింపంబోవుచున్నావు. ఇదివరకుం జూచినవిచాలక ?

వేత్ర.—ఈవింత చాలాగొప్పది మహాప్రభు! ఇదిగో యావింత.

విజయుడు.—(తండ్రి మొదలగువారింజూచి, యెదురొ్కని) తండ్రీ! తల్లీ! తప్పులు క్షమించి, కనికరించి, దీవింపవలెను. (అని పాదములపైం బడుచున్నాండు.)

ఇద్దఱు.—దీర్ఘాయుష్మాన్భవ. (అని యెత్తి కౌంగిలించుకొని యమితానందముతో ముద్దులాడుచు.) కుమారరత్నమా! నీముఖచంద్రదర్శనములేక శోకార్ణవమగ్నులమై యున్నాము! నినుజూడ నిన్నాళ్లకైన కలిగెను; అదేచాలు, మాకిక నేమియు వలదు. మాముద్దుపట్టి! నీవు నిలంబడినచోటనే తప్పనుమాట యుండదుకదా, నీవద్ద తప్పెక్కడిది ?

విజయుడు.—ధన్యోస్మి, అనుగ్రహీతోస్మి.

ఇద్దఱు.—వత్స! రాత్రియుండి యుదయమున గనబడకపోయినావు. ఈయుదయమున మరలం గనంబడినావు, ఓయబ్బ! యెన్నాళ్లాయెను! దశమాంకము సంవత్సరమున్నర కావచ్చుచున్నదే. తండ్రీ! ఏలాగు వెళ్లిపోయినావు. ఇన్నాళ్లెక్కడ నుంటివి, మరల నెట్లువచ్చినావు? ఇదంతయు చిత్రములో చిత్రముగానున్నదే.

విజయుఁడు.—ఇదంతయు చిత్రములో చిత్రమే, కాని పెద్దపురాణము. కొంతతాళి యన్నియు విశదముగ మనవిచేసికొనియెదను. నాతో నిచట మరికొందఱు వచ్చియున్నారు.

భీముఁడు.—ఆలాగా? నిన్ను జూచుటచేత గలిగిన ఆనందముచే మఱివేరే మియుఁ దోచకపోయెను (అని స్త్రీలయందు ప్రక్కఁదిరిగిచూచి ఆనందాశ్చర్యములతో) ఇదియు పెద్దచిత్రమే, చంద్రసప్తకము సూర్యోదయకాలమునం దుదయించియున్నది. (లలితను జూచి) ప్రథమ చంద్రుఁడు ప్రాంతవాఁడే, తక్కిన చంద్రులాఱుగురిలో మొదటి చంద్రముఖము పరిచితపూర్వమువలెఁ గనఁబడుచున్నది.

మంత్రి, సర్వా.—సంగీతవిద్వాంసులు, మహాప్రభు !

భీముఁడు.—అవునునుండీ. అపుడఁ మీరు సంగీతవిద్వాంసురాలని యనవలయు నన్నారుగదా.

విజయుఁడు.—ఈపె యొక గంధర్వకన్యక, తిలోత్తమ యనుపేరుగలది. శ్రీమహాప్రభువుగారికి దృష్టి మరలనిచ్చిన కమలము ఈపె తోటలోనిదే. ప్రతిదిన మొకకమల మచటఁ గలుగుచున్నది.

భీముఁడు.—ఓహోహో! ఈపెరాక మనకుటుంబమునకు గొప్ప శ్రేయోదాయి. (అని తిలోత్తమా విద్యుల్లతలను శ్రద్ధతోఁ జూచుచున్నాఁడు.)

విజయుఁడు.—(విద్యుల్లతను జూపి) ఈపె తిలోత్తమచెల్లెలు. ఈమెపేరు విద్యుల్లత. తిలోత్తమను నేను కలిసికొన్నపిదప, దైవదుర్విపాకముచేత చెప్పగూడనియిక్కట్లు నాకు కలిగెను. వానిలోనుండి తొలగి, మరల తిలోత్తమను కలిసికొనుటకును, తన్మూలముగ నిచటికి మరల వచ్చి శ్రీయేలినవారిదర్శనభాగ్యముఁ బొందుటకును, ఈపెయే కారణభూతురాలు.

భీము.—ఆలాగా, వీరిద్దఱు మనకుటుంబమునకేగాదు, మనవంశమునకును, నగరమునకును, రాజ్యమునకును, పరమోపకారిణులు. వీరికిఁ బ్రత్యుపకారము.

విజయుఁడు.—(అర్ధోక్తిలో) వీరు నాతో కలసి రావలసివచ్చెను. (వారితో) మీరిద్ద రందరికి నమస్కారము సేయుఁడు.

అందఱు:—(వారటులఁ జేయగా) దీర్ఘసుమంగల్యాభూయా స్తం, సమస్త సత్కార్యసిద్ధిరస్తు !

విజ:—తల్లీ, తండ్రీ ! బాలిశుని నా కుత్సిత్రపనులను క్షమింపవలయును. (అని వారిపాదములమీదఁ బడుచున్నాఁడు.)

ఇద్దఱు:—కుమారరత్నమా ! నీవేమి ! కుత్సితపనిచేయుటయేమి ! ఇట్టి యనర్ఘములగు కాంతారత్నములను గ్రహించు టెంత మాత్రము కుత్సితపని కాదు. నీవు చేసినదే వీరు మనకుఁ జేసిన పరమోపకారమునకుఁ బ్రత్యుపకారము. వండుజారి పాలలోఁబడి నటులాయెను, అపుడు సంగీతవిద్వాంసులై తిలోత్తమ పాడినపుడు, "ఇటువంటివిభుఁడు నీకెటుల లభించెనే" అని లలితనుగురించియు, "విజయకుమార విజయావతార" అని నిన్నుగురించియు అన్యాపదేశముగఁ బాడెనుగదా, అది యన్వర్థమాయెను. మాకందఱికిఁ బరమానంద మాయెను. ఉత్తమక్షత్రియుఁడు బహువల్లభుఁ డగుట సవ్యమే.

మంత్రి,సచ్చా:—కాని శ్రీ యేలినవారు దేవీద్వయముం జేకొనుటచే కొంతబాధ—

[విజ]యుఁడు:—(అర్ధోక్తిలో) ఆశంకయే నాకుం గొంచెము కలిగెను.

[ల]లిత, తిలో, విద్యు:—మావల్ల నట్టిబాధ పిసరైనఁ గలుగదు. సత్యం ! సత్యం !! సత్యం !!!

[అ]ందఱు:—మీరు దేవాంశమునఁగలవారు. ప్రమాణముఁ జేయ నక్కర లేదు. మీమాటే చాలు. మాకందఱికి నమితానందముం గలిగించితిరి.

[విజ]యుఁడు:—మరినాలుగు నారీరత్నములు గనఁబడుచున్నవే ! వారిమాట యేమి ?

[మ]ంత్రి, సచ్చా, ఆత్మా:—అన్నలకు దేవులు గాచోలు.

[వి]జ:—అవును మహాప్రభూ! వీరును గంధర్వకన్నియలే.

భీముఁడు:— (ఆశ్చర్యానందములకుఁ బరవశుఁడై స్తబ్ధుఁడై నిలఁబడుచున్నాఁడు)

మంత్రి, సర్వా, ఆత్మా:—కుమారా! నీధైర్యస్థైర్యములు, బుద్ధికుశలత్వము, నోదార్యము, సహనము, శమదమములు, అశ్రుతదృష్టపూర్వములై యున్నవి. నీకు సమానుఁడవు నీవే. వేయేల? ఈలోకములోని యన్నిసద్గుణములు మూర్తీభవించి యీరూపమున నవతరించి యున్నవి, వేరుకాదు.

భీముఁడు:— నే ననవలసినది మీరన్నారు. కుమారుని సౌజన్యము నాలోచించి చూడఁజూడ నాదేహము పరవశమగుచున్నది. నోట మాటలు రాకున్నవి.

విజ:— తామంద రిట్లు నన్ను బొగడుట ధర్మముకాదు. నేను చిన్నవాఁడను. నావద్ద నంతగా శ్లాఘనీయగుణ మెద్దియు లేదు. ఏదో కొంచె ముండిన నది శ్రీయేలినవారియొక్కయు మీయందఱియొక్కయు కటాక్షమహిమయే.

భీము:— మూర్తి! నీవును నీతమ్ములును చేసినఘాతుకకృత్యమునకు విజయకుమారుఁడు మీకేరీతి ప్రతిచేసినాఁడో, చూచితిరా?

రాగము - శంకరాభరణము.

మేలుఁబదులు నేత మేలుచేసెడువారి
కరిదియెందునైన నరసిచూడ
కీడొనేయుమీకు ఖేచరభోగంబుఁ
గలుగఁజేయుతమ్ముఁ డిలనుగలఁడె?

మూర్తి, తమ్ములు:— మహాప్రభూ! ఆతుచ్ఛపుబుద్ధి నప్పుడే త్యజించితిమి. తమ్ముఁడు తమ్ముఁడు కాఁడు, మన యిలువేల్పు.

భీము:— పోనిండు, అంతకృతజ్ఞత చూపించుచున్నారుకదా, చాలు. విజయా! నీపిన్నతల్లి యిప్పు డిచ్చట లేకపోయెనుగాని యున్నచో మంచిగమ్మత్తుగా నుండును.

విజ:—వారిదర్శనభాగ్యము నాకిదివరకుఁ గలుగలేదు.

భీము:— రేపువచ్చును చూతువుగాని. మంత్రీ!

మంత్రి:—చిత్తము మహాప్రభూ.

భీము:—క్షత్రియులకు గాంధర్వవివాహము శాస్త్రీయమే. విజయునికి లలితాతిలోత్తమావిద్యుల్లతలతో నట్టివివాహము జరిగియే యున్నను అయినను మహామూర్తిమొదలగు నలుగురికి నది జరుగలేదు గదా. కనుక క్షత్రియోచితమగు మహోత్సవము కుమారులైదుగురి కిని వివాహోత్సవము జరిపింపవలయునని నాయభిమతము. దేవి! ఏమనుచున్నావు.

సర్వాం:—నాకు చాలసంతోషము.

భీము:—అందఱకు శ్లాఘనీయమగు సంశయము. కనుక ఆస్థానజ్యోతిష్కులతోఁ జెప్పి శుభముహూర్తము నిశ్చయించి అతిత్వరలో వివాహము జరుగునటుల సన్నాహము చేయవలయును.

మంత్రి:—ఆజ్ఞ.

భీము:—ఈవివాహమహోత్సవము నేలాగు జరిపింపవలయు నన, నిదివరకే యేబదియారు దేశములలో నేకాలములలోఁగాని, యెక్కడఁగాని, యిట్టివివాహము జరుగలేదని యందఱు నుద్ఘోషించునటుల జరుపవలెను. కుమారులు పండితులు అందఱు కలసి యాలోచించి మిక్కిలి ప్రశస్తముగ జరుపవలెను.

అందఱు:—ఆలాగే.

భీము:—విజయకుమారుఁడు పుట్టినపు డేరీతిగ నుత్సవాదులు జరిపించిరో దానికంటె సహస్రాంశ మధికముగ జరుపవలయు. ప్రధానాంశము సమారాధన. దానిలో నెంతమాత్రము లోపము కలుగరాదు. మనరాజ్యములోని యన్నిజాతులవారికిని వారియాచారము ననుసరించి, చోష్యలేహ్యచిత్రాన్నభక్ష్యచతుష్కములలో సమృద్ధిగ నొకమాసము జరిపింపవలెను.

మంత్రి:—చిత్తము మహాప్రభు! కాని—

భీమ:—ఏల నసుకుచున్నారు? [illegible] మంత్రు లెక్కడను నసుకుట మామూలే. కోశము సంపూర్ణముగ నున్నదే.

విజ:—ఉండకపోయినచో జంపవలెను. లలితా తిలోత్తమలు నగుదురు.

లలి, తిలో:—మంత్రిగారి తెలివి [illegible] యిస్తుటకు సెలవు మాత్రము నిరీక్షించుచున్నాము.

భీమ:—మంత్రీ! పండితోత్తములారా! [illegible] వైభవ మెవ్వరికి గలుగును? విజయము [illegible] సర్వసామ్రాజ్యలక్ష్మి, ధనలక్ష్మి, విద్యాలక్ష్మి, బుద్ధిలక్ష్మి, ధైర్యలక్ష్మి, వినయలక్ష్మి, సౌజన్యలక్ష్మి, [illegible] వెలయుచున్నది.

మంత్రి, పండి:—విజయకుమారుడు [illegible] ప్రభువారు సాక్షాత్ శ్రీనివాసుడే.

భీమ:—కనుక మననగరము శ్రీవైకుంఠమే. నేను పరిపూర్ణకాముడనే, కాని యొక్కించుక లోపమున్నది.

విజ:—ఆలోపమునైతేమి లేదు. మహాప్రభువారికి పౌత్రగణము కలిగియున్నదే.

భీమ, సర్వా, లలితా:—ఏమేమి!!! పౌత్రుడే! పౌత్రుడే! ఎక్కడ నెక్కడ నారతన్నము, ఎందుకు తేలేదు?

విజ:—అర్భకుడు, మహాప్రభు! ఎనిమిది [illegible] మాసములవాడు, వానియవ్వయు దాతయు వాని వదలి యొక నిముషమైన నుండలేరు. ఇద్దఱు కూతులే వారికి పిల్లలు, [illegible] పంపివేసి, పిల్లవానిగూడ బంపివేసిన, మేము మాయింట నెట్లుండుము. అని చాల చింతించుచున్నారు.

భీమ:—ఆడుపిల్లల గన్నవారికది యుచితము. [illegible] వెడలి [illegible] పౌత్రుని ముద్దులాడి, కొంత [illegible] కానందము గలిగింతును.

మంత్రి, పండి:—బాగుగ సెలవిచ్చితిరి. అది కడుబాగు.

భీముడు:— దేవీ, కుమారులారా, మంత్రి, పండితోత్తములార ! ఇక మనము కుంభరాపురికి నేగ నక్కరలేదు. ఈనగరము లోకములోని యన్నినగరములకంటె నన్నియంశములలోను శ్లాఘ్యతమమై యున్నది. ఇదియును గాక, విజయకుమారుని కై సకలసామ్రాజ్యసౌభాగ్యసమేతముగ సదాశివుండునట్టుల దేవతాపురోహితుచేత నిర్మింపంబడియున్నది. కనుక విజయనగరమను నామము మీనగరమునకిడి, దీనినే మన రాజధానిగా చేయింపవలయునని నాయభిమతము. మీ రేమనుచున్నారు?

అందరు:— బాగు, కడుబాగు, అని మేమందర మేకమనస్కులమై యుద్ఘోషించుచున్నారము.

భీముడు:— మంత్రీ! ఈయంశము మన రాజ్యనివాసులందరికిం దెలియునట్టులఁ బ్రకటింపవలయును.

మంత్రి:— ఆజ్ఞ.

భీము:— ఇట్టి యనన్యసాధారణమగు మహాదశను మనకు దయచేయించిన శ్రీమన్నారాయణమూర్తికి మనమెనదరుజాపువటుల నందఱ మేకమనస్కులమై కలసి స్తుతించి, వెనుక మంగళము బాడెదము రండు.

రాగము, ఉశేని - తాళము, చాపు.

పల్లవి.— నిన్నేనమ్మితి కేశవ, మాధవ, నిన్నేనమ్మితి కేశవా !

అను.— నిన్నేనమ్మితినయా, నిఖిలలోకాధార,
మున్నిటికన్నిమహమోహానాకార, మారమార, వీరవీర
ధారీకృతభక్తదురితాంధకారా! నిన్నేనమ్మితి.

చరణ.— సనకసనందన, శక్రశతానంద, సన్నుతసన్నామ,
జనక, పరాశర, వసిష్ఠాదాది, యమిజనజనకరధామ,
కనకశిపుసుఖ కువలయామయ, శాంతి కరణవ్యాపకాత్మ,
దినకరకులచంద్ర, దీనదయాళ్వసన

జనగణపాలక, జానకీరమణా, రిక్తభరణా, మూర్తిధరణా,
భక్తశ్రీనివాస భవబంధాపహరణా !! నిన్నువర్ణింప.

రాగము సురటి. తాళము ఆది.

పల్లవి.—మంగళం జయ మంగళం, భవతుతే, మంగళం శుభమంగళం

అను.— అంగజజనక, రథాంగశంఖధర, గంగాధరసఖ, గరుడతురంగ
అరుణాబ్జనేత్ర, కరుణాసాంద్ర, శరణాగతగీర్వాణబృందా! మంగ.

చరణం.—బృందావనలోల, విబుధానందశీల, గో
విందగోపాలకృష్ణ నందగోపబాల
ఇందిరాహృదయనివాసనాయక
ఇనవంశకీర్తిదాయకసాయక
సుందరాంగ సూర్యమధ్యవాస
సుకృతస్వరూప శ్రీనివాస! మంగళం.

(అని యందఱు నిష్క్రమించుచున్నారు.)